# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, మార్చి 14, 2016

**MONDAY, 14th MARCH, 2016**

14వ శాసన సభ 7 వ సమావేశం, వాల్యూం– 11 నంబరు–5

**14TH L.A. 7 – SESSION, VOL—11 NO.-5**

శక సంవత్సరం–1937, ఫాల్గుణ –6

**6**-Phalguna**, 1937 – S.E.**

**శాసన సభ సచివాలయం**

**పబ్లిక్ గార్డెన్స్**

**హైదరాబాదు– 500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కారదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ  డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ  శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**

**(ఏడవ సమావేశము ః ఐదవ రోజు)**

**సోమవారం, మార్చి 14, 2016**

**సభ ఉ.గం.9.00 ని. లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00 ని.) | ..... | 5 |
| 2. | ప్రకటన<br>(కోత ప్రతిపాదనల స్వీకరణ గురించి) | ..... | 5 |
| 3. | వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు | ..... | 5–45 |
| 4. | శూన్య గంట (జీరో అవర్) | ..... | 45–48 |
| 5. | సభ ముందు ఉంచిన పత్రములు | ..... | 48 |
| 6. | ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానపు ప్రతిపాదన,<br>చర్చ, ఓటింగ్ మరియు తిరస్కృతి | ..... | 48–219 |
| 7. | సభ వాయిదా (రా.గం.9.38 ని.) | ..... | 219 |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### సోమవారం, 14వ తేది మార్చి 2016

* * *

**(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది.**
**గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి తమ స్థానం నుండి(మైకు లేకుండా గౌ.సభాపతి దృష్టిని ఆకర్షిస్తూ ) స్పీకర్ గారు అన్నారు)

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి (మైకు లేకుండా) అధ్యక్షా, అవిశ్వాస తీర్మానం తమకు ఇవ్వడం జరిగింది అన్నారు.

మిస్టర్ స్పీకర్ : ఈరోజు తీసుకుందాం.

MR.SPEAKER: I have an announcement to make.

**ANNOUNCEMENT**

I am to announce to the House that cut Motions on the Demands for Grants pertaining to the Budget 2016-17, will be received upto 5.00 p.m. till 15$^{th}$ March, 2016.

**Now let us take up the Question Hour.**

**Question Number 2304 is postponed at the request of the Member.**
**Question Number 2041 is postponed at the request of the Member.**

**Question Number 2267 Minister for Information and Public Relations.**

ప్రశ్న నం.2267

సభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి.... ఎంఎల్ఏ.

గౌరవనీయులైన సమాచార, ప్రజా సంబంధాలు మరియు అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, సాధికారిత శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) నెల్లూరు గ్రామీణ నియోజకవర్గంలో అల్ప సంఖ్యాక వర్గాల సౌకర్యం కోసం షాది మంజిల్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

ఇ) ఎప్పటిలోలోగా దానిని ఏర్పాటు చేయడమవుతుంది?

**సమాచార, ప్రజా సంబంధాలు మరియు అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ, సాధికారత శాఖా మంత్రి శ్రీ పి.రఘునాథరెడ్డి ః**

అ) Honourable Speaker Sir, మొదటి ప్రశ్నకు సమాధానం లేదండీ, ప్రభుత్వస్థాయిలో షాది మంజిల్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో లేదు. అయితే, ఇందుకు సంబంధించి, భూమి వివరాలు, అంచనాలు, ప్లాన్‌తో కూడిన సవివరమైన ప్రతిపాదనను పంపవలసిందిగా తాను మున్సిపల్ కమిషనర్‌ను కోరారని, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి తెలియజేశారు.

ఆ ) ప్రభుత్వానికి అట్టి ప్రతిపాదన ఏదైనా అందితే, విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి, నిర్ణయం తీసుకుంటుంది.

ఇ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

( ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి తమ స్థానం నుండి లేచి, అధ్యక్షా, నో కాన్ఫిడెన్స్ మోషన్‌ఇచ్చామని అన్నారు. ప్రతిపక్ష నాయకులు శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తమ స్థానంలో కూర్చొని(మైకు లేకుండా) ఎప్పుడు తీసుకుంటారో చెప్పాలి, ఎంఎల్‌ఏలు అందరూ ఉన్నారు, మామూలుగా హౌస్ మొదలవ్వగానే చేపట్టాలి, కనీసం టైం అన్నా చెప్పండి అధ్యక్షా అన్నారు. )

MR.SPEAKER: I said today. It is there in the Agenda. Yes, Sridhar Reddy Garu. Question Hour, Zero Hour అయిపోగానే తీసుకుందాం. Now, Sridhar Reddy garu.

శ్రీ కె. శ్రీధర్‌రెడ్డి ః అధ్యక్షా నెల్లూరు రూరల్ గ్రామీణ నియోజకవర్గంలో షాదీ మంజిల్ నిర్మాణం చాలా అవసరం. ముస్లిమ్ సమాజం షాదీ మంజిల్ లేకపోవడం వల్ల దాన్ని

నిర్మించాల్సిందిగా చాలా కాలం నుండి అడుగుతున్నారు. గతంలో మంత్రి గారు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు నేనే స్వయంగా మంత్రి గారిని  షాదీ మంజిల్  ఏర్పాటు చేయాల్సిందిగా అభ్యర్థించడం జరిగింది. తప్పకుండా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈరోజుకు కూడా ఏర్పాటు కాలేదు. అయితే మీద్వారా మంత్రి గారిని కోరేదేమంటే ప్రతిపాదనలు వస్తే వెంటనే ఆమోదిస్తామని చెప్పారు. అందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బారాసాహిద్ దర్గా ఉంది.  ఈ దర్గాలో సువిశాలమైన స్థలం ఉంది.అందులో  ఎక్కడైనా ఏర్పాటు చేస్తే మంచిదే నాకేమి అభ్యంతరం లేదు. కాని అక్కడ కనుక షాదీమంజిల్ ఏర్పాటు చేసినట్లైతే, అన్నీ రకాలుగా ఉపయోగపడుతుంది. అంతే కాకుండా ఆ బారాసాహిద్ దర్గాలో  గంధం ఉత్సవాల సమయంలో మహిళల సౌకర్యార్థం అది ఉపయోగపడుతుందని తమద్వారా మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను.

నెల్లూరు జిల్లాలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకుంటుందా? ఈ ఆస్తులు దురాక్రమణకు గురయ్యాయా? అదేవిధంగా మసీద్‌లలో పనిచేస్తున్న ఇమామ్, మౌజీలకు నెలవారీ వేతనాలను మంత్రిగారు...

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది. )

మిస్టర్ స్పీకర్ ః లక్ష్మీదేవమ్మ గారూ...

(శ్రీ కె.శ్రీధర్‌రెడ్డి( మైక్ లేకుండా ) ఒక్క నిమిషం, ఒక్క నిమిషం.. అధ్యక్షా.. )

MR.SPEAKER: Put a different question. షాదీమంజిల్ నుండి వక్ఫ్‌బోర్డులోకి వెళ్లిపోతే ఎలా Put relevant supplementaries. Yes....

శ్రీ కె. శ్రీధర్‌రెడ్డి ః నా నియోజకవర్గానికి సంబంధించి షాదీమంజిల్ అడిగాను. మిగతా విషయాలపై కూడా మంత్రిగారిని అభ్యర్థిస్తే, మంత్రి గారు మంజూరు చేస్తారనే ఆశ. తమ ద్వారా మంత్రి గారిని కోరేదేమంటే, ఈవిషయంలో మంత్రి గారికి పూర్తిగా అవగాహన ఉంది. వారు ఒకటికి రెండు సార్లు పర్యటించి ఉన్నారు. నెల్లూరు నగరంలో క్రిష్టియన్ సోదరులకు స్మశానవాటిక లేక చాలా బాధలు పడుతున్నారు. సమాధులమీద సమాధులు కట్టుకునే పరిస్థితి వచ్చింది. దయచేసి నెల్లూరు నగరంలో క్రిష్టియన్ సోదరులకు స్మశాన వాటికలు .. (ఈ దశలో మైక్ కట్ చేయబడింది.) (మైకు లేకుండా) నా ప్రశ్నకు సమాధానం లేదు అధ్యక్షా, ఎప్పటి లోగా

శాంక్షన్ చేస్తారు అధ్యక్షా ? (ఆ దశలో అధికారపక్షం నుంచి శ్రీమతి జి.లక్ష్మిదేవమ్మ మరియు శ్రీ కె.అప్పలనాయుడు తమకు అవకాశమివ్వాలని కోరుతూ చేతులెత్తారు.)

మిస్టర్ స్పీకర్ : చెబుతారు, చెబుతారండీ.. లక్ష్మీ దేవమ్మ గారూ..

శ్రీమతి జి.లక్ష్మీదేవమ్మ : అధ్యక్షా నా నియోజకవర్గంలో పది సంవత్సరాల క్రితం షాదీఖానా కట్టించారు. దాని మరమ్మత్తులేమన్నా చేపిస్తారా?

మిస్టర్ స్పీకర్ : ఓకే.. అప్పలనాయుడు గారూ..

శ్రీ కె. అప్పలనాయుడు : ధన్యవాదాలు అధ్యక్షా. నా నియోజకవర్గానికి సంబంధించి షాదీఖానాలు ఎక్కడైతే అవసరం ఉన్నాయో, నా నియోజకవర్గంలో మైనారిటీస్ ఎక్కడైతే ఎక్కువగా ఉన్నారో అక్కడ షాదీఖానాలు ఇస్తే, ఆ పేద కుటుంబాల వారి వివాహ సమయాల్లోనూ, ఇతరత్ర ఫంక్షన్స్‌కు ఉపయోగపడేందుకు వీలుగా ఉంటుంది కాబట్టి ఒకటి రెండు షాదీఖానాలు శాంక్షన్ చేయాల్సిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : సునీల్ కుమార్ గారూ...

శ్రీ పి.సునీల్ కుమార్ (గూడూరు) : ధన్యవాదాలు అధ్యక్షా, మా రూరల్ శాసనసభ్యులు చెప్పినట్లుగా, గతంలో ఆరు నెలల క్రితం మంత్రి గారు మా జిల్లా పర్యటనకు వచ్చారు. నా నియోజకవర్గంలో షాదీ మంజిల్ శిథిలావస్థకు చేరిపోయి, కనీసం వివాహాలు చేసుకునే పరిస్థితి లేకుండా ఉంది. Renovation చేయమని కోరుతూ మున్సిపల్ కార్పోరేషన్‌కు పదిసార్లు అర్జీ ఇచ్చాం. మంత్రి గారికి కూడా అర్జీ ఇచ్చాం, కానీ ఇప్పటి వరకు అందుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు, శిథిలావస్థకు చేరిపోయింది. నెల్లూరు నగరంలో దాదాపు 40వేల మంది ముస్లిం సోదరులున్నారు కాబట్టి ఇంకొక షాదీమంజిల్‌ను కూడా ఏర్పాటు చేసినట్లైతే బాగుంటుందని తమద్వారా కోరుతున్నాను.

9.10 am (2)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ అత్తర్ చాంద్ బాషగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపాతిని కోరారు.)

మిస్టర్ స్పీకర్ః (ప్రతిపక్ష సభ్యులు శ్రీ అత్తర్ చాంద్ బాషగారినుద్దేశించి) కూర్చోండి, కొద్దిగా వెయిట్ చేయండి. మినిష్టరుగారూ మాట్లాడండి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి) ః స్పీకర్ సార్, సభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, శ్రీమతి గుండా లక్ష్మీదేవిగారు, డా. కె.అప్పలనాయుడుగారు మరియు ఇతర సభ్యులు షాదీఖానాల గురించి ప్రస్తావించడం జరిగింది. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి సారథ్యంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేస్తుంది. దానిలో భాగంగానే ముస్లింలకు అతి పవిత్ర మైన ఈ షాదీఖానాలను నిర్మించాలని చెప్పి బడ్జెట్‌లో కూడా కేటాయించడం జరిగింది. ఈసారి రూ.50 కోట్లు ఓన్లీ షాదీఖానాలకే కేటాయించడం జరిగింది. (అధికార పార్టీ నుండి చప్పట్లు) గతంలో ఎప్పుడూ కూడా ఇంత కేటాయించలేదు. నేను నెల్లూరు జిల్లా పర్యటించినప్పుడు సభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి గారు నాకు విజ్ఞప్తి చేశారు. తప్పకుండా పరిశీలిస్తాం. ఎందుకంటే నెల్లూరు జిల్లా చాలా ముఖ్యమైన పట్టణం. సభ్యుల సూచన మేరకు ఆరోజే మేము ప్రామిస్ చేశాము. ఎక్కడైనా స్థలం గుర్తించండి, ప్లాన్ పంపించండి, ప్రతిపాదనలు పంపించండి, తప్పకుండా చేస్తామని జిల్లా కలెక్టరుగారికి ఆదేశాలివ్వడం జరిగింది.

అంతేగాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా, గతంలో 1995 నుండి 2014వ సంవత్సరం వరకు 244 షాదీఖానాలు శాంక్షన్ చేయడం జరిగింది. తర్వాత, కాంగ్రెస్ ప్రభుత్వంలో 109 షాదీఖానాలు శాంక్షన్ చేయడం జరిగింది. ఇప్పటికి దాదాపుగా 146 incomplete ఉన్నాయి. ఈ incomplete అయిన 146కు గాను అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, ఈ సంవత్సరంలో ఈ షాదీఖానాలను పూర్తి చేస్తే మొత్తం 244 + 109 షాదీఖానాలు రాష్ట్రవ్యాప్తంగా ఉంటాయి. ఈ షాదీఖానాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఒక చిన్న ప్రశ్న అడిగారు. వక్ఫ్ ఆస్తులు నెల్లూరు జిల్లాలో 2008వ సంవత్సరం వరకు 137 Wakf Institutions ఉన్నాయి. వీటిలో 1279 ఎకరాలు వక్ఫ్ ఆస్తులున్నాయి. వీటిలో encroachment 1042 ఎకరాలున్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనార్టీల వక్ఫ్ ఆస్తులను కాపాడాలి, పరిరక్షించాలి, ఈ ఆస్తులు individual వి కావు, వ్యవస్థవి. అల్లాకు ఉద్దేశించిన ఆస్తులు కావడం చేత G.O.No.18 విడుదల చేశాం. జిల్లా కలెక్టరుగారిని అధ్యక్షుడిగా పెట్టి, ఈ రాష్ట్రంలో ఒక్క ఎకరా కూడా అన్యాక్రాంతం కాకూడదని ఒక గట్టి నిర్ణయం తీసుకుని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చాం. ఎస్.పి.ని మెంబర్‌గా చేశాం. ఇప్పటికే 85 కేసులు పెట్టాము. తప్పకుండా ముస్లిం మైనార్టీల ఆస్తులను పరిరక్షిస్తామని చెప్పి ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః శ్రీధర్‌రెడ్డిగారూ.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి (నెల్లూరు  రూరల్) ః నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో షాదీమాల్ నిర్మాణానికి అంగీకరించిన దానికి మంత్రిగారికి సభాపూర్వకంగా ధన్యవాదాలు. చిన్న రిక్వస్ట్ స్పీకర్ సార్, మీ నియోజకవర్గంలో మీరు కూడా స్మశానాల ఆధునికీకరణ కోసం చాలా చర్యలు చేపట్టారు.  నెల్లూరు నగరంలో క్రిస్టియన్ సోదరులు స్మశానవాటికల సమస్యతో సమాధి మీద సమాధి కడుతున్నారు.  మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నేను బాధ్యత తీసుకొంటాను.

MR SPEAKER: That is not relevant..  Please conclude.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిః అధ్యక్షా, స్థలమిస్తే అందమైనటువంటి స్మశానవాటికను ప్రజల భాగస్వామ్యంతో 90 రోజుల్లో నేను నిర్మించి ఇస్తాను. దయచేసి మంత్రిగారిని క్రిస్టియన్ సోదరులకు.. (మైకు నిలిపివేయబడింది. )

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ జంకె వెంకటరెడ్డి తనకు  మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్, దయచేసి కూర్చోండి.  వెంకటరెడ్డిగారు.

శ్రీ జంకె వెంకటరెడ్డి (మార్కాపురం) ః అధ్యక్షా, ధన్యవాదాలు. 2012-13 వ సంవత్సరంలో శ్రీ నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేసిన షాదీఖానా ఉంది. ఈ మధ్య పేపర్లో రూ.10 లక్షలు, రూ.20 లక్షలు ఇస్తున్నారని, గౌరవ మంత్రిగారు ప్రారంభోత్సవానికి వస్తున్నారని వచ్చింది. మా మార్కాపూర్  పట్టణంలో దాదాపు 12,000 మంది ముస్లిం సోదరులున్నారు. ఆ షాదీఖానాను తొందరగా నిర్మాణం చేయటానికి నిధులు ఇవ్వవవలసిందిగా మీ తరఫున గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.  ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ః జవహర్.

శ్రీ కొత్తపల్లి సామ్యూల్ జవహర్ (కొవ్వూరు) ః ధన్యవాదాలు అధ్యక్షా. వాస్తవంగా ఈ షాదీఖానాలు మైనార్టీలు ఉన్న ప్రాంతంలో నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఏదైతే సి.పి. ల్యాండ్స్ ఇలాంటివి అనేకం ఉన్నప్పటికీ, ఆ సిపి ల్యాండ్స్‌లో నిర్మాణానికి అక్కడున్న

మున్సిపల్ అధికారులకు ఎటువంటి instructions లేనందువల్ల వాటికి పర్మిషన్లు ఇవ్వట్లేదు. దాదాపుగా రెండు సంవత్సరాలుగా నేను వచ్చినప్పటినుంచీ కూడా కొవ్వూరు నియోజకవర్గానికి సంబంధించి అది పెండింగ్‌లోనే ఉంది. దానిమీద ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అధికారులు ఎవరూ కూడా జరపట్లేదు. ఈ బ్యాక్‌లాగ్ ఉంది, మీరిలా చేయట్లేదు, ఇలా చేస్తే సరిపోతుందీ, ప్రభుత్వం నుంచి ఈ instructions ఉన్నాయని వాళ్లు చెప్పలేని పరిస్థితుల్లోఉన్నారు. దయచేసి ఆ నిర్లక్ష్యాన్ని వీడి, అధికారులందరూ ముందుకు వచ్చి దానిని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ అత్తర్ చాంద్ బాషగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారూ., ఒక్క నిమిషం.. చాంద్ బాషాగారూ మాట్లాడండి.

శ్రీ అత్తర్ చాంద్ బాష (కదిరి) ః అధ్యక్షా, రాష్ట్రంలోనే రాయలసీమలోని అనంతపురం జిల్లాలో కదిరి నియోజకవర్గంలో మైనార్టీలు అత్యధికంగా ఉన్నారు. అక్కడ గతంలో శ్రీ జొన్నా సూర్యనారాయణగారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు షాదీమాల్‌ను నిర్మించారు. తర్వాత అది నిరుపయోగంగా ఉన్న సమయంలో ప్రభుత్వ డబ్బులతో గతంలో షాదీఖానాను పూర్తి చేశారు. కానీ అక్కడ రూ.40 లక్షలు దాదాపు షాదీఖానా మెయింటెన్స్ కోసం, డెవలప్‌మెంట్ కోసమని చెప్పి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయిస్తే, ఆ పనిచేయకుండా కొన్ని అనివార్య కారణాల వల్ల, అధికారుల అలసత్వం వల్ల ఆ పనులు ఆగిపోయి, ఆ రూ.40 లక్షలు వెనక్కి వెళ్లిపోయాయి. ఆ రూ.40 లక్షలతో ఇప్పుడు కాంప్లెక్స్ కడితే, కనీసం దాని మెయింటెన్స్ కోసం అయినా, ఆ డబ్బులు ఖర్చు పెట్టి, కాంప్లెక్స్ కడితే, బాడుగలతో షాదీఖానాను క్లీన్‌గా, నీట్‌గా ఉండే విధంగా చేయొచ్చు. అదేవిధంగా షాదీఖానా పైన కూడా పెళ్లి కూతురు, పెళ్లికొడుకులకు రూమ్స్ కట్టించేవిధంగా గతంలో ప్రపోజల్ పెట్టారు. దీనిపైన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, ఈ షాదీఖానా నిర్మాణంలో గతంలో వెళ్లిపోయిన రూ.40 లక్షలను వెంటనే తిరిగి వచ్చే విధంగా చేసి, కాంప్లెక్స్‌ని కట్టి, పెళ్లి కూతురు, పెళ్లికొడుకులకు రూమ్స్ కట్టించేవిధంగా ఏర్పాటుచేయాలని చెప్పి మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు గానీ, క్రిస్టియన్ మైనార్టీలకు గానీ బరియల్ గ్రౌండ్స్ పరిరక్షణకు గానీ, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి గానీ

అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పి కమిటీలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. సభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి గారు చెప్పినట్లు అక్కడున్న క్రిస్టియన్ మైనార్టీ ప్రోపర్టీస్ కోసం బరియల్ గ్రౌండ్‌కు ఒక స్థల పరిశీలన చేయమని చెప్పి, కలెక్టరుగారికి కూడా ఆదేశాలిస్తాం. అదేవిధంగా సభ్యులు శ్రీ జంకె వెంకటరెడ్డిగారు ఇన్ కంప్లీట్‌గా ఉన్నాయని చెప్పారు, అదేవిధంగా సభ్యులు శ్రీ కొత్తపల్లి సామ్యూల్ జవహర్ గారు, చాంద్ బాషా గారు కూడా అడిగారు. ఈ రాష్ట్రంలో ఎక్కడైతే incomplete Institutions ఉన్నాయో, 3502 Institutions survey చేశాము. First survey, Second survey complete చేశాము. ఏవైతే incomplete ఉన్నాయో, వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, ఈ సంవత్సరంలో పూర్తిచేస్తామని చెప్పి ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.

MR SPEAKER: Question No.2067, Minister for Social Welfare.

ప్రశ్న నెం.2067 (34)

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ – ఎమ్మెల్యే.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ధర్మవరం పట్టణంలో ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడం కోసం భూమిని సేకరించేందుకోసం ఏదేని ప్రతిపాదన అందిందా? అయితే, ఆ వివరాలేమిటి?

ఆ) సదరు ప్రతిపాదన ప్రస్తుతం ఏ దశలో ఉన్నది?

ఇ) ఇళ్ల స్థలాల కోసం భూమిని సేకరించి, పంపిణీ చేయడానికి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలు ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ రావెల కిషోర్‌బాబు) ః**

అ) అవునండీ, ధర్మవరం నియోజకవర్గంలో 700 ఎకరాల భూమిని సేకరించేందుకు, 2013, ఎల్‌ఎఆర్‌ఆర్ చట్టం క్రింద రూ.24,38,79,735/- ల మంజూరు కోసం అనుమతినివ్వాలని అనంతపురము జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు.

ఆ) ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉన్నది.

ఇ) తగిన కార్యవిధానాన్ని అనుసరిస్తూ అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడమవుతుంది.

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ (ధర్మవరం): ధన్యవాదాలు అధ్యక్షా, ధర్మవరం నియోజకవర్గంలో దాదాపు 25,000 చేనేత కుటుంబాలున్నాయి. దాంట్లో 5,000 మందికి పూర్తిగా ఇళ్ల పట్టాలు, ఇండ్లు లేని పరిస్థితి. దానికోసం గత సంవత్సరంలో మేము మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాం. ఇప్పటిదాకా కూడా చేస్తామని చెప్పారు గానీ ఇంతవరకూ చేయలేదు. కానీ చేస్తున్నామని చెప్పడం చాలా సంతోషకర విషయం. ముఖ్యంగా అక్కడ చేనేత కుటుంబాలు దాదాపు 15,000 మందికి ఈరోజుకి కూడా సొంత ఇల్లు, సొంత ఇంటి పట్టా లేదు. వారు కేవలం భార్య, భర్త, పిల్లలు 70 నుంచి 80 చదరపు అడుగులు, అంత చిన్న దాంట్లో కూడా నివసిస్తున్నారు. దానికి కూడా బాడుగ ఎక్కువ చెల్లించే పరిస్థితి ఉంది. కాబట్టి తప్పకుండా సాధ్యమైనంత త్వరగా, ఎందుకంటే ధర్మవరం పట్టణంలో జన్మభూమిలో ఇంటిపట్టాల కోసం 15,000 అర్జీలు వచ్చాయి. అంతేకాకుండా రూరల్ మండలం, బత్తలపల్లి, తాడిమర్రి, మిగిలిన నాలుగు మండలాల్లో కూడా దాదాపు 8,000 మంది ఇంటి పట్టాలు కావాలని అప్లికేషన్స్ ఇచ్చారు. తప్పకుండా వీటిని పరిశీలించి, దాదాపు 20 నుంచి 25,000 పట్టాలు కావలసి ఉన్నాయి. ప్రభుత్వం తొందరగా ఈ డబ్బులు శాంక్షన్ చేయవలసిందిగా కోరుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్: సునిల్ కుమార్.

శ్రీ ఎమ్. సునిల్ కుమార్ (పూతలపట్టు): అధ్యక్షా, ధన్యవాదాలు. ఇండ్ల స్థలాల గురించి టాపిక్ వచ్చింది కాబట్టి, మా పూతలపట్టు నియోజకవర్గంలో మొన్న వచ్చిన తుపాన్ సందర్భంగా తవనంపల్లె మండలంలో వాగు పక్కన ఉన్న దాదాపు 100ఇండ్లు డ్యామేజ్ అవ్వడం జరిగింది.

9.20am (3)

అది పూర్తిగా పోరంబోకు స్థలం. వారి ఇళ్ళ స్థలాలకోసమై కలెక్టరు గారికి కూడా అర్జీ ఇవ్వడంజరిగింది. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి, వారికి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ప్రభాకర చౌదరి గారు.

శ్రీ వి. ప్రభాకర చౌదరి (అనంతపూర్ అర్బన్)ః ధన్యవాదాలు అధ్యక్షా. మా అనంతపురం పట్టణంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ నగరాలు, పట్టణాల నుండి అనేక రకాలైన వలసల ద్వారావచ్చి అనంతపురం జిల్లాలోని పట్టణాల్లో దశాబ్దాలుగా గుడిసెలు వేసుకుని, కూలో, నాలో చేసుకుని బతుకుతున్నారు. అటువంటి పరిస్థితుల్లో వాళ్ళకు పట్టాలు లేక చాలా ఇబ్బందులు పడేటువంటి పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రి గారి ఆశయం, ఈ ప్రభుత్వ విధానం కూడా అనాదిగా వివిధ పట్టణాల్లో, నగరాల్లో నివశిస్తున్న ప్రాంతాల్లో వాళ్ళందరికీ శాశ్వత ప్రాతిపదికన పట్టాలివ్వాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది కాబట్టి, సదరు ఆశయానికి అనుగుణంగా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతూ, త్రికరణశుద్ధిగా అమలు చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః విశ్వేశ్వర రెడ్డి గారు.

శ్రీ వై. విశ్వేశ్వర రెడ్డి (ఉరవకొండ)ః సర్, మా ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో అత్యంత విలువైనటువంటి దాదాపు 80 ఎకరాలకు పైగా భూమిని కొనుగోలు చేసి ఇప్పటికి మూడు సంవత్సరాలు అయినప్పటికీ కూడా, ఇప్పటివరకు నియోజకవర్గ కేంద్రంలో ఇళ్ళ స్థలాలు ఇవ్వడం గానీ, పట్టాలు ఇవ్వడం గానీ, ఇళ్ళు నిర్మించడం గానీ జరగలేదు. అత్యంత తీవ్రమైనటువంటి సమస్యగా ఉంది. మంత్రిగారు వెంటనే వాళ్ళకు ఇళ్ళ స్థలాలు వారికి చూపించి, ఇచ్చి, ఇళ్ళ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః శ్రీరాం తాతయ్య గారు.

శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) (జగ్గయ్యపేట)ః ధన్యవాదాలు అధ్యక్షా. మా జగ్గయ్యపేట నియోజగవర్గంలో పేదవాళ్ళ ఇళ్ళ స్థలాల కోసం ప్రభుత్వ స్థలాలను గుర్తించారు. ఆ విషయమై జిల్లా కలెక్టరు గారికి కూడా రిప్రజెంట్ చేశాం. కాబట్టి, మన ప్రభుత్వం ద్వారా జిల్లా కలెక్టరుకు ఆదేశాలిచ్చి, పేదవాళ్ళకు ఇళ్ళ స్థలాలను పంపిణీ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మంత్రి గారు.

శ్రీ రావెల కిశోర్ బాబు (ప్రత్తిపాడు) : అధ్యక్షా, అందరికీ ఇళ్ళు అనే కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను అనుసరించి, గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఇళ్ళు ఇచ్చేటువంటి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ లకు ఇళ్ళ పట్టాలివ్వడానికి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ల్యాండ్ ఎక్విజిషన్ చేస్తుంది. దానికి కావలసిన నిధులని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నుండి సమకూర్చడం జరుగుతుంది. గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌లో రూ.1000 కోట్లు నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది. కాబట్టి, ఎస్సీ, ఎస్టీ లకు పట్టాలిచ్చేందుకు భూమి సేకరణ నిమిత్తం తగినన్ని నిధులు సమకూరుస్తాం.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న నెం.2240, మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.

**ప్రశ్న నెం. 2240**

**సర్వశ్రీ**
**ఆదిమూలపు సురేష్,**
**పోతుల రామారావు,**
**గొట్టిపాటి రవికుమార్,**
**ఎం.ఎల్.ఏ.లు.,**

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

ఎ) 2015-16 ఖరీఫ్ సీజనులో కౌలు రైతులకు చాలా వరకు పంట రుణాలు ఇవ్వలేదన్న విషయం వాస్తవమేనా ; అందుకు గల కారణాలేమిటి ;

బి) నిర్ణయించిన లక్ష్యం, పొందిన రుణాలు మరియు మిగిలిన కౌలు రైతుల సంఖ్య, మొత్తం రెండింటి జిల్లా వారీ వివరాలేమిటి ;

సి) వ్యవసాయం & రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల కౌలు రైతులు పంట రుణాలు పొందలేకపోయారన్న విషయం వాస్తవమేనా ; లేనట్లయితే, కౌలు రైతులకు పంట రుణాల తగ్గుదలకు కారణాలేమిటి ;

డి) కౌలు రైతుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి **?**

వ్యవసాయ శాఖామాత్యులు ( శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు) :

ఎ) 2015-16లో రుణ అర్హత గల కార్డుదారులకు (కౌలుదారులు) రూ. 281.81 కోట్ల మొత్తాన్ని పంపిణీ చేయడమయింది. అందులో రూ. 148.66 కోట్ల మొత్తాన్ని 2015, ఖరీఫ్‌లో 70,013 మంది రుణ అర్హత గల కార్డుదారులకు (కౌలు రైతులు) పంపిణీ చేయడమయింది.

రుణ అర్హత గల కార్డుదారులు బ్యాంకులను సంప్రదించినప్పుడు అర్హులైన రుణ అర్హత కార్డుదారులకు (కౌలుదారులు) బ్యాంకర్లు పంట రుణాలను మంజూరు చేస్తున్నారు.

బి) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది. (అనుబంధం - I)

సి) లేదండీ.

డి) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది. (అనుబంధం - II)

**(Annexure-I)**


**Answer to Clause (b) of LAQ No.2240 (Starred)**

**The District-wise details of the target and loan amount issued to the tenant farmers**

- An amount of Rs.148.66 crores have been disbursed to 70,013 Loan Eligibility Card Holders (LEC) in Kharif 2015.
- Till date, an amount of Rs.218.81 crores have been issued to 95,299 LEC holders in the State.
- Rabi loaning is under progress and will be continued upto the end of March, 2016.
- District wise details of target, loans issued and the balance of tenant farmers to be issued loans to Tennant Farmers in Andhra Pradesh during 2015-16 is as follows

**(Rs in Crores)**

| Sl. No | District | Target No.of LEC holders to be issued crop loans | No.of Licensed Cultivators Sanctioned Crop Loans | Loan amount sanctioned | Balance Number of LEC holders to be Covered |
|---|---|---|---|---|---|
| 1 | Srikakulam | 15867 | 670 | 2.01 | 15197 |
| 2 | Vizianagaram | 15827 | 707 | 0.82 | 15120 |
| 3 | Visakhapatnam | 14964 | 2143 | 3.72 | 12821 |
| 4 | East Godavari | 115343 | 44272 | 84.63 | 71071 |
| 5 | West Godavari | 223543 | 23067 | 43.93 | 200476 |
| 6 | Krishna | 23077 | 19713 | 65.58 | 3364 |
| 7 | Guntur | 17256 | 653 | 3.26 | 16603 |
| 8 | Prakasam | 13996 | 2256 | 7.97 | 11740 |
| 9 | Nellore | 15619 | 202 | 1.05 | 15417 |
| 10 | Kurnool | 22461 | 10 | 0.07 | 22451 |
| 11 | Anantapur | 10560 | 650 | 1.99 | 9910 |
| 12 | Kadapa | 6326 | 715 | 2.12 | 5611 |
| 13 | Chitoor | 5436 | 241 | 1.66 | 5195 |
| | **Total** | **500275** | **95299** | **218.81** | **404976** |



(Annexure-II)

ANSWER TO CLAUSE (d) OF LAQ NO.2240 (STARRED)

The steps taken, by the Government to improve the economic conditions of tenancy farmers

- Issue of LEC cards well in advance before beginning of next crop season.
- It is proposed to provide the "crop booking" details of tenant farmers on regular intervals to concerned banks for facilitating crop loans through Multi Purpose Extension Officers.
- Supply of seed on subsidy to the Tenant farmers.
- Extending benefits under NFSM/Input subsidy/Crop Insurance schemes.

మిస్టర్ స్పీకర్ః సురేష్ గారు.

డా. ఎ.సురేష్ (సంతనూతలపాడు) ః ధన్యవాదాలు అధ్యక్షా. కౌలు రైతులకు పంట రుణం నామమాత్రంగానే అందింది. గౌరవ మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం, 5,00,275 మంది కౌలు రైతులకు ఎల్.ఈ.సి.(లోన్ ఎలిజిబిలిటీ కార్డు)లు లక్ష్యంగా ఇవ్వడంజరిగింది. కానీ పంట రుణాలు మంజూరు అయ్యింది మాత్రం కేవలం 95,299 మందికి మాత్రమే. అంటే 20 శాతం కన్నా తక్కువే. రాష్ట్రంలో రుణ అర్హత కలిగిన కార్డుల కంటే, కౌలు రైతులు కనీసంగా రెండు రెట్లు ఎక్కువ ఉంటారనే సంగతి మనందరికీ తెలుసు. దీనిగురించి ప్రత్యేకంగా చర్చ జరగాల్సిన అవసరం లేదు. కానీ, కౌలు రైతులకు పంట రుణం ఇప్పించే బాధ్యత ప్రభుత్వానిది అని చెప్పుకోవడం తప్ప, బ్యాంకుల నుండి పంటరుణాలు కౌలు రైతులకు అందేవిధంగా తీసుకున్న పటిష్టమైన చర్యలు ఏమీ కనబడడం లేదు. If you see the facts, కర్నూలు జిల్లాలో 22,461 మందికి కౌలు రైతులకు పంటరుణాలివ్వాలనే లక్ష్యంగా నిర్దేశించుకుంటే, ఎంత మందికి పంటరుణాలిచ్చారు? పట్టుమని పది మందికి. అంటే రూ.7.00 లక్షలు ఇచ్చారు. పరిశ్రమలకు రాయితీలు కల్పిస్తామని చెప్పిన వాళ్ళు, ఆరుగాలం కష్టపడి పండించే శ్రమ తప్ప, రైతులకు పైసా ఆదాయం లేదు. కౌలు రైతులను గాలికి వదిలేస్తున్న పరిస్థితి ఈరోజు మనం చూస్తున్నాం. ఇప్పటికైనా కళ్ళు తెరవాల్సిన అవసరముంది. ఎందుకంటే, ఉన్న భూమి సరిపోక, కౌలుకు తీసుకుని, బంగారు తాకట్టు పెట్టుకుని అధిక వడ్డీలతో పంట రుణాలు తీసుకుంటే, వాళ్ళకు చివరకు మిగిలేదేంటి? వాళ్ళు తెచ్చిన అప్పులే వాళ్ళ మెడకు చుట్టుకుంటున్నాయి. వచ్చిన కొద్దిపాటి పంట యజమానుల కౌలుకు, తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించడమే తప్ప సరిపోవడం లేదు. కాబట్టి, ఇప్పటికైనా దీనిమీద స్పష్టమైన వైఖరి అనుసరించాల్సిన అవసరముంది. తీసుకుంటున్న చర్యలు కంటి తుడుపు చర్యలే తప్ప,

వారికి తప్పకుండా లోనుఇప్పించాలనే దృష్టి లేదు. ఇప్పుడు లేటెస్ట్‌గా చెప్పిన అంకెలు చాలా తేడా ఉన్నాయి. బడ్జెట్ స్పీచ్‌లో కూడా మంత్రి గారు రూ.218 కోట్లు అని చెప్తున్నారు. ఖరీఫ్ పంటకు ఎంత, రబీ పంటకు ఎంత అనేది స్పష్టంగా చెప్పాల్సిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్ః చరితా రెడ్డి గారు.

శ్రీమతి గౌరు చరితా రెడ్డి (పాణ్యం)ః నమస్కారం అధ్యక్షా . రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది కౌలు రైతులున్నారు. దాదాపు 70 శాతం సాగును వీళ్ళే చేస్తున్నారు. వీళ్ళు ఆహార పంటలతోపాటు, వాణిజ్య పంటలను కూడా పండిస్తున్నారు. ఈసారి మా కర్నూలులో విపరీతంగా కరవు వచ్చింది. వర్షాలు లేక పంటలు ఎండిపోయి ఎకరాకు ఒక్క క్వింటాలు కూడా రాని పరిస్థితి ఉంది. దీనివల్ల ముందే దిగుబడి బాగా తగ్గిపోయింది. కౌలు ధరలు విపరీతంగా పెరిగాయి. అంతేకాకుండా, వీళ్లు వ్యవసాయ పెట్టుబడుల కోసం, ప్రైవేటు వ్యక్తుల దగ్గర చాలా పెద్ద మొత్తంలోఅప్పులు తెచ్చుకుని సాగు చేస్తున్నారు. కౌలురైతులకు గుర్తింపు కార్డులు లేక చాలా మంది నష్టపోతున్నారు. గుర్తింపు కార్డులివ్వాలి. అలాగే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలివ్వాలి. అంతేకాకుండా, ప్రకృతి వైపరీత్యాల వల్ల, అకాల వర్షాల వల్ల జరిగిన నష్టానికి కూడా పరిహారం చెల్లించాలని కోరుతున్నాము. ఈ అప్పులు ఎక్కువైపోయి, రైతుల ఆత్మహత్యలు కూడా 360 వరకు ఈమధ్యనే పెరిగాయి. కాబట్టి, కౌలు రైతులను ఆదుకోవాల్సిన అవసరమెంతైనా ఉంది. కౌలు రైతులకు రుణాలు పూర్తిగా మాఫీ చేయాలి. అంతే కాకుండా ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు పరిహారం కోసం 36 సర్టిఫికేట్లు పెట్టాలని చెప్తున్నారు. అదికూడా తీసేయాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః రామారావు గారు.

శ్రీ పోతుల రామారావు (కందుకూరు) ః సర్, గత ఖరీఫ్ గురించి మంత్రిగారు సమాధానమిచ్చారు. ఈ యాక్ట్ ప్రకారం రాబోయే ఖరీఫ్‌కు ఫిబ్రవరి 1 వ తారీఖులోపే అప్లికేషన్స్ ఇవ్వాల్సి ఉంది. మే 15వ తారీఖు కంతా కూడా ఎల్.ఈ. కార్డులివ్వాలి. ఇప్పుడు ఫిబ్రవరి అయిపోయింది. ఇప్పటికి ఈ ప్రభుత్వం ఎంత మందికి అప్లికేషన్ ఫామ్స్ ఇచ్చారు? లక్ష్యమేమిటి? 20 లక్షలు ఉన్నటువంటి కౌలు రైతులకి ఈ సంవత్సరం ఆ లక్ష్యంతో ముందుకు వెళ్తారా? లేదా గత సంవత్సరంలో మాదిరి 5 లక్షలు కన్నా తక్కువగా లక్ష్యం పెట్టుకొని, దానిలో 20 శాతానికే చేరుకుంటారా? అనేది మంత్రి గారు విశదీకరించాలి. దానితో పాటు పంట బీమా పథకం ద్వారా ప్రయోజనాలు చేకూరుస్తామని చెప్పడం జరిగింది. దాని గురించి వచ్చే ఖరీఫ్‌కు ప్రధాన మంత్రిగారు ప్రత్యేకమైన బీమా తీసుకువస్తున్నారు. దానిగురించి

విధి విధానాలేమిటి? ఈ ప్రభుత్వం దానిపై ఎలా రియాక్ట్ అవుతుంది. ఎందుకంటే, మొన్న పడినటువంటి అకాలవర్షాల వల్ల చాలా మంది నా నియోజకవర్గ రైతులు కూడా నష్టపోయారు. అందులో ఎక్కువ కౌలు రైతులున్నారు. పోయిన సంవత్సరం నా నియోజకవర్గంలో ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, ఒక్క రైతుకే ప్రభుత్వం ప్రకటించిన రూ.5.00 లక్షలు ఇవ్వడం జరిగింది. మిగతా ఇద్దరు రైతులకు, కేంద్రమంత్రిగారు, మన మంత్రిగారు వచ్చినప్పటికీ, చనిపోయిన రైతుల కుటుంబాలకి ఎటువంటి సహకారం అందలేదు.

9.30AM (4)

ఈరోజు వరకు  కూడా వారికి చెందలేదు, ఒక్కరికే ఇచ్చారు. దానితోపాటు మార్కెటింగ్ సౌకర్యాలు, ఉదాహరణకు టొబాకో మార్కెటింగ్ ఉంది. కౌలురైతులకు సేల్ పర్మిట్స్ ఇవ్వరు. ల్యాండ్ ఓనర్స్ పేరుతో అమ్ముకోవాలి. డబ్బులు వారికి వెళతాయి. ఎప్పుడు వస్తాయో తెలియదు. మార్కెటింగ్‌లో కూడా కౌలు రైతులు వెనుకబడి ఉన్నారు. దానిపై కూడా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో మంత్రి గారు సమాధానం చెప్పాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారూ.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి) : అధ్యక్షా, కౌలు రైతులకు సంబంధించినంతవరకు సుదీర్ఘకాలం నుంచి కూడా సరైన ప్రక్రియకు నాంది పలకడం లేదు, గతంలో కూడా. కానీ ఇప్పటి ప్రభుత్వం కొంతమేరకు కౌలు రైతుల విషయంలో ఒక ఆలోచన చేయడమన్నది ప్రభుత్వానికి మీ ద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నాను. అయితే ఇక్కడ ఉన్న సమస్య ఏమంటే, కౌలు రైతులను గుర్తించే విధానం, దానికొక నిర్దిష్టమైన ఆలోచన మాత్రం జరగడం లేదు.

ఇక్కడ రైతు ఎవరికైతే భూమిని కౌలుకు ఇస్తాడో ఆ కౌలుదారుడికి ఆయన రాతపూర్వకంగా రాసి ఇచ్చినట్లైతేనే అక్కడ వారికి గుర్తింపు కార్డు ఇచ్చేవిధంగా ఇప్పుడు నడుస్తున్న ప్రక్రియ కొనసాగుతోంది. ఈరోజున భూమిపై హక్కు వచ్చే  చట్టంలో  మార్పు తీసుకొచ్చే విధానం చేయకపోయినట్లైతే ప్రభుత్వం కౌలురైతులకు అనాదిగా ఏరకంగా నష్టం జరుగుతుందో ఇప్పుడు మనం కొంతమేరకు సహాయం చేయగల్గుతాము గానీ సంపూర్ణంగా వారికి సహాయం అందించే ప్రక్రియకు మాత్రం నాంది పలకము అనేది నా ఆలోచన.

రెండవ విషయం ఎవరైతే కౌలు రైతులుగా ఇప్పుడు గుర్తించబడ్డ వ్యక్తులకు మనం ప్రభుత్వం ద్వారా Crop Insurance Linkage ఏమైనా ఉందా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మూడవ విషయం, కొన్ని ప్రాంతాలలో సొసైటీలుగా ఉన్నాయి. ఆ సొసైటీ భూములను అనాదిగా వీరు కౌలుకు చేసుకుంటున్నారు. వీరికి కౌలు రైతులుగా గుర్తింపు రావడం లేదు, దానిపై సంపూర్ణమైన హక్కు కూడా రావడం లేదు. ఈ మూడు అంశాలను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరి పేట): అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ ఆదిమూలపు సురేష్ గారు, శ్రీమతి గౌరు చరితా రెడ్డి గారు, శ్రీ పోతుల రామారావు గారు మరియు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కౌలు రైతులు, పంట రుణాల విషయాలను సభ దృష్టికి తీసుకొనిరావడం జరిగింది.

ప్రధానంగా కౌలు రైతులకు ఐదు లక్షల కార్డులు ఇచ్చిన సందర్భంలో బ్యాంకులు మాత్రం ఇచ్చిన డేటాను అందరికీ అందచేసిన మాట వాస్తవం. సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చినవి కొన్ని వాస్తవాలు. ఇక్కడ భూయజమాని రాతపూర్వకంగా అంగీకారం గానీ మూజువాణి అంగీకారం గానీ అవసరం. ఈ రెండిట్లో కార్డులు ఇచ్చినపుడు భూయజమాని కూడా లోను తీసుకోవడం వల్ల కౌలుదారునికి డ్యూయల్ వస్తుంది. దాని నుంచి కొంత కౌలుదారులకు రుణం జారీచేసే విషయంలో  బ్యాంకర్స్ కొన్ని ఇబ్బందులకు గురవుతున్నారు. దానివల్ల భూయజమాని ఇచ్చేటటువంటి దానిని other purpose అని మెన్షన్ చేసి ఎవరైతే పంటవేస్తున్నారో వారికే ఇవ్వాలని బ్యాంకర్స్‌పై ఒత్తిడిని తీసుకొస్తున్నాం.

రెండవది, ఈదేశంలో ఎవరూ చేపట్టనటువంటి పథకాన్ని 6,000 మందికి ట్యాబ్స్ ఇచ్చాం. ఈ 6,000 మంది ట్యాబ్స్‌కు ఎప్పటికప్పుడు ఈ–బుకింగ్ చేస్తున్నాం. దీనివల్ల కౌలు రైతులు ఎవరు ఏ పంట వేశారో ఎప్పటికప్పుడు బ్యాంకర్స్‌కు కూడా వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఓపన్ చేసుకొనే పద్ధతి దేశంలోని 29 రాష్ట్రాలలో ఎక్కడాలేని విధానాన్ని చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అమలుచేస్తుంది. ఈ–బుకింగ్ వల్ల రాబోయే రోజుల్లో ఎవరైతే కౌలుదారులు ఉన్నారో వారికి బ్యాంకర్స్ కూడా వెంటనే రుణం మంజూరుచేసే వెసులుబాటు కూడా కల్పించడం జరుగుతోంది. దీనివల్ల రాబోయే రోజుల్లో ఈ సంవత్సరం ఐదు లక్షల

మందికి గారు 95,000 మంది రైతులకు మాత్రమే ఇవ్వడం జరిగింది. రూ.218 కోట్లు ఈరోజువరకు ఇచ్చారు. ఈ మార్చి నెల డేటా కూడా ఇంకా రావల్సిఉంది.

అదేవిధంగా 'ప్రధానమంత్రి పంటల బీమా పథకం' కూడా ఖరీఫ్ 2016ని అమలుచేయబడుతోంది. ఇందులో కౌలుదారులకు కూడా బీమా సౌకర్యం ఉంది. రైతులకు ప్రీమియం కూడా కేవలం రెండు శాతం మాత్రమే, మిగతాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించడం జరుగుతోంది. అన్ని పంటలకు కౌలురైతులకు వర్తిస్తుంది. రబీ సీజన్‌లో ప్రీమియం 1.5 శాతం మాత్రమే తీసుకోవడం జరుగుతోంది. ఈ నష్టపరిహారం మొదటగా కౌలు రైతులకు మాత్రమే ఇస్తున్నాం. రుణమాఫీ కూడా కౌలు రైతులకు ముందు ఇస్తున్నాం. భూయజమానికి లోన్ ఉన్నా, కౌలురైతుకు లోన్ ఉన్నా, కౌలురైతుకే ముందు debt redemption కూడా జమవేయడం జరిగింది.

పొగాకు గురించి గౌరవసభ్యులు శ్రీ పోతుల రామారావు గారు సభ దృష్టికి తీసుకొచ్చారు. టెనెంట్ వారికి ఏవిధంగా పొగాకు బోర్డులో పర్మిషన్స్ ఇవ్వాలో వాటిపై కూడా చర్యలు తీసుకుంటాం. ఇద్దరు సూసైడ్ చేసుకున్న వారి కుటుంబానికి అమౌంట్ రాలేదన్నారు. ఆ వివరాలు పంపిస్తే Three Men Committee Report ఒకసారి చెక్ చేసి క్లియర్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER: Question No: 2259.**

LAQ No.2259 (Starred)

Given Notice by:
Sri Vegulla Jogeswara Rao, MLA.

Will the Hon'ble Minister for Panchayat Raj be pleased to state?

**QUESTION**

a. whether it has been brought to the notice of the Government that the distance between Addankivarilanka Village in Mandapeta Constituency and Vanapalli Village in Kothapeta Constituency will be reduced by 25 KM if a bridge is constructed over Godavari-Thogarapayi situated between the said two villages;

b. If so, whether there is any proposal with the Government to construct the bridge; and

c. The measures being taken by the Government to construct the said bridge?

**PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (PROGS.I) DEPARTMENT**

**ANSWER**

a. Yes, Sir.
b. No, sir.
c. This matter would be examined and suitable action would be taken accordingly.

**MR.SPEAKER: Question No: 2481.**

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ ః వివరాలు అన్నీ మాట్లాడారు రవి గారూ. Do you want to say anything additional?

SRI GOTTIPATI RAVI KUMAR (ADDANKI): Yes sir, I want say something additional. మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. కౌలురైతులను గుర్తించేటప్పుడు భూయజమాని కూడా పత్రంపై సంతకం పెట్టాలని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో భూయజమానులు ఎక్కడ కూడా మేము కౌలుకు ఇచ్చామనే పత్రాన్ని ఇవ్వడం లేదు. మీకందరికీ తెలుసు A.P. Land License Cultivators Act ప్రకారం Jain Joshi గారు ఇచ్చిన సూచనల ప్రకారం ఎవరు కూడా భూయజమానులు పెట్టరు కాబట్టి ఎవరైతే భూమిపై వ్యవసాయం చేస్తున్నారో ప్రభుత్వ రెవిన్యూ, వ్యవసాయ శాఖా అధికారులు ఇద్దరూ కలిసి వెళ్లి గుర్తించి వారందరికీ లైసెన్సులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆవిధంగా లైసెన్సులు ఇవ్వకపోవడం వల్ల, గ్రామీణ ప్రాంతాలలో (దాదాపు ఇక్కడ ఉన్న వారందరం రైతు కుటుంబాల నుంచి వచ్చాం) దాదాపు 50 శాతం ఇవాళ రైతులు కౌలుకు తీసుకొని చేస్తున్నారు. 50 శాతమంటే దాదాపు 40 నుంచి 45 లక్షల రైతు కుటుంబాలుంటే మినిమం 15 శాతమైనా ఇవాళ రైతు కుటుంబాలున్నాయి. మీరు వారిని గుర్తించింది ఐదు లక్షల మందినే. నేనడిగేది ఏమంటే, దాదాపు 15 లక్షల రైతు కుటుంబాలు కౌలుకు చేస్తుంటే కేవలం ఐదు లక్షల మందినే గుర్తించారు. అందులో లక్షమందికే కౌలుదారు కార్డు ఇవ్వడం జరిగింది. ఈ రాష్ట్రంలో కౌలురైతులు ఎవరైతే ఉన్నారో, వ్యవసాయం ఎవరైతే చేస్తున్నారో పూర్తిగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కువ శాతం కౌలురైతులే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కౌలురైతులుగా గుర్తింపు లేకపోవడం వల్ల, ఆత్మహత్యలు చేసుకున్న రైతులను గుర్తించలేకపోతున్నాం. వారికి నష్టపరిహారం కూడా రావడం లేదు. ఏవైతే ప్రభుత్వ పథకాలున్నాయో ఆ పథకాలు ఒక్కటి కూడా కౌలురైతులకు అందడం లేదు. కేవలం లక్షమందికి మాత్రమే మీరు గుర్తింపు కార్డులు ఇచ్చారు. తక్షణమే ఈ కౌలురైతులను గుర్తించేందుకు అధికారులను. . . మొన్న పెట్టారు.

(ఈ సందర్భంలో మాట్లాడుతున్న సభ్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు కొన్ని పేపర్లను రెఫర్ చేశారు)

ఒక్క నిమిషం అధ్యక్షా, Multi Purpose విస్తీర్ణ అధికారులని పెట్టారు. వీరి ద్వారా మీరు కౌలు రైతులను గుర్తిస్తున్నారు. వీరికి సామర్థ్యం ఉందా? 15 లక్షల మంది కౌలురైతులను గుర్తించే సామర్థ్యం వీరికి ఉందా? వీరిని నియమించి గుర్తింపు చేయడమంటే ఎప్పటికీ కాదు. కౌలు రైతుల సమస్యలు మీరు ఎప్పటికీ తీర్చలేరు. కనుక, పటిష్టమైన ప్రణాళికతో కౌలురైతులను కచ్చితంగా గుర్తించాలి.

మిస్టర్ స్పీకర్ : ఒకే.

శ్రీ గొట్టిపాటి రవికుమార్ : వీరి ఆత్మహత్యలు నివారించాలి. ఇవాళ రాష్ట్రంలో ఎక్కువగా వ్యవసాయం చేస్తున్న. . .

(మైక్ కట్‌చేయబడింది. )

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు రవికుమార్ గారు తీసుకొచ్చిన అంశంలో ఎక్కడ కూడా భూయజమాని రాతపూర్వకంగా మేజర్‌గా ఇవ్వడం లేదు. కొంతమంది మాత్రమే రాతపూర్వకంగా ఇస్తున్నారు. కొంతమంది లోపాయికారిగా ఒప్పందం చేసుకున్నారు. ఐదు లక్షలు కాదు, లోపాయికారి ఒప్పందం చేసుకున్న వారు ఎటువంటి ఎవిడెన్స్ లేకుండా కౌలుదార్లు దాదాపు 16,25,000 ఉంటారనేది ఒక అంచనా వేయడం కూడా జరిగింది. అందులో పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు 3,55,000 మంది కౌలురైతులున్నారు. తూర్పు గోదావరిలో 2,43,000 మంది కౌలురైతులున్నారు. ఆవిధంగా కృష్ణాలో సుమారు 2,00,000, గుంటూరులో 1,75,000, ప్రకాశం 1,20,000 ఉన్నారు. ఈవిధంగా లోపాయికారి ఒప్పందం చేసుకొని ఎటువంటి ఆధారాలు లేకుండా కౌలు చేస్తున్న రైతులున్నారు.

రెండవది, MPEO లు ఎంతమేరకు చేస్తారన్నది గౌరవసభ్యులు సభ దృష్టికి తీసుకొరావడం జరిగింది. ప్రతి 1,000 హెక్టర్లకు కూడా ఒక ఎంపీఈఓని ఎంపిక చేయడం జరిగింది. వారు ఎప్పటికప్పుడు ఈ–బుకింగ్ ద్వారా CM CORE Dashboard కు ఏరోజుకారోజు పంపడం జరుగుతోంది. ఈరోజుకు 98 శాతం డేటా కూడా అప్‌డేట్ అయ్యింది.

**9.40AM (5)**

ఆ విధంగా ఏ రోజుకి ఆరోజు కౌలు రైతు వేసినా అది feed అవుతుంది. కౌలు రైతు కాకుండా భూ యజమాని వేసినా కూడా అది ఫీడ్ అవడం జరుగుతుంది. అందుకని ఈరోజుకి

చూసుకుంటే rabiలో sone area 25,58,674 హెక్టార్లు మన టార్గెట్ అయితే ఈరోజు వరకు sone area 23,25,416 హెక్టార్లు. దానికి C.M CORE Dashboard ద్వారా ఈరోజుకి 22,86,507 హెక్టార్లు ఈ-బుకింగ్ చెయ్యడం జరిగింది. ఆ విధంగా 98.33శాతం ఈ-బుకింగ్ చెయ్యడం జరిగింది. ఇది దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటిది చంద్రబాబునాయుడి గారి నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతుంది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

MR.SPEAKER: Q.No.2481 Minister for Mines.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

(శ్రీవై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు.)

MR.SPEAKER: Yes.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, మంత్రిగారు ఇంతకుముందు మాట్లాడుతూ 16,25,000మంది కౌలు రైతులు ఉన్నారు అని అన్నారు. చివరకు పంట రుణాలను పొందిన కౌలు రైతులు ఎంతమంది అని అంటే 95,299మంది అని అన్నారు. ఎక్కడ 16,25,000 ఎక్కడ 95,299. వీళ్లకి ఇచ్చిన రుణాల మొత్తం ఎంత అంటే మంత్రిగారు నోట్లోంచి వచ్చినది రూ.218 కోట్లు. మంత్రిగారు నోట్లోంచి వచ్చిన ఇంకొక దానికి కూడా క్లారిఫికేషన్ కావాలి. కౌలు రైతులకు సంబంధించి రుణాలు మాఫీ చేశామని ఆయన నోట్లోంచి మాట వచ్చింది. కౌలు రైతులకు సంబంధించి 16,25,000మందిలో 95,299మందికే మీరు రుణాలు ఇచ్చిన పరిస్థితి కనిపిస్తోంది. ఇంత తక్కువ మందికి రుణాలు ఇచ్చినా కూడా మీరు ఎంతమందికి మాఫీ చేశారని అని నేను గౌరవ మంత్రిగారిని అడగదలుచుకున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడిన దానికి సమాధానంగా నేను చెప్పేదేమంటే ఈ రాష్ట్రంలో 2011వ సంవత్సరం నుంచి ఎల్.ఇ. కార్డులు ప్రవేశపెట్టడం జరిగింది. ఆ రోజు నుంచి చూసుకుంటే 4,13,797 కార్డులు 2011-12లో ఇష్యూ చేశారు. 2012-13 సంవత్సరంలో 3,25,077 కార్డులు ఇష్యూ చేశారు. 2013-14 సంవత్సరంలో 3,84,621, 2014-15 సంవత్సరంలో 3,39,214మంది కౌలుదార్లకు కార్డులు ఇష్యూ చేశారు. 2015-16 సంవత్సరానికి వచ్చేటప్పటికీ 5,00,275. వాస్తవంగా గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పినట్లు 16,25,000 అనేటటువంటిది లోపాయికారి ఒప్పందాలతో

జరుగుతున్నటువంటిది. ఈ 16,00,000 అనేటటువంటి డేటా ఈ ఒక్క సంవత్సరం వచ్చింది కాదు. గతంలో కూడా ఈ 16,25,000 ఉంది. ఎల్.ఇ. కార్డులు పొందినటువంటి వారి సంఖ్య 5 లక్షలు మాత్రమే. ఈ 5 లక్షల్లో కూడా రాతపూర్వకంగా ఇచ్చినటువంటి వాళ్లకు, రాతపూర్వకంగా లేకుండా మూజువాణిగా చెప్పినటువంటి వాళ్లకు మాత్రమే కార్డులు ఇవ్వడం జరుగుతుంది. ఈ 16 లక్షల్లో 5లక్షలు పోను మిగతా రైతులు వాళ్లకి unofficialగా కొనసాగుతున్నారు. ఈ 16,25,000 ఈ ఒక్క సంవత్సరం వచ్చింది కాదు. గత 5,6 సంవత్సరాల నుంచి కూడా చూపెడుతున్నటువంటిది. అదేవిధంగా రెండవది గౌరవ ప్రతిపక్షనాయకులు కౌలు రైతులకు ఎంతమంది రైతులు రుణమాఫీ పొందారు అనేటటువంటిది అడగడం జరిగింది. కౌలు రైతుల Eligible loan accounts వచ్చేటప్పటికీ 79,366 అకౌంట్లు వచ్చాయి. రైతులు వచ్చేటప్పటికీ 70,691 వచ్చింది. దీనికి గాను టోటల్ వేవర్ అమౌంట్ రూ.204కోట్ల 3లక్షలు. దానికి ఇప్పటివరకూ కూడా రూ.119కోట్ల 96లక్షలు జమవేయడం జరిగింది. అంటే రూ.204కోట్ల 3లక్షలకు గాను రూ.119కోట్ల 96లక్షలకి జమవేయడం జరిగింది. ఆవిధంగా చూసుకుంటే ఈరోజుకి గౌరవ ప్రతిపక్షనాయకులు అడిగినటువంటి దానికి ఈ 16లక్షల 25వేలు unofficial ఉన్నారు. బ్యాంక్స్ కూడా ముఖ్యమంత్రిగారి డైరక్షన్‌తో బ్యాంకర్స్, డిపార్ట్‌మెంట్ మరియు స్పెషల్ సి.ఎస్.ల ఆధ్వర్యంలో ఈ మధ్య కమిటీ వేసి కొన్ని సూచనలు కూడా చేశారు. కౌలు రైతులకి ఇప్పుడున్నటువంటి 20,25శాతం అధిగమించడానికి మార్గదర్శకాలు ఉంటే ఏవిధంగా రుణం ఎక్కువ విడుదల చెయ్యడానికి వీలు అవుతుంది అనేటటువంటి దాంట్లో వాళ్లు కనిష్టంగా 3సంవత్సరాలు కౌలు ఉంటే మేము ఎక్కువ రిలీజ్ చేస్తామనేటటువంటిది తీసుకురావడం జరిగింది. అందుకనే ఈ సంవత్సరం ఈ–బుకింగ్ ద్వారా ఎవరైతే పంట వేశారు, ఏ పంట వేశారు దానిమీద ఈ సంవత్సరం ఎక్కువ ఒత్తిడి చేసి కౌలురైతులకి రుణాలు ఇప్పించేటటువంటి ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయడం జరుగుతుంది.

**MR.SPEAKER: Q.No.2481**

(వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు. )

మామూలుగా ఒకొక్క క్వశ్చన్‌కి గంటసేపు పడుతుంది మనకి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః క్లారిఫికేషన్ అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః ఒక గంటలో పది క్వశ్చన్లు చెయ్యాలంటే you have to cooperate with us.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, మన రాష్ట్రంలో మొత్తం ఎన్ని కార్డులు కౌలు రైతులకి సంబంధించి ఉన్నాయి అని మంత్రిగారిని అడగదలుచుకున్నాను. 16,25,000మందికి కార్డులు ఉన్నాయా, లేవా అని నాకు ఇంకా అర్థం కాలేదు. మొత్తం మీద రాష్ట్రంలో ఇప్పటివరకూ ఎన్ని కౌలురైతుల కార్డులు ఉన్నాయి?

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః గౌరవ ప్రతిపక్షనాయకులు అడిగినటువంటి దానికి 2011 నుంచి year wiseగా ఎన్నికార్డులు ఉన్నాయనేటటువంటిది చెప్పడం జరిగింది. 2015-16నాటికి 5 లక్షల 275మంది ఎల్.ఇ. కార్డులు పొందినటువంటి రైతులు ఉన్నారు. 16 లక్షల్లో ఈ ఐదు లక్షలు పోను మిగతా వాళ్లంతా కూడా లోపాయికారి ఒప్పందంతో ఉన్నటువంటివారే తప్ప authorized కానటువంటి వారు. సమాచారం ఇది అధ్యక్షా.

**MR.SPEAKER: O.K. Question No.2481 Minister for Mines.**

**ప్రశ్న నెం.2481 (37)**

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్‌రాజు, ఎంఎల్ఏ,**

**గౌరవనీయులైన మహిళాభ్యుదయం & శిశు సంక్షేమం, గనులు & భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

అ) శ్రీకాకుళం జిల్లాలో మినరల్ బీచ్ శాండ్ మైనింగును చేపట్టడమవుతున్నదా ; అయితే, ఆ వివరాలేమిటి ;

ఆ) శ్రీకాకుళం జిల్లాలో బీచ్ శాండ్ మైనింగ్‌లో కంపెనీ ద్వారా జరిగిన ఏవేని అవకతవకల గురించి ప్రభుత్వానికి తెలుసా;

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి;

**మహిళాభ్యుదయం & శిశు సంక్షేమం, గనులు & భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత) ః**

అ) అవునండీ, శ్రీకాకుళం జిల్లాలో బీచ్ శాండ్ మినరల్స్ కోసం రెండు మైనింగు లీజులను మెసర్స్ ట్రాన్స్‌వరల్డ్ గార్నెట్ ప్రైవేట్ లిమిటెడ్(టిజిఐపిఎల్) & మెసర్స్ ఈస్ట్ వెస్ట్ మినరల్ శాండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వరుసగా 94.085 హెక్టార్లు & 720 హెక్టార్ల విస్తీర్ణాన్ని కలిగి ఉన్నాయి.

ఆ) కొన్ని అవకతవకలను ప్రభుత్వం దృష్టికి తేవడమయింది.

ఇ) మెసర్స్ ఈస్ట్‌వెస్ట్ మినరల్ శాండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పాల్పడిన కొన్ని అవకతవకలపై నివేదిక అందింది. 1960, ఖనిజ రాయితీ నియమావళి ప్రకారం కార్యవిధానాన్ని తగురీతిగా పాటిస్తూ ప్రభుత్వం చర్య తీసుకుంటున్నది.

మిస్టర్ స్పీకర్‌: విష్ణుకుమార్‌రాజు గారూ.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం నార్తు): అధ్యక్షా, మంత్రివర్యులు చెప్పిన సమాధానం సభ్యులందరూ కూడా వినడానికి ఇది ఏదో చాలా చిన్న విషయం కింద very casual answer కింద అనిపిస్తోంది. తమరు కూడా కొంచెం దయచేసి వినాలి. ఇది ఏమిటంటే దేశం మొత్తంలో కూడా కుంభకోణాలలో ఆంధ్రరాష్ట్రంలో ఎంత పెద్ద కుంభకోణం జరిగిందంటే ఇంత అన్యాయం ఎక్కడా జరగలేదు. దేశం మొత్తం మీద ఇదివరకు గాలి జనార్ధన్ రెడ్డి మైనింగ్ అక్రమాలు ఎట్లాగైతే జరిగి బయటికి వచ్చాయో, బొగ్గు మీద, మైనింగ్‌లో అవకతవకలు జరిగాయో, టు–జీ స్పెక్ట్రమ్ కుంభకోణం ఎట్లాగైతే జరిగిందో దానికంటె ఎక్కువ ఇది. ట్రైమాక్స్ మినరల్స్ అని చెప్పి ఆ పేరుతోటి ఈస్ట్‌వెస్ట్ మినరల్స్ లిమిటెడ్‌కి అంతకుముందు ఇవ్వడం జరిగింది. ఇది చూడడానికి ఎలా ఉందంటే వాళ్ల పేరు చెబితేనే కూడా అన్ని రాజకీయ పార్టీల నేతలు కూడా భయపడిపోతారు. ఎవ్వరూ కూడా ముందుకురారు. ఇక్కడ మైనింగ్ డిపార్ట్‌మెంట్ మీద చర్యలు తీసుకుని వాళ్లు విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌కి వెళ్లి, వాళ్లకి ఇచ్చిన ఎన్.ఓ.సి ప్రకారం అక్కడ మైనింగ్ చేస్తున్నారా లేదా అని చర్య కూడా తీసుకోవడం లేదు. కేవలం మూడు నెలల క్రితం మా దృష్టికి ఎవరో తీసుకువచ్చి భయ్యా కొంచెం దయచేసి రక్షించండి, రాజకీయ నేతల నుంచి రక్షించండి. ధర్మాన్ని కాపాడండి. ఆంధ్రరాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతుంటే మీరు కూడా చూస్తూ ఊరుకుంటే ఎట్లాగా అని నా దగ్గరకు రావడం జరిగింది. వెంటనే నేను పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో అప్పడున్నటువంటి ఛైర్మన్ శ్రీ భూమా నాగిరెడ్డిగారితో చెప్పి మేము మీటింగులో పెట్టి అక్కడికి విజిట్ చెయ్యడం జరిగింది. ఆ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులందరూ కూడా అక్కడికి వచ్చారు. అది అదృష్టం. విచిత్రమేమిటంటే, అక్కడ సైట్ విజిట్ చేద్దామని అడగడం జరిగింది. వాళ్లు చెప్పిన సమాధానం ఏమిటంటే మీరు వెళ్లడానికి అవకాశం ఉండదు. ఇక్కడ రోడ్డు లేదు. మీరు కార్లో వెళ్లడానికి కుదరదు అని చెప్పారు. అయినప్పటికీ ఫర్వాలేదు నడిచేవెళ్తాం అని చెప్పి చూస్తే అది మంచి బ్రహ్మాండమైన రహదారి. అద్భుతంగా ఉంది. నాలుగుకార్లు పక్కపక్కన వెళ్లినా సరే ఏవిధమైన ఇబ్బంది లేదు.

**9.50am(6)**

అక్కడకు మేము వెళ్లి చూస్తే, పెద్ద పెద్ద ప్రొక్లైన్స్‌తో, హెవీ మిషనరీతో తవ్వుతున్నారు. ఎక్కడ తవ్వుతున్నారని అడగటం జరిగింది. అది సర్వే నెం .216, వత్సవలస గ్రామం, గారమండలం, శ్రీకాకుళం జిల్లా. దీనికి పర్మిషన్ ఉందా అని అడుగగా, అసిస్టెంట్ డైరెక్టరు పర్మిషన్ లేదని చెప్పారు. అదేమిటి పర్మిషన్ లేకుండా తవ్వుతున్నపుడు, మీరు ఎలా చూస్తు ఉరుకున్నారని అని అడగటం జరిగింది. అప్పుడు జాయింట్ కలెక్టరు గారు కూడా ఉన్నారు. ఆయన చెప్పిన సమాధానం వింటే బుర్ర పాడైపోయింది. వాళ్లు చెప్పిన సమాధానం ఏమిటంటే, 2006వ సంవత్సరం నుంచి జరుగుతుంది. నేను చాలా చిన్న వ్యక్తినండీ. నేను సమాధానం ఎట్లా చెబుతాను. ఇంత పెద్ద కంపెనీ, పెద్ద పెద్ద నేతలతో సంబంధాలున్న వ్యక్తికి మేము ఎక్కడ అపుతామని వాళ్లు చెప్పడం జరిగింది. కలెక్టరు ఆఫీసుకు వెళ్లిన తరువాత అక్కడ మిటీంగ్ పెట్టడం జరిగింది. మీటింగ్‌లో జరిగిన వాస్తవాలు ఏమిటంటే, వీళ్లు చేసిన దుర్మార్గపు పనులు అన్ని, ఇన్నీ కాదు. 1300కోట్ల రూపాయల విలువైన ఎక్స్‌పోర్టులు, 93కంపెనీల ద్వారా 40దేశాలకు ఎక్స్‌పోర్టు చేశారు. కానీ, తవ్వింది మాత్రం NOCలు లేని చోట. మీ స్వస్థలంలో తవ్వి, ఎక్స్‌పోర్టు చేస్తే, ప్రభుత్వం దృష్టికి రాలేదు కాబట్టి ప్రభుత్వం ఏమీ చేయలేదు. మైనింగ్ డిపార్ట్‌మెంట్, విజిలెన్స్ వాళ్లు ఎవ్వరన్నా శాండ్ బండిని పట్టుకొని ఇంటికి తీసుకువెళ్లితే, పట్టుకొని కేసు పెట్టి, లోపలకు తోస్తారు. ఇక్కడ వేల వేల కోట్ల రూపాయలు ఖనిజం, మన ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన ఖనిజం అన్యాయంగా, అక్రమంగా తరళి వెళ్లిపోతుంటే, శుభ్రంగా వీళ్లకు రహదారి పర్మిట్స్ ఇచ్చి, బ్రహ్మాండంగా ఆదరణ ఇచ్చి వాళ్లు పంపిండం జరిగింది. 1200కోట్ల రూపాయల ఖనిజం వాళ్లకు No Objection లేని చోట్ల తవ్వి, అక్రమాలకు పాల్పడింది. అసలు విషయం ఇంకొకటి ఉంది. (మైకు కట్ చేయబడింది).

మిస్టర్ స్పీకర్: రాజుగారూ, ఒక క్వశ్చన్ మీద ఎంతైనా మాట్లాడవచ్చు. ప్లీజ్ వినండీ. ప్రతి క్వశ్చన్ కూడా ఎవరైనా గంట సేపు మాట్లాడవచ్చు. పది క్వశ్చన్‌లు ఒక గంటలో పూర్తి చేయాలంటే, మిగతా క్వశ్చన్స్ అన్ని పోతాయి. Please be brief.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, ఇది కుంభకోణం. చాలా brief గా ఉంటాను. దయచేసి నన్ను అపార్థం చేసుకోవద్దు.

మిస్టర్ స్పీకర్: నా బాధ కూడా మీరు అర్థం చేసుకోండి.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, ఇప్పుడు దాంట్లో మోనోజైట్ మరియు థోరియం నిల్వలున్న మెటిరియల్, దాని వాల్యు ఇంటర్నెషనల్ మార్కెట్‌లో 12వేల కోట్ల రూపాయలు,

9700 టన్నులు అక్కడ నిల్వ ఉందని, వాళ్లు చెప్పడం జరిగింది. కానీ, ఆశ్చర్యం ఏమిటంటే, ఇంత వాల్యు ఆఫ్ మెటిరియల్ ఎక్స్‌పోర్టు చేసినప్పటికి ప్రభుత్వానికి వచ్చేది శూన్యం. ముష్టి రెండు శాతం మాత్రమే. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేస్తే దానికంటే ఎక్కువ తీసుకుంటున్నారు. ఈ రెండు శాతం ప్రభుత్వానికి రాయల్టీ కింద వస్తుంది. నేను ఇచ్చే సజెషన్ ఏమిటంటే, ఈ మెటిరియల్ వాల్యు 12వేల కోట్ల రూపాయలుంది. అది రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వానికి అప్లికేషన్ పెట్టినట్లయితే, ఆ ఖనిజ సంపద ఆంధ్ర రాష్ట్ర ప్రజలది కాబట్టి దానిని మనం ఇక్కడే ప్రాసెస్ చేసి ఎక్స్‌పోర్టు చేస్తే బాగుంటుందని నా సూచన. ఏదైతే 1200కోట్లు దుర్మార్గంగా, అన్యాయంగా ఎక్స్‌పోర్టు అయ్యి, వేరే వాళ్ల ల్యాండ్ తవ్వి, ఎక్స్‌పోర్టు చేసిన దానికి డబ్బు కూడా ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వానిది. ఎవరైతే ఈ మైనింగ్ చేశారో, ఆ రెండు కంపెనీలు కలిసి అన్యాయంగా చిన్న చిన్న ట్రేడర్లు, రైతుల దగ్గర నుంచి తీసుకున్నారో ఆ భూమిని దానికి సంబంధించిన రైతులకు, పట్టాదారులకు ఇవ్వవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అది ఒక్కటే కాకుండా, ఎన్ని సార్లు విజిలెన్సు డిపార్ట్‌మెంట్ దీని మీద ప్రయత్నించిందనే విషయం అడగవలసిన బాధ్యత నాకు ఉంది. విజిలెన్స్‌లో జరిగిన అక్రమాలు అన్ని ఇన్ని కాదు. ఏదో పట్టుకుంటారు. పట్టుకున్న తర్వాత ఐదు సార్లు పెనాల్టి అని చెప్పి మంత్రిగారి దగ్గరకు పంపిస్తారు. కానీ, అక్కడ మధ్యలో appeal సిస్టమ్ లేదు. దీని మీద చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుండేది, కానీ దురదృష్టం కొద్దీ ఆయన ఇక్కడ లేరు. మంత్రివర్యులందరూ ఉన్నారు. దీని మీద reforms తీసుకువస్తే బాగుంటుంది. ఆ రిఫార్మ్స్ తీసుకురాకపోతే అన్యాయంగా ప్రజలు బలైపోతారు. దయచేసి దీని మీద ప్రభుత్వం ఏ చర్య తీసుకుంటుందో, ఆ ఫ్యాకర్టీ మూస్తున్నారా అని తప్పనిసరిగా ఒక నివేదిక సమర్పించి, ఇక్కడ అందరికీ కూడా సబ్‌మిట్ చేయాల్సిందిగా మీద్వారా నేను కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః లక్ష్మి దేవమ్మా గారూ.

శ్రీమతి గుండా లక్ష్మీదేవిః అధ్యక్షా, నా నియోజక వర్గంలోనే ఈ ట్రైమాక్స్ ఫ్యాక్టరీ ఉంది. దాంట్లో ఎటువంటి అవకతవకలు జరిగాయనేది విష్ణుకుమార్ రాజుగారు ఇప్పుడే చెప్పారు. దాని మీద మీరు ఎటువంటి చర్యలు తీసుకున్నా నాకు అభ్యంతరం లేదు కానీ, ఆ ఫ్యాక్టరీ మీద మూడువేల మంది కార్మికులు బ్రతుకుతున్నారు. వాళ్ల ఉపాధిని మీరు కోల్పోనివ్వకుండా చూడాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః అప్పల నాయుడు గారూ.

డా.కొండపల్లి అప్పల నాయుడు : అధ్యక్షా, ఈరోజు మన ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తర ఆంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు బాగా వెనుకబడి ఉన్నాయి. సభ్యులు విష్ణుకుమార్ రాజుగారు ఏదైతే చెప్పారో, దాని ప్రకారం మైన్స్‌లో గానీ, ఇంకొక దానిపై గానీ reforms తీసుకువస్తే మాత్రం చాలా బాగుంటుంది. ముఖ్యంగా, ఈ బీచ్ శాండ్ మీద ఆధారపడి ఆ చుట్టు ప్రక్కల పేద ప్రజలందరూ కూడా చాలా వరకు ఉపాధి పొందుతున్నారు. కాబట్టి ఈ బీచ్ శాండ్ మీద ఎంక్వైరీ చేసినా, మరేది చేసినా సరే ఆ పరిశ్రమలను కంటిన్యూ చేస్తే, ఆ రెండు జిల్లాల్లో ఉండే పేద ప్రజలకు ఉపాధి దొరుకుతుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: శివాజి గారూ.

శ్రీ గౌతు శ్యాంసుందర్ శివాజి (పలాస) : అధ్యక్షా, రాజుగారు చెప్పింది ఒక ప్రత్యేకమైన విషయం. అది ఉండాలి, ఉండకూడదు అనే దాని కంటే కూడా పర్మిషన్ లేని ప్రాంతాల్లో భారీ ఎత్తున తవ్వకాలు జరుగుతున్నాయనే విషయం మనం గుర్తుంచుకోవాలి. అది నిజంగా మా దృష్టికి ఇంతవరకు రాకపోవడం మా దురదృష్టమే. ఆవిషయంలో మంత్రిగారు క్లారిఫికేషన్ ఇవ్వాలి. అసలు పబ్లిక్ అకౌంట్స్ కమిటీనే వెళ్లినప్పుడు వాళ్లు ప్రత్యక్షంగా కళ్లతో చూశారు. పర్మిషన్ లేని ప్రాంతాల్లో జరుగుతుందని, దానికి నేను అంగీకరించే స్థితిలో లేను. దానికి మంత్రి గారు ఎంక్వైరీ జరపాలి. పర్మిషన్ ఇచ్చారు. ఇచ్చిన దగ్గర చేసుకోనివ్వండి. ఇవ్వని దగ్గర కూడా చేసుకోవడం ఒకటి. తర్వాత అక్కడ భూమలు కూడా కొన్నారు. వాటిని ఏవిధంగా కొన్నారు. కొన్న భూములు తాలుకా వివరాలు మంత్రిగారు తెలుసుకొని సభకు అందజేయాలని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

(ఆ సందర్భంలో శ్రీ విష్ణు కుమార్ రాజు మైకు లేకుండా ఒక చిన్న పాయింట్ అని అన్నారు.)

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి): అధ్యక్షా, గౌరవ సభ్యులు విష్ణుకుమార్ రాజు గారు అడిగిన ప్రశ్నలు సప్లమెంటరీకి సంబంధించినవి. ప్రభుత్వం చాలా ట్రాన్సపరెంట్‌గా పనిచేస్తుంది. ఏ వ్యక్తులకు గానీ, ఎవరికీ భయపడే ప్రసక్తి లేదు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఖజానాకు సంబంధించి ప్రజల సంపదను ఎవరు కొల్లగొట్టినా ఎవరు నష్ట పరచాలని చూసినా ఎవరినీ ఉపేక్షించే సమస్య లేదు. చాలా ట్రాన్సపరెంట్‌గా నడుస్తుందన్న విషయాన్ని గౌరవ

సభ్యులకు తెలియజేస్తున్నాను. అక్కడ 720హెక్టార్లు ఉంది. శ్రీకాకుళం జిల్లా గార్ల మండలంలో నాగావళి సంగమం వద్ద శ్రీ కూర్మంలో సర్వే నెం.1042 దక్షిణాన ఈ మెస్సర్స్ ట్రాన్స్‌వెల్ గార్నెట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారికి 0.924చ.కిలోమీటర్ల మైనింగ్‌ను లీజుకు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం అక్కడ పనిచేస్తుంది. మెస్సర్స్ ట్రైమాక్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మైనింగ్ లీజు. ఇది కూడా గార్లమండలం వత్సవలస గ్రామంలో నెం.141, 142 మరియు 162 సర్వేలకు సంబంధించి 7.20చ.కిలోమీటర్లలో ఇది పనిచేస్తుంది. గౌరవ సభ్యులు చెప్పినది 720 హెక్టార్లల్లో మొత్తం ఈస్ట్ వెస్ట్‌ంతా పనిచేస్తుంది. 562కు NOC ఉంది. అది కరెక్టు. 158కు NOC లేదు. ఈ తవ్వకాల్లో అవకతవకలు జరుగుతున్నాయని మా దృష్టికి వస్తే ఇమ్మిడియట్‌గా విజిలెన్సు డిపార్ట్‌మెంట్ ఎంక్వైరీలోకి వెళ్లడం జరిగింది. ఆ రిపోర్టు ప్రభుత్వానికి రాలేదు. ఆ రిపోర్టు డిఎన్‌జి స్థాయిలో వచ్చింది. ఇమ్మిడియట్‌గా ఎక్కడైతే అవకతవకలు జరుగుతున్నాయో ఆ ప్రాంతానికి మైనింగ్ రద్దు చేస్తామని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

**ఉ.10.00 (7)**

ఎన్‌ఓసి లేనిచోట ఎక్కడైతే మైనింగ్ జరిపి ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్నారో డెఫినిట్‌గా అలాంటి వారి మీద చర్యలు తీసుకుంటామని సభాముఖంగా తెలియజేస్తున్నాను. అలాగే పిఎసి వారు 6.1.2016న వెళ్లారు. ఆ కమిటీ రిపోర్టు గవర్నమెంటుకు రావలసివుంది. ఈ రెండూ గవర్న మెంటుకు వచ్చాక ప్రభుత్వపరంగా మేం యాక్షన్ తీసుకుంటాము. మోనోజైట్ విషయం చెప్పారు. యాక్చువల్‌గా బీచ్ శాండ్‌లో సిలిమినైట్, రూటైల్, జిర్కాన్, ఇలిమినైట్, గార్నెట్ అనే ఐదు మినరల్స్ ఉంటాయి. ఇలిమినైట్ ద్వారా టైటానియం తయారు చేస్తారు.

అధ్యక్షా, సిఎమ్‌హేజ్ జస్ట్ నౌ ఆర్డర్డ్ విజిలెన్స్ ఎంక్వయిరీ ఆన్ దిస్ మ్యాటర్. మోనోజైట్ అన్నది ఆటమిక్ ఎనర్జీ డిపార్ట్‌మెంట్ కంట్రోల్‌లో ఉంటుంది. వీళ్లు ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తుంటారు. వారి ద్వారా మోనోజైట్ విషయంలో గౌరవ సభ్యులు సూచించినట్లు కచ్చితమైన విచారణ డెఫినిట్‌గా జరిపిస్తామని సభకు హామీ ఇస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీమతి లక్ష్మిదేవమ్మ గారు, అప్పలనాయుడు గారు ప్రస్తావించినట్లు అక్కడివారికి ఉపాధి పోకుండా చూస్తాము. అట్లాగే పెద్దలు శివాజి గారు, విష్ణుకుమార్ రాజు గారు ప్రస్తావించినట్లు పర్మిషన్ లేని ప్రాంతాల గురించి మేం డెఫినిట్‌గా క్లారిటీ ఇస్తాము. ఎన్‌ఓసీ లేకుండా అక్రమ మైనింగ్ చేస్తున్నారో దానిని స్టాప్ చేయిస్తాము. ఆర్డర్స్ ఇస్తాము. మాకు రిపోర్ట్స్ వచ్చిన వెంటనే ప్రభుత్వానికి నష్టపరుస్తున్న వారెవరైనా సరే వారి మీద యాక్షన్ తీసుకుంటామని తెలియజేస్తు న్నాను.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నంబర్ 2370 ఈజ్ పోస్ట్‌పోన్డ్ అట్ ది రిక్వెస్ట్ ఆఫ్ ది మెంబర్.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్ః రాజు గారూ, ప్లీజ్... వన్ సెకండ్, చీఫ్ మినిస్టర్ గారు ఎంటైర్ ఇష్యూ మీద విజిలెన్స్ ఎంక్వయిరీ చేయిస్తామని ప్రకటన చేశారు. ఇక దేనిమీద చర్చ?

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః కోట్లాది రూపాయల అవినీతి జరిగింది అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్ః అవన్నీ కూడా ఎంక్వయిరీలోకి వస్తాయి కదా? ఎంక్వయిరీ ఇన్క్లూడ్స్ ఎవ్రీథింగ్.... మీరు డీటెయిల్డ్‌గా మాట్లాడారు. అవన్నీ ఎంక్వయిరీలో తేలుతాయి కదా? క్వశ్చన్ నంబర్ 2370 ఈజ్ పోస్ట్‌పోన్డ్ అట్‌ది రిక్వెస్ట్ ఆఫ్ ది మెంబర్. క్వశ్చన్ నెంబర్ 2263 మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.... ఫ్రమ్ నౌ ఆన్‌వర్డ్స్ సింగిల్ సప్లిమెంటరీస్ ప్లీజ్....

ప్రశ్న నెం. 2263

సర్వశ్రీ
రావు వెంకట సుజయ్ కృష్ణ రంగా రావు,
కొరముట్ల శ్రీనివాసులు,
అనిల్ కుమార్ పోలుబోయిన,
కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,
ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో 2014-15, 2015-16 సంవత్సరంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన పంట విస్తీర్ణం ఎంత ; ఆ వివరాలేమిటి ;

బి) పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఏదేని నష్టపరిహారాన్ని చెల్లించిందా ; అయితే, ఇప్పటివరకు చెల్లించిన నష్టపరిహారం ఎంత ; ఇంకా చెల్లించవలసిన నష్టపరిహారం ఏదైనా ఉన్నదా ;

సి) కేంద్ర ప్రభుత్వం ఏవేని నిధులను మంజూరు చేసిందా ; అయితే, ఆ వివరాలేమిటి ;

డి) ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఏవేని వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడమయిందా ; అయితే, ఆ వివరాలేమిటి ?

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (వ్యవసాయం, అగ్రి ప్రాసెసింగ్, మార్కెటింగ్ & గిడ్డంగులు, పశుసంవర్థక, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి)

సమాధానం

ఎ) ప్రకృతి వైపరీత్యాల కారణంగా 2014-15 సంవత్సరంలో 900371.79 హెక్టార్లలో, 2015-16 సంవత్సరంలో 757105.41 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లింది. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

బి) అవునండీ, వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

సి) అవునండీ, వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

డి) లేదండీ.

**శాసనసభ ప్రశ్న నెం. 2263 లోని (ఎ) ఖండానికి సమాధానం**

**2014-15, 2015-16 సంవత్సరాలలో ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన పంట నష్టం**

| వరుస సంఖ్య | సంవత్సరం | ప్రకృతి వైపరీత్యం పేరు | విస్తీర్ణం హెక్టార్లలో |
|---|---|---|---|
| 1 | 2014-15 | పశ్చిమ గోదావరి జిల్లాలో 2014, సెప్టెంబరులో భారీ వర్షాలు | 2158.19 |
| 2 | | కర్నూలులో ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరులలో భారీ వర్షాలు | 395.53 |
| 3 | | 2014, అక్టోబరులో హుద్ హుద్ తుఫాను | 95127.86 |
| 4 | | 2014, అక్టోబరులో హుద్ హుద్ తుఫాను (బిపిహెచ్) | 16972.42 |
| 5 | | 2014, అక్టోబరులో హుద్ హుద్ తుఫాను (విశాఖపట్నం) | 200.19 |
| 6 | | 2014, ఖరీఫ్ లో అనావృష్టి | 782687.73 |
| | | కడప జిల్లాలో 2014-15 రబీలో పొడి వాతావరణ పరిస్థితి | 71.99 |
| | | నెల్లూరు జిల్లాలో 2014-15 రబీలో పొడి వాతావరణ పరిస్థితి | 2757.87 |
| | | ఉప-మొత్తం | 900371.79 |
| 7 | 2015-16 | 2015, ఏప్రిల్ 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు అకాల వర్షాలు | 5980.50 |
| 8 | | 2015, ఏప్రిల్ 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు అకాల వర్షాలు | 535.44 |
| 9 | | 2015, మే లో అకాల వర్షాలు | 209.03 |
| 10 | | కర్నూలు జిల్లా, మద్దికెర మండలంలో 2015, సెప్టెంబరులో అకాల వర్షాలు | 156.77 |
| 11 | | 2015, ఖరీఫ్ లో అనావృష్టి | 541284.59 |
| 12 | | 2015, నవంబరు, డిసెంబరు నెలల్లో భారీ వర్షాలు | 208939.09 |
| | | ఉప-మొత్తం | 757105.42 |

**శాసనసభ ప్రశ్న నెం. 2263 లోని (బి) ఖండానికి సమాధానం**

**2014-15, 2015-16 సంవత్సరాలకు విపత్తు వారీగా ఇన్ పుట్ సబ్సిడీ వివరాలు**

(ఇన్ పుట్ సబ్సిడీ రూ. లక్షలలో )

| వరుస సంఖ్య | సంవత్సరం | విపత్తు పేరు | రైతుల సంఖ్య | విస్తీర్ణం హెక్టార్లలో | చెల్లించిన నష్టపరిహారం మొత్తం | చెల్లించవలసిన నష్టపరిహారం మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1 | 2014-15 | పశ్చిమ గోదావరి జిల్లాలో 2014, సెప్టెంబరులో భారీ వర్షాలు | 2656 | 2158.19 | 0.00 | 215.82 |
| 2 | | కర్నూలులో ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరులలో భారీ వర్షాలు | 671 | 395.53 | 0.00 | 38.28 |
| 3 | | 2014, అక్టోబరులో హుద్ హుద్ తుఫాను | 350391 | 95127.86 | 14036.83 | 0.00 |
| 4 | | 2014, అక్టోబరులో హుద్ హుద్ తుఫాను (బిపిహెచ్) | 77320 | 16972.42 | 2545.86 | 0.00 |
| 5 | | 2014, అక్టోబరులో హుద్ హుద్ తుఫాను (విశాఖపట్నం) | 593 | 200.19 | 0.00 | 11.40 |
| 6 | | 2014, ఖరీఫ్ లో అనావృష్టి | 879502 | 782687.73 | 69266.53 | 7324.66 |
| | | కడప జిల్లాలో 2014-15 రబీలో పొడి వాతావరణ పరిస్థితి | 82 | 71.99 | 0.00 | 7.20 |
| | | నెల్లూరు జిల్లాలో 2014-15 రబీలో పొడి వాతావరణ పరిస్థితి | 4509 | 2757.87 | 0.00 | 356.69 |
| | | ఉప మొత్తం | 1315724 | 900371.79 | 85849.22 | 7954.05 |
| 7 | 2015-16 | 2015, ఏప్రిల్ 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు అకాల వర్షాలు | 10685 | 5980.50 | 0.00 | 849.15 |
| 8 | | 2015, ఏప్రిల్ 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు అకాల వర్షాలు | 1104 | 535.44 | 0.00 | 73.43 |
| 9 | | 2015, మే లో అకాల వర్షాలు | 272 | 209.03 | 0.00 | 29.95 |
| 10 | | కర్నూలు జిల్లా, మద్దికెర మండలంలో 2015, సెప్టెంబరులో అకాల వర్షాలు | 221 | 156.77 | 0.00 | 15.65 |
| 11 | | 2015, ఖరీఫ్ లో అనావృష్టి | 847716 | 541284.59 | 0.00 | 73780.14 |
| 12 | | 2015, నవంబరు, డిసెంబరు నెలల్లో భారీ వర్షాలు | 358783 | 208939.09 | 0.00 | 27375.23 |
| | | ఉప-మొత్తం | 1218781 | 757105.42 | 0.00 | 102123.54 |
| | | వెరశి మొత్తం | 2534505 | 1657477.20 | 85849.22 | 110077.59 |

శాసనసభ ప్రశ్న నెం. 2263 లోని (సి) ఖండానికి సమాధానం

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల వివరాలు

| వరుస సంఖ్య | విపత్తు పేరు | కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం | వ్యవసాయ శాఖకు ఇన్ పుట్ సబ్సిడీ | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | 2014, హుద్ హుద్ తుఫాను | రూ.737.60 కోట్లు | రూ. 194.96 కోట్లు | |
| 2 | 2014-15 ఖరీఫ్ అనావృష్టి | రూ..237.51 కోట్లు | రూ.214.46 కోట్లు | |
| 3 | 2015-16 ఖరీఫ్ అనావృష్టి | రూ.433.77 కోట్లు | రూ.316.93 కోట్లు | |
| 4 | 2015, నవంబరు, డిసెంబరులలో భారీ వర్షాలు | రూ.280.19 కోట్లు | - | లాంఛనప్రాయ ఉత్తరువులు ఇంకా అందవలసివుంది. |

శ్రీ ఆర్.వి. సుజయకృష్ణ రంగారావుః అధ్యక్షా, నేచురల్ కెలామిటీస్‌కు సంబంధించిన ప్రశ్నల విషయంలో మాకు ఒక ఇబ్బంది వస్తున్నది. అదేమంటే పంటనష్టంతో పాటు ఆస్తినష్టం మరియు ప్రాణనష్టం అని రెండు రకాలుగా ఉంటుంది. అలాంటప్పుడు ఆ రెండు ప్రశ్నలను కలిపి అడిగితే వివిధ రకాల డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన ప్రశ్నలవుతాయి కాబట్టి వాటిని అడ్మిట్ చేసే పరిస్థితి ఉండదు. కాబట్టి ప్రకృతివైపరీత్యాలకు సంబంధించి ఒకే ప్రశ్న ద్వారా మీరు అడ్మిట్ చేయగలిగితే బాగుంటుందన్నది నా ఆలోచన అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ రూపంలో కాకుండా వేరే రూపంలో అడగొచ్చును కదా? దేరార్ మెనీ వేస్ టు అప్రోచ్ ది హౌస్. ఇంకో రూపంలో రావచ్చు కదా?

శ్రీ ఆర్. వి.సుజయ్ కృష్ణ రంగారావు (బొబ్బిలి) ః అధ్యక్షా, ఉదాహరణకు తీసు కుంటే హుద్‌హుద్ తుపానులో విశాఖపట్నంలోని ఏజన్సీ ప్రాంతాలలో గ్రామగ్రామం కూడా పూర్తిగా పోయిన పరిస్థితి ఉంది. అందులో మేదరసోల, పాల మామిడి వలస, సిత్తంగుంది ప నసపుట్టు అనే నాలుగు గ్రామాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయినా కనీసం ఈ రోజు వరకూ

వాళ్లకు హౌసింగ్ ఏర్పాటు చేయలేదు. మేదరసోలలో అయితే ప్రాణ నష్టం కూడా జరిగింది. దానికి సంబంధించి కాంపెన్సేషన్ రూ. ఏడు లక్షలు ఇస్తామన్నారో అది కూడా ఇప్పటి వరకూ ఇవ్వలేదు. కాబట్టి వాటి మీద వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరముంది. అలాగే మంత్రి గారు సమాధానంలో చాలా వివరాలిచ్చారు. ఆ వివరాల్లోకి నేను వెళ్లడం లేదు కాని రెండవ ప్రశ్నకు సమాధానంగా కాంపెన్సేషన్ టు బి పెయిడ్ అన్న దానిలో గ్రాండ్ టోటల్ సుమారు రూ. 1100 కోట్లని చెప్పారు. అయితే ఇది ఏమాత్రం ఆక్యురసీ లేని అంకె అని నేను చెప్పదల చుకున్నాను. నెల్లూరు జిల్లాలో గత నవంబర్ నెలలో ఫ్లడ్స్ వచ్చినప్పుడు ఆక్వా రైతులకు రూ. 1500 కోట్ల పైచిలుకు నష్టమొచ్చినట్లు అంచనా వేయడం జరిగింది. వైజాగ్ ఏజన్సీ ప్రాంతంలో హుద్ హుద్ తుపాను వచ్చినప్పుడు....

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ పుట్ యువర్ క్వశ్చన్.....

శ్రీ ఆర్. వి.సుజయ్ కృష్ణ రంగారావుః క్వశ్చనే అడుగుతున్నాను అధ్యక్షా, ఫిగర్ యాక్యురేట్‌గా లేనప్పుడు ప్రశ్న మేమెలా అడుగుతాం? విశాఖపట్నం ఏజన్సీ ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధి చెందిన కాఫీ తోటలకు వందల కోట్ల నష్టంమొచ్చింది. ఈ రెండింటికి సంబంధించే దాదాపు రెండు వేల కోట్ల రూపాయల పైచిలుకు నష్టమొస్తే కాంపెన్సేషన్ టు బి పెయిడ్ కింద రూ.1100 కోట్లంటే ఎంతవరకు యాక్యురసీ ఉంటుందో చూడవలసిన అవసరముంది.

అంతేకాకుండా గతంలో వచ్చిన పైలాన్ తుపాను కారణంగా శ్రీకాకుళం జిల్లాలోని వంద లాది ఎకరాల కొబ్బరి తోటలకు నష్టం వచ్చినట్లు ప్రభుత్వం రికార్డుల్లో నమోదై ఉంది. అప్పుడు కూడా కొబ్బరి రైతులను ఆదుకుంటాము, వాళ్లకు నష్ట పరిహారమిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఇప్పటి వరకు దానిపై రైతులకు ఏ మాత్రం న్యాయం జరగలేదు. ఎకరాకు రూ. ఐదువందలో వెయ్యో ఇస్తామంటున్నారు కాని కొబ్బరి చెట్లకు సంబంధించి ఐదేళ్ల కాలంలో పంట కోల్పోయిన రైతులకు కాంపెన్సేషన్ రూ. ఐదు వందలో రూ.వెయ్యో అంటే అది ఏమాత్రం సరిపోని పరిస్థితి ఉంది. అట్లాగే విజయనగరం జిల్లాలో పెద్దయెత్తున అనేక తోటలు నాశనమయ్యాయి. ఉదాహరణకు చెప్పాలంటే పది నుండి పన్నెండు వేల మెట్రిక్ టన్నుల ఎర్రచందనం చెట్లు నాశనమయ్యాయి. అయితే ప్రభుత్వం ఆ రైతులకు ఆ చెట్లను కొట్టుకొని అమ్ముకోవడానికి పర్మిషన్ ఇవ్వడం లేదు. ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వనందున వాటిని అమ్ముకోలేక దాచుకుంటే స్మగ్లర్స్ వారిపై కత్తులతో, గొడ్డళ్లతో అటాక్ చేసి వాటిని దొంగతనంగా తీసుకుపోయే పరిస్థితులున్నాయి. దానివల్ల వాళ్లకు ప్రాణరక్షణ కూడా లేని పరిస్థితి ఉంది.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.....

శ్రీ ఆర్. వి. సుజయ్‌కృష్ణ రంగారావుః నేను ఇంకా కంప్లీట్ చేయలేదు అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్ః త్వరగా కంప్లీట్ చేయండి... కాంపెన్సేషన్ గురించి అడగండి...

శ్రీ ఆర్. వి.సుజయ్ కృష్ణ రంగారావుః ఇప్పటికి సంవత్సరమున్నర కాలం దాటిపోయింది. కనీసం వాళ్లు అమ్ముకోవడానికి వాళ్లకు పర్మిషన్ అయినా ఇవ్వాలి. లేకపోతే ఆక్షన్ వేసి వాళ్లకు ఆ డబ్బు చెల్లించాలి. వాళ్లు నష్టపోయి వున్న పరిస్థితుల్లో వారిని ప్రభుత్వం ఏవిధంగా ఆదుకుంటుందో చెప్పాలి. అలాగే ఆర్థికంగా అత్యధికంగా వెనుకబడిన వారిలో గీత కార్మికులున్నారు.

మిస్టర్ స్పీకర్ః మీరు అడిగిన ప్రశ్న రైతులకు చెల్లించాల్సిన కాంపెన్సేషన్ గురించి. కాని మీరు దానికి సంబంధం లేని గీత కార్మికుల అంశాన్ని తీసుకొస్తున్నారు. మీరు అడగదలచుకున్న ప్రశ్నకు సంబంధించిన అంశాలు ఎక్కువుంటే మీరు వేరే రూపంలో అడిగితే బాగుంటుందని నేను ముందే చెప్పాను.

శ్రీ ఆర్.వి. సుజయ్ కృష్ణ రంగారావుః రెండు నిమిషాల్లో ముగిస్తాను అధ్యక్షా. నేను ప్రభుత్వం దృష్టికి రాని అంశాల గురించి మాత్రమే తెలియజేస్తున్నాను.

**10.10am (8)**

గీత కార్మికులకు సంబంధించి విశాఖపట్టణం జిల్లాకు ప్రత్యేకమైన జీ.ఒ.ఇవ్వడం జరిగింది. విజయనగరం జిల్లాలో గీత కార్మికులను ఎందుకు గుర్తించలేదో నాకైతే బోధపడలేదు. ఏదైతే విశాఖపట్టణం జిల్లాకు సంబంధించి జీ.ఒ.ఇచ్చారో అది విజయనగరం జిల్లాకు వర్తించాలి కదా? మీరు ఇచ్చిన మాట ప్రకారంగా పరిహారం ఇవ్వకపోతే వాళ్లు ఇప్పటికే నష్టపోయి ఉన్నారు. ఆ చెట్లకు కల్లు తీసే పరిస్థితి కూడా లేదు. 2003 నుంచి చనిపోయిన గీతకార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం లేదు. కనీసం 2013 నుంచి రావలసిన ఎక్స్‌గ్రేషియా వాళ్లకు ఇచ్చి వాళ్లను ఆదుకోవలసిన అవసరం ఉంది. వాళ్ల పింఛన్లు కూడా.....(మైకు కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో శ్రీ ఆర్.వెంకట సుజయ్‌కృష్ణ రంగారావు మరియు శ్రీ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. Please be seated.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు సుజయ కృష్ణ రంగారావు గారు కొన్ని అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం జరిగింది. గౌరవసభ్యులు సభదృష్టికి తీసుకు వచ్చిన విధంగా 9,00,371.79 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగితే 2014-15 సంవత్సరంలో రూ.214 కోట్లు మాత్రమే రావడం జరిగింది. అందువలన సుమారు రూ.692 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు రూ.1300 కోట్లు ఇంకా ఇవ్వాలని అడుగుతున్నారు. అది ఇంకా చెల్లించలేదు. 2015-16కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రూ.433.77 కోట్లకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అందుకు రూ.316 కోట్లు వాళ్లు కేటాయింపులు చేశారు గానీ ఇంకా నిధులు రిలీజ్ చేయలేదు. అదే విధంగా డిసెంబరులో జరిగిన అకాల వర్షాలకు రూ.280 కోట్లకు ప్రతిపాదనలు పంపిస్తే అవి కూడా ఇంకా రిలీజ్ చేయలేదు. అందువలన రూ.10,21,23,054/-, 7,57,105.42 లక్షల హెక్టార్లకు పంట నష్ట పరిహారం ఇవ్వాలి. 12,18,781 మంది రైతులు దీని కిందకు వస్తారు. ఇవన్నీ చెల్లించాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇంకా రిలీజ్ చేయలేదు. అది రిలీజ్ చేసిన వెంటనే చెల్లించడం జరుగుతుంది.

2014-15 లో కేవలం రూ.214 కోట్లు మాత్రమే రిలీజ్ చేసినా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో రూ.858.49 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. ఇంకా రూ.79 లక్షలు పెండింగ్ ఉంది. అది కూడా ప్రాసెస్‌లో ఉంది. గీత కార్మికుల విషయాన్ని సభ దృష్టికి తీసుకు వచ్చారు. గీత కార్మికుల ఆత్మహత్యలకు సంబంధించి ఎక్స్‌గ్రేషియా గానీ, పింఛన్లు గానీ పెండింగ్ ఉంటే మాత్రం పరిశీలించి అవి కూడా రిలీజ్ చేయడం జరుగుతుంది.

రెండవ విషయం పెట్టుబడి రాయితీకి సంబంధించి ప్రభుత్వం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం గతంలో 01.04.2015కు ముందు 50 శాతం కంటే ఎక్కువ ఉంటేనే ఇన్‌పుట్ సబ్సిడీ నమోదు చేయడం జరిగేది. ఇప్పుడు 01.04.2015 నుండి ఎస్‌డిఆర్‌ఎఫ్ నార్మ్స్ మార్పు చేయడం జరిగింది. దీని ప్రకారం మనం 33 శాతానికి ఉన్నా కూడా పంట నష్ట పరిహారం చెల్లిస్తున్నాము. ఈ విధంగా కొన్ని మార్పులు కూడా తీసుకు రావడం జరిగింది. దీంట్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన దానికన్నా ప్యాడీ, గ్రౌండ్‌నట్, కాటన్ మరియు షుగర్‌కేన్‌కు G.O.I. నార్మ్స్ ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీ రూ.13,500 ఉంటే మన ప్రభుత్వం రూ.15,000 ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది. మెయిజ్‌కు రూ.6800 ఉంటే ఇప్పుడు రూ.12,500 మనం ఇస్తున్నాం. పల్సెస్, సన్‌ఫ్లవర్, సోయాబీన్ వీటికి రూ.6800 ఉంటే రూ.10,000 ప్రభుత్వ ఇస్తున్నది. టుబాకోకు రూ.10,000 ఉంటే రూ.10,000 ఇస్తున్నాము. జవర్, బాజ్రా, రాగి,

క్యాస్టర్‌లకు రూ.6800 ఉంది. ఈ విధంగా కొన్ని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న దానికంటే మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి కొన్ని పంటలకు అదనంగా ఇన్‌పుట్ సబ్సిడీని చెల్లించడం జరుగుతోంది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, రెండు, మూడు విషయాలు చెప్పాలి. ఒకటి 2013-14కు సంబంధించి ఎన్నికలప్పుడు చంద్రబాబు నాయుడు గారు వరుసగా మూడు తుపాన్లు వచ్చిన నేపథ్యంలో ఆ ప్రాంతాలకు వెళ్లి వెంటనే మిమ్మల్ని ఆదుకుంటామని మాటిచ్చారు. ముఖ్యమంత్రి అయిన తరువాత రూ.1692 కోట్లకు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీకి ఎగనామం పెట్టారు. తరువాత 2014-15కి సంబంధించి దాదాపుగా రూ.1500 కోట్లకు సంబంధించి జిల్లా కలెక్టర్లు రికమెండేషన్లు చేస్తే రకరకాల సమయాల్లో కేబినెట్‌లో కూర్చుని దానిని కుదించుకుంటూ వచ్చి 2014-15కి సంబంధించి రూ.858 కోట్లు మాత్రమే చెల్లించాం, ఇంకా రూ.79 కోట్లు చెల్లించవలసి ఉందని మీరంతట మీరే ఒప్పుకుంటూ లేఖలో రాశారు. 2015-16కు సంబంధించి రూ.1021 కోట్లు నష్ట పరిహారం చెల్లించవలసి ఉంది అందులో దమ్మిడీ కూడా చెల్లించలేదని మీరే లేఖలో ఒప్పుకుంటున్నారు. 2013-14కి సంబంధించి రూ.1692 కోట్లకు ఎగనామం పెట్టారు. 2014-15కి సంబంధించి బకాయిలు ఇంకా రూ.80 కోట్లు ఉన్నాయి. 2015-16కి సంబంధించి ఇంకా రూ.1021 కోట్లు చెల్లించవలసి ఉందని మీరంతట మీరే ఒప్పుకుంటూ ఉండగానే సంవత్సరం అయిపోతున్నది, రైతుల పరిస్థితి ఏమి కావాలని నేనడుగుతున్నాను.
మంత్రి గారు ఇచ్చిన లేఖలో కేంద్ర ప్రభుత్వం 2014-15 కు సంబంధించి ఒకసారి రూ.730 కోట్లు ఇచ్చింది, మరొకసారి రూ.237 కోట్లు ఇచ్చింది అని లేఖలో చూపించారు. అంటే దానర్థం 2014 కు సంబంధించి కేంద్రమే రూ.737 కోట్లు మరియు రూ.237 కోట్లు అంటే దాదాపుగా రూ.975 కోట్లు కేంద్రం ఇచ్చినట్లుగా చూపిస్తున్నారు మంత్రి గారిచ్చిన లేఖలో. అటువంటప్పుడు 2014-15 కు సంబంధించి మీరిక్కడ రైతులకు ఇచ్చింది రూ.858 కోట్లు. మామూలుగా ఇన్‌పుట్ సబ్సిడీ అంటే కేంద్రం 50 శాతం ఇస్తే రాష్ట్రం మరో 50 శాతం ఇస్తుంది. అంటే కేంద్రం రూ.975 కోట్లు ఇస్తే రాష్ట్రం మరో రూ.975 కోట్ల పైచిలుకు ఇవ్వాలి. అటువంటిది మన రైతుల పరిస్థితి ఏమిటంటే కేంద్రం రూ.975 కోట్లు ఇస్తే రాష్ట్రం రూ.858 కోట్లు మాత్రమే ఇస్తున్నది. అంటే కేంద్రం ఇచ్చిన డబ్బులను కూడా డైవర్ట్ చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నది మంత్రి గారిచ్చిన సమాధానంలో. అదే మాదిరిగా 2015-16కు సంబంధించి......

మిస్టర్ స్పీకర్: ఓకె..ఓకె.. ప్లీజ్ కన్‌క్లూడ్..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఈ ఇస్యూ మీద వాకౌట్ చేయాలనుకుంటున్నాము. ముగించడానికి ఒక్క నిమిషం పడుతుంది. 2015-16కు

సంబంధించి కేంద్రం ఇచ్చింది రూ.433 కోట్లు అని మంత్రి గారే ఒప్పుకుంటూ మరలా 2015 నవంబరులో రూ.280 కోట్లు కేంద్రం ఇచ్చిందని చెబుతున్నారు. అంటే దానర్థం కేంద్రం రూ.750 కోట్లు ఇచ్చిందని ఒప్పుకుంటున్నారు. 2015-16కి సంబంధించి రూ.1021 కోట్లకు గాను దమ్మిడీ ఇవ్వలేదు. అంటే దానర్థం కేంద్రం ఇచ్చిన డబ్బులను కూడా డైవర్ట్ చేస్తున్న పరిస్థితి సాక్షాత్తుగా మంత్రిగారిచ్చిన జవాబులోనే కనిపిస్తున్నది. ఇంత దారుణంగా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నందుకు నిరసన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంలో వైసీపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు అర్థం చేసుకోవడంలో పొరపాటు పడ్డట్టున్నారు. ఆవేశంలో మాట్లాడారు తప్ప దీంట్లో రాసిన దానిని సరిగా చదివి మాట్లాడి ఉంటే వాస్తవాలు తెలిసి ఉండేవి. సరిగా అర్థం చేసుకోలేదు. సరిగా చదవలేదు. ఆవేశంతో ఉద్రేక పూరితంగా మాట్లాడినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఈరోజు గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన దాంట్లో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది రూ.737.60 కోట్లు, దాంట్లో పక్కనే చాలా స్పెసిఫిక్‌గా వ్యవసాయ శాఖకు ఇన్‌పుట్ సబ్సిడీ అని పర్టిక్యులర్‌గా మెన్షన్ చేశాం. ప్రతిపక్ష నాయకులు మాత్రం అది చూడకుండా సభను తప్పుదోవ పట్టించే విధంగా ఆవేశంలో అర్థం చేసుకోకుండా మాట్లాడితే తప్పుడు సంకేతాలు వెళ్లడానికి దారి తీస్తున్నది. రూ.737 కోట్లు అంటే అన్ని కలిపి దాంట్లో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖలు వస్తాయి, హుద్‌హుద్ తుపానులో డ్యామేజీ అయిన ప్రతీ ఒక్కదానికి సంబంధించి రూ.737 కోట్లు, వ్యవసాయానికి కేవలం వచ్చేది రూ.194.96 కోట్లు మాత్రమే.

**10.20AM (9)**

అదేవిధంగా 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.237.51 కోట్లు ఇచ్చారు. వ్యవసాయ శాఖకు ఇన్‌పుట్ సబ్సిడీగా ఇచ్చింది కేవలం రూ.214.46 కోట్లు మాత్రమే. గౌరవ ప్రతిపక్ష నాయకుడు ఆర్థం చేసుకోకుండా అక్కడ రూ.700 కోట్లు ఇచ్చారు, ఇక్కడ రూ.200 కోట్లు ఇచ్చారు, మొత్తం కలిపి రూ.850 కోట్లు మీరిచ్చామని చెబుతున్నారని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడి గారికి అవగాహన లేదు, అనుభవం లేకుండా మాట్లాడుతున్నారు. కేవలం రూ.214.46 కోట్లు మాత్రమే 2014-15 ఖరీఫ్‌కి ఇస్తే, మన ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేకంగా రూ.858.49 కోట్లను అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా 2015-16కి రూ.433.77 కోట్లు, 2015 నవంబరు, డిసెంబరులో కురిసిన భారీ వర్షాలకు రూ.280.19 కోట్లను మంజూరు చేశారు. గౌరవ ప్రతిపక్ష నాయకుడుగారు సరిగ్గా చూడకుండా కేంద్రం రిలీజ్ చేసింది రాష్ట్ర ప్రభుత్వం వాడుకుందని మాట్లాడుతున్నారు. ఇది

నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీతనంగా వ్యవహరించే ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీనో రాజశేఖరరెడ్డి గారి మాదిరిగానో కేంద్రం ఇచ్చిన నిధులను వాడుకునే దుస్థితి ఈ ప్రభుత్వానికి లేదు. ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం. ఇంతవరకు, 2015-16 ఖరీఫ్‌ది గానీ అదేవిధంగా నవంబరు, డిసెంబర్‌కు సంబంధించిన అమౌంటు రిలీజ్ చేయలేదు. కేవలం ఖరీఫ్‌లో రూ.316.93 కోట్లు మాత్రమే వ్యవసాయానికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారు. నవంబర్ డిసెంబర్‌లోది ఇంకా ఎలొకేషన్ కూడా ఇవ్వలేదు. రెండు కూడా అమౌంటు రిలీజ్ కాలేదు. రిలీజ్ కాగానే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వాటాను కూడా కలిపి వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. అవగాహన లోపం వల్ల జగన్మోహన్‌రెడ్డి గారు సమాచారాన్ని సరిగ్గా చూడకుండా మాట్లాడటం జరిగింది.

**ప్రశ్న నెం.2251 (40) శ్రీ వేటుకూరి వెంకట శివరామరాజు, ఎం.ఎల్.ఎ.,**

**గౌరవనీయులైన రవాణా, రహదారులు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) రాష్ట్రంలోని ఆర్‌టిసి బస్టాండ్లలో సరైన పారిశుద్ధ్యం లేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**గౌరవనీయులైన రవాణా, రహదారులు, భవనాల శాఖ మంత్రి (శ్రీశిద్దా రాఘవరావు):**

అ) అవునండీ. బస్‌స్టేషన్లలో ఉన్న పారిశుద్ధ్య సమస్య ప్రభుత్వం దృష్టికి వచ్చింది.

ఆ) బస్‌స్టేషన్లలో ప్రయాణీకులకు సదుపాయాలంటే ప్రయాణీకులకు కుర్చీలు,ఫ్యాన్లు, ఎల్ఇడి లైట్లు, వాష్ రూములను ఏర్పాటు చేయడం మరియు పారిశుద్ధ్యాన్ని వాటిని మెరుగుపరిచేందుకు అనేక చర్యలను తీసుకోవడమైంది. 423 బస్‌స్టేషన్లకు గాను 88 బస్‌స్టేషన్లలో నవీకరణ పనులను చేపట్టడమైనది. 2016, మార్చి 31 నాటికి పూర్తవుతాయని ఆశించడమైనది.

శ్రీ వేటుకూరి వెంకట శివరామరాజు (ఉండి) : నమస్కారం అధ్యక్ష. మన బస్‌స్టేషన్ల పరిస్థితి చాలా ఆధ్వాన్నంగా ఉంటుంది. ఏ బస్‌స్టేషన్‌కి వెళ్లినా, ఎవరైనా టాయిలెట్‌కి వెళ్లాలంటే దుర్గంధం, ఏ టాయిలెట్‌లో కూడా ఫ్లష్ పని చేయదు. ప్రతిచోట కూడా పందుల స్వైరవిహారం. ప్రతి చోట కూడా ఈగలు, ఆహార పదార్థాలు కలుషితమవడం, బస్ స్టేషన్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. మన ఆంధ్రప్రదేశ్ ఆర్‌టిసి దేశ వ్యాప్తంగా పేరొందిన ఆర్‌టిసి. ఇటువంటి ఆర్‌టిసి బస్ స్టేషన్ల పరిస్థితిని చక్కదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. నేను మొన్న ఆకివీడు బస్ బస్‌స్టేషన్‌ను పరిశీలించినప్పుడు అక్కడ ఏ ఫ్లష్ పని చేయడం లేదు. అదేవిధంగా అక్కడ లైట్లు వెలగడం లేదు. పైన ఒహెచ్‌ఎస్‌ఆర్‌ని ఎక్కి చూసినట్లయితే దానిని కడిగిన దాఖలాలు లేవు. ఓహెచ్‌ఎస్‌ఆర్ నిండా పురుగులు దుర్గంధం ఉన్న పరిస్థితి. ఆ పరిసరాలన్నీ పందులతో ఉన్న పరిస్థితి. మనం ఆర్‌టిసి బస్‌స్టేషన్లను అన్ని సౌకర్యాలతో రూపుదిద్దుతున్నాం. వాటిని దాతల సహకారంతో కూడా రూపకల్పన చేసుకుంటున్నాం. వాటి మెయిటెనెన్స్ విషయంలో ప్రభుత్వం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి నిధులను ఖర్చు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రయాణీకులకు వసతి సౌకర్యాలు అక్కడ ఉండటం లేదు. శానిటేషన్ విషయంలో ఎక్కువ ఇబ్బందులు ఉంటున్నాయి. ప్రతి బాత్‌రూములో కూడా ఫ్లష్ పని చేసే విధంగా, దుర్గంధం లేని విధంగా ఆయా స్టేషన్లలో ఎక్కడా కూడా పందుల స్వైరవిహారం చేయకుండా, ఈగలు లేకుండా, లైట్లు వెలిగే విధంగా చూడాల్సిందిగా కోరుతున్నాను. అలాగే బస్‌స్టేషన్లలో ప్రయాణీకుల సౌకర్యార్థం సీట్లను ఏర్పాటు చేస్తున్నాం. ఆ సీట్లలో ఎప్పుడు కూడా అనాధలుఅభాగ్యులు వాటిల్లో పడుకొని ఉంటున్నారు. ప్రయాణీకులెవ్వరూ కూడా ఆ సీట్లలో కూర్చునే పరిస్థితి ఉండటం లేదు. బస్‌స్టేషన్లన్నింటినీ కూడా చక్కదిద్ది ప్రయాణీకులకు సౌకర్యాలను కల్పించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ శిద్దా రాఘవరావు (దర్శి): అధ్యక్షా ఏపీఎస్‌ఆర్‌టిసి పనితీరు పైన, దానికి సంబంధించిన పారిశుద్ధ్యం పైన గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చాలాసార్లు రెవ్యూ చేయడం జరిగింది. గత ప్రభుత్వానికి ఆర్‌టిసి బస్ స్టేషన్లకు సంబంధించిన పరిశుద్ధ్యం విషయంలో శ్రద్ధ లేకపోవడం వలన చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు రావడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 423 బస్ స్టేషన్లు ఉన్నాయి. వాటిలో యాక్టివ్ బస్ స్టేషన్లు 350 ఉన్నాయి. ఇప్పుడు లేటెస్టుగా 88 బస్ స్టేషన్లకు సంబంధించిన నవీకరణ పనులు జరుగుతున్నాయి, 1/3 వంతు పనులు పూర్తి చేయగలిగాం. ఇవన్నీ కూడా ఈ నెల 31కి పుర్తి కాబోతున్నాయి. వీటికి సుమారు రూ.26 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవమే, ఇవన్నీ ఫేజ్డ్ మేనర్‌లో పెట్టుకొని రాబోయే రోజుల్లో గౌరవ సభ్యులు అడిగిన బస్ స్టేషన్లన్నీ కూడా, ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3లో మొత్తం 423 బస్ స్టేషన్లన్నింటిలో శానిటరీ, పరిశుభ్రత పైన దృష్టి పెట్టి

ముందుకెళతాం. ఎందుకంటే నేను కూడా రాష్ట్రంలో ఉన్న కొన్ని బస్‌స్టేషన్లకు వ్యక్తిగతంగా వెళ్లి ఇన్స్‌పెక్ట్ చేయడం జరిగింది. ఎక్కడికి వెళ్లినప్పటికీ అక్కడ ఉన్న అధికారుల పైన గట్టిగా కోప్పడి, శానిటరీ గానీ, అక్కడ అరేంజ్‌మెంట్ల విషయంలో గట్టిగా చెప్పడం జరుగుతోంది. అంతేకాకుండా, ఇప్పుడు లేటెస్ట్‌గా డిస్ట్రిక్ హెడ్‌క్వార్టర్స్‌కి మంజూరు చేసిన బస్ స్టేషన్లు, సుమారు 13 బస్ స్టేషన్లు పూర్తి కావడం జరుగుతోంది. బస్సు రాకపోకలకు సంబంధించిన సమాచారం గానీ, ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులను కూడా ఏర్పాటు చేస్తున్నాం. ఎంటర్‌టైన్‌మెంటు కొరకు టీవీలను, అన్ని ప్లాట్‌ఫారాల వద్ద ఎయిర్‌పోర్టు తరహాలో కుర్చీలను కూడా ఏర్పాటు చేస్తున్నాం. అన్ని విధాలుగా బస్‌స్టేషన్లలోని స్థంభాలను అల్యూమినియం ప్యానెల్‌తో అందంగా ఉండేటట్లుగా తీర్చిదిద్దుతున్నాం. టాయిలెట్స్ అన్నీ కూడా నవీకరణ జరుగుతున్నాయి. ప్లాట్‌ఫారాల వద్ద స్టెయిన్ లెస్ స్టీల్‌తో రెయిలింగ్ వర్కులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఉన్న అన్ని బస్‌స్టేషన్లను ఫేజ్డ్ మేనర్‌లో ఎంపిక చేసి పెయింటింగ్ వేయించడం కూడా జరుగుతోంది. ఏదేమైనప్పటికీ రాబోయే రోజుల్లో ఈ 423 బస్‌స్టేషన్లను ఫేజ్డ్ మేనర్‌లో తీర్చిదిద్ది ముందుకు తీసుకెళ్లతాం.

MR.SPEAKER : Now Zero Hour. శ్రీ ఆర్. జితేందర్ గౌడ్ గారూ..

## జీరో అవర్

శ్రీ ఆర్. జితేంద్ర గౌడ్ (గుంతకల్లు) : నమస్కారం అధ్యక్షా. గుంతకల్ మండలం కసాపురం గ్రామంలో శ్రీ నెక్కంటి ఆంజనేయస్వామి దేవస్థానం చాలా ప్రసిద్ధి గాంచిన దేవస్థానం. ప్రతిరోజు దేవుడ్ని దర్శించుకోవడానికి చాలా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. రోజుకు దాదాపు 10 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని పునీతులవుతున్నారు. దీని ద్వారా దేవాలయం వార్షిక ఆదాయం నేటికి రూ.16 కోట్లు ఉన్నది. దేవాలయం యొక్క నిధులు నేటికి దాదాపు రూ.70 కోట్లు బ్యాంకులో నిల్వ ఉన్నదని తెలియజేస్తున్నాను. అంతటి ప్రాచుర్యమున్న దేవస్థానంలో భక్తులు ఇక్కట్లతో చాలా రకాల ఇబ్బందులుపడుతున్నారు. సరైన వసతి గదులు లేక, పెళ్లిళ్లు చేసుకోవడానికి, తలనీలాలు సమర్పించుకునేందుకు మండపాలు పూర్తి స్థాయిలో లేక, అదే విధంగా పూర్తిగా శిథిలావస్థలో ఉన్న వీటిని సరిచేసుకోవడానికి వీల్లేకుండా ఉంది. దేవాలయం అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ మంజూరులో జాప్యంతో అభివృద్ధి కార్యక్రమాలు క్రమబద్దీకరణ సాధ్యపడటం లేదు. ఆలయ ఆదాయం రూ.7 కోట్లు దాటిన వాటికి జాయింట్ కమీషనర్ హోదా కలిగిన అధికారితో పరిపాలన జరపవలసి ఉన్నా, ఇప్పటి వరకు పరిపాలనా అధికారులతోనే పనులు జరిపిస్తున్నారు. కావున వేల సంఖ్యలో దర్శిస్తున్న

భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని, దేవాలయం మాస్టర్ ప్లాన్‌ను మంజూరు చేయించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు (తాడేపల్లి గూడెం) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన సూచనలను తప్పకుండా పరిశీలించి, వారిని కూడా సంప్రదించి ఆ దేవాలయంలో భక్తులకు అవసరమైన సౌకర్యాల విషయంలో, అడ్మినిస్ట్రేషన్ విషయంలో నిర్ణయం తీసుకుంటాం.

ఉ. 10.30(10)

శ్రీ ఆకుల సత్యనారాయణ (రాజమండ్రి సిటి): అధ్యక్షా, ధన్యవాదాలు. రాజమహేంద్రవరంలో గౌతమి రీజనల్ గ్రంథాలయం ఒకటి ఉంది. ఆ గ్రంథాలయం సుమారు వందేళ్ల చరిత్ర కల్గినది. 3 వేల చదరపు గజాల సొంత స్థలం కల్గి సుమారుగా లక్ష గ్రంథాలు, అంటే తాళపత్ర గ్రంథాలు గానీ, ఇతర పురాతన పత్రికలు, తెలుగు సాహిత్యానికి సంబంధించి ఎన్నో ఎక్కడ కూడా దొరకనటువంటి పుస్తకాలు కల్గినటువంటి లైబ్రరీ రాజమహేంద్రవరం నందు ఉన్నది. విడిపోయిన రాష్ట్రంలో ఇవాళ మనకు స్టేట్ సెంట్రల్ లైబ్రరీ అంటూ ఎక్కడ కూడా ఏర్పాటు కాబడలేదు. కాబట్టి, రాజమహేంద్రవరం నందలి ఈ గౌతమి రీజనల్ గ్రంథాలయాన్ని స్టేట్ సెంట్రల్ లైబ్రరీగా గుర్తించి, అవసరమైనన్ని నిధులిచ్చి, ఆ లైబ్రరీకి వెనుకవైపున ఉన్నటువంటి బిల్డింగ్ ఏదైతే శిథిలావస్థలో ఉందో ఆ బిల్డింగ్ వాడుకలో కూడా లేదు కావున ఆ 3 వేల చదరపు గజాలున్న స్థలంలో ఒక మోడల్ లైబ్రరీని బిల్డప్ చేసి, స్టేట్ సెంట్రల్ లైబ్రరీగా రాజమహేంద్రవరం నందలి గౌతమి రీజనల్ లైబ్రరీని గుర్తించవల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇవాళ రాజమహేంద్రవరం పట్టణానికి వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ కావడానికి గాను అక్కడకు రావడం జరుగుతోంది. ఆ లైబ్రరీలో ఒక ప్రక్కన ప్రాచీన సాహిత్యం, మరొక ప్రక్కన తెలుగు సాహిత్యానికి సంబంధించిన రెఫరెన్స్ లైబ్రరీగా ఉన్నది కాబట్టి సత్వరమే ప్రభుత్వం ఇతోధికంగా నిధులిచ్చి లైబ్రరీని అభివృద్ధిపర్చాలని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): గౌరవ శాసనసభ్యులు చేప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా తగిన చర్య ప్రభుత్వం తీసుకుంటుంది.

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి): సార్, ఈరోజు ఉదయం గం.7.45 ని.ల ప్రాంతంలో దాదాపుగా 50-60 మంది పేదవారు ఒక లారీలో కొణతల పుణ్యక్షేత్రానికి వెళ్తున్న సమయంలో ఒక ఘాట్ రోడ్‌లో 60 మందితో వెళ్తున్నటువంటి ఆ లారీ 50 అడుగుల లోతులో పడిపోవడంతో దాదాపుగా 5 మంది ప్రయాణికులు చనిపోయారు. వారంతా రాయచోటి మండలం ఎర్రగుడి

గ్రామానికి సంబంధించినటువంటి పేద కుటుంబాలకు చెందిన వాళ్లు. అదే విధంగా మరో 36 మంది ప్రయాణీకులు కూడా తీవ్రంగా గాయపడినట్టుగా సమాచారం వచ్చింది. చనిపోయిన వాళ్లను ఆదుకోవడంతో పాటు, తీవ్రంగా గాయపడినటువంటి వాళ్లకు కూడా తక్షణమే వైద్య సదుపాయం అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని, చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ ఘాట్ రోడ్డులో ఇకముందు ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించాలని కూడా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సిద్దా రాఘవరావు (దర్శి): గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. మొత్తం సమాచారాన్ని సత్వరమే సంబంధిత అధికారుల ద్వారా కనుక్కొని, దానిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలను గానీ, గాయపడిన క్షతగాత్రులను గానీ తప్పకుండా ప్రభుత్వం ఆదుకోనేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

శ్రీ వి.వెంకటేశ్వరరావు (కొండబాబు)(కాకినాడ సిటి): అధ్యక్షా, నేను అడిగే ప్రశ్న రహదారులు మరియు భవనాల శాఖామాత్యులకు సంబంధించింది.

అధ్యక్షా, మా కాకినాడ నియోజకవర్గంలో చాలా ప్రధానమైన సమస్య గురించి ప్రస్తావించదలిచాను. కాకినాడ పట్టణంలో ట్రాఫిక్ సమస్య చాలా ప్రధాన సమస్యగా మారింది. ఎవరైనా ప్రయాణికుడు ట్రైన్‌కు వెళ్లాలంటే, ట్రాఫిక్ కారణంగా మధ్యలో చిక్కుకోవడం కారణంగా ట్రైన్ సమయానికి రైల్వే స్టేషన్‌కు చేరుకోలేక ట్రైన్ మిస్ కావడమనేది జరుగుతోంది. చివరకు విద్యార్థులు కూడా పరీక్ష సమయంలో నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోలేనటువంటి పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కేవలం ట్రాఫిక్ ఇబ్బందుల కారణంగా ప్రజానీకం, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఆ విషయాన్ని ఒక సంవత్సరం క్రితమే గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టిలో కూడా ఉంచడం జరిగింది. కాకినాడ పట్టణంలో మూడవ బ్రిడ్జి నిర్మాణం చాలా ప్రధానమైన అంశం. సత్వరమే మూడవ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరడంతో పాటు, కాకినాడ నగరంలో గతంలోనే కొండయ్యపాలెం ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఒకటి శాంక్షన్ అయింది. ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కూడా నిధులు లేని కారణంగా మధ్యలో నిర్మాణం నిలిచిపోయింది. కావున ఆ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంచడం జరిగింది. అదే కాకుండా, రహదారులు మరియు భవనాల శాఖకు సంబంధించి ఎన్.టి.ఆర్. అప్రోచ్ రోడ్ ఒకటి ఏర్పాటు చేయాలని కూడా కోరడం జరిగింది. ఆ మూడు సౌకర్యాలు లేనందున కాకినాడ పట్టణ ప్రజానీకం ట్రాఫిక్ సమస్యతో చాలా

ఇబ్బందులు పడుతున్నారు. ఆ పనులను సత్వరమే పూర్తి చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ సిద్దా రాఘవరావు (దర్శి): గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా సంబంధిత అధికారులతో చర్చించి వాటి మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR SPEAKER: Now, papers should be laid on the table.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): అధ్యక్షా..........

MR SPEAKER: Please, Surya Rao garu.......... Minister for Information and Public Relation.............

**PAPERS LAID ON THE TABLE**.

"The copies of 6th Annual Report of Andhra Pradesh Gas Infrastructure Corporation (P) Limited for the year 2014-15, as required under Section 394(2) of the Companies Act, 2013.

A copy in each of Annual Accounts of Andhra Pradesh Scheduled Castes Co-operative Finance Corporation Limited for the Years from 2008-09 to 2013-14 and 2014-15 (from 01.04.2014 to 01.06.2014), as required under bye-law No. 39(f) of the Andhra Pradesh Scheduled Castes Co-operative Finance Corporation Limited, along with reasons for delay.

* * *

**MR. SPEAKER: Now, leave of the House for No Confidence Motion.**

**I have received a notice of No Confidence motion against the Council of Ministers from Sri Jyothula Nehru and others.**

**Now, I request Sri Jyothula Nehru to move for leave to move the motion :**

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): స్పీకర్ సార్... బుడగ జంగాలకు సంబంధించిన అంశం సార్, ఒక నిమిషం అవకాశం ఇవ్వండి.

MR SPEAKER: Please, be seated. No.. Please sit down Surya Rao garu...........

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట): అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితులు గానీ, ఈనాడు కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ అంటే రాష్ట్ర ప్రభుత్వం మీద గానీ, పరిపాలన విధానం మీద గానీ ఈ రాష్ట్ర ప్రజానీకం పూర్తిగా విశ్వాసాన్ని కోల్పోయి, అదే రకంగా శాసనసభ్యులుగా మేం కూడా....

మిస్టర్ స్పీకర్: జ్యోతుల నెహ్రూ గారు, డీటైల్స్ తరువాత, ముందుగా మోషన్ మూవ్ చేయండి. move the Motion.

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట): అధ్యక్షా, ముందుగా మోషన్ మువ్ చేయమంటున్నారు కాబట్టి మీ అనుమతితో ఈ మోషన్ మువ్ చేస్తున్నాను. ఏదైతే రూల్ 75 ఉందో, ఆ రూల్ 75 ను ప్రామాణికంగా తీసుకుని ఈనాడు కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ మీద ఈ "నో కాన్ఫిడెన్స్ మోషన్" ను మూవ్ చేయడానికి అవకాశాన్ని కల్పించాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

Sir, with your permission, I beg to move.

“That leave be granted to move **No Confidence Motion against Council of Ministers”.**

MR.SPEAKER: Motion moved. The question is:

“That leave be granted to move No Confidence Motion against the Council of Ministers”.

(pause)

“The Motion was adopted and the No Confidence Motion was granted”.

MR SPEAKER: I request the Members, those who are in favour of. Granting leave to stand in their seats.

(ఆ సందర్భంలో ప్రతిపక్షపార్టీకి చెందిన గౌరవ సభ్యులందరూ (ప్రతిపక్షనాయకుడితో సహా) వారి వారి స్థానాల్లో నిల్చొన్నారు. )

(ఆ సందర్భంలో గౌరవ సభాపతి స్థానం వద్ద శాసనమండలి ఇంచార్జ్ కార్యదర్శి ఉన్నారు.)

MR SPEAKER:  Please count the number............

(The head count was taken by the Legislature Secretariat Officials which proved to be more than 18)

MR. SPEAKER. The number of Members who are seeking leave being granted for No-Confidence Motion exceeds 18 which was the minimum requirement.  Therefore, leave is granted for taking up the motion.

The time and date for taking up discussion will be fixed in consultation with the Business Advisory Committee.

**Now, Tea Break for 10 minutes, during which, Business Advisory Committee will be conducted, followed by C.P.A. meeting in the Committee Hall.**

**Now, Tea break for ten minutes.**

**(Then the House adjourned at 10.38 A.M. for tea break.)**

12.30PM (11)

**(తేనీటి విరామానంతరం సభ 12. 38 గంటలకు మరల సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

MR.SPEAKER : I am to announce to the House that the Business Advisory Committee which held today took a decision that the Discussion on the motion of **No-Confidence in the Council of Ministers** will be taken up today i.e., 14th March, 2016, at 12-40 p.m. onwards.

The time allotted for discussion to different parties is as follows:

Telugu Desam Party  2 hours 40 minutes.

Y.S.R. C.P.  2 hours

B.J.P.  20 minutes.

Chief Minister's Reply  2 hours.

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తమ స్థానం నుండి లేచారు.)

MR.SPEAKER: .The Business Advirosy Committee also decided that the general discussion on the budget will be taken up immediately after the end of the discussion on the No Confidence Motion.

Working lunch is arranged. I request all of you to have a lunch. Press is also invited for lunch.

Yes, Minister for Legislative Affairs.

Now, I request the Opposition Party to initiate the discussion.

SRI YANAMALA RAMAKRISHNUDU: As per the system and also as per the Kaul and Shekdhar… ఎవరికైతే లీవ్ గ్రాంట్ చేశారో వాళ్లే మాట్లాడాలి. అదేవిధంగా..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకులు నవ్వారు.)

ప్రతిపక్ష నాయకులు నవ్వుతున్నారు. Council of Ministers మీద No Confidence Motion Move చేసినప్పుడు ఆయన ఎందుకు సంతకం చేయలేదు. అధ్యక్షా? జనరల్‌గా, No Confidence Motion Move చేసినప్పుడు Leader of the Opposition సంతకం పెడతారు. అనేక సందర్భాలలో Leader of the Opposition సంతకం పెట్టి ఇస్తారు.

**12.40 PM (12)**

ఆయనే లీవ్ కు పర్మిషన్ అడుగుతారు. ఆయనే డిబేట్ స్టార్ట్ చేస్తారు. కానీ జగన్మోహన్ రెడ్డి గారు, as a Leader of the Opposition ఈ నోటీసు మీద సంతకం పెట్టలేదు. సంతకం పెట్టకుండా మిగతా 13 మంది చేత సంతకం పెట్టించారు. ఎందుకు నోటీసు మీద సంతకం పెట్టలేదో అది వేరే విషయం అధ్యక్షా. రెండవది, ఇందాక లీవ్ గ్రాంట్ అయినప్పుడు కూడా, ఎవరైతే నోటీసు ఇచ్చారో, వాళ్ళే మోషన్ మూవ్ చేశారు. మీరు పర్మిషన్ ఇచ్చారు. లీవ్ గ్రాంటెడ్. లీవ్ గ్రాంట్ అయిన తరువాత, మనకున్నటువంటి సిస్టమ్ ప్రకారంగా, రూల్స్ ప్రకారంగా ఎవరికైతే లీవ్ గ్రాంట్ అయ్యిందో వాళ్ళే డిబేట్‌ను ఇనీషియేట్ చేయాలి. అంచేత I request the Hon'ble Speaker to permit the person, who has been granted leave to initiate the proceedings. వారి లీడర్ కావాలంటే తరువాత ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు. అంచేత, ఇప్పుడు రూల్స్ ప్రకారంగా, సిస్టమ్ ప్రకారంగా, Kaul and Shakdher is very clear, ఎవరికైతే పర్మిషన్ ఇచ్చారో, వాళ్ళే డిబేట్ స్టార్ట్ చేయవలసిన అవసరముంది. ఆ విధంగా చేయవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారికి ఇక్కడ ఒక్క విషయం అర్థం కావాలి. అవిశ్వాస తీర్మానం అన్నది ఒకే ఒక్క సభ్యుడైనా కూడా పెట్టొచ్చు. ఒకే ఒక్క సభ్యుడైనా కూడా

సంతకం పెట్టి ఇవ్వొచ్చు. నోటీసు ఇచ్చిన తరువాత, స్పీకర్ గారు, One Tenth of the House అంటే 175 మందిలో 18 మందిని లేచి నిలబడండి అని అడుగుతారు. లేచి నిలబడిన తరువాత, The Motion is passed. దాని తరువాత No Confidence Motion మీద చర్చ జరుగుతుంది. అంతే గానీ, ఒక్కడే ఒక్కడు సంతకం పెట్టాడు కాబట్టి, ఆ ఒక్కడే మాట్లాడాలి అనేది కాదు. దయచేసి, first of all ఈ రూల్స్ కొంచెం తెలుసుకుంటే చాలా మంచిది. (ప్రతిపక్ష సభ్యులు చప్పట్లు చరిచారు). ఆరోగ్యానికి చాలా చాలా మంచిది.

శ్రీ యనమల రామకృష్ణుడు : వాళ్ళ మెంబర్స్‌కు ఏమి అర్థమయ్యిందో నాకు తెలియదు గానీ అధ్యక్షా, ఆయన చెప్పింది తప్పులు, వీళ్ళు దానికి చప్పట్లు కొట్టడమంటే..., మొత్తం అంతా రూల్స్ పాటించకుండా చేస్తున్నారు. (ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం) ఒక్కరు సంతకం పెట్టి నోటీసు ఇవ్వచ్చు. దానిలో ఎవ్వరికీ అనుమానం లేదు. కానీ నోటీసు ఇచ్చిన తరువాత, ఏ మెంబర్ అయితే సంతకం పెట్టాడో, లేకపోతే ఎవరైతే మెంబర్స్ సంతకాలు పెట్టారో, వాళ్ళలో ఉన్న వాళ్ళే లీవ్‌కు మూవ్ చేయాలి. అందుకనే తమరు technical గా, ఆ సంతకాలు పెట్టిన వాళ్ళలో ఒకరిని allow చేశారు. ఒక్కడినే allow చేసి, motion move చేయమన్నారు. Motion move చేసిన తరువాత, leave grant అయ్యింది. Leave grant చేయడానికి ఎవరైతే, motion move చేశారో, వాళ్ళే డిబేట్ స్టార్ట్ చేయాలి గానీ, అసలు మీరు సంతకం ఎందుకు పెట్టలేక పోయారు? అసలు మీరు ఎందుకు దాట వేస్తున్నారు? దీనిలో సంతకం పెట్టక పోవడానికి కారణమేంటి? అధ్యక్షా, Usual గా Parliament లో చూశాం, అదేవిధంగా Common Wealth countries లో చూశాం, ప్రపంచమంతా చూశాం. ఎప్పుడైనా No Confidence Motion move చేసినప్పుడు Leader of the Opposition ది ఫస్ట్ సంతకం ఉంటుంది. దీనిలో ఎందుకు సంతకం లేదు? అనేది ఒకటి. ఓ.కే. మీరు పెట్టలేదు. తప్పించుకుందామని చూశారు. మీరు పెట్టలేదు. ఓ.కే. కానీ, ఇనీషియేట్ చేయడానికి మీకు ఇప్పుడు అధికారం లేదు. స్పీకర్ గారు పర్మిట్ చేస్తే ఏమో గానీ, లేకపోతే మీకు అధికారం లేదు. Kaul and Shakdher లో చాలా క్లియర్‌గా ఉంది, రూల్ నెం.729 అధ్యక్షా, Where notice is signed by more than one Member, it is deemed to have been given by all the signatories. అంచేత సిగ్నిటరీస్ అయితేనే వాళ్ళకు మూవ్ చేయటానికి కూడా అవకాశముంటుంది. Non-Signatories cannot be allowed to move any motion for leave of the House. అది చాలా క్లియర్ గా చెప్పారు. రెండవది, ordinarily, the Member who has been granted the leave of the House, moves the Motion on No Confidence and initiate the discussion. Its very clear. మీరు ఎందుకు కాదంటారు? I once again request the Hon'ble Speaker, not to permit the Opposition Leader who has not signed on the notice.

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి) : స్పీకర్ సర్, మొదట్నించి చూస్తున్నాం. No confidence Motionను majority లేకపోయినా కూడా, ప్రభుత్వం అన్ని రకాల వైఫల్యం చెందింది అని మేము పెట్టిన తరువాత, ప్రతీ విషయానికి వీళ్ళు ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదు

(అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం)

వినండి, వినండి. సర్, రూల్స్ బుక్ ఉంది. అసెంబ్లీలో మనకు రూల్స్ ఫ్రేమ్ చేసుకున్నాం.

(అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఒక్క నిమిషమండి. రూల్స్ ఫ్రేమ్ చేసుకున్నాం. ఆ రూల్స్ ప్రకారం పోదామంటే, లేదు Kaul and Shakdher మాకు రూల్స్ అంటారు. ఒకవేళ Kaul & Shakdher ఫాలో అవుదామంటే, కేవలం సజెషన్స్ మాత్రమ్ అంటారు. ఒక్క విషయం చెప్పండి సర్, ఇక్కడ మీరు మా పార్టీకి టైమ్ కేటాయించారు. ఎవరు మాట్లాడుతారు అనేది అది మా పార్టీ ఇష్టం సర్. Legislature Minister గారు పెద్ద సీనియర్ సర్. మేము మోషన్ మూవ్ చేయడానికి సైన్ చేశాం గానీ, వీళ్ళమే మాట్లాడతాము అనేది కాదు సర్. ఒక్క మెంబర్ పెట్టినా కూడా మోషన్ మూవ్ అవుతుంది సర్.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, గౌరవ సభ్యులు మేము భయపడుతున్నామంటున్నారు. అసలు మీ నాయకుడు సంతకం పెట్టడానికి ఎందుకు భయపడ్డారు? మీ నాయకుడు సంతకం పెట్టడానికి ఎందుకు భయపడ్డారో చెప్పండి. తరువాత మిమ్మల్ని పర్మిట్ చేయాలో, లేదో స్పీకర్‌గారి ఇష్టం. నేను లోక్‌సభలో ఉన్నటువంటి రూలింగ్ చెప్పాను. రాజ్యసభలో ఉన్నటువంటి రూలింగ్ చెప్పాను. మన పార్లమెంటరీ సాంప్రదాయాలు చెప్పాను. కాదు, మేము మాట్లాడతామంటే, స్పీకర్ గారి పర్మిషన్ ఇస్తే, మాట్లాడండి. అసలు దీని మీద సంతకం పెట్టడానికి మీరు ఎందుకు భయపడ్డారు? అది చెప్పండి ముందు.

మిస్టర్ స్పీకర్ : ఓ.కే. శ్రీకాంత్ రెడ్డి గారూ, జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడడానికి అభ్యంతరం లేదు. మనం చేపట్టే క్వశ్చన్స్‌లో కూడా ఫస్ట్ ప్రయారిటీ సిగ్నెటరీ. తరువాత rest of the signatories priority. తరువాత non-signatoriesకు అవకాశాలు వస్తాయి. Depending upon the time. You have been given two hours time. ఎవరు మాట్లాడుతారో, అది మీ ఇష్టం. కానీ, ఇనీషియేట్ చేసే అవకాశం మాత్రం సిగ్నెటరీకే వస్తుంది

and on whose name the motion was moved. వాళ్ళతో ఇనీషియేట్ చేసుకుని తరువాత మీరు మాట్లాడుకోండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ : అధ్యక్షా, ఈరోజు ఈ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం వైఎస్సార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరపున ప్రవేశపెట్టిన సందర్భంలో చర్చకు అనుమతించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రభుత్వం ప్రజాహితం వైపు గానీ, ప్రజాభివృద్ధిని గానీ గాలికి వదిలి, బాధ్యతారహితమైన విధానంలో వ్యవహరిస్తోంది. ఇది ప్రజలకు హితమైనటువంటి ప్రభుత్వం కాదు. ప్రజా విశ్వాసాన్ని కోల్పోయింది. ఇక్కడ సభ్యుల యొక్క విశ్వాసాన్ని కోల్పోయిందని చెప్పడం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. దీన్ని దయతో అంగీకరించినందుకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, మా పార్టీ తరపున మొట్టమొదటగా నాకు మాట్లాడడానికి అవకాశమిచ్చారు. దీన్ని ఇనీషియేట్ చేస్తూ, మా అధ్యక్షుడు కూడా మాట్లాడతారు. అంతే కాకుండా, ఈ సభను వినయపూర్వకంగా కోరుకుంటున్నాను. వాస్తవాలకు దగ్గరగా ప్రతీ ఒక్కరూ కూడా చర్చించి, ప్రజావసరాలకు అనుగుణమైన విధానాల్లో ప్రభుత్వ failures ని తేటతెల్లంగా చర్చించి, నేను ప్రవేశపెట్టినటువంటి ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలుపవలసిందిగా కోరుతున్నాను.

(అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం).

SRI YANAMALA RAMAKRISHNUDU: Who is the Deputy Leader of that Party, to suggest that his Leader will speak next. మనకుండేటువంటి సిస్టమ్ ప్రకారంగా, ఒకరు అటు మాట్లాడితే, ఇద్దరు ఇటు మాట్లాడాలి.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి తమ స్థానంలోనుండే అధ్యక్షా, ఏమిటి అధ్యక్షా ఇది అంటూ గౌరవ సభాపతిని అడుగసాగారు)

అంచేత, ఆయన, ఒకరు మాట్లాడారు. తరువాత మాకు రావాలి. మేము ఇద్దరం మాట్లాడిన తరువాత వారి లీడరు మాట్లాడుకోవచ్చు. మాకు అభ్యంతరం లేదు.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి తమ స్థానంలోనుండే అధ్యక్షా, మీరు చెప్పిన దానినే వాళ్ళు violate చేస్తున్నారు అంటూ గౌరవ సభాపతిని అడుగసాగారు).

(ఆ సందర్భంలో శ్రీ పి. విష్ణుకుమార్ రాజు తాము మాట్లాడేందుకు
అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం)ః అధ్యక్షా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం పెట్టడమే నాకు ఆశ్చర్యమనిపించింది. కానీ, డిప్యూటీ లీడర్ గారు ప్రవేశపెట్టడం కూడా, చాలా ఇబ్బందిగా ప్రవేశపెట్టారు. కారణమేమంటే, ఏమీ అనుకోని విధంగా, వారికి పెట్టాలని లేకపోయినప్పటికీ, ఏదో పెట్టినట్లుగా నాకు అనిపిస్తోంది. కాబట్టి, దయచేసి మిమ్మల్ని కోరేదేమంటే, వారిలో ఎవరిని కావాలంటే, వారిని మాట్లాడుకోనివ్వడానికి అవకాశమివ్వాల్సిందిగా మేము కోరుతున్నాము.

(ఇరు పక్షాల సభ్యులచే సభకు స్వల్ప అంతరాయం )

కారణమేమంటే వాళ్ళు ప్రిపేర్ కాలేదు. చాలా ఇబ్బందిగా ఉంది. ఇందాక మాకు 20 నిమిషాల సమయమన్నారు. మాకు అది సరిపోదు. కాబట్టి, దయచేసి మాకు కూడా సమయం పెంచవలసిందిగా కోరుతున్నాం.

**12.50 PM (13)**

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, విష్ణుకుమార్ రాజు గారికి ఇంతకు ముందు మేము హామీ ఇచ్చాం అరగంట ఎక్స్‌ట్రా ఇమ్మని చెప్పాం. ఇందులో తీసుకోవచ్చు, బడ్జెట్ ప్రసంగంలో తగ్గించవచ్చు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ తనసీట్లో
నుంచి లేచి తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవసభాపతి గారిని కోరసాగారు)

నెహ్రూ గారు, డెప్యూటి లీడర్ గారు కూర్చోండి. ప్రతిపక్షంలో ఎవరు మాట్లాడుతారో మాకు అభ్యంతరం లేదు. ప్రతిపక్ష నాయకుడు మాట్లాడతామంటే మాట్లాడమనండి. మేము ఇద్దరు మాట్లాడిన తరువాత వారు మాట్లాడాలి.

(ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు మైక్ లేకుండా మాట్లాడుతూ 'నో కాన్ఫిడెన్స్
మోషన్‌ను మేము మూవ్ చేశాం, మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి' అని అన్నారు.)

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ ః అధ్యక్షా, అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ. . .

(ఈ సందర్భంలో ఇరు పక్షాల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి)

(మైక్ కట్‌చేయబడింది)

(ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, నేను ఒక్కటే అడుగుతున్నాను. కేంద్రంలో వాజ్‌పయ్ గారు ఒక్క ఓటుతో ఓడిపోయినపుడు ఆ సమయంలో అవిశ్వాస తీర్మానాన్ని మూవ్ చేశారు. అక్కడే ఉన్న శ్రీమతి సోనియా గాంధీ గారు సంతకం పెట్టిందా, ఒకరో, ఇద్దరో సంతకం పెట్టవచ్చు. Leader of the Party సంతకం చేయాల్సిన అవసరం లేదు. మామూలుగా ఏరోజు అయితే మోషన్ మూవ్ చేస్తారో ఆరోజు సంఖ్యాబలం ఆ మేరకు ఉందా లేదా అని మాత్రమే చూస్తారు. ఆ తరువాత పది రోజుల్లోపల ఆమోదయోగ్యమైన తేదీని నిర్ధారించిన తరువాత అవిశ్వాస తీర్మానం మీద ప్రసంగాన్ని ప్రారంభిస్తారు. కానీ ఇక్కడ కుళ్ళు, కుతంత్రాలతో కూడిన రాజకీయాలు జరుగుతున్నాయి.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు.)

మోషన్‌ను ఈరోజే ఎందుకు మూవ్ చేశారు? ఉదయం మూవ్ చేసిన మోషన్‌ను ఈరోజే నాలుగైదు గంటలకే వెంటనే డిబేట్‌ను ఎందుకు చేస్తున్నారంటే కారణం ఎనిమిది మంది మా సభ్యులను మీరు (అధికారపక్షాన్ని ఉద్దేశించి) ప్రలోభాలు పెట్టి ఎవరినైతే తీసుకున్నారో వారెవ్వరూ కూడా సభలో కనిపించడం లేదు, చూసుకోండి. వారిని disqualify చేయడానికి మీకు ఓపిక, మనసు లేదు. వారిని disqualify చేయడానికి మనసులేకపోవడంచేత. . .

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: Jagan Mohan Reddy garu, that is a different subject. It is not the subject. Now, the issue is about the ‘No Confidence’.

(ఈ సందర్భంలో ఇరు పక్షాల మధ్య చిన్నపాటి వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి)

SRI. YANAMALA RAMAKRISHNUDU : Sir, Rules are very clear.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు మైక్ లేకుండా మాట్లాడుతూ 'అవిశ్వాస తీర్మానంపై మేము మాట్లాడరాదా? మాట్లాడేటప్పుడు మైక్ కట్ చేయడం కరెక్టేనా?' అని అన్నారు.)

మిస్టర్ స్పీకర్ : మాట్లాడండి, ఎవరు వద్దన్నారు? జగన్మోహన్ రెడ్డి గారూ, మనకు అసెంబ్లీలో said practices ఉన్నాయి. మీరు wild allegations చేస్తే నేను చెప్పలేను. శ్రావణ్ కుమార్ గారు దయచేసి కూర్చోండి.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు రూల్స్ తెలుసుకోవాలి. కౌల్ అండ్ షక్దర్ బుక్‌లో చదివి తెలుసుకోవల్సిన అవసరం ఉంటుంది. మీరు ఒక పార్టీకి బాధ్యతగల ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. నోటీసు ఇవ్వడంలో మేము తప్పు పట్టడం లేదు. మీరు నోటీస్ ఇచ్చుకోవచ్చు. , ఒక్కరు, పదిమంది, వందమంది నోటీసులు ఇవ్వచ్చు. నోటీస్ ఇవ్వడంలో తప్పులేదు. కాని రూల్స్ తెలుసుకొని ఇవ్వాలి. నోటీస్ ఇచ్చిన తరువాత దానికి ప్రొసీజర్స్ ఒకటి ఉంది. ఇవాళ ఎందుకు తీసుకుంటున్నారని మీరు (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) అన్నారు. ఇవాళే తీసుకొనే ప్రొసీజర్ కూడా ఉంది. నేను చదివి వినిపిస్తాను.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు మైక్ లేకుండా మాట్లాడుతూ 'కానివ్వా, మొదలు పెట్టండి' అని అన్నారు)

(ఈ సందర్భంలో ఇరు పక్షాల మధ్య చిన్నపాటి వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి)

With the consent of the House, discussion may be taken up on the day on which House grants Leave. ఇంతకంటే క్లియర్‌గా ఏమి కావాలి? పదిరోజుల లోపు తీసుకోవాలని ఉంది. ఏరోజునైతే లీవ్ గ్రాంట్ చేశారో ఆరోజు కూడా చర్చ చేయవచ్చు. ఇది Parliamentary Procedure. Kaul and Shakdher లో చాలా స్పెసిఫిక్‌గా ఉంది. అసలు నోటీస్ ఏవిధంగా ఇవ్వాలో మీకు తెలియడం లేదు. మీరు తప్పించుకుంటున్నారు. ఆరోజు పార్లమెంట్‌లో వాజ్‌పాయ్ గారి దానిపై జరిగినది చెప్పారు. నోటీస్‌లో సంతకం పెట్టకపోవచ్చు. మాట్లాడే హక్కు మీకు తరువాత ఉంటుంది. అక్కడ ఏమి జరిగిందనేది తరువాత విషయం. Kaul and Shakdher అంటే పార్లమెంట్‌కు సంబంధించిన ప్రాక్టీస్. దానిని మన శాసనసభలో కూడా ఫాలో అవుతున్నాం. దయచేసి ఫాలో అవ్వండి. మీకు (ప్రతిపక్షంను ఉద్దేశించి) ఎలా

ఇవ్వాలో తెలియదు. ఏమి ఫాలో అవ్వాలో తెలియదు. మీరు ఏమీ నేర్చుకోలేదు. నేర్చుకోకుండా వచ్చి నాఇష్టమొచ్చినట్లు సభను రన్ చేయండి అంటే ఇక్కడ వీలు పడదు. అందుచేత మా మెంబర్స్‌ను పర్మిట్ చేయండి తరువాత ప్రతిపక్షం వారు మాట్లాడితే మాకు ఏ అభ్యంతరం లేదు.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ) : అధ్యక్షా, అవిశ్వాస తీర్మానాన్ని గౌరవ ప్రతిపక్ష నాయకులు, వారి పార్టీ ప్రవేశపెట్టింది. దాని గురించి చెపుతాను. అవిశ్వాస తీర్మానం అసలు ఎందుకు ప్రతిపాదించారు? దానికంటే ముందుగా ఈ అవిశ్వాస తీర్మానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ, ఈ august House లో ఉన్న గౌరవసభ్యులు నిజాయితీగా లేకపోతే ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉన్న నాయకులు గానీ ఈ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని స్పష్టంగా అవగాహన చేసుకొని, క్రింది స్థాయిలో ఉన్న వ్యక్తులు గానీ, ఎమ్మెల్యేలు గానీ అందరూ కూడా మనస్ఫూర్తిగా దీనిని వ్యతిరేకించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, నేను మనస్ఫూర్తిగా ఈ అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నానని చెబుతూ ఈ తీర్మానంపై మాట్లాడుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఈ అవిశ్వాస తీర్మానంపై చర్చ పెడుతున్న సందర్భంలో ముందుగా ప్రతిపక్ష నాయకుని అవగాహనా రాహిత్యం గురించి చెప్పాలి. మొట్టమొదటగా sine-die అయిన రోజు కూడా పెట్టారు. నియమాలు, నిబంధనలు తెలియదు. ఆ నిబంధనల ప్రకారం వ్యవహరించడం తెలియదు. అంతేకాకుండా ఆయన (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) ఏది కోరితే అది జరగాలి. ఎవరైనా సలహాలు ఇస్తే తీసుకోవడం తెలియదు. ఏమీ తెలియకుండా అవిశ్వాస తీర్మానమంటే ఆయన ఏమి అనుకున్నారు అంటే మనకు ఇష్టమొచ్చిన స్పీచ్‌ను మోనో యాక్షన్‌లో చెప్పవచ్చునని, గత 18 నెలల నుంచి జరుగుతున్న విషయాలన్నింటినీ చెప్పవచ్చని, రోజూ చెబుతుంటారు గానీ తిరిగి అదే చెప్పవచ్చుననే అవకాశం కోసం పెట్టినట్లు ఉంది. ఎందుకంటే అవిశ్వాస తీర్మానం ఎటువంటి పరిస్థితులలోనూ నెగ్గడానికి కూడా అవకాశం లేదు. నాకు తెలిసి ఆయన ఎమ్మెల్యేలు ఆయనపై అవిశ్వాస తీర్మానం పెట్టి కొంతమంది వెళ్ళిపోయారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే ఆయన ప్రవర్తన గానీ, ఆయనకు అర్థం కాని పార్లమెంటరీ ప్రొసీజర్ గాని, లేకపోతే జరుగుతున్న కార్యక్రమాలపట్ల అవగాహన పెంచుకొని గానీ, ఆయన ప్రవర్తనా, ఆలోచన విధానం నచ్చక ఆయన ఎమ్మెల్యేలే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెట్టి కొంతమంది ఆ పార్టీని వదలివేసి వస్తున్న సంగతి అందరికీ తెలుసు. 2014 ఎన్నికలలో ప్రజలు తీర్పు ఇచ్చారు.

ఎందుకిచ్చారు, ఎవరికి ఇచ్చారో ఒకసారి అర్థం చేసుకుంటే, అసలు ఈ బడ్జెట్ సమావేశాలలో అవిశ్వాస తీర్మానం పెట్టవచ్చా, పెట్టవచ్చు గానీ బడ్జెట్ గురించి చర్చించకుండా అవిశ్వాస తీర్మానం తొందర ఏమిటి అనేది ఒకసారి ప్రతిపక్ష నాయకుడు ఆలోచించాలి.

2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడగొట్టిన సందర్భంగా ఎవరైతే సమర్థవంతమైన నాయకుడు ఉన్నాడో, ఎవరి చేతుల్లో ఈ విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాజధాని కూడా లేని, పరిపాలనకు ఏమాత్రం గూడులేని, కూడూ గుడ్డలేని పరిస్థితికి దాపురించిన ఈ రాష్ట్రానికి ఎవరి సమర్థవంతమైన నాయకత్వంలో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందోనని ప్రజలు ఆల్‌రెడీ 18 నెలల క్రితం తీర్పు ఇచ్చారు. అప్పుడే ఆయనకు (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) అవిశ్వాసం పెట్టేశారు. 2019లో కూడా పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అది గమనించకుండా ఇప్పుడు ప్రత్యేకంగా అవిశ్వాస తీర్మానం ఎందుకు? బడ్జెట్ సమావేశాలంటే ఏమిటి, బడ్జెట్ సెషన్‌లో స్పష్టంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వివిధ వర్గాలు, వివిధ రంగాలకు కేటాయింపులు ఏరకంగా జరుపుతారు ఆ కేటాయింపులు ఏరకంగా సరిపోతాయా, సరిపోవా, ఆ పద్దులపై మాట్లాడడం గానీ, సలహాలు గానీ, సంప్రదింపులు గానీ చేయడం ఆయన చరిత్రలో లేదు. ఈ 18 నెలలలో జరిగిన అంశాలను మనం చూశాం.

మొట్టమొదటి సమావేశంలో గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడుతూ ఆయన ఒకటే చెప్పారు. మేము over confidence కు పోయి కొద్దిగా ఇబ్బంది పడ్డాం. ఈ రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. మేము నిర్మాణాత్మక సహకారం అందిస్తామని చెప్పారు. ఒకమాట తప్ప ఏరోజైనా, ఒక్కరోజైనా ఈ శాసనసభలో నిర్మాణాత్మక సహకారం ఇచ్చిన సందర్భం ఒక్కటైనా ఉందా?

**01.00PM (14)**

ప్రతిపక్షం అంటే ఎదురుతిరిగి ఉన్నవి లేనట్టు, లేనివి ఉన్నట్లు అవాకులు చవాకులు మాట్లాడుతూ తను ఒక పత్రిక పెట్టుకున్నాడు కాబట్టి, ఒక ఛానల్ పెట్టుకున్నాడు కాబట్టి ఆ పత్రికలో అవాస్తవాలను రంగరించి రాసి ఈ రాష్ట్ర ప్రజలకి ఒక గోబెల్స్‌లాగా ప్రచారం చేస్తూ, ఆ ప్రచారాన్నే నిజమని నమ్మించేలాగా చెయ్యాలని ఆలోచన చెయ్యడమే తప్ప, ఎప్పుడూ కూడా ఆయన అసలు నిర్మాణాత్మకమైన సహకారం ఇవ్వలేదు. దానికి అనేక ఉదాహరణలు మనం చెప్పవచ్చు. ఈ రాష్ట్రం విభజించిన తరువాత రూ.16,500కోట్లు లోటు ఉందని చెప్పి సాక్షాత్తు గవర్నర్ పరిపాలనలో ఉన్నప్పుడు తెలియజేస్తే, ఇలాంటి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రాష్ట్రంలో ఒక గౌరవ ప్రతిపక్షనాయకుడు హోదాలో ఉన్న వ్యక్తి ఎప్పుడైనా ఈ పని చేస్తే ఈ రాష్ట్రానికి మేలు జరుగుతుందని కానీ, లేదు ఈ సూచనల ద్వారా మీరు కేంద్రప్రభుత్వం దగ్గరికి వెళ్లి అడగాలని

కానీ, లేకపోతే ఏ రకంగానైనా సరే ఏ ఒక పథకాన్ని ప్రవేట్టపెట్టినప్పుడు అయినా దీని మీద మంచిచెడులు విశ్లేషించి  తప్పొప్పులు అయినా ఎత్తి చూపిద్దామనే ధ్యాస లేకుండా ఒక సంవత్సరం తరువాత నేనే ముఖ్యమంత్రిని అవుతాననే, రెండు నెలల తరువాత చెబుతాడు మళ్లీ నేనే వస్తాను. మనమే వస్తాము. ఏమీ పర్వాలేదు అని చెప్పే ప్రతిపక్షనాయకుడుని ఎవరైనా ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉన్న వ్యక్తి అంటారా? ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎన్ని రోజులకు వస్తాయి? ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు వస్తాయని చిన్నపిల్లవాడు ఎనిమిదవ తరగతి వాడికి తెలుసు కదా? ఎనిమిదవ తరగతి చదివే చిన్నపిల్లవాడికి తెలిసిన అంశాలని ప్రతిపక్షనాయకుడికి తెలియదని మనం అనుకోవాలా? ఆయన కుట్ర చేస్తున్నాడు. ఆయనకి తెలిసిందే  కుట్ర. ఏ రకమైన కుట్రంటే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందకూడదు. ఈ రాష్ట్రంలో రాజధాని ఉండకూడదు.  లేకపోతే రాజధాని నిర్మించకూడదు. ఈ రాష్ట్రంలో బి.జె.పి వాళ్లు, తెలుగుదేశం వాళ్లు ఎలక్షన్లకి ముందే ఒక అవగాహనకి వచ్చి ఎన్నికల పొత్తు పెట్టుకుని ఎన్నికలకి వెళ్లి గెలిచారు. వీళ్ల పొత్తుని ఏరకంగా విడదియ్యాలి. కేంద్ర సహకారం లేకపోతే ఈ రాష్ట్రం ఏ రకంగానూ అభివృద్ధి చెందలేని పరిస్థితి ఉంటుంది కాబట్టి చూసి ఆనందపడి తరువాత ప్రజలు ఈయనకి ఇస్తారని భ్రమలో ఉండి ఇలాంటి ఆలోచనలు చేస్తున్నారు.

అసలు ఎందుకు అవిశ్వాసం పెట్టాలి? ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చెయ్యకముందే తెలంగాణా ప్రాంతానికి చెందిన ఏడు మండలాలని ఆంధ్రప్రదేశ్‌లోకి తెప్పించి ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కలని సాకారాన్ని చేసినందుకు అవిశ్వాసం పెడుతున్నారా ఆయన? ఒకవేళ ఏడు మండలాలు కానీ మన రాష్ట్రంలో కలుపకపోతే  జూన్ రెండవ తారీఖున తెలంగాణా ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసుంటే, ఆ రాష్ట్రం ఈ ఏడు మండలాల బదిలీకి ఒప్పుకునేదా? దానికోసం గౌరవ ప్రధానమంత్రిగారిని ఒప్పించి, మొట్టమొదటి సమావేశంలోనే ఒక ఆర్డినెన్స్‌ని ప్రవేశపెట్టించి, ఆ ఆర్డినెన్స్ ద్వారా విశాలాంధ్రప్రదేశ్ భవిష్యత్తు ప్రయోజనాలను కాపాడిన గౌరవ ముఖ్యమంత్రి గారికి వ్యతిరేకంగా అవిశ్వాసం పెడుతున్నాడా అన్నది ఆయన చెప్పాలి. ఎందుకు పెడుతున్నాడు? ఏ కారణంతో పెడుతున్నట్టు?  అది మనం ఆలోచించాలి. అంటే ఈ రాష్ట్రం అభివృద్ధికావడం ఇష్టం లేదా, ఈ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు అవసరం లేదా? ఈ రాష్ట్రంలో ఏరకమైన  అభివృద్ధి జరగడానికి ఏమాత్రం కూడా ఇష్టం లేక పెడుతున్నారా? దేనికోసం పెడుతున్నారనేది ఒకసారి ఆలోచన చెయ్యాలి. అంతేకాదు బడ్జెట్ సెషన్లో ఎంచుకున్నారు. నేను ఇందాక చెప్పాను.

సాంఘిక  సంక్షేమ రంగంలో కానీ, బి.సీలకి, ఎస్సీలకి లేకపోతే వ్యవసాయ రంగానికి, ఇతర రంగాలన్నింటికీ కేటాయింపుల విషయం మీద అనేక రకాలుగా మాట్లాడడానికి అవకాశం ఉంది. బడ్జెట్ మీద చర్చించడానికి అవకాశం ఉంది. ఆ అవకాశం ఏమీ తీసుకోకుండా, ఇప్పుడు

అవిశ్వాస తీర్మానం పెట్టారు. అంతేకాదు  అధ్యక్షా, ఆయన దానిపై  డిప్యూటీ లీడర్‌గారు సంతకం పెట్టారు. ఆయన సంతకం పెట్టలేదు కాబట్టి  ఆయన మాట్లాడడానికి అవకాశం లేదు. మాట్లాడితే ఈయన మాట్లాడాలి. లేకపోతే ఇంకెవరు మాట్లాడడానికి అవకాశం లేదు. ఆఖరికి అందులో ఉన్న ఏ ఒక్కరు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వకుండా ప్రతిపక్షంలో ఉన్న వ్యక్తి మరి ఏమాత్రం నిర్మాణాత్మక సహకారం ఇచ్చాడో ఒక్కసారి మనమందరం చూడాల్సిన అవసరం ఉంది.

అంతేకాదు స్టేట్ విభజనకు సంబంధించి రీ–ఆర్గనైజేషన్ యాక్ట్ ఎప్పుడు వచ్చింది? కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వచ్చింది. వాళ్ల హయాంలో ఉన్నప్పుడు రీ–ఆర్గనైజేషన్ జరిగిన సందర్భంగా మన రాష్ట్రానికి రావల్సిన అన్ని రకాలైన రీ–ఆర్గనైజేషన్ యాక్ట్‌లో పొందుపరచిన అన్ని రకాల సంస్థల్ని కేంద్రప్రభుత్వంతో, గౌరవ ప్రధానమంత్రిగారితో మంచి సయోధ్య నిలుపుకుని పదమూడు, పద్నాలుగు కేంద్రప్రభుత్వ సంస్థల్ని ఇక్కడికి తీసుకువచ్చి వాటన్నింటికీ శంకుస్థాపనలు చేయించి దాని పురోభివృద్ధిలో అన్ని కార్యక్రమాలను తీసుకువస్తున్నందుకు అవిశ్వాసం పెడుతున్నారా అని నేను అడగాలనుకుంటున్నాను. దేనికోసం ఈయన అవిశ్వాసం?

గౌరవంగా పేద, బలహీన వర్గాల వారందరికీ కూడా అండగా ఉంటానని ఒక పెద్ద అన్నగా, పెద్ద కుమారుడిగా మీ కుటుంబాలను ఆదుకుంటాను నేను ఖచ్చితంగా అధికారంలోకి వచ్చాక  గతంలో రూ.200 పెన్షన్‌ను,  కేంద్రం ఇచ్చిన డబ్బులని నలుగురికి పంచిపెట్టి రూ.200 ఇచ్చి ప్రచారం విపరీతంగా చేసుకుని, అది ఏదో సొంతంగా ఇస్తున్నట్టు చెప్పి డబ్బా కొట్టుకున్న ప్రభుత్వం నుంచి రూ.200 నుంచి ఐదు రెట్లు పెంచి రూ.1000 చేసి పేద ప్రజలకి ఆహారం పెడుతున్నందుకా? ఈరోజు ఉన్న పరిస్థితుల్లో పేదవాళ్లందరికీ ఒక ఆసరా కల్పించినందుకా ప్రతిపక్షం అవిశ్వాసతీర్మానం పెడుతున్నది. దేనికి? అంటే పేదవారికి రూ.1000పెన్షన్ రాకూడదనా? అంటే వస్తే ఏమన్నా అక్కసుగా ఉన్నారా మీరు? ఈ రూ.1000 తీసుకుంటే మా తెలుగుదేశం ప్రభుత్వానికి, తెలుగుదేశం పార్టీకి పేదవర్గాలు అంతా కూడా కట్టుబడి ఉంటారనే భయమా మీకు. దేనికి? పోనీ అందులో మీరేమైనా సజావుగా వ్యవహరించారా? దానికి కూడా కోర్టులకి పంపించడం. దానిమీద వ్యవహారాలన్నింటినీ రాజకీయం చెయ్యడం. ఇది ఒక అలవాటుగా మారిపోయింది. వీరందరికీ.

అంతేకాదు పట్టిసీమ నుంచి ఒక కార్యక్రమం చేసి నదుల అనుసంధానం మొట్టమొదటగా చేసినందుకా ఈ అవిశ్వాస తీర్మానం అని నేను అడుగుతున్నాను. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాని పరిరక్షించి రాయలసీమ ప్రాంతానికి గౌరవప్రతిపక్షనాయకుడు ఉన్న

ప్రాంతం పులివెందులకు కూడా నీళ్లు ఇస్తున్నందుకు అవిశ్వాసం పెడుతున్నాడా అని నేను అడగాలనుకుంటున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. )

దేనికోసం అవిశ్వాసం? ఏరకంగా ఈయన అవిశ్వాసం పెట్టాలనుకుంటున్నారు? మీరంతా కూడా అభివృద్ధి నిరోధక శక్తిగా మారినందుకా, మీరందరూ అభివృద్ధి నిరోధక శక్తిగా మారి జరుగుతున్న పరిణామాలని ఎక్కడా కూడా జీర్ణించుకోలేక ప్రభుత్వం ముందుకు వెళ్లిపోతోంది, వెళ్లిపోయే ప్రభుత్వాన్ని ఏమి చెయ్యాలి, ఎలా చెయ్యాలో ఆపడం చేతకాక బడ్జెట్ సెషన్లో నెలాఖరుదాకా సమయం ఉంటే నువ్వు మధ్యలో ఎప్పుడో చూసుకోకుండా నువ్వు రెడీ అన్నావు కదా మేము రెడీ. మరి ఎందుకు వెనక్కిపోయారు. ఇది అంతా కూడా మీ ఆలోచనా రాహిత్యం.

నేను ముందే చెప్పినట్లుగా ఆయనకి నియమాలు కానీ, నిబంధనలు కానీ పద్ధతుల పట్ల కానీ ఏమీ అవగాహన లేదు. కేవలం ఇలాగా మాట్లాడి చెప్పుకోవడానికే తప్ప మరెందుకూ కాదు. అంతేకాదు మొట్టమొదటి నుంచి ఆయన యొక్క ఆలోచన విధానం చూస్తున్నాం. సాక్షాత్తు ఈ శాసనసభ అమరావతిని రాజధానిగా ఏర్పాటు చెయ్యాలని విజయవాడ పరిసర ప్రాంతాల్లో రాజధాని ఏర్పాటవుతుందని శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిన సంగతి మీ అందరికీ నేను గుర్తు చేస్తున్నాను. మొట్టమొదటి రోజు నుంచి కూడా ఏమాత్రం ఇష్టం లేకుండా అయిష్టంగా అయితే కానివ్వండీ. మీరకున్నట్టుగానే మేము ఏమీ వ్యతిరేకించడం లేదు అని ఆ యొక్క అయిష్టతను ప్రదర్శిస్తూ మొదటి రోజు నుంచి ఈరోజు వరకూ అనేక రకాలైన అడ్డంకులు ఆ ప్రాంతంలో రాజధాని రాకూడదని, ఒక రాజధానిని నిర్మిస్తే చంద్రబాబునాయుడి గారికి, తెలుగుదేశం ప్రభుత్వానికి ఎక్కడా లేని ఖ్యాతి వస్తుందని ఒక ఆలోచన, దుర్బుద్ధితో మాత్రమే మొట్టమొదటి నుంచి అక్కడ రైతు పొలాల్లో వెదురుబొంగులు తగలబెట్టించడం, కేసులు వేయించడం.

అంతేకాకుండా అక్కడ ఏదో జరిగిపోతోందని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కి వెళ్లడం, కొంతమందిని ప్రలోభపెట్టి సుప్రీంకోర్టుదాకా పంపించడం, ఎవరో ఒక అనామక వ్యక్తికి వెనుక నుంచి సపోర్టు చేసి ఆ వ్యక్తిచే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేయించడం, అతనికి ఆర్థికంగానూ, అన్ని రకాలుగానూ సహాయసహకారాలు అందించడం చేస్తున్న పరిస్థితి ఉంది. మొట్టమొదటి నుంచి అమరావతిని ఎలా నిర్ణయించారు? ఒక కమిటీ వేసి మూడు ప్రాంతాలని సమానంగా చూసుకుంటే అత్యధికమంది సమాన దూరంలో ఉన్న విజయవాడ పరిసర ప్రాంతాలని

రాజధానిగా ఎంచుకుంటే సాక్షాత్తు ఈ సభ చేసిన తీర్మానానికి విలువ లేకుండా మొదటిరోజు నుంచి అడ్డంకులు సృష్టించుకుంటూ వస్తున్న ప్రతిపక్షనాయకుడి మనస్తత్వాన్ని మనం అర్థం చేసుకోవాలి.

**1.10 pm (15)**

అక్కడకు రావడం ఇష్టం లేనందువలన ఈయన శాసనసభ్యులందరినీ 70 మందిని 70 కార్లు వేసుకొని పంపించి, అక్కడంతా రైతులు వ్యతిరేకంగా ఉన్నారనే దుష్ప్రచారం పేపర్లోను, టీవిల్లోనూ తీసుకువస్తున్నారు. ఎందుకు? ఎప్పుడు చూసినా, ఈ రాజధాని అక్కడ రాకూడదని తప్ప ఒక్కరోజైనా, ఏనాడైనా ఒక అనుకూలమైన స్టేట్‌మెంట్ గౌరవ ప్రతిపక్షనాయకుడు గారి దగ్గర నుంచి వచ్చిందా? ఆంధ్రులకు రాజధాని అవసరం లేదా? ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తరువాత తెలుగువారు ఐదు కోట్ల మంది రాజధాని లేక ఇబ్బంది పడుతుంటే, ఎక్కడినుంచో పరిపాలన సాగించాలో తెలియని పరిస్థితుల్లో ఒక రాజధానికి మనం చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఇన్ని రకాలైన అడ్డంకులు సృష్టిస్తూ సాక్షాత్తు తను కూడా వచ్చి, దీనిని వ్యతిరేకించాలని అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిన మాట వాస్తవం కాదా?

అంతేకాదు, రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి ప్రధాన మంత్రిగారు వస్తే, నీకు ఇన్విటేషన్ ఇవ్వడానికి నీ ఇంటికి మంత్రులను పంపిస్తే, తలుపు వేసిన ఒకే ఒక ప్రతిపక్ష నాయకుడు ఈయన. ఎవ్వరైనా పగ వాడైనా సరే ఒక శుభకార్యానికి రమ్మని పిలిస్తే రావడం, రాకపోవడం ఎవరైనా ఇష్టం. నాకు అసలు ఇన్విటేషనే వద్దు. నేను రానే రాను. దాని అర్థం ఏమిటి. ఈయనకు ఆ ప్రాంతంలో రాజధాని పెట్టడం ఇష్టం లేదు. ఇదంతా చూస్తుంటే, ఆయనకు ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని ఉండటం కూడా ఇష్టం లేనట్టే ఉంది. (చప్పట్లు) రికార్డు సమయంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఈ రాష్ట్రానికి 16500కోట్ల రూపాయలు అప్పు ఉన్న ఈ రాష్ట్రానికి డబ్బు లేకపోయిన రాజధాని నిర్మాణం కోసం ఒక గొప్ప వినూత్నమైన ఆలోచనలు చేసి, అపారమైన రైతుల నమ్మకాలను కూడగట్టుకొని 33,500ఎకరాల భూమిని సమీకరించినందుకా ఈ అవిశ్వాస తీర్మానం. (చప్పట్లు ) నువ్వు చేసిన ప్రతి కుటిల యత్నం కూడా అక్కడ సక్సెస్ కాలేనందుకా ఈ అవిశ్వాస తీర్మానం?

నిన్న కాక మొన్న ఈ రాష్ట్ర బడ్జెట్ లక్ష కోట్ల చిల్లర పెట్టుకున్నాం. లక్ష ముప్పై ఐదు కోట్ల రూపాయలు. లక్ష కోట్లు అవినీతి జరిగిందని, నీకు పేపరు ఉందని, నీ కరపత్రం ఉందని నీకు ఇష్టం వచ్చినట్లుగా రాసుకోవడమేనా? మొత్తం 33వేల ఎకరాల భూమి అక్కడ ఉంటే, ఆ 33 వేల ఎకరాల భూమిలో 25వేల ఎకరాల్లో అవినీతి జరిగిందని రాస్తే ఎవరూ నమ్ముతారు? ఎవరికి అన్యాయం జరిగిందని, ఏ వర్గాలకు అన్యాయం జరిగిందని ఈ అవిశ్వాస తీర్మానం పెట్టారు?

మొట్ట మొదటి నుంచి ఈ రాష్ట్రానికి రాజధాని అవసరం లేదని, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని, ఈ ప్రాంతాలను ఎక్కడైతే మనందరం కూడా మంచి ఆలోచనలతో ముందుకు

వెళుతున్నామో, ఆ మంచి ఆలోచనలను చెడగొడుతూ, విషపు రాతలు రాస్తూ, విషపు ప్రచారం చేస్తూ, ఒక దుర్మార్గపు ఆలోచనా విధానాన్ని బలవంతంగా ఈ రాష్ట్రంపై రుద్దడానికి తన సాక్షి పత్రిక, ఛానల్‌ను వాడుకుంటున్నారు. ఎలాంటి పత్రిక ? పేపర్ చూస్తే మనస్సు ఆహ్లాదపడాలి. మంచి వార్తలు మనం నేర్చుకోవాలి లేదా విజ్ఞానం రావాలి. ఎటువంటి పరిస్థితుల్లోనూ ఆ పేపర్ ఏ పేపర్ చదివినా, పేపర్ కోసం మనం ఎదురుచూడాలి, పేపరంటే. చిన్నప్పటినుంచి, విద్యార్థిగా గానీ, లేకపోతే ఉన్నత స్థాయికి వచ్చినప్పుడు గానీ, పేపర్ చూస్తే సామాజిక అంశాలు గానీ, ఆరోజు జరుగుతున్న రాజకీయ ఆర్థిక  విషయాలు పట్ల అవగాహన పెంచుకోవడానికి గానీ, ఎంత సేపు ఎవరో ఒకరి మీద దుష్ప్రచారం చేయడానికి లేదా దానిలో రాసేది ఏమిటంటే, మనందరికీ తెలుసు. మూడు పేజీలు చంద్రబాబు నాయుడు గారిని తెలుగుదేశం పార్టీని తిట్టడానికి, ఆరు పేజీలు ఆయన్ను పొగుడుకోవడానికి మిగిలినవి స్పోర్ట్సు ఇతరత్రా ఎలాగో రాయాలి అవి రాసుకుంటారు. ఇందుకా ఆ పేపర్ పెట్టుకున్నది. ఆపేపరుకు బ్రహ్మాండంగా స్వయంగా డబ్బులు పోగుచేసుకొని పేపర్ ఏమైనా పెట్టారా? మీ తండ్రిగారు మీరు 10రూపాయలున్న షేరును ఎవడితోనో 350 రూపాయలతో  కొనిచ్చి. ఒక *** సాక్ష్యానికి నిలువుటద్దంగా తయారు చేసి, ఆ రాతలు రాస్తూ ఈ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో దుష్ప్రచారం చేస్తూ ఈ రాష్ట్రంలో ఏదో తప్పు జరిగిపోతుందనీ, నీ అనుయాయుల ద్వారా ప్రచారం చేయడానికా  ఆ పేపర్ పెట్టుకున్నది. అలాంటి పేపర్ పెట్టుకొని వాళ్లు ఇచ్చిన రిపోర్టుల ఆధారంగా మీరు అమరావతి మీద ఈ రాష్ట్రానికి రాజధాని రాకూడదని, ఈ గౌరవ ముఖ్యమంత్రిగారు చేస్తున్న ప్రచారానికి, చేస్తున్న ప్రయత్నాలకు అడ్డుకోవడానికి  అవిశ్వాస తీర్మానం అని నేను అడుగుతున్నాను. ఎందుకు అవిశ్వాస తీర్మానం? ఏ రూపంలో, ఏరకంగా మీరు ఈ రకంగా ఆఖరికి  పేదవాడు రోడ్డు మీద విజయవాడలో వస్తుంటే మైకు పెట్టారు. అమరావతి కోసం మీరు ఒక ఇటుక ఇవ్వండీ అంటే, కూలి చేసుకునే వాళ్లు క్యూలో నుంచొని ఇస్తే, ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న వ్యక్తి గానీ, పార్టీ గానీ, అందులో ఉన్న వాళ్లు గానీ, ఒక్కరంటే ఒక్కరైనా ఈ అమరావతి ఆంధ్రుల రాజధాని, కలల రాజధాని సహాయం చేయడానికి చేతకాకపోగా చెడగొట్టే ప్రయత్నం చేస్తున్న ఈ రాజకీయ పార్టీని ఈ ప్రతిపక్ష నాయకులను ఏమి అనాలి? అందుకోసమా ఈ అవిశ్వాస తీర్మానం?

(అధికారపార్టీ సభ్యుల నుంచి ఏయ్ అని అన్నారు)

*** expunged as ordered by the Chair

ఎందుకని? జరుగుతున్న అభివృద్ధిని కళ్లారా చూసి ఇంత ఓర్వలేనితనమా? ముఖ్యమంత్రిగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే హుద్-హుద్ తుపాను వచ్చి విశాఖపట్నం అతలాకుతలం అయిపోతే, ఏమాత్రం కూడా సౌకర్యాలు లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతుంటే గౌరవ ముఖ్యమంత్రిగారు అక్కడకు వెళ్లి బస్సులో ఉండి, వారం రోజుల్లో హుద్-హుద్ తుపానుకి గురైన ప్రాంతాన్ని set right చేసి ఆ ప్రాంతంలోని ప్రజలంతా ప్రజలు నార్మల్‌గా జీవనవిధానాన్ని కొనసాగించేలా చేసినప్పుడు వీరు ఏమి చేశారు? ఈ పేపర్‌గానీ, ఈ నాయకుడు గానీ, ఈ ప్రతిపక్ష నాయకులు గానీ ఏమి చేశారు? అక్కడికి వెళ్లి రంధ్రాన్వేషణ చేశారు. ఇది జరగడం లేదు. అది జరగడం లేదని రంధ్రాన్వేషణ చేశారు. కానీ, ప్రజలందరూ కూడా ముక్తకంఠంతో వారం రోజుల్లో నార్మల్‌కి వచ్చిన తరువాత ఏమి చేశారు? విశాఖపట్నంలో ఒక పెద్ద ర్యాలి చేసి, ఈ ముఖ్యమంత్రిని వెయ్యి నోళ్ల కొనియాడి, ఆయన చేసిన ఘన కీర్తిని, ఆయన చేసిన పనులను కొనియాడిన సంగతి మర్చిపోతున్నారా? హుద్-హుద్‌లో ఇంత గొప్పస్థాయిలో పనిచేసిన ప్రభుత్వానికా ఈ అవిశ్వాస తీర్మానం పెడుతున్నారా అని నేను సూటిగా అడుగుతున్నాను. దేనికోసం, వీళ్ల అవిశ్వాసం? హుద్-హుద్ తుపాన్ వారం రోజుల్లోనే విశాఖపట్నంని నార్మల్‌కి తీసుకువచ్చి అదే విశాఖట్నంలో అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడుల కోసం ఒక కన్వెన్షన్ ఏర్పాటు చేసి వేలాది కోట్ల రూపాయల అగ్రిమెంట్లు కుదిర్చి ఈ రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువస్తున్నందుకా ఈ అవిశ్వాస తీర్మానం. వీళ్లు దేనికోసం పెడుతున్నారు? ఈ రాష్ట్ర అభివృద్ధికి కాదు. గవర్నరు గారి ప్రసంగంలో గానీ, బడ్జెట్ ప్రతిపాదించినప్పుడు కూడా మనం చూశాం.

ఈ రాష్ట్రం ఒక పక్క కరవు వచ్చి, ఒక పక్క అతివృష్టి వచ్చి ఇన్ని పరిస్థితుల్లో కూడా రెండు అంకెల అభివృద్ధి సాధించినందుకా వీళ్లు అవిశ్వాస తీర్మానం పెడుతున్నది.

(ఆ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం చేయ సాగారు.)

విపత్కర పరిస్థితుల్లో సమర్థవంతమైన నాయకత్వం పనిచేస్తున్నప్పుడు భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఆర్థికపరంగా ఉన్నతి సాధించి రెండు అంకెల అభివృద్ధి సాధించిన రాష్ట్రం ఈ భారతదేశంలో లేదు. మరి అలాంటప్పుడు అది సాధించినందుకు పెడుతున్నారా అని నేను అడుగుతున్నాను. అంతేకాదు, మీ అందరికి గుర్తు చేస్తున్నాను. రైతుల కోసం చంద్రబాబు నాయుడు గారు 2817కిలోమీటర్లు పాదయాత్రలు చేస్తున్న సందర్భంలో రైతుల కష్టాలను, కన్నీళ్లను, ఆవేదననూ అర్థం చేసుకున్న, రైతుల ఆత్మహత్యల గురించి ప్రత్యేకంగా ప్రత్యక్షంగా కళ్లారా చూసిన అనుభవంతో రైతులకోసం ప్రత్యేకమైన బడ్జెట్ పెడతానని ఒక హామీ ఇచ్చి గత మూడు సంవత్సరాలుగా ప్రత్యేకమైన బడ్జెట్‌ను భారతదేశంలోనూ ఏ రాష్ట్రంలో పెట్టకుండా ఒక్క

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పెట్టి వ్యవసాయాన్ని ప్రాథమిక రంగంలోనికి చేర్చి వ్యవసాయాన్ని మరియు అనుబంధ రంగాలన్నింటిలో కూడా అత్యధికమైన వృద్ధి సాధించినందుకా అవిశ్వాసం పెడుతున్నారా అని ఒక అనుమానం.

**మ.1.20 (16)**

వ్యవసాయ రంగం బాగుపడడం ఇష్టం లేదా? మత్స్య పరిశ్రమ, పాడి పరిశ్రమ హార్టికల్చర్ ఇవేవీ బాగుపడడం వీళ్లకు ఇష్టం లేదా? ఎందుకు అవిశ్వాసం పెడుతున్నారు? ఏ రంగంలో ఇబ్బంది ఉందని పెడుతున్నారు? ఇబ్బంది ఉందని ఎప్పుడైనా చెప్పారా? రైతులకు వ్యవసాయం గిట్టుబాటు చేయడం కోసం ముఖ్యమంత్రి గారు రైతులకు ప్రత్యేకంగా వ్యవసాయ బడ్జెట్ పెడుతున్నందుకా లేక ముఖ్యమంత్రిగారి ఆలోచనలకు భిన్నంగా మీరు అవిశ్వాసం పెడుతు న్నారా?

కరెంటు ఎప్పుడొస్తుందో తెలియని పరిస్థితుల్లోంచి పరిశ్రమలకు కరెంటు హాలిడేను, రైతులకు క్రాప్ హాలిడేను ఇచ్చిన పరిస్థితుల్లోంచి ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసిన నెల రోజుల్లోనే వాటిని సరిదిద్ది నాణ్యమైన కరెంటు ఇచ్చినందుకా? ఈ రోజున మీ ఇంట్లోనే కాక ప్రతి ఇంటిలోనూ 24 గంటలపాటు కరెంటు రాని ఇల్లు ఏదైనా ఉందా అని అడుగుతున్నాను. 24 గంటలు కరెంటు ఇచ్చి పరిశ్రమలను ప్రోత్సహించి నాణ్యమైన, నికార్సయిన కరెంటును 24 గంటల పాటు వ్యవసాయానికి, పరిశ్రమలకు ఇళ్లకు ఇస్తున్నందుకా అని అడుగుతున్నాను. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చి మిగులు సాధించి వారం రోజుల్లోనే విద్యుత్ రంగాన్ని దారికి తెచ్చినందుకా? విద్యుత్ రంగంలో ఐదు ఉన్నతమైన అవా ర్డులు తెచ్చిపెట్టినందుకా? ఎందుకు అవిశ్వాసం తెస్తున్నారు? పరిపాలన మీద కాని పాలసీల మీద కాని ఆ పాలసీల అమలు విషయంలో కాని కిందస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి విషయంలో కాని ఇంకా ఏయే రంగాలలో అభివృద్ధి ఏవిధంగా జరుగుతుందన్న వాటిపై ఏ మాత్రం అవగాహన లేకుండా అనుభవ రాహిత్యంతో అవిశ్వాసం పెట్టారని నాకనిపిస్తోంది.

గత ప్రభుత్వంలో కార్మికులకు అకారణంగా అన్యాయం జరిగితే ఏరకంగా ఇబ్బందులు పడేవారో మనందరికీ తెలుసు. అసంఘటిత రంగంలోని కార్మికులను ఆదుకోవడానికి వాళ్లకు రూ.ఐదు లక్షల ప్రమాద బీమా తెచ్చినందుకా ఈ అవిశ్వాసం అని అడుగుతున్నాను. మోటారు వాహనం నడిపే ఏ ఒక్క డ్రైవర్‌ను అడిగినా ఈ విషయం చెబుతారు. అలాంటి అసంఘటిత రంగంలోని కార్మికులకు ప్రభుత్వం తనంతట తానే ముందుకొచ్చి సహాయసహకారాలందిస్తు న్నందుకా అని నేను అడుగుతున్నాను. సరియైన అవగాహన లేనందువల్లనే ఇలా జరుగుతున్న దని నేను భావిస్తున్నాను.

ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం రాకముందు గతంలో ఎప్పుడు కూడా రూ.16,500 కోట్ల లోటు ఉండేది. అది మనందరికీ తెలిసిందే. పోనీ దానిని సరిదిద్దడానికి అప్పు తీసుకువద్దామంటే ఎఫ్ఆర్బిఎమ్ చట్టం అడ్డుగా ఉన్న సంగతి కూడా మనందరికీ తెలిసిందే. అయినప్పటికీ పటిష్టమైన ఆర్థిక విధానం అమలు చేయడం ద్వారా ఆర్థిక క్రమశిక్షణ తీసుకొచ్చి ఆర్థికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ, పరిశ్రమలకు గతం నుంచి ఇస్తున్న రాయితీలను కొనసాగిస్తూ భారతదేశంలోనే పెట్టుబడులు పెట్టడానికి అనుకూలమైన వాతావరణమున్న రాష్ట్రాలలో రెండవస్థానంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడాన్ని వ్యతిరేకిస్తూ వీళ్లు అవిశ్వాస తీర్మానం పెట్టారా అని నేనడుగుతున్నాను. పరిశ్రమలన్నీ తెలంగాణాలోఉండిపోయాయి. వ్యవసాయానికి ప్రత్యేకంగా బడ్జెట్ను పెట్టి అభివృద్ధిలోకి తీసుకొస్తున్న ముఖ్యమంత్రి మీద వ్యవసాయంతో పాటు సంబంధితరంగాల్లో ఉపాధిని చూపించి వాటిని కూడా అభివృద్ధి పథంలోకి తీసుకురావలసిన బాధ్యతను ఆయన గుర్తెరిగి అందులో భాగంగా అనేక అంతర్జాతీయ సదస్సులకు వెళ్లి మన రాష్ట్రంలో కూడా సదస్సులు నిర్వహించి అనేక పరిశ్రమలను ఆహ్వానించి మన రాష్ట్రంలో ఆయా పరిశ్రమలు పెట్టడానికి అవసరమైన అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేసి పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులన్నింటిని ఇచ్చేందుకు సింగిల్ డెస్క్ను ఏర్పాటు చేసి, దేశంలో గుజరాత్ తరువాత రెండవ రాష్ట్రంగా వరుసగా రెండవసారి కూడా ఆంధ్రప్రదేశ్ను నిలబెట్టినందుకు అవిశ్వాసం తీసుకొచ్చారా అని నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం సాధించిన విజయాలు వాళ్లకు కనపడడంలేదా లేక వాళ్ల కళ్లు ఏమైనా మూసుకుపోయాయా లేక నీపేపర్ వీటన్నిటినీ కప్పేసిందా అని నేను ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. (ఆ సందర్భంగా సభ్యులు మాట్లాడిన దానిలో పొరపాటు దొర్లిన విషయాన్ని వైసీపీ సభ్యులు కొంతమంది ఎత్తిచూపగా సభ్యులు పొరపాటును సరిదిద్దుకొని) ప్రతిపక్షాన్ని ప్రశ్నిస్తున్నాను అధ్యక్షా.

రాజకీయనాయకులందరం ప్రస్తుతం గురించే మాట్లాడతాము. అయితే రాజనీతిజ్ఞులు మాత్రం భవిష్యత్ గురించి ఆలోచిస్తారు. ఎవ్విరిబడీ నోస్దట్ ఫ్యాక్ట్. భవిష్యత్తులో ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రపంచంలోని ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల వారు గర్వించే విధంగా ఒక అద్భుతమైన రాజధాని నగరాన్ని నిర్మించాలని కంకణం కట్టుకొని రైతులను ఒప్పించి, వాళ్లలో నమ్మకాన్ని జొప్పించి అన్ని వర్గాల వారినుంచి సహాయసహకారాలను, మన్ననలను పొందేవిధంగా తన వంతు కృషి చేస్తూ రాజధాని నగరాన్ని నిర్మిస్తున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరముంది.ఎవరైనా ఎక్కడైనా పరిశ్రమల కోసం పెట్టుబడులు పెట్టాలంటే హైదరాబాదు వస్తారు లేదా ఢిల్లీ వెళ్లి ఎటువంటి ప్రభుత్వముంది, ఎటువంటి నాయకత్వముంది, ఎటువంటి మౌలికవసతులున్నాయి, ఎటువంటి వాతావరణముందన్న పరిస్థితులను గమనించిన తరువాత మాత్రమే పెడతారు. మనకు రాజధాని లేదు. రైతులకు నమ్మకముంది కాని వీరికి లేదు. (బెల్) మనకు రాజధాని

వచ్చిన తరువాత మాత్రమే పరిశ్రమలకు పట్టుకొమ్మగా మన రాజధాని ఏర్పడగలదని మనందరికీ తెలుసు. ఒక హైదరాబాదు లాగా ఒక బెంగళూరు లాగా, ఒక చెన్నైలాగా రాబోయే తరం యొక్క ఆలోచనలను గమనించి దూరదృష్టితో రాజధానిని నిర్మించాలని సంకల్పించి తెలుగు వారికి ఒక అద్భుతమైన రాజధాని నగరాన్ని నిర్మిస్తున్న చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టిని గమనించలేక కేవలం ఒక సంకుచిత దృష్టితో మాట్లాడుతున్నారు. ఎవరికి ఏరకంగా భూసంతర్పణ చేశారో, పెట్టుబడులు ఎలా వచ్చాయో గతంలో వాళ్లకు ఏరకమైన అనుభవాలున్నాయో వాళ్లకు ఆల్రెడీ ఒక ట్రాక్ రికార్డు ఉంది కాబట్టి, ఆ అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపించినట్లుగా ప్రభుత్వ పనితీరు అంతా కూడా అలాగే చూస్తున్నాడు. బ్రహ్మణి స్టీల్స్ కోసం ఎన్నివేల ఎకరాలు ఏరకంగా ఇచ్చారో, బయ్యారం గనులు ఏ విధంగా ఎవరికిచ్చారో ఆయనకు తెలుసు. సాక్షాత్తూ ఆయనకు దేవుడిచ్చిన అన్నగారు జైలు పాలైతే ఆయన ఎవరో నాకు తెలియదని చెప్పిన గొప్పవ్యక్తి ఈయన. ఈ భూ కుంభకోణాల గురించి వరసగా చెప్పాల్సి వస్తే బ్రహ్మణికి ఎక్కడ్నుంచొచ్చాయి, సాక్షికి ఎక్కడ్నుంచొచ్చాయి, లేకపోతే మీ భారతీ సిమెంటు ఫ్యాక్టరికి భూములెలా ఇచ్చారు? ఏదో జరిగిపోతుందని ఈ రకంగా *** ప్రచారం చేయడమనేది ఎంత సబబో ఒకసారి ఆలోచించుకోవాలి. నిన్న కాక మొన్న పది రోజుల క్రితం అసెంబ్లీ సమావేశాలకు కొద్ది రోజుల ముందు నుండి వాళ్ల పేపర్లో రాసిన రాతలు చూస్తే అందరూ నవ్విపోతున్నారు. నవ్విపోదురు కాక నాకేటి సిగ్గు అన్నట్లుగా ఇష్టమొచ్చిన రాతలు రాసుకుంటే ఎట్లా అధ్యక్షా?

1.30 pm (17)

అక్కడ అసైన్డ్ భూములన్నీ కూడా ఎవరో కొనేశారని అన్నారు. ఈరోజు నేను అసెంబ్లీ వేదికగా ఛాలెంజ్ చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు, స్థానిక ప్రజా ప్రతినిధిగా నేను, ఆ ప్రాంతంలో రైతుల భూములను సమీకరించడానికి తిరిగిన మంత్రివర్యులు పుల్లారావు గారు, నారాయణ గారు ప్రతీ మీటింగులో, ప్రతీ గ్రామంలో అనేక వేదికల మీద స్పష్టంగా చెప్పాము. మీరెవరూ భూములు అమ్ముకోవద్దు, ఎవరూ అమ్మడానికి వీలు లేదు మంచి మెరుగైన అవకాశాలు కల్పిస్తాం, మీరు అభివృద్ధి సాధించడానికి అవకాశాలు ఉంటాయి, మీ భూములకు విలువ పెరుగుతుందని అనేక సార్లు చెప్పాం. నేనైతే ప్రత్యేక సమావేశాలు కూడా పెట్టి చెప్పాను. అసైన్డు భూములు ఎవరో కొన్నారని అంటున్నారు. నూటికి 70 శాతం మంది ఈరోజుకి కూడా అసైన్డ్ భూమి ఎవరికైతే ఏ దళితులకి, గిరిజనులకి అసైన్డు చేయబడిందో వాళ్ల చేతుల్లోనే ఉందన్న సంగతి వీళ్లకి తెలియక ***రాస్తున్నారు. అయితే సంవత్సరంపాటు ఆలస్యం చేశారు అని

---

*** Expunged as ordered by the Chair

చెబుతున్నారు. అసైన్డ్ ల్యాండు చట్టాన్ని సవరించడానికి ప్రత్యేకంగా రాజధాని ప్రాంతంలో ఈ అసైన్‌మెంటు పొందిన వ్యక్తులకు అత్యధిక ప్రయోజనం కల్పించడానికి ఏ రకమైన మార్పులు తీసుకు వస్తే ఆ మార్పులకు అనుగుణంగా స్థానికంగా ఉన్న ఎస్సీలు, ఎస్టీలు లబ్ధి పొందుతారో ఆ మార్పులు తీసుకు రావడానికి వారితోనూ, ప్రజా ప్రతినిధులతోనూ చర్చించిన తరువాత చేసిన కార్యక్రమం.

ప్రతిపక్ష నాయకులు మరలా ఇంకొకటి చెబుతారు. వీరికి ముందుగానే రాజధాని వస్తుందని తెలుసు, అందుకోసమే వీళ్ల వ్యక్తులందరూ అక్కడ కొన్నారని చెబుతున్నారు. అది అంతా *** ప్రచారం. అందరికీ తెలుసు. వీరికి రాజధానిని తీసుకు వెళ్లి దొనకొండలో పెట్టాలనేది వీళ్ల(ప్రతిపక్షం) ఆలోచన. అందుకోసమే వీరికి సంబంధించిన వ్యక్తులు, వీరి చుట్టాలు, ప్రతీ ఒక్కరూ అక్కడ భూములు కొన్నారు. రాజధాని ఇక్కడకు రానీయకుండా చేసి ఆ ప్రాంతానికి రాజధాని తీసుకు వెళ్లాలనే ఒక ఆలోచనతో ఈ రకంగా చేస్తున్నారు. అంతే కాదు. ఇక్కడ కొన్నారని అందరి మీద అభాండాలు వేస్తున్నారు. నిజంగా కొనాలనుకుంటే ఆ సమాచారం నిజంగానే ప్రభుత్వంలో ఉన్న అందరూ అనుకుంటే కోర్‌క్యాపిటల్‌లోనే కొనుక్కుంటారు. కృష్ణా జిల్లాలో, మరోచోట ఎందుకు కొనుక్కుంటారు? అది కాదు. *** చెప్పాలి, అక్కడ ఏమీ రానీయకుండా చేయాలి. (బెల్) ఈ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి వీలు లేదు అని వారి ఆలోచన. ముఖ్యంగా రాజధాని నిర్మించడమనేది మన అందరి యొక్క ఆకాంక్ష. మన ఆలోచన. భవిష్యత్తులో ఆంధ్రుల యొక్క ఆశ. ఆనాడు రాజధాని నిర్మించడానికి విజయనగరం జిల్లాలో ఒక అవకాశం వచ్చింది. విజయనగర సామ్రాజ్యంలో మొట్టమొదటి సారిగా ఉన్నత స్థితికి తీసుకు వెళ్లింది, శ్రీకృష్ణ దేవరాయలు. ఈరోజున ఒక అభినవ శ్రీకృష్ణదేవరాయలు లాగా రాజధాని నిర్మాణానికి చంద్రబాబు నాయుడు గారు సంకల్పించి ఆ సంకల్పంతో ముందుకు తీసుకు వెళుతూ వివిధ ఆర్థిక సంస్థల నుంచి సొమ్మును రాబట్టి తద్వారా ఒక అద్భుతమైన రాజధానిని నిర్మించాలని ఆలోచన చేస్తున్నందుకు, ఆ ప్రయత్నాలు చేస్తున్నందుకు దానికి వ్యతిరేకంగా వీళ్లు ఆలోచన చేస్తున్నారు. వీరు ఆగిపొమ్మంటే ఆగిపోవడానికి లేదు. ఇది గౌరవ ఎన్‌టి రామారావు గారు పెట్టిన పార్టీ. ఆంధ్రుల ఆత్మగౌరవంతో వచ్చిన పార్టీ. తెలుగుదేశం పార్టీని ప్రస్తుత రథ సారథి ఆత్మ విశ్వాసంతో ముందుకు తీసుకు వెళుతున్న పార్టీ. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారి ఆత్మ విశ్వాసాన్ని ముందుకు తీసుకు వెళుతున్న పార్టీ. ఆ విధంగా పరిపాలిస్తున్న ప్రభుత్వం ఇది. అలాంటి ప్రభుత్వంలో ఉన్నాం. మీరనుకున్నంత మాత్రాన ఏమీ కుదరదు. అన్నగారు ఏ రకంగా

*** expunged as ordered by the Chair.

శాశ్వతంగా ఆంధ్రులు ఉన్నంత కాలం, తెలుగువాడు ఉన్నంత కాలం చిరస్థాయిగా ఉంటారో, ఈనాడు ఈ చంద్రన్న..... తెలుగుజాతి ఉన్నంత కాలం నూతన రాజధానిని, అందర్నీ అబ్బురపరచేలా ఒక రాజధానిని భవిష్యత్తు తరాలకు వారసత్వంగా ఇస్తున్న చంద్రబాబు నాయుడు గారు కూడా చిరస్మరణీయుడిగా ఎప్పటికీ గుర్తుంటారు. అంతే కాదు, అనేక అంశాల మీద.....

మిస్టర్ స్పీకర్ః శ్రావణ్ కుమార్ గారూ, ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ టి.శ్రావణ్ కుమార్ః ముగిస్తున్నాను అధ్యక్షా... చివరగా ఏ రకమైన మనిషి ఎవరి మీద అభాండాలు వేస్తున్నారు? అది కూడా చూడాలి. ఎవరి మీదైనా మనం మాట్లాడుతున్నామంటే ఆ వ్యక్తి గుణ గణాలేమిటి, అతని ఆలోచన విధానం ఏమిటి, అతను ఏరకమైన ఆలోచనతో దుష్టబుద్ధితో చేస్తున్నాడా, లేకపోతే అతని ఆలోచన విధానం ఏ రకంగా ఉంటుందనేది తెలుసుకోవాలి. ఎవరు, ఎవరి మీద అభాండాలు వేస్తున్నారు? 11 కేసుల్లో ఛార్జ్‌షీట్ ఎదుర్కొని 16 నెలల పాటు జైలు శిక్ష ఎదుర్కొని... ఈరకంగా మీ తండ్రి గారు, ఆనాటి నాయకులు, ఆఖరుకి మీ తల్లిగారు కూడా కేసులు వేసి విత్‌డ్రా చేసుకున్న ఒక వ్యక్తి గురించి, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారి గురించి మీరు మాట్లాడతారా? అంటే మాట్లాడే ముందు, ఆలోచన చేసే ముందు, ప్రచారం చేసే ముందు మన గుణగణాలేమిటి, మనం ఎవరి మీద ఇలాంటి అసత్య ప్రచారం, *** ప్రచారం చేస్తున్నామనే సంగతి కూడా ఆలోచన చేయకుండా చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ టి.శ్రావణ్ కుమార్ః అందుకనే ఆఖరుగా నేను చెప్పేది ఒక్కటే. అనేక అంశాల మీద ఆర్థిక పరంగా గానీ లేదా బడ్జెట్‌లో చర్చించడానికి ఇష్టం లేదు, ఏ రకంగా ఎప్పుడూ కూడా ప్రజల గురించి ఆలోచించింది లేదు. నాకు ఒక్కటే గుర్తొస్తుంది. ఎప్పుడైనా ఆయన డిఫెన్స్‌లో పడిపోయినప్పుడు మనమే రెండు నెలల్లో వస్తాం, సంవత్సరంలో నేనే ముఖ్యమంత్రిని అంటారు. ఎట్లా వస్తారు అధ్యక్షా? నువ్వు పెట్టిన అవిశ్వాస తీర్మానం కూడా నెగ్గే పరిస్థితి లేదు. ఏ రకంగా అవకాశం ఉంది? మెజారిటీ లేదు, నువ్వు పెట్టే సందర్భం కరెక్ట్ కాదు. మీకు నియమ నిబంధనలు తెలియవు. రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం పరిపాలన సాగుతుందో లేదో ఏ మాత్రం

*** Expunged as ordered by the Chair.

అవగాహన లేదు. ఏమీ లేని ఈ రాష్ట్రానికి నావంతు సహకారంగా నేను ఈ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి ఈ మంచి సలహా ఇచ్చాను అని చెప్పలేని పరిస్థితుల్లో ఉన్న ప్రతిపక్షం పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా వ్యతిరేకిస్తూ ఈ అవిశ్వాస తీర్మానాన్ని అందరూ సవినయంగా వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేస్తూ నాకవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, ఈరోజు ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానం చూస్తే ఇది కేవలం అధికార కాంక్షతో ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశ పెట్టారు. ఈ రాష్ట్రంలో వారు చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు చాలవన్నట్లుగా నిరంతరం అభివృద్ధి చెందుతున్న ఈ రాష్ట్రంలో ప్రజలు 5 సంవత్సరాలకి అధికారం ఇచ్చిన ఈ ప్రభుత్వాన్ని నిరంతరం ఏ విధంగా కూల్చాలనే కుట్రలో భాగంగానే ఈ అవిశ్వాస తీర్మానాన్ని పెట్టారు. దీనిని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. సాక్షాత్తూ వాళ్ల శాసనసభ్యులు కూడా వ్యతిరేకిస్తున్నారు. ఇవేళ మనది కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. ఈ నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి. లోటు బడ్జెట్ ఉంది. రాజధాని లేదు, పరిశ్రమలు కావాలి. అనేక ఇబ్బందులతో కూడుకున్న ఈ సందర్భంలో ఇవేళ నిరంతరం ఈ ప్రభుత్వాన్ని ఏ విధంగా కూలుద్దాం, ఈ రాష్ట్రంలో జరిగే అభివృద్ధిని ఏ విధంగా అడ్డుకుందామని పూర్తిస్థాయిలో పనిచేస్తున్న ఒకే ఒక్క నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు. ఇలాంటి ప్రతిపక్ష నాయకుడు ఉండటం దురదృష్టం. మొన్ననే మనం చూశాం. సాక్షాత్తూ రాజ్‌భవన్ దగ్గర గవర్నర్ గారిని కలిసి వచ్చి బయట ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడుతూ "నాతో 21 మంది టిడిపి శాసన సభ్యులు టచ్‌లో ఉన్నారు. నేను అనుకుంటే గంటలో ఈ ప్రభుత్వాన్ని కూల్చేస్తాను" అని రాజ్‌భవన్ సాక్షిగా ఆయన అన్న మాటలు రికార్డ్ అయ్యాయి. ఈవేళ అది భరించలేని వైఎస్ఆర్‌సిపి ఎంఎల్‌ఏలు కూడా ఆయనని వ్యతిరేకించి ఆయన మీద తిరుగుబాటు చేసి బయటకు వస్తున్న సందర్భం మనం చూస్తున్నాం. ఆయన పార్టీలో గానీ, బయట గానీ, లోటస్‌పాండ్‌లో గానీ ఆయన ప్రవర్తించే తీరు చూసి విసిగిపోయి వాళ్ల సొంత శాసనసభ్యులే బయటకు వస్తున్నారు. అది ఆయనకు ఈవేళ వచ్చిన వ్యక్తిత్వం కాదు. మొదటి నుంచి కూడా వారి ధోరణి, వారి ప్రవర్తన పువ్వు పుట్టగానే పరిమళించింది అన్నట్లుగా ఆయన మొదటి నుంచి ఆయన నేరమయ జీవితం కూడా ఈ సందర్భంలో ఒకసారి గుర్తు చేసుకోవాలి.

**1.40 pm (18)**

ఆరోజున తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు పరిటాల రవీంద్ర గారున్నప్పుడు మీరు కూడా ఈ శాసనసభలో ఉన్నారు అధ్యక్ష. ఇదే శాసనసభలో తన ప్రాణాలకు హానీ ఉంది రక్షణ కల్పించమని పదే పదే పవిత్రమైన ఈ శాసనసభలో ఆరోజు కోరుకున్నా, జగన్మోహన్‌రెడ్డి గారు చేసిన అనేక

కుట్రల్లో భాగంగానే అనేక దాడులు జరిగాయి ఆయన మీద. దాంట్లో మొట్టమొదటగా ఆరోజు కారుబాంబు కేసు ఫిల్మ్ నగర్‌లో జరిగితే అనంతపురంలో 2001వ సంవత్సరంలో ధర్మవరంలో వీళ్ల, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాక్షాత్తు ఈయనకు సోదరుడు లాంటి దంతులూరి కృష్ణ అలియాస్ మంగలి కృష్ణ గారున్నారు. ఇదేదో మేము చెప్పింది కాదు సాక్షాత్తు ఆ రోజున 2001లో జరిగిన సంఘటన మీద దంతులూరి కృష్ణ అలియాస్ మంగలి కృష్ణ స్టేట్‌మెంటు ఇచ్చాడు. కేవలం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు నాకు సూటుకేసు బాంబునిచ్చి ఆ రోజున హత్యాయత్నం చేయమని పంపించారు. దాని మీద దంతులూరి కృష్ణ అలియాస్ మంగలి కృష్ణ కు అయిదు సంవత్సరాల శిక్ష కూడా పడింది. ఈయన మాటలు విన్నందుకు అయిదు సంవత్సరాల శిక్ష పడింది. కానీ నిరంతరం పరిటాల రవీంద్ర గారిని ఏ విధంగా హత్య చేయాలనే ప్రయత్నంలో ఆఖరికి జగన్మోహన్‌రెడ్డి గారు సక్సెస్ అయ్యారు. దాని తర్వాత పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా అనంతపురం పార్టీ ఆఫీసులో ఒక శాసనసభ్యుడు పార్టీ సమావేశాల్లో ఉండగా పట్టపగలు, ఆయన తండ్రి రాజశేఖరరెడ్డి గారి అధికారాన్ని అడ్డు పెట్టుకొని, ముఖ్యమంత్రి పదవిని అడ్డు పెట్టుకొని ఆరోజు చేసిన దాడిలో పరిటాల రవీంద్ర గారు అమరుడయ్యాడు. అట్లాగే ఆరోజు పరిటాల రవీంద్ర గారి హత్య జరిగిన తర్వాత ఎక్కడా కూడా ఈ సాక్షులను గానీ, చేసిన వ్యక్తులనుగానీ ఉండనివ్వకూడదనే ఏకైక లక్ష్యంతో ఆరోజున హత్యాకాండ అనేది పూర్తిగా కొనసాగింది. ఆరోజు నేనే హత్య చేశానన్న మొద్దు శ్రీనుని జైల్లోనే చంపేశారు. పటోళ్ల గోవర్ధన్‌రెడ్డిని చంపేశారు. ఆసుపత్రిలోని డాక్టర్‌ను చంపేశారు. అలాగే కేసులో మెయిన్ ముద్దాయి అయిన సూరిని చంపేశారు. ఈ ఆయుధాలను సరఫరా చేసిన అజీజ్‌రెడ్డి హత్యాకాండ ఇవన్నింటినీ కూడా గమనిస్తే జగన్మోహన్‌రెడ్డి గారి ఫ్యాక్షన్ నైజం, ఫ్యాక్షన్ బుద్ధులు ఆ సంఘటనకు కారణంగా తెలుస్తాయి. ఈ సంఘటలన్నీ కూడా రికార్డ్ అయి ఉన్నాయి. గతంలో ఉన్న రాజశేఖరరెడ్డి గారి పరిపాలన నుంచి కూడా ఇవన్నీ అలాగే కంటిన్యూ అయ్యాయి. నేరపూరితమైన మనస్తత్వం కలిగిన వాళ్లు రాజ్యమేలితే ఎన్ని అనర్థాలు చోటు చేసుకుంటాయో, అరాచక శక్తులు ఏ రకంగా ప్రబలుతాయో అది గత 10 సంవత్సరాల రాజశేఖరరెడ్డి గారి పరిపాలనలో జరిగాయి. గూండాలు, రౌడీ షీటర్లు, హంతకులు, భూకబ్జాదారులు ఇష్టారీతిన పెచ్చరిల్లడం ఆ రోజున చూశాము. ఆ రోజు వాళ్ల తండ్రిగారు ఉన్నప్పుడు అదే జరిగింది. తండ్రిగారి నాయకత్వాన్ని తండ్రి గారి అధికారాన్ని అడ్డు పెట్టుకొని పూర్తిగా ఈ రాష్ట్ర పరువుని మంట కలిపిన చరిత్ర జగన్మోహన్‌రెడ్డి గారిది. ఇవాళ నేను అడుగుతున్నాను, ఈ రాష్ట్రంలో ఇన్ని సమస్యలు ఉండగా, ప్రజలు ఒక సమర్థవంతమైన నాయకత్వానికి, ఒక అనుభవం కలిగిన నాయకత్వాన్ని నీతినిజాయితీతో పరిపాలించే నాయకత్వాన్ని కోరుకుంటూ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తెలుగుదేశం ప్రభుత్వాన్ని చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్న తర్వాత, ఇన్ని కుట్రలు, ఇన్ని రకాలుగా కులాల మధ్య చిచ్చుపెడతూ, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ, వర్గాల్ని, మతాల్ని,

కులాల్ని రెచ్చగొట్టే విధంగా ఇవాళ జగన్మోహన్‌రెడ్డి గారు చేస్తున్న తీరు ప్రతి ఒక్కళ్లకీ అర్థమైపోయింది. మొన్నటికిమొన్న కాపు గర్జన అని, కాపు కులాలకు చెందిన వ్యక్తులు అక్కడ తునిలో ఒక సమావేశం పెట్టుకుంటే, ఆ రోజున ఒక మంచి ఉద్దేశంతో మీటింగ్ పెట్టుకుంటే, వీళ్ల పార్టీకి ప్రధాన కార్యదర్శిగా ఉన్న కరుణాకరరెడ్డి గారు, విజయసాయి రెడ్డి గారు, అంబటి రాంబాబు గారు వంటి అనేక మంది, అక్కడ ఉన్న స్థానిక నాయకులు వెళ్లి వారికి మద్ధతిస్తున్నామని పైకి చెప్పి, ఆ మద్ధతు ముసుగులో, ఒక సామాజిక వర్గం ఒక పెద్ద సభ పెట్టుకుంటే, ప్రభుత్వం దానికి సహకరిస్తే, ఆ సహకరించడం వల్ల సభ విజయవంతమైతే దానిని ఏ విధంగా ఈ కాపులు మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వానికి అండగా ఉన్నారు, వీళ్లను ఈ ప్రభుత్వం నుంచి విడదీయాలి, ఈ సామాజిక వర్గం మీద బురద జల్లాలనే ఉద్దేశంతో, విషం కక్కే విధంగా ఆ రోజున తునిలో జరిగిన సంఘటనను ఆరోజు రాష్ట్రం మొత్తం చూసింది. ప్రపంచం మొత్తం చూసింది. కేవలం ఈ సామాజిక వర్గం మీద మచ్చుబడే విధంగా, ఆ రోజు జగన్మోహన్‌రెడ్డి గారు చేసిన, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ చేసిన కుట్రపూరితమైన చర్యల వలన తునిలో విధ్వంసం జరిగింది. రైళ్లను తగులబెట్టారు. ప్రజల్ని కనబడ్డోళ్లను కనబడ్డట్లు కొట్టారు. ఎక్కడెక్కడి నుంచో పులివెందుల నుంచి రౌడీలు దిగి, ఎక్కడెక్కడినుంచో రౌడీలు వచ్చి అక్కడ ఇష్టారీతిన చేసిన విధ్వంసకాండలో, పోలీస్ స్టేషన్లోకి వెళ్లి పోలీసుల మీదే దౌర్జన్యం చేసిన సంఘటన, పోలీసు వాహనాలను తగులబెట్టిన సంఘటన, ఇది ఇవ్వాళేమి కొత్త కాదు. గతంలోనే జగన్మోహన్‌రెడ్డి గారు సింహాద్రిపురం పోలీసులపై దౌర్జన్యం చేసిన సంఘటన లున్నాయి. అంటే ఆ రోజున చిన్నప్పుడే 22 ఏళ్ల వయస్సులోనే 1994లో పోలీసు స్టేషన్‌లోనే పోలీసులను కొట్టిన చరిత్ర. అక్కడ రిజిష్టర్ అయిన కేసు కూడా జగన్మోహన్‌రెడ్డి గారి మీద ఉంది. ఇవాళ ఏదో కొత్తగా వచ్చిన ఆలోచన, కొత్తగా వచ్చిన బుద్ధికాదు ఇది. చిన్నప్పటి నుంచే నేర చరిత్ర, క్రిమినల్‌గా అనేక ఆర్థిక నేరగాళ్లుగా, ఆర్థిక ఉగ్రవాదులుగా సుప్రీంకోర్టుతో పిలిపించుకున్న చరిత్ర ప్రతిపక్షనాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారిది.

(అంతరాయం)

దీనికి సాక్షాలు ఉన్నాయి శ్రీకాంత్‌రెడ్డి గారు. ఇదేమి ఊరికే చెప్పడం లేదు. కేసు నెంబర్లను కూడా చెబుతాను. కేసు నెం.2112 /94 ఎంఎస్.147,148,448,353 ఐపిసి 149 సెక్షన్ల క్రింద నమోదైన కేసు ఇది. ***చెప్పడం లేదు, ఇవన్నీ రికార్డులు ఉన్నాయి. మీకు కావాలంటే ఈ రికార్డులను ఇప్పుడే ఇస్తాం. మీకేమి ఇబ్బంది లేదు. ఎన్ని కేసులు ఉన్నాయో.. దంతులూరి కృష్ణ ఏమి చెప్పాడో.. వాఙ్మూలంలో ఏమి ఉందో ప్రతి దానికి ఆధారాలు ఉన్నాయి. ఏది కూడా

*** Expunged as ordered by the Chair.

ఆధారాలు లేకుండా మేం మాట్లాడటం లేదు. ఆధారాలతోనే మాట్లాడుతున్నాము. ఎందుకంటే, నిమిషనిమిషం ప్రతి రోజు కూడా ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం అయిదు కోట్ల మంది ప్రజలు ఆలోచిస్తారు. దేశవిదేశాల్లో ఉన్న తెలుగువాళ్లు ఆలోచిస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఏమి కుట్రలు చేద్దాం, ఏ విధంగా రెచ్చగొడదాం, మాదిగలను ఏ విధంగా రెచ్చగొడదాం, కాపులను ఏ విధంగా రెచ్చగొడదాం, వాల్మీకులను ఏ విధంగా రెచ్చగొడదాం, ఆఖరికి ముస్లింలను ఏ విధంగా రెచ్చగొడదామని, నిరంతరం ప్రయత్నం చేస్తున్నది ఒక్క ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారు. అది సిగ్గుచేటు. వాళ్లు ఆ విషయాలను కరెక్ట్ చేసుకోవాలి. ఎందుకంటే, 400 మందిని పొట్టనబెట్టుకున్న ఫ్యాక్షనిజం. ఆరోజు ఫ్యాక్షన్ గొడవల్లో 400 మంది చనిపోయారు. మొద్దు శ్రీను దగ్గర నుంచి అందరినీ కూడా అత్యంత కిరాతకంగా చంపారు. ఆ 10 సంవత్సరాల పరిపాలనలో జైళ్లు లేవు, డాక్టర్లు లేరు, బళ్లు లేవు, గుళ్లు లేవు, పార్టీ ఆఫీసులు లేవు, ఎక్కడబడితే అక్కడ నరమేథం సాగించిన పరిపాలన వైఎస్ రాజశేఖరరెడ్డి గారి పరిపాలన, దానికి సూత్రధారి జగన్మోహన్‌రెడ్డి గారు. దీంట్లో ఎటువంటి సందేహం లేదు. సీబీఐ కూడా అదే విధంగా చెప్పింది. ఇవాళ అన్నింటికీ ఆయన సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. ఇవాళ ప్రతిపక్షం పాత్రగా ఆరోజు మొట్టమొదటి గవర్నర్ గారి ప్రసంగంలో జగన్మోహన్‌రెడ్డి గారు ఏమి చెప్పారు? నేను ఈ ప్రభుత్వం చేసే ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలిస్తాం, అభివృద్ధికి సహకరిస్తాం, అన్ని రకాలుగా అభివృద్ధిలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా సూచనలిస్తామన్నారు. ఈరోజు వరకు ఈ 20 నెలల పరిపాలనలో ఏ ఒక్కరోజైనా, మీరు చూశారు, సభ చూసింది, 5 కోట్ల మంది తెలుగు ప్రజలు చూశారు. ఏ ఒక్క రోజైనా ఈ రాష్ట్ర అభివృద్ధిని గానీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలకు గానీ పేదలు, బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ఈ ప్రభుత్వం కష్టపడుతున్న తీరు గానీ, ఏ ఒక్కరోజైనా ఆయన అభినందించారా? ఒక్కరోజైనా నిర్మాణాత్మకమైన సూచనిచ్చారా అని తమరి ద్వారా వారిని గుర్తు తెచ్చుకోమని అడుగుతున్నాను.

**1.50 P.M.(19)**

ఇవాళ అశాస్త్రీయంగా విభజన జరిగి రూ. 16,500.00 కోట్ల లోటు బడ్జెట్‌తో ఈ రాష్ట్ర ప్రస్థానాన్ని ప్రారంభించినప్పుడు అనేక సమస్యలు, అనేక ఇబ్బందులను మనం ఎదుర్కొంటున్నాం. ఇంకా కేంద్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ క్రింద మనకు పూర్తిగా ఆర్థిక సహాయం చేయనటువంటి పరిస్థితిని మన రాష్ట్రం ఎదుర్కొంటోంది. అయినప్పటికి కూడా ఎన్నికల మేనిఫెస్టోలో తెలుగుదేశం పార్టీ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ఈ ప్రభుత్వం ఇటు కాపు సామాజిక వర్గానికి గానీ, అటు బి.సి.లకు గానీ, ఎస్సీలకు గానీ, ఎస్టీలకు గానీ, మైనారిటీలకు గానీ అన్ని వర్గాలకు, అన్ని రంగాలకు ప్రాధాన్యతనిచ్చిన ఈ ప్రభుత్వం అభివృద్ధి దిశగా ముందుకుపోతుంటే ఎందుకోసం జగన్మోహన్ రెడ్డి గారు అధికారకాంక్షతో ఈ

ప్రభుత్వాన్ని నిరంతరం కూలుస్తా, కూలుస్తా, పడగొడతా, పడగొడతా అంటూ, సభలో వారికి బలం లేదని తెలిసినప్పటికి కూడా, ఆయన ఆ విషయాన్ని ఒప్పుకుంటున్నారు, బలం లేదని తెలిసి కూడా అవిశ్వాస తీర్మానం అందులో బడ్జెట్ సమావేశాల్లో ఏ విధంగా పెట్టారో ఆయన అనుభవరాహిత్యమనుకోవాలో, లేకుంటే సభ నియమ నిబంధనలు, రూల్స్ చదువుకోలేదో ఆయనే తెలుసుకోవాల్సిన అవసరముంది. ఇవాళ మేం అడుగుతున్నాం. ఇవాళ ఈ ప్రభుత్వాన్ని ఎందుకు ఆయన పడగొట్టాలనుకుంటున్నారో రాష్ట్ర ప్రజానీకానికి సమాధానం చెప్పాల్సిన అవసరముంది. ఎందుకు ఈ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించాలనుకుంటున్నారో కొన్ని ప్రశ్నలను మీ ద్వారా వారికి నేను వేయదలచుకున్నాను.

అధ్యక్షా, ఇవాళ ఈ ప్రభుత్వం కాపుల రిజర్వేషన్‌కు కట్టుబడి బి.సి.కమీషన్‌ను వేసినందుకు గాను ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలి, కూలగొట్టాలని మీరు అనుకుంటున్నారా? జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపక్షపార్టీ నాయకుడిగా మీరు సమాధానం ఇవ్వాల్సిన అవసరముంది. ఇవాళ జీరో నుంచి స్టార్ట్ అయి, ఒక ప్రభుత్వ కార్యాలయం కూడా లేనటువంటి పరిస్థితుల్లో ఈ రాష్ట్ర ప్రస్థానం మొదలై, రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఇరవై నెలల కాలంలోనే దేశంలోనే పెట్టుబడులకు అనువైన ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రెండవ స్థానంలో నిలిపినందుకు మీరు ఈ ప్రభుత్వాన్ని కూలదోయాలనుకుంటున్నారా అన్నది ఈ రాష్ట్ర ప్రజానీకానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీ మీద ఉందని జగన్మోహన్ రెడ్డి గారిని అడుగుతున్నాను. అలాగే బి.సి. సబ్ ప్లాన్‌ను పెట్టాం. ఇవాళ ఈ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా బి.సి. ఎస్సీ, కాపు వర్గాలనందరిని కూడా నయవంచన చేసి, విస్మరించినటువంటి గత ప్రభుత్వాల పరిపాలనకు, ఈ ఇరవై మాసాల కాలంలో ఇవాళ ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత బి.సి. సబ్ ప్లానును పెట్టి, బి.సి. వర్గాల అభ్యున్నతికి, అభివృద్ధికి సమృద్ధిగా నిధులు కేటాయించినందుకు మీరు ఈ ప్రభుత్వాన్ని కూలదోయాలనుకుంటున్నారా, జగన్మోహన్ రెడ్డి గారు ప్రజానీకానికి జవాబు చెప్పాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే గ్రోత్ రేటులో డబుల్ డిజిట్‌ను ఈ భారతదేశంలోని ఏ రాష్ట్రం సాధించలేనటువంటి విధంగా సాధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎందుకు మీరు ప్రభుత్వాన్ని కూలదోయాలనుకుంటున్నారో కనీసం మీరు మాకు చెప్పకపోయినా, ప్రజలకైనా మీరు జవాబు చెప్పాల్సినటువంటి అవసరం మీకుందని నేను ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవాళ ఈ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అన్ని ప్రభుత్వాలు విస్మరిస్తే, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి అనుగుణంగా, ఇవాళ బ్రాహ్మణ సామాజక వర్గానికి గాను ఒక బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి లోటు బడ్జెట్‌లో రాష్ట్రం కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కూడా కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో రూ.65.00 కోట్లు కేటాయించినందుకు గాను మీరు ఈ ప్రభుత్వాన్ని కూలదోయాలనుకుంటున్నారా జగన్మోహన్

రెడ్డి గారు? దీనిపై ప్రజానీకానికి జవాబు చెప్పాలని కూడా నేను ఈ సందర్భంగా వారిని కోరుతున్నాను. అలాగే, రూ.16,500.00 కోట్ల లోటు బడ్జెట్‌తో ఈ రాష్ట్ర ప్రస్థానం ప్రారంభమైనా, ఇవాళ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు ఋణ మాఫీ చేసినటువంటి ఏకైక ప్రభుత్వం ఈ ప్రభుత్వం. రూ.24 వేల కోట్లు రైతు ఋణ మాఫీ క్రింద ఇచ్చేందుకు ముందుకువచ్చిన ప్రభుత్వాన్ని మీరు కూలదోయాలనుకుంటున్నారా, జవాబు చెప్పాల్సిన అవసరముందని నేను జగన్మోహన్ రెడ్డి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. అంతేకాదు, ఇవాళ ఈ రాష్ట్రంలోని 85 లక్షల మంది ఆడపడచులకు, ప్రతి డ్వాక్రా మహిళాకు, పొదుపు సంఘంలో సభ్యులుగా ఉండే ప్రతి మహిళకు లబ్ధి చేకూర్చేటట్టుగా పొదుపులో భాగంగా రూ. 10 వేలు ఒక్కొక్కరికి ఇచ్చేట్టుగా, ప్రతి పొదుపు సంఘానికి లక్ష రూపాయలు 70/205 ఋణమాఫీ క్రింద ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ఈ ప్రభుత్వాన్ని మీరు ఎందుకు కూలదోయాలనుకుంటున్నారో, ఈ సభ ద్వారా రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ఆంధ్రులకు సమాధానం చెప్పాల్సినటువంటి అవసరం జగన్మోహన్ రెడ్డి గారికి ఉందని ఈ సందర్భంగా వారికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ఉమామహేశ్వరరావు గారు దయచేసి ప్రసంగాన్ని ముగించండి.

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్): దయచేసి కొంత సమయం ఇవ్వండి అధ్యక్షా. చాలా ఇంపార్టెంట్ అంశం. రాష్ట్రానికి సంబంధించిన అంశం. నిత్యం ఈ కుళ్లు, కుతంత్రాలు, కక్షలు, కుట్రలు ఎదుర్కొనలేక మేం అన్ని రకాలుగా కూడా ఇబ్బంది పడుతున్నాం. కాబట్టి ప్రజలకు వాస్తవాలు తెలియాలి. ఇవాళ ఈ జగన్మోహన్ రెడ్డి గారి నిజస్వరూపం ఈ రాష్ట్ర ప్రజలకు తెలియాల్సినటువంటి అవసరం ఉంది. కచ్చితంగా పది నిమిషాలు లేటైనా, సభను నడిపించడానికి అనుమతినివ్వండి.

అధ్యక్షా, ఇవాళ ఈ రాష్ట్రం భారతదేశంలోనే ఎక్కడ జరగనటువంటి విధంగా ప్రభుత్వం నదుల అనుసంధానం పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా చేసినందుకు గాను మీరు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలదోయాలనుకుంటున్నారా? అలాగే పోలవరం ప్రాజెక్టు పరిధిలోని ఖమ్మం జిల్లా భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిపినందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మీరు కూలదోయాలనుకుంటున్నారా జవాబు చెప్పాల్సినటువంటి అవసరం జగన్మోహన్ రెడ్డి గారికి ఉంది. అంతేకాదు ఇవాళ రాయలసీమ ప్రాంతం. గతంలో వీళ్ల నాన్న గారు గానీ, లేదా రాయలసీమ ప్రాంతానికి చెందిన అనేక మంది నాయకులు గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన కాలంలో ఎవరూ చేయనటువంటి న్యాయం రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబునాయుడు గారు చేయడానికి సంకల్పించారు. ఆ కోవలో ఏడు

సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతాక్రమంలో నిర్మాణాన్ని పూర్తి చేసి, హంద్రీ నీవా గానీ, గాలేరు నగరి వంటి అనేక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తిచేసి, ఈరోజున రాయలసీమ ప్రాంతానికి నీళ్లివ్వాలనే ధృడ నిశ్చయంతో, కృత నిశ్చయంతో ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే, రాయలసీమ ప్రాంతానికి నీళ్లు వస్తున్నందుకు గాను మీరు ఈ ప్రభుత్వాన్ని కూలదోయాలనుకుంటున్నారా? రాయలసీమ ప్రాంతానికి తాగునీరు, సాగునీరు అందించేందుకుగాను ముందుకు వచ్చిన ఈ ప్రభుత్వాన్ని మీరు కూలదోయాలను కుంటున్నారా? అన్ని విషయాలకు జగన్మోహన్ రెడ్డి గారు ప్రజానీకానికి జవాబు చెప్పాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఈరోజు మన రాష్ట్రం కరవు రాష్ట్రంగా ఉంది. మన రాష్ట్రంలో అనేక ఇబ్బందులు, సమస్యలున్నాయి. అయినప్పటికి కూడా పేదరికంలేని సమాజాన్ని సృష్టించాలని, పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా చూడాలని, ఈ రాష్ట్రాభివృద్ధికిగాను కఠోరశ్రమ చేస్తున్న ఈ ముఖ్యమంత్రికి కనీసం మీరు ఈ ప్రభుత్వానికి ప్రతిపక్షంగా నిర్మాణాత్మక సూచనలివ్వాల్సింది పోయి, ఎందుకు మీరు ప్రభుత్వాన్ని కూల్చాలని నిత్యం ప్రయత్నిస్తున్నారో కూడా ప్రజానీకానికి జవాబు చెప్పాల్సినటువంటి అవసరం ఈ జగన్మోహన్ రెడ్డి గారికి ఉంది. అంతేకాదు గతంలో ఎప్పుడు లేని విధంగా, గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టనటువంటి విధంగా ప్రజలకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం చేపట్టడం జరిగింది. గతంలో ఇచ్చే రెండు వందల రూపాయల పెన్షన్‌ను వెయ్యి రూపాయలకు పెంచిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదే. తద్వారా రాష్ట్రంలోని 43 లక్షల మంది నిరుపేదలకు ప్రభుత్వం పెన్షన్ల క్రింద ఇస్తోంది. ఈరోజున వికలాంగులు గానీ, వృద్ధులు గానీ, వితంతువులు గానీ లబ్ధి పొందుతున్నారు. అలాగే అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నందుకు గాను మీరు ఈ ప్రభుత్వం మీద విషం కక్కుతూ, ప్రభుత్వాన్ని కూలదోయడానికి నిరంతరం ప్రయత్నించడం న్యాయమా జగన్మోహన్ రెడ్డి గారు? ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన అవసరం వారికి ఉందని ఈ సందర్భంగా నేను చెబుతున్నాను. ఈరోజున మన రాష్ట్రం విడిపోయిన సందర్భాన్ని గుర్తుచేసుకోవాల్సిన అవసరముంది. విడిపోయిన రాష్ట్రంలో విభజన బిల్లుకు సంబంధించి ఆరోజున పార్లమెంట్‌లో వీళ్ల సొంత పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో యు. పి.ఏ. ప్రభుత్వం ఇష్టారీతిన ఈ రాష్ట్రం సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా, ఈ రాష్ట్ర ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా, ఈ రాష్ట్రాన్ని విభజించి, కట్టుబట్టలతో ఈ రాష్ట్ర ప్రజలను నడి రోడ్డు మీద పెడితే, కనీసం విభజన బిల్లులో ప్రస్తుతం లేకపోయినా ఇవాళ రాష్ట్రాన్ని ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి, అటు రైతులకు మేలు చేయాలి, విద్యార్థులకు మేలు చేయాలి, విద్యను పూర్తి చేసుకున్న వాళ్లందరికి కూడా ఉపాధి అవకాశాలు చూపించాలని నిరంతరం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు 65 సంవత్సరాల వయస్సులో కూడా 17 గంటల పాటు ఈ రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్ర శ్రేయస్సు కోసం

కష్టపడుతుంటే, మరి ఎందుకు ఈ ప్రభుత్వాన్ని మీరు కూలదోయాలనుకుంటున్నారో జగన్మోహన్ రెడ్డి గారు సమాధానం చెప్పాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఇవాళ కొత్తగా వచ్చిన ఆలోచన కాదు. ఆరోజున జరిగిన విషయం మీకు గుర్తు ఉంటుంది. ఆరోజున ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గారు గతంలో పనిచేసిన కాలంలో అలిపిరి బాంబు ఘటనలో ఉన్నటువంటి గంగిరెడ్డి గారు. ఎవరు ఈ గంగిరెడ్డి గారు? ఎవరికి ఆరోజున ఆశ్రయం ఇచ్చారు? బాంబు దాడితో ప్రమేయం ఉన్నటువంటి నక్సలైట్లకు ఆశ్రయం ఇచ్చినటువంటి వారే ఈ గంగిరెడ్డి గారు. ఆ గంగిరెడ్డి గారు వీరి ఇంట్లో మనిషి, రాజశేఖరరెడ్డి గారు పెంచిన మొక్క, వీళ్ల సొంత తోబుట్టువు, సొంత తమ్ముడు అని చెప్పినటువంటి వ్యక్తే ఈ గంగిరెడ్డి గారు. ఆరోజు నుంచి ఈ రోజు వరకు కూడా నేరమైనటువంటి చరిత్ర, నేరమయమైనటువంటి ఆలోచన విధానాలే ఈ జగన్మోహన్ రెడ్డి గారిలో స్పష్టంగా కనబడుతోంది. ఆ బుద్ధి వల్లే ఇవాళ ఈ ప్రభుత్వాన్ని నిరంతరం కూలదోయాలనే ప్రయత్నం చేస్తున్నాడు. మేం అధికారంలో ఉన్నాం కాబట్టి ఒకసారి ఆలోచన చేస్తున్నాం. గతంలో వారి తండ్రిగారు అధికారంలో ఉన్నప్పుడు గాలి జనార్ధన్ రెడ్డి గారు, వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి పెద్దకొడుకుగా చెప్పుకున్నటువంటి గాలి జనార్ధన్ రెడ్డి గారు ఆనాడు బెంగుళూరు నుండి ఇక్కడకు హెలికాప్టర్‌లో వచ్చి ఇక్కడ ఉన్నటువంటి ప్రతిపక్షనాయకుడిని గురించి ఇష్టారీతిన మాట్లాడినప్పుడు అదే గాలి జనార్ధన్ రెడ్డి గారికి తోబుట్టవుగా ఉన్నటువంటి తమ్ముడిగా ఉన్నటువంటి జగన్మోహన్ రెడ్డి గారు ఆయన కష్టాల్లోకి వెళ్లగానే, ఈయనతో సంబంధం లేదన్నటువంటి వ్యక్తి కూడా ఈ జగన్మోహన్‌రెడ్డి గారే. ఇవన్ని కూడా ఎందుకు చెబుతున్నానంటే, ఈ సభ ద్వారా ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతో చెబుతున్నాను. ఎందుకంటే, గతంలో ఏం చేశాం? ఈ రాష్ట్రాన్ని ఎన్ని రకాలుగా దోచుకున్నాం? ఇవాళ భారతదేశంలోని 29 రాష్ట్రాల్లో ఏ రాష్ట్రంలోనైనా సరే ఒక ముఖ్యమంత్రిగా పనిచేసిన కుమారుడు మీద 11 కేసులు ఉన్నాయా? ఆ11 కేసులు ఉండి సెక్షన్ 420 కేసులుతో, సీబిఐ కేసులతో 16 నెలలు జైలులో ఉండిన సంఘటన ఏదన్నా ఈ భారతదేశంలో ఉందంటే, ఆ ఖ్యాతి ఒక జగన్మోహన్ రెడ్డి గారికే దక్కింది.

**2.00PM (20)**

డెమోక్రసీలో బ్యూటీ ఆయన నేరస్తుడిగా, క్రిమినల్‌గా బయట ఉన్నా, ఈ నాటి ప్రజాస్వామ్యంలో ఈ సభలో ప్రతిపక్ష నాయకుడు కాబట్టి ఆయనను గౌరవించి, ఇటు మమ్మల్ని, అటు మిమ్మల్ని కామెంట్ చేస్తున్నా ఇష్టం వచ్చినట్లు తిడుతున్నాసరే మేము భరిస్తున్నాం. కాని ప్రతిపక్ష నాయకుడుగా రాజ్యాంగబద్ధంగా చట్టసభల్లో పదవిలో ఉన్నటువంటి ఆయన్ను గౌరవించాల్సిన బాధ్యత ఉంది కాబట్టి గౌరవిస్తున్నాం. ఏ ముఖ్యమంత్రి

కుమారుడైనా, ఎక్కడా ఇటువంటి పరిస్థితిలేదు. ఒక్క జగన్మోహన్ రెడ్డి గారికే ఆ ఖ్యాతి దక్కుతుంది. 2004వ సంవత్సరంలో 10లక్షలతో ఐటీ రిటన్స్ ఉన్నటువంటి ఈయన ఆస్తులు సీబిఐ రూ.43వేలకోట్లు విలువైన ఆస్తులను సీజ్ చేసి లక్ష కోట్లు వరకు అవినీతి జరిగింది, ఒక ఆర్థిక *** జగన్మోహన్‌రెడ్డి అన్నటువంటి ఖ్యాతితో ఈ రాష్ట్ర ప్రజలకు మచ్చ తెచ్చినటువంటి ఖ్యాతి కూడా ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది.

ఏది ఏమైనా ఇది మంచిపద్ధతి కాదు. జగన్మోహన్ రెడ్డి గారు ఇప్పటికైనా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. ఇది ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది, ఏది ఏమైనా ఇది మంచి పద్ధతి కాదు. జగన్మోహన్ రెడ్డి గారికి ఇప్పటికైనా విజ్ఞప్తి చేస్తున్నాను, ప్రజాస్వామ్యంలో 20నెలల క్రితమే ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన నిర్ణయంతో గెలిపించారు. స్పష్టమైన మెజారిటీ ఇచ్చినప్పుడు ఈరోజు మీరెందుకు కులాల వారిగా, ప్రాంతాల వారీగా చిచ్చుపెడుతున్నారు? ఒక వైపు కాపులను రెచ్చగొడుతూ, మాదిగలను, ముస్లింలను, వాల్మీకులను రెచ్చగొడుతున్నారు. ఎందుకు మీరు ఈ పబ్బం గడుపుకోవాలనుకుంటున్నారు. అటువంటి ఆలోచనా ధోరణులు ఉంచుకుంటే రాష్ట్రానికి మంచిదికాదు. తప్పనిసరిగా ఇప్పటికైనా మారాల్చిన అవసరం ఉంది.

ఒక సామెత కూడా పెద్దలు చెప్పారు. "ఎవ్వరూ కూడా *** మార్చలేరు" అని చెప్పారు. అది మాత్రము నిజం చేసుకోవద్దని తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఐదు సంవత్సరాలు పరిపాలించాల్సిందిగా నిర్ధేశించినటువంటి అయిదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలకు అభీష్టంగా ఈ ప్రభుత్వం పరిపాలిస్తుంది. అభివృద్ధి, సంక్షేమ, పారిశ్రామికంగానూ అన్నీ రంగాల్లో ముందుకు వెళుతుంది. ఈనాడు వీరు చేస్తున్న కుళ్లు, కుతంత్రాలవల్ల ఈ ప్రభుత్వానికి ఏమీ జరుగదని ఈసభ ద్వారా తెలియజేస్తున్నాను. ఆయన ధోరణి విసిగి, వేసారి, వారి పార్టీ శాసనసభ్యులు, నాయకులు పార్టీని వీడి బయటకు వస్తున్నటువంటి సందర్భంలో వారు పూర్తిస్థాయిలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం జగన్మోహన్‌రెడ్డి గారు ఒక్క శాతమన్నా ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియజేసుకుంటున్నాను. ప్రజలు సూచించిన కర్తవ్యం ప్రకారం ముందుకు వెళుతున్న ఈ ప్రభుత్వాన్ని కూల్చాలనే జగన్మోహన్‌రెడ్డి గారి చర్యలకు నిరసన తెలియజేస్తున్నాను.

*** Expunged as ordered by the Chair.

జగన్మోహన్ రెడ్డి గారిచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని, వారి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు వారి పార్టీకి చెందిన సభ్యులు నిన్నా, మొన్నా కూడా నాకు తెలియజేశారు. ఆపార్టీ సభ్యులు కూడా అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకించాల్సిందిగా కోరుకుంటున్నాను. ఇటువంటి పనులు మానుకోవాలని కోరుకుంటూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల) : అధ్యక్షా, అవిశ్వాసం మేము పెట్టాం. ప్రసంగం విషయంలో మొదటిగా మేము మొదలు పెట్టాల్సి ఉంది కాని, ఆవైపు సభ్యులకు మాట్లాడే అవకావశం ఇచ్చారు. వారు మాట్లాడిన మాటలకు నిజంగా చెవులు కొంచెం ఇబ్బంది పడ్డాయి. వాళ్ల మాట్లాడిన మాటలు విన్నప్పుడు కథ గుర్తుకు వచ్చింది "గజరాజు రోడ్డుపై నడుస్తా పోతుంటే కుక్కలు మొరుగుతున్నాయి" ఈ కథను మా సభ్యులు శ్రీకాంత్ చెబుతుంటే, ఈవిధంగా మీరు మాట్లాడిన మాటలు కాస్త బాధనిపించినా కథ మాత్రం ఊరట కలిగించింది. ఇంకొక విషయం కూడా చెప్పాలి.

(ఈ సందర్భంలో కొందరు అధికారపక్ష సభ్యులచే అంతరాయం. సభ్యులు శ్రీ బోండా ఉమామహేశ్వరరావు తమ స్థానం నుండి లేచి గజరాజు మా ముఖ్యమంత్రే అన్నారు. )

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది. గౌరవ ముఖ్యమంత్రి, మరియు సభా నాయకుడు సభలోకి వచ్చారు. తమస్థానంలో కూర్చున్నారు. ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారు తమ స్థానం నుండి లేచారు. )

శ్రీయనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు): అధ్యక్షా ఈ ఉపమానం కరెక్ట్ కాదు. కుక్కలు అని సంబోధించడం కరెక్ట్ కాదు. ఒకవేళ ఆయన చెప్పిన దానికి ఆయన స్టిక్ఆన్ అయి ఉంటే, పాపం ఈమధ్యన పిచ్చి గజరాజులు కూడా రోడ్లపై తిరుగుతున్నాయి. ఆపిచ్చి గజరాజులను కరవకుండా ఎలా ఉంటాయి, కరుస్తాయి తప్పకుండా.

శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి : సభ జరుగుతున్న తీరు నిజంగా ఒక్కొక్కసారి బాధ కలుగుతుంది. వాళ్ల అంతగా *** చెప్పుకుంటూ పోయారు.. పూర్తిగా వాళ్ల ఇష్టం వచ్చిన అభాండాలు వేసుకుంటూ పోయారు, వాళ్లను వేయనిచ్చారు. చివరకు శ్రీకాంత్ నాకు చెప్పిన ఒక కథను ఊటంకిస్తే, చివరకు ఆ కథకు కూడా వెంటనే మంత్రిగారు.. ఆమైక్ కట్.. వెంటనే

*** Expunged as ordered by the Chair.

ఆమైక్ మంత్రి గారికి ఇవ్వడం మంత్రిగారు నా గురించి తిడుతూ ఇంకొక మాట మాట్లాడటం. నిజంగా మనస్సాక్షిని అడగాలి. మనసుకు కష్టం అనిపించే మాటలు ఏమేమో అన్నారు.

పరిటాల రవీంద్ర హత్య కేసుకు సంబంధించి మాట్లాడుతూ, ఏమేమో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు గారిని గుండెల మీద చేయి వేసుకొని చెప్పమని నేను అడుగుతున్నాను. తెలుగుదేశం పార్టీ వాళ్లు చేస్తున్న ఆరోపణలు నిజమే అయితే, ఆ ఆరోపణల నిజమే అని నమ్మి ఉంటే, అదే ఆరోపణలు చేసిన జేసీ.దివాకర్‌రెడ్డి గారిని ఎందుకు ఆపార్టీలోకి చేర్చుకున్నారని నేను అడుగుతున్నాను. అధ్యక్షా, దీనినిబట్టి అర్థమౌతుంది.. ఆరోపణలు చేయడం రాజకీయ లబ్ధి కోసం వాళ్ల చేస్తున్నారని అర్థమౌతుంది. ఇదే సభలో ఒక కేసు జరిగి ఆ కేసులో తీర్పు ఇచ్చిన తరువాత కూడా ఇదే సభలో మళ్లీమళ్లీ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఉంటే, ఇది ఏరకంగా ఆమోదయోగ్యం అని అడుగుతున్నాను. ఇది వాస్తవంగా అయితే వాళ్లు చెప్పిన మాటలు రికార్డుల నుండి తొలగించాలి. నేను ఇంకొకటి కూడా అడుగుతున్నాను.

ఇదే ఆరోపణలు రకరకాలుగా ఏమేమో చేశారు. చంద్రబాబు నాయుడు గారు ఏ క్యాబినెట్లో అయితే పనిచేస్తున్నారో, అదే క్యాబినెట్లో పని చేసిన మంత్రి హరిరామ జోగయ్య బుక్ రాశారు. చంద్రబాబునాయుడు గారు ఏరకంగా దగ్గరుండి వంగవీటి మోహన్‌రంగాను ఏ రకంగా నరికించారు.. చంపించారు అని చెప్పి.. ఏకంగా బుక్ రాశారు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు షేం.. షేం.. అన్నారు. అధికారపక్ష సభ్యులు శ్రీ బోండా ఉమమహేశ్వరరావు, మంత్రులు శ్రీ పి.రఘునాథరెడ్డి గారు మరి కొందరు సభ్యులు తమ స్థానాల నుండి లేచారు.)

అదే క్యాబినెట్‌లో ఉన్న మంత్రి హరిరామజోగయ్య ఏరకంగా బుక్ రాశారు. ఆ పుస్తకంలో ఆరోజున ముద్దాయిలుగా ఉన్న వారంతా కూడా ఇక్కడ శాసనసభలో శాసనసభ్యులుగానూ, మంత్రులుగానూ కొనసాగుతున్నారు. చంద్రబాబు నాయుడు గారు దగ్గరుండి మనుష్యులను ఏరకంగా కుట్ర రచించి చంపించ గలుగుతారు అనే దానికి నిదర్శనం.

(ఈ సందర్భంలో శ్రీ కె. వెంకటరావు గారు పాయింటాఫ్ ఆర్డర్ అధ్యక్షా అంటూ తమ స్థానం నుండి లేచారు.)

మీరు మాట్లాడేటప్పుడు మేము వింటున్నాం, మీరు అవకాశం వచ్చినప్పుడు చెప్పండి. నో ప్రాబ్లమ్. అదే రకంగా అధ్యక్షా ఇంతకు ముందు మాట్లాడుతూ...

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది. ప్రతిపక్ష నాయకులు మైక్ లేకుండా మాట్లాడుతూ, అవిశ్వాసంపై పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏంటి అధ్యక్షా. ఇంతకన్నా అన్యాయం ఎక్కడుంది అన్నారు)

మిస్టర్ స్పీకర్ః కళా వెంకట్రావు గారు.. ప్లీజ్.. మాట్లాడుదురు గాని, మొత్తం మాట్లాడుదురు ప్లీజ్..

శ్రీ కె. వెంకట్రావు : అధ్యక్షా.. యర్రగడ్డ జంక్షన్‌లో సూట్‌కేస్ బాంబుతో వచ్చినటువంటి వ్యక్తి అప్పుడీయన వయస్సు.. అప్పుడు రంగా హత్య జరిగినప్పుడు ఈయన వయస్సు ఎంత? తరువాత ఈయన నాన్నగారిని అడ్డుపెట్టుకొని, వాళ్లనాన్న గారి ప్రభుత్వంలో జరిగిన హత్యలన్నింటిని కూడా కాలక్రమానుగంతగా చూడండి. ఆ మనస్తత్వంతో ఆయనకుండేటువంటి మనస్సు తత్వాన్ని తీసుకొచ్చి ఇంకొకరికి ఆపాదించడం కరెక్ట్ కాదు. అప్పుడు మేము చేసినటువంటిది, నేను హోం మంత్రిగా ఉన్నాను. అప్పుడు జరిగినటువంటి సంఘటనలు తెలుసు. కొంతమంది చేసేటువంటి ఆరోపణలకు ఆధారం ఉండాలి. ఏవిధమైన ఆరోపణలు లేకుండా... అన్ని కేసుల్లో ముద్దాయిగా ఉండి చిన్నప్పుడే బాంబుతో వేకువ జామున ఎర్రగడ్డ జంక్షన్‌లో ఉండి అక్కడ డ్యూటీలో ఉన్న పోలీసును చూసి ఎటు వెళ్లాలో తెలియక మైనారిటీ తీరక ముందే గాబారు అయిపోయినటువంటి వ్యక్తి, ఈ క్రిమినల్ మైండ్‌తో.. ఫాల్స్ అలిగేషన్స్ ఏవైతే ఉన్నాయో అవి కరెక్ట్ కాదు అని ప్రజలందరకూ చెప్పడం కోసం మీద్వారా నేను మనవి చేస్తున్నాను.

2.10 pm (21)

(ఈ సందర్భంలో జలవనరుల శాఖ మంత్రి శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావుగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

మిస్టర్ స్పీకర్ః ఏదైనా మీకు రిలవెంట్‌గా ఉంటే మాట్లాడండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం)ః రంగా హత్య కేసులో మంత్రులకు కూడా సంబంధముందని చెప్పి బాధ్యతారాహిత్యంగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఉన్నారు. ఆరోజు ఆ కేసులో CBI enquiry కానివ్వండి, దానిమీద ఎవరైతే బాధ్యులైతే ఉన్నారో వాళ్లందరి మీదా కూడా చర్యలు తీసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం తర్వాత అధికారంలోకి వచ్చిన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఏమైనా ఎంక్వయిరీ వేశారా? ఇలా బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలు మంత్రులమీద, గౌరవసభ్యులు చాలామంది మీద వై.ఎస్.జగన్మోహనరెడ్డి బయట మాట్లాడుతున్నారు. నేను ఒకటే చెబుతున్నాను. మొన్న కాపు

ఉద్యమం జరిగేటప్పుడు కూడా ఆ ట్రెయిన్ తగులబెట్టే సంఘటనలో కృష్ణ, గుంటూరు జిల్లాలలో, విజయవాడ, గుంటూరు జిల్లాలలో గొడవల్ని రెచ్చగొట్టాలని, ఏదోవిధంగా వాళ్ల పార్టీ సభ్యుల్నే జగన్మోహన్‌రెడ్డి బ్రతిమాలి అడిగితే ఇక్కడ ఇటువంటి సంఘటనలు గానీ, ఇటువంటి వాస్తవాలు గానీ ఏమీ లేవు. చంద్రబాబునాయుడిగారి పరిపాలనలో ఇక్కడ మేము ఉద్యమానికి కూడా బయటకి రాము అని చెబితే, సిగ్గుతో జగన్మోహన్‌రెడ్డి ఆరోజు ఫోను కూడా పెట్టేసి తల దించుకొన్నారు.

ఇవాల బాధ్యతారాహిత్యంగా రంగా ఇన్సిడెంటు మీద మాట్లాడితే మాకు సంబంధముందని బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాడు, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారి దగ్గర్నుంచి మంత్రుల దాకా నోరు తెరిస్తే *** సిగ్గు ఉండాలి ఏదైనా.. (ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు లేచి క్షమాపణ చెప్పాలని అన్నారు) అధ్యక్షా, ఇంకో విషయం. అదేరకంగా అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ, చాలా ఇదిగా ఫీలౌతున్నారు. చెప్పింది ఎవరు అధ్యక్షా, వాళ్ల కేబినెట్‌లో పని చేస్తోన్న మంత్రి హరిరామ జోగయ్య ఏకంగా పుస్తకమే రాశారు. ఆ టైంలో ఏరకంగా చంద్రబాబునాయుడుగారు దగ్గరుండి వంగవీటి మోహన్ రంగాను దగ్గరుండి చంపించారు, ఏకంగా పుస్తకమే రాశారు. ఆ పుస్తకం గురించి ఆ కేబినెట్‌లో ఉన్న మంత్రి రాసిన పుస్తకం గురించి నేను చెబుతూ ఉంటే... (మైకు నిలిపివేయబడింది) మా గురించి వాళ్లు చెప్పవచ్చు అని అన్నారు.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ తోట త్రిమూర్తులు గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు.)

మిస్టర్ స్పీకర్ః త్రిమూర్తులు గారు what do you want?

శ్రీ తోట త్రిమూర్తులు (రామచంద్రాపురం) ః అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డి గారు మాట్లాడిన మాటలు.. పచ్చి ***చెప్పి మాట్లాడటమన్నది మర్యాద కాదు. ఎందుకంటే వారు చెప్పిందే నిజమైతే, ఎవరైతే బుక్ రాశారని చెబుతున్న హరిరామ జోగయ్య గారున్నారో వారు ఈరోజు

*** expunged as ordered by the Chair.

ఈయన పార్టీలో తిరుగుతున్నారు. ఆరోజు రంగ హత్యను అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి, ఎప్పుడైనా రంగా హత్యకు సంబంధించిన ముద్దాయిలు గురించి గానీ, మీరు చెప్పిన *** నిజమైతే ఆనాడు చంద్రబాబునాయుడిగారి మీద యాక్షన్ తీసుకోవాలి కదా అధ్యక్షా. వీళ్లు ఇష్టం వచ్చినట్లు, వీళ్ల పబ్బం గడుపుకోవడం కోసం మాట్లాడుతున్నారు.

ఇంకో విషయం చెప్పాలంటే, వీళ్లకి, జగన్మోహన్‌రెడ్డి గారికి కాదు, వారి తండ్రిగారి దగ్గర్నుంచి కూడా అరాచకాలు సృష్టించి, ఆ సందర్భాన్ని ఉపయోగించుకుని రాజకీయంగా లబ్ధి పొందాలనే అలవాటు. ఆరోజు ఎవరైతే ముఖ్యమంత్రిగా ఉన్నారో నేదురమల్లి జనార్థన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ హైదరాబాదులో నరమేధం సృష్టించి అధికారంలోకి రావాలని ప్రయత్నించిన వ్యక్తి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు. ఈరోజున అటువంటి వ్యక్తికి వారసుడిగా వచ్చిన వ్యక్తి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు. నిన్న గాక మొన్న తునిలో జరిగిన బహిరంగ సభలో... కాపులకు 30, 40 సంవత్సరాలుగా ఉన్న సమస్య మీద, ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడుగారు ఇచ్చిన హామీ మేరకు కాపులందరూ మా సమస్యను మరొక్కసారి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారి దృష్టికి తీసుకువెళ్లాలని ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసుకుంటే, దాంట్లో ఇటువంటి అరాచక శక్తులన్నీ కూడి దారుణాతి దారుణమైన హింసాకాండలు సృష్టించిన పరిస్థితులను చూశారు. ఏదిఏమైనప్పటికీ చంద్రబాబునాయుడుగారు ఎన్నికలకు ముందు కాపులను బీసీల్లో చేర్చాలీ, 2800 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన చంద్రబాబునాయుడుగారు ఆరోజు కాపుల పరిస్థితి చూసి, 30 సంవత్సరాలుగా జరగని కార్యక్రమాన్ని తీసుకుని కాపులను బీసీలుగా చేర్చడానికి, ఆ బీసీల్లో చేర్చేముందు ప్రస్తుతమున్న బిసీలకు ఏవిధమైన నష్టం జరగకుండా కాపులను బీసీలలో చేరుస్తాను, ఒక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేస్తానూ అని చెబితే, ఆ కార్యక్రమం జరుగుతూ ఉంటే, అది జరిగితే, కాపులను బీసీలలో చేరిస్తే, వీళ్ల రాజకీయ మనుగడే ఉండదు, అనే ఉద్దేశంతో కాపులు అన్నవాళ్లు విశ్వాసంగా, నిజాయితీగా ఉంటారు, కాపులను బీసీలలో చేర్చితే వీళ్ల రాజకీయ మనగడే ప్రశ్నార్థకం అని చెప్పి, అది జరగకుండా అరాచకం సృష్టించడం కోసం ఈయన ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు చెబుతున్న హరిరామ జోగయ్య గారి గురించి, నేను ఇవాల అడుగుతున్నాను. మీరు ఆరోజు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. మీరు ఆరోజు (ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారినుద్దేశించి) మీ తండ్రిగారు పిసిసి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు, మేనిఫెస్టోలో ఇచ్చినప్పుడు కాపులను బీసీలుగా చేరుస్తామని 2004వ సంవత్సరంలో మేనిఫెస్టోలో పెట్టి, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి వీళ్లు ఏరోజైనా

---

*** expunged as ordered by the Chair.

కాపులగురించి మాట్లాడారా? ఏరోజూ కూడా ఆ ప్రశ్న లేదు. దావల సుబ్రహ్మణ్యం కమీషన్ ఏర్పాటు చేసి, దానికి రూ.40 లక్షలు సర్వే గురించి కావాలంటే, ఆరోజు పార్టీలో ఉన్న కాపు నాయకులందరూ తిరిగితే ఈరోజుకి కూడా పట్టించుకోలేని వ్యక్తి ఈయన తండ్రిగారు. ఈనాడు కాపులకు జరుగుతున్న అన్యాయం గురించి మొన్న, ముద్రగడ పద్మనాభంగారు నిరాహార దీక్ష చేస్తుంటే, దాన్ని సపోర్ట్ చేస్తూ ఈయన మాట్లాడుతున్నారంటే, వీళ్లందరూ ఎంతమంది ఎన్ని చెప్పినప్పటికీ కూడా చంద్రబాబునాయుడుగారు ఇచ్చిన మాట ప్రకారంగా, కాపులను బీసీలలో చేర్చడం జరుగుతుంది. ఇటువంటి తప్పుడు ప్రచారాలు నమ్మి, ఇటువంటి తప్పుడు వాగ్దానాలు నమ్మి, కాపులెవరూ మోసపోయే పరిస్థితిలో లేరు అని జగన్మోహన్‌రెడ్డిగారు తెలుసుకోవాలి.

దేవినేని నెహ్రూ ఆరోజు ప్రత్యక్షంగా రంగాగారిని చంపిన కేసులో ముద్దాయి అయితే, ఈయన తండ్రిగారు ఆ పార్టీలో వీళ్లందరూ ఒక పార్టీలో ఉన్న వ్యక్తులై ఉండి, చంద్రబాబునాయుడిగారిమీద మాట్లాడటమనేది ఒళ్లంతా మచ్చలుపెట్టుకున్న వ్యక్తి ఈయన. ఈయన మళ్లీ ఇంకొకరి గురించి మాట్లాడటం చాలా అన్యాయం. ఇతను ఎంత అహంకారి అయిన వ్యక్తో ఈ సందర్భంగా ఒకే ఒక విషయం చెబుతాను. సభ జరుగుతున్న సందర్భంలో, బిఎసి కమిటీకి మీరు సభ ఏవిధంగా నడుపుకోవాలనే దాని గురించి మీ చాంబర్‌లో మీటింగ్ జరుగుతుంటే, ఈ రాష్ట్రానికి మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసి, 37 సంవత్సరాల నుండి రాజకీయాలలో ఉన్న చంద్రబాబునాయుడుగారు మీ దగ్గరకు వచ్చి కూర్చుంటున్నారు. ఈయన నిన్నగాక మొన్న రాజకీయాలలోకి వచ్చి, ఈయనేదో ఒక మహారాజులాగ ఎవరినో అనుచరలను పంపించి ఆయన్ని చూడమనటం, (బెల్) అధ్యక్షా, ఒక్క నిమిషం..

MR SPEAKER: Please conclude.

శ్రీ తోట త్రిమూర్తులు (రామచంద్రాపురం) : ఇక్కడికొచ్చి ఈయన నేచర్ ఏంటో చెప్పడం కోసం చెబుతున్నాను. ఇది ఒక్కసారి గమనించాలి. ఇక్కడ ఆయన ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు వచ్చి, చంద్రబాబునాయుడుగారి దగ్గరికి వెళ్లి మాట్లాడుతుంటే, అంత వయసులో గాని, ఆ పదవిలో గాని ఉన్న వ్యక్తి వచ్చే వాళ్లని కూర్చోబెట్టి మాట్లాడుతూ ఉంటారు. వాళ్ల ఎమ్మెల్యేలు వెళ్లి మాట్లాడదామంటే గంటల తరబడి, ఒంగొని చెవిలో మాట్లాడే పరిస్థితిలో ఉంటే, అతనొక నాయకుడు, అందరూ సిగ్గు పడాలి. సిగ్గుపడాల్సిన పరిస్థితి. ఇతను మాట్లాడటమా. (మైకు నిలిపివేయబడినది)

(ఈ సందర్భంలో పౌరసరఫరాల శాఖా మంత్రి శ్రీమతి పరిటాల సునీతగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డిగారూ.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, త్రిమూర్తులన్న మినిస్ట్రీకి కాస్తో కూస్తో దగ్గర దగ్గరగా వెళ్లి ఉంటాడు. ఇబ్బందేమీ లేదన్నా. కాస్త దగ్గర దగ్గరకి వెళ్లావు. ఇంకా కాస్త ఎక్కువగా నన్ను తిడితే డెఫినెట్‌గా మంత్రి అయిపోయి ఉండేవాడివి.

అధ్యక్షా, ఇంకో అన్యాయమైన ఆరోపణ చేశారు. రూ.43,000 కోట్లు CBI నామీద కనుక్కొంది అని అన్నారు. నేను అడుగుతున్నాను. చంద్రబాబునాయుడిగారికి ఏమాత్రం కూడా మనస్సాక్షి ఉన్నా ఆ రూ.43,000 కోట్లలో పావలా భాగం ఇవ్వమనండి, ఎక్కడ కావాలంటే అక్కడ సంతకం పెడతాను. ఏమాత్రమైనా మనస్సాక్షి ఉంటే, ఏదిబడితే అది నాది అంటారు. చివరికి అసెంబ్లీ కూడా నాదే అని చెప్పి కూడా అంటారు. ఇది కూడా జగన్‌దే అని. సంతకం పెట్టేయమంటే పెట్టేస్తాను. దానిలో పావు భాగం ఇమ్మని చెప్పండి చాలు.

2.20pm (22)

అధ్యక్షా, నోరు తెరిస్తే *** . అధ్యక్షా, వాళ్ళు చెప్పిన దాని మీద నేను ఎక్కువగా మట్లాడడం మొదలు పెడితే, టాపిక్ అంతా దాని మీదకే పోతుంది కాబట్టి, టాపిక్ లోకి వెళ్తున్నాను.

అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారి మీద ఇవాళ అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. నిజంగా మా దగ్గర ఉన్న సంఖ్యాబలం 67 తో ఈ అవిశ్వాసం నెగ్గుతామని మేము పెట్టలేదు. ఇవాళ, ఏ రకంగానైతే, నిస్సిగ్గుగా ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్న పరిస్థితిని చూసి, ఎమ్మెల్యేలను 8 మందిని ప్రలోభాలు పెట్టి, కొనుగోలు చేసే కార్యక్రమం జరుగుతోంటే, కోట్లు, కోట్లు పెట్టి ప్రలోభాలు పెట్టి కొనుగోలు చేసే కార్యక్రమాలు జరుగుతోంటే, రాజ్యాంగాన్ని పరిరక్షించే స్థానంలో మనమంతా ఇవాళ ఇక్కడ ఉండి, కనీసం రాజ్యాంగం Anti Defection Law ఏమి చెప్పింది అని మనకి తెలిసి ఉండీ, మన కళ్ళ ముందరే Anti Defection Law ను మనమే ఉల్లంఘిస్తున్నాం, నీరుగారుస్తున్నాం, అవహేళన చేస్తున్నాం. నేను చంద్రబాబునాయుడు గారిని నేను అడుగుతున్నాను. చంద్రబాబునాయుడు గారికి దమ్ము, ధైర్యం ఏ మాత్రమున్నా, డెమోక్రసీ మీద ఏమాత్రం గౌరవమున్నా ఆ 8 మంది చేత రాజీనామా

*** expunged as ordered by the Chair.

చేయించండి, లేకపోతే ఆ 8 మందిని డిస్క్వాలిఫై చేయండి. ప్రజల్లోకి వెళ్దాం. ప్రజల ఆశీస్సులు, దేవుని ఆశీస్సులు ఎవరికి ఉన్నాయో చూద్దామని అడుగుతున్నాను.

(ఆ సందర్భంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల ఏకకాల స్పందనచే సభకు అంతరాయం కలిగింది)

అధ్యక్షా, ఇవాళ అవిశ్వాస తీర్మానం మేము ఎందుకు పెడుతున్నామంటే, కారణం మీరు వాళ్ళను వాళ్ళ చేత రాజీనామా చేయించి పార్టీలోకి చేర్చుకోలేదు. చివరికి వాళ్ళను డిస్క్వాలిఫై చేయండి అని మేమడుగుతోంటే, వాళ్ళని డిస్క్వాలిఫై చేయకుండా ఉండేందుకు కారణాలు వెతుక్కునే పరిస్థితిలో ఉన్నారు. డెమోక్రసీని ఈమాదిరిగా మీరు అవహేళన చేస్తూన్న పరిస్థితుల్లో, ప్రజల తరఫున ప్రతిపక్షంలో ఉండాల్సిన వాళ్ళను కొనుగోలు చేసి డెమోక్రసీని అవహేళన చేస్తున్నారో చూపించడం కోసం, ఆ 8 మందిని డిస్క్వాలిఫై చేసేందుకై విప్ జారీ చేసి, ఓటు వేయించేందుకే మేము అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నాం. విప్ జారీ చేశాం.

(ఆ సందర్భంలో పలువురు అధికార పక్ష సభ్యులతోపాటు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు తమకు మాట్లాడే అవకాశమివ్వాల్సిందిగా కోరసాగారు)

విప్ జారీ చేశాం కాబట్టి, వారిక్కడ లేకపోయినా, వారు ఇక్కడకు రాకపోయినా, ఇక్కడకు వచ్చి చంద్రబాబునాయుడు గారికి వ్యతిరేకంగా ఓటు వేయకపోయినా వాళ్ళ ఖచ్చితంగా డిస్క్వాలిఫై అయిపోతారు కాబట్టే, ఇవాళ మేము ఈ అవిశ్వాసాన్ని ప్రవేశపెడుతున్నాం. ఇవాళ అవిశ్వాసం ఎందుకు ప్రవేశపెడుతున్నామంటే, దానికి కారణం, ఇవాళ ప్రజలు ఎన్నెన్ని బాధలు పడుతున్నారో తెలిసీ, డెమోక్రసీని అవహేళన చేస్తూ అడుకుంటున్నారు.

అధ్యక్షా, ఒక్కసారి ఎన్నికలకు ముందు...( మైకు కట్ చేయబడింది). (మైకు లేకుండా) ఏమిటి అధ్యక్షా ఇది. ధర్మమేనా మీరు చేస్తున్నది. మీ మనఃసాక్షిని అడగండి.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు): అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు భయపడవలసిన అవసరం లేదు. నేనేమీ పెద్దగ అలిగేషన్స్ పెట్టడం లేదు. ప్రతిపక్ష నాయకుడు 'మా ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి ఈ No Confidence Motion పెట్టాం తప్ప మరేవిధంగా కాదు' అని చాలా స్పష్టం చేశారు. అంటే దీన్ని బట్టి అర్థమవుతోంది, వాళ్ళ ఎమ్మెల్యేల మీద ఆయనకే నమ్మకం లేదు. మరి వాళ్ళకి ఆయన

మీద ఎలా నమ్మకముంటుంది? అంచేత, ఆ కన్ఫ్యూజన్‌ను బయట పెట్టారు. చాలా స్పష్టంగా జగన్మోహన్ రెడ్డి గారు చెప్పారు 'మా ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికే నేను No Confidence Motion పెట్టాను తప్ప మరోదానికి కాదని' చెప్పడం జరిగింది.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, ఒక విషయాన్ని గౌరవ మంత్రులు ఎంతగా వక్రీకరిస్తారనేదానికి ఇది నిదర్శనం. ఆశ్చర్యం. మా పార్టీ బీ-ఫామ్ మీద గెలిచిన మా ఎమ్మెల్యేలను మీర ప్రలోభాలు పెట్టి, కోట్లకు కోట్లు ఎర చూపించి, మీరు లాక్కొని, లాక్కున్న వాళ్ళని కనీసం డిస్‌క్వాలిఫై చేసి, లేకపోతే వాళ్ళ చేత రాజీనామా చేయించి ప్రజల్లోకి వెళ్ళే దమ్మూ, ధైర్యం లేని పరిస్థితుల్లో, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తూ, ప్రజాస్వామ్యం మీద గౌరవం చూపించని పరిస్థితుల్లో ఈ సభ జరుగుతూ ఉండడం చాలా బాధాకరం. దాన్ని మళ్ళీ వక్రీకరిస్తూ, మా ఎమ్మెల్యేలను మేము కాపాడుకునేందుకు మేము విప్ జారీ చేస్తున్నామనడం.... కాదండీ, ఆ ఎమ్మెల్యేలను, మీరు ఎవరినైతే కొనుగోలు చేశారో, వాళ్ళను డిస్‌క్వాలిఫై చేయండి అని చెప్పడాని కోసమే ఇవాళ అవిశ్వాసం పెడుతున్నాం.

అధ్యక్షా, నిజంగా ప్రజలు ఎన్నెన్ని అవస్థలు పడుతున్నారు. ప్రజల తరపున నిలబడవలసిన ప్రతిపక్షం, ప్రతిపక్షం అంటేనే it is the voice of the voiceless. ప్రజలు ఎవరైతే గొంతు వినిపించలేకుండా ఉంటారో, వారి తరపున నిలబడవలసినది ప్రతిపక్షం. అటువంటి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలను, ప్రతిపక్షమే లేకుండా ప్రజల గొంతు నొక్కేయాలనే దురాలోచనతో, ఇవాళ ఇక్కడ conspiracy చేస్తోంటే, అధికారంలో వాళ్ళకున్న వనరులు, అవినీతి సొమ్మును ప్రలోభాలను ఉపయోగ పెడుతూ ఉంటే, ఇవాళ చాలా బాధనిపిస్తోంది. అధ్యక్షా, ఇవాళ ప్రజలు పడుతోన్న బాధలు, అధ్యక్షా, రైతులు ఇవాళ ఎన్నెన్ని ఇబ్బందులు పడుతున్నారంటే, ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు గారు (టిడిపి మేనిఫెస్టో ప్రతులను సభకు చూపిస్తూ) ఈ మాదిరిగా మేనిఫెస్టో రిలీజ్ చేసి, ఇంటింటికీ ఈ పామ్‌ప్లెట్ తీసుకువెళ్ళారు. ఆరోజు, ఎన్నికలకు ముందు ఏ టీ.వీ. ఆన్ చేసినా కూడా వినిపించే గొంతు, బ్యాంకుల్లో పెట్టిన బంగారం ఇంటికి రావాలంటే- బాబు ముఖ్యమంత్రి కావాలి; ఆరోజు గ్రామాల్లోకి వెళ్ళి చూస్తే, ఏ గోడమీద చూసినా కూడా కనిపించే రాతలు, రైతు రుణాలు పూర్తిగా మాఫీ కావాలంటే- చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి. చంద్రబాబునాయుడు గారి నోట్లో నుండి వచ్చిన మాటలు... రెతు రుణాలను పూర్తిగా బేషరతుగా మాఫీ చేస్తామన్న మాటలు.

అధ్యక్షా, అవి సరిపోవన్నట్లుగా, (పామ్‌ప్లెట్ ప్రతిని సభకు చూపిస్తూ) ఇలా సంతకం పెట్టిన పామ్‌ఫెట్‌ను చూపించి 'అమ్మా, మేము చంద్రబాబునాయుడు గారు పంపిస్తే వచ్చామమ్మా ఈ పేపరు తీసుకుని..., ఆయనే స్వయంగా సంతకాలు పెట్టి పంపించారమ్మా' అని చెప్పి ఈ పేపర్లు ఇచ్చారు. అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు ఈ పామ్‌ప్లెట్ లలోనూ,

మేనిఫెస్టోలోనూ ఆయన చెప్పిందేమంటే, 'రైతు రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామన్నారు. డ్వాక్రా రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామన్నారు. జాబు రావాలంటే–బాబే ముఖ్యమంత్రి కావాలన్నారు. జాబు ఒకవేళ ఇవ్వలేక పోతే, ఇంటింటికీ ఉపాధి ఇస్తాం. ఇంటింటికీ ఉద్యోగమిస్తామన్నారు. అమ్మా, చదువుకోక పోయినా ఫరవాలేదమా? చదువుకోకపోయినా ఉపాధి ఇస్తాం, ఉద్యోగమిస్తాం. అలా ఇవ్వలేక పోతే రూ.2000 లు నిరుద్యోగభృతి ఖచ్చితంగా ఇస్తామని చెప్పి, సంతకాలు పెట్టి తీసుకొనిపోయారు. అధ్యక్షా, ఈమాదిరిగా మేనిఫెస్టో రిలీజ్ చేశారు.

అధ్యక్షా, ఈ మాదిరిగా మేనిఫెస్టో రిలీజ్ చేసి, మేనిఫెస్టోలో కూడా ఇక్కడ చెప్పిన మాటలనే రాసి, ఇదేమాదిరిగా ఎన్నికలకు వెళ్ళారు. అధ్యక్షా, ఎన్నికలు అయిపోయాయి. ఆరోజు రైతులకు సంబంధించి, చేనేతలకు సంబంధించి, డ్వాక్రా వాళ్ళకు సంబంధించి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న పిల్లలకు సంబంధించి ఆరోజు ఆయన మాటలేమి మాట్లాడాడు? ఎన్నికలు అయిపోయిన తరువాత, చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యేనాటికి రూ.87,612 కోట్లు రైతులకున్న రుణాలైతే, చంద్రబాబునాయుడు గారు రుణాలు మాఫీ చేస్తానన్నారు, చంద్రబాబునాయుడు గారు రుణాలు కట్టొద్దు అన్నారని చెప్పి, రైతులు ఆ రుణాలు కట్టకుండా పోయినందుకు, ఇంతకు ముందుకు వరకు సున్నా వడ్డీ, పావలా వడ్డీ వచ్చే పరిస్థితి నుంచి రైతులకు ఇవాళ 14 శాతం, 18 శాతం అపరాలు వడ్డీ కట్టే పరిస్థితికి పోతావున్నారు.

చంద్రబాబునాయుడు గారు అంతటితో ఆగిపోలేదు. రైతులను మోసం చేశారు. మోసం చేయడమే కాకుండా, రెండేళ్ళలో రూ.7300 కోట్లు ఇచ్చారు. ఇచ్చి, అదే రైతు రుణమాఫీ అంటారు. అధ్యక్షా, రూ.87,612 కోట్ల మీద, చంద్రబాబు నాయుడు గారు కట్టొద్దు అంటే కట్టని కారణంగా, ఆ రూ.87,612 కోట్ల మీద x 14%, x 18% ఈరోజు రైతులు వడ్డీలు కడుతున్నారు. ఆ వడ్డీలే ఇవాళ రైతులకు రూ.24,000 కోట్లు ఉన్నాయి. అటువంటిది చంద్రబాబునాయుడు గారు రూ.7300 కోట్లు ఇచ్చి సరిపుచ్చారు. నేను అడుగుతున్నాను, ఏ రకంకా వడ్డీలలో మూడవ వంతు, వడ్డీలలో నాల్గవ వంతు కూడా సరిపోని పరిస్థితుల్లో రైతులను పెట్టి, ఏ రకంగా చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన హామీలను నెరవేర్చాడని అడుగుతున్నాను. అధ్యక్షా, చేనేతలకు సంబంధించి కూడా అదేపరిస్థితి.

2.30 PM (23)

అధ్యక్షా, ధర్మవరం టౌన్‌లో దాదాపుగా 12 కుటుంబాలను ఒకేచోట నేను పరామర్శించాను. ప్రతి గాథ ఇదే గాథే. రుణాలు ఎవరికీ మాఫీ కాలేదు. చివరికి సబ్సిడీలు కూడా పోయే

పరిస్థితులలో కనిపిస్తున్నారంతా. రైతులకు సంబంధించి బ్యాంకులలో పెట్టిన బంగారం ఇంటికి రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఇవాళ బ్యాంకులలో పెట్టిన బంగారం ఈ మాదిరిగా (కొన్ని న్యూస్‌పేపర్ల ప్రతులను సభలో చూపిస్తూ) ఆక్షన్లు జరుగుతున్నాయి రోజా పేపర్లల్లో ప్రకటనలు వస్తున్నాయి. ఈ మాదిరిగా ప్రకటనలు వస్తూ ఉంటే ఆ రైతుల గురించి ఆలోచించే పరిస్థితి లేదు. ఆ రైతులకు బంగారం విడిపిస్తామన్న ఆరోజు అన్న మాటలు ఈవాళ ఏమయ్యాయన్నది చెప్పే పరిస్థితి లేదు.

(ఈ సందర్భంలో మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకుడు కొన్ని న్యూస్ పేపర్ల ప్రతులను తన సీట్లో నుంచి తీసుకొని రెఫర్ చేస్తూ మాట్లాడసాగారు)

అదేమాదిరిగా డ్వాక్రాకు సంబంధించి చంద్రబాబు నాయుడు గారు ఆరోజు ఏమాట చెప్పారో ఆ మాటను నమ్మి డ్వాక్రా అక్కచెల్లెమ్మలు వడ్డీలు, రుణాలు కట్టకుండా ఉన్నందుకు వారి పరిస్థితి. . . (కొన్ని న్యూస్‌పేపర్ల ప్రతులను సభలో చూపిస్తూ) ఇది చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన జరిగిన SLBC మీటింగులే. రూ.14,695 కోట్లు డ్వాక్రా అక్కచెల్లెమ్మల రుణాలు ఉంటే, ఆ రుణాలపై over due accounts 18.62%, Non-performing Assets 5.63% అంటే రెండూ కలిపితే దాదాపుగా 25 శాతం మహిళలు పూర్తిగా చేతులెత్తేస్తున్న పరిస్థితి.

Society for Elimination of Rural Poverty రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన సంస్థ. వారి వెబ్‌సైట్‌లో పెట్టారు. 6,80,656 గ్రూపులు రూరల్‌లో ఉంటే అందులో 'ఏ' గ్రేడ్‌లో ఉన్నది 12.42 శాతం, అలాగే గ్రేడ్ 'డి' అంటే చివర గ్రేడ్‌లో ఉన్నవి డ్వాక్రా సంఘాలు 52.31 శాతం. డ్వాక్రా అక్కచెల్లెమ్మలు చంద్రబాబు నాయుడు గారి మాటలు నమ్మిన తరువాత వారి పరిస్థితి ఏమిటి అన్న దానికి నిదర్శనం.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు శ్రీ కొత్తపల్లి సామ్యూల్ జవహర్ మైక్ లేకుండా మాట్లాడుతూ 'సభా సమయాన్ని వృథా చేస్తున్నారు' అని అన్నారు)

రైతులకు సంబంధించి వారు నష్టపోయిన పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయంటే రుణాలు మాఫీ కాలేదు. రుణాలు మాఫీ కాలేదు కాబట్టి రుణాలు రెన్యువల్ కాలేదు. రుణాలు రెన్యువల్ కాలేదు కాబట్టి crop insurance రాని పరిస్థితి. ఒకవైపు రైతుల పరిస్థితి అంత దారుణంగా ఉంది, బ్యాంకులలో ఇవాళ సున్న, పావలా వడ్డీలు పోయి అపరాధ వడ్డీలు వసూలు చేస్తున్న పరిస్థితులు, బంగారాన్ని ఆక్షన్ చేస్తున్న పరిస్థితి ఉంది. ఒకవైపు రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ఇవాళ చంద్రబాబు నాయుడు గారు రైతులకు వరుసగా రెండు

సంవత్సరాలు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, ముఖ్యమంత్రి అయ్యాడో లేడో వెంటనే కరవు ప్రారంభమయింది. రెండు సంవత్సరాలు రైతులు కరవుతో అల్లాడారు. కరవుతో రైతులు అల్లాడుతున్నప్పుడు వారికి ఇస్తున్న సబ్సిడీ ఏరకంగా ఉందంటే 2013-14 ఎన్నికలప్పుడు వరుసగా మూడు వరదలు వచ్చాయి. ఆ ప్రాంతాలకు చంద్రబాబు నాయుడు గారు వెళ్లారు. ఆ ప్రాంతాలకు వెళ్లి వస్తునే మేము ఆదుకుంటామని మాట ఇచ్చాడు. ఎన్నికలు అయిన తరువాత 2013-14 సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడి రూ.1650 కోట్లు ఏమయిందని అడిగితే, ఇదే సభలోనే రూ.1650 కోట్లు మేము ఇవ్వబోమని చెప్పారు. ఇచ్చే ప్రసక్తే లేదని చెప్పారు. 2013-14 కు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడి రూ.1650 కోట్లు ఎగరగొట్టారు. అదేరకంగా 2014లో రాష్ట్రంలో 566 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితి నెలకొన్నట్లు కలెక్టర్లు రిపోర్టులు ఇచ్చారు. నష్టపోయిన రైతులకు రూ.1700 ఇన్‌పుట్ సబ్సిడి అందివ్వాలని రిపోర్టులు అందాయి. కలెక్టర్లు రూ.1700 కోట్లు 566 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితి ఉందని రిపోర్టులు ఇస్తే, చంద్రబాబు నాయుడు గారు తరువాత దానిని 238 మండలాలకు మాత్రమే కుదించాడు. కుదించిన తరువాత ఆ రూ.1700 కోట్లను రూ.1,067 కోట్లకు తగ్గించాడు. ఇది 22-04-2015 న మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం. దాని తరువాత మరలా 22-07-2015 న మంత్రివర్గం సమావేశమయింది. ఆ సమావేశంలో ఆ రూ.1,067 కోట్లను ఇంకా తగ్గించి రూ.692 కోట్లకు మాత్రమే ఇన్‌పుట్ సబ్సిడిని పరిమితం చేశారు. పోనీ ఆ రూ.692 కోట్లను ఇచ్చారా అంటే, పొద్దున్నే మంత్రి గారు తన సమాధానంలో అందులో కూడా రూ.80 కోట్లు ఇంకా పెండింగ్ ఉందని మంత్రి గారు చెప్పారు.

అదేమాదిరిగా 2015-16 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలో మరలా కరవు, వరదల వల్ల నష్టపోయిన వారు దాదాపుగా రూ.1,021 కోట్లు అని పొద్దున్నే మంత్రి గారు చెప్పారు. 2013-14 సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడి రూ.1650 కోట్లు ఎగనామం పెట్టారు. 2014-15 కు సంబంధించిన రూ.80 కోట్లు ఇంకా ఇవ్వాలని అంటున్నారు. 2015-16కు సంబంధించి మళ్లీ రూ.1,021 కోట్లలో రూపాయి కూడా ఇవ్వని పరిస్థితి.

రైతుల పరిస్థితి ఇంకా ఎంత దారుణంగా ఉందంటే చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలకు వెళ్లినపుడు అన్న మరో మాట, మేము అధికారంలోకి వస్తూనే Swaminathan Recommendations implement చేస్తామన్నారు. చంద్రబాబు నాయుడు గారిని నేను అడుగుతున్నాను. Swaminathan Recommendations అంటే ఏమంటే, రైతులకు ఏదైతే పెట్టుబడి పెడతారో ఆ పెట్టుబడిపైన 50 శాతం అదనంగా వేసి cost plus 50% క్రింద కనీస మద్ధతు ధర ఫిక్స్ చేస్తామని స్వామినాథన్ గారు చెప్పారు. ప్రతి సభలోనూ చంద్రబాబు నాయుడు గారు ఈ మాటలను మాట్లాడారు.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, వరి, ప్రత్తి గురించి రెండే రెండు ఉదాహరణలు ఇస్తాను. ఎక్కువగా ఇస్తూపోతే సమయం ఎక్కువగా తీసుకుంటుంది కాబట్టి. వరిపై రూ.1,400 నుంచి రూ.1,450 కు కనీస మద్ధతు ధర పెంచారు. అంటే మూడు శాతం పెంచారు. అదేరకంగా ప్రత్తిపై రూ.4,050 నుంచి రూ.4,100 కు పెంచారు. అంటే మరో రూ.50లు. ప్రత్తిపై అంటే ఒక శాతం అంటే inflation కూడా, inflation మనదేశంలో 5 నుంచి 6 శాతం ఉంటే కనీసం inflation కు కూడా సరిపోనివిధంగా రైతుల కనీస మద్ధతు ధర పెరుగుదల జరుగుతూ ఉంటే చంద్రబాబు నాయుడు గారు నోట్లో నుంచి అడిగే పరిస్థితి ఉండదు. మాట్లాడే పరిస్థితి అంతకన్నా ఉండదు. ఇంత దయనీయమైన పరిస్థితులలో రైతులు, చేనేతలు, డ్వాక్రా అక్కచెల్లెమ్మలు బ్రతుకుతున్నారు.

ఎన్నికలప్పుడు చంద్రబాబు నాయుడు గారు ఇంటింటికి జాబ్ అన్నాడు. జాబు రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలన్నాడు. ఒకవేళ జాబ్ ఇవ్వకపోతే ఇంతకుముందే పాంప్లెట్ నేను చూపించాను. ఏ రకంగా ప్రతి ఇంటికి చంద్రబాబు నాయుడు గారు వెళ్లి, వారి మనషులు ఇంటింటికి చూపించి 'అమ్మా ఏ మాత్రం చదువుకోకపోయినా పరవాలేదు, ప్రతి ఇంటికీ ఉపాధి ఇస్తామమ్మా, ఉపాధి లేకపోతే ఉద్యోగం ఇస్తాం, ఉద్యోగం ఇవ్వకపోతే రూ.2,000 నిరుద్యోగ భృతి ఇస్తామమ్మా, కోటీ డెబ్బై లక్షల ఇళ్లు, ఏమాత్రం బాధపడాల్సిన అవసరం లేదమ్మా' అని చంద్రబాబు నాయుడు గారు అన్నారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత పరిస్థితి డిఎస్సీ పరీక్షలు రాసి 18 నెలలుగా ఉద్యోగాలు రాక మెరిట్ లిస్ట్ ఎప్పుడు వస్తుందని డిఎస్సీ పరీక్షలు రాసిన పిల్లలు ఎదురుచూస్తున్నారు. ఒకవైపున 10,000 మంది డిఎస్సీ పరీక్షలు రాసి 18 నెలల నుంచి ఉద్యోగాలు రాకుండా వారు ఉంటే మరో వైపున చంద్రబాబు నాయుడు గారు Cluster Schools పేరుతో ఉన్న హాస్టళ్లను, ఉన్న స్కూల్స్‌ను కుదిస్తున్నారు.

(ఈ సందర్భంలో సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పల్లె రఘునాథ్ రెడ్డి మైక్ లేకుండా మాట్లాడుతూ 'point of order sir' అని తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

కుదించడమే కాకుండా 7,000 ఉద్యోగాలు ఎక్కువగా ఉన్నాయని రిపోర్టులు అందజేస్తున్నారు. ఆ రిపోర్టులను link చేస్తున్నారు. రాష్ట్రం విడిపోయేటప్పుడు 1,42,828 ఉద్యోగాలున్నాయని లెక్కతేలిస్తే, ఆ లెక్కలో ఆ ఉద్యోగాలు వస్తాయని, ఆ ఉద్యోగాలు వస్తే జీవితాలు బాగుపడతాయని పిల్లలు ఊర్లల్లో నుంచి వచ్చి జిల్లా కేంద్రాలల్లో కోచింగ్‌లకు పోతున్నారు.

**2.40PM (24)**

కోచింగ్‌లకు పోయేవారికి డబ్బులు సరిపోని పరిస్థితుల్లో, పిల్లల తల్లిదండ్రులు రూ.2, రూ.3 వడ్డీకి అప్పులు చేసి డబ్బులు పంపిస్తుంటే ఆ పిల్లలు కోచింగ్‌లకి వెళ్తున్నారు. ఆ పిల్లలు కోచింగ్‌లు తీసుకుంటున్నారు. ఇంతవరకూ రిక్రూట్‌మెంట్ క్యాలెండర్ లేదు. ఎప్పుడు పరీక్షలు పెడతామనే సంగతి చెప్పే పరిస్థితి లేదు.

అధ్యక్షా, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలలో పనిచేస్తున్న పిల్లలు రెండు లక్షల మంది. రెండు లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లలో పనిచేస్తున్న వాళ్లకు ఉద్యోగాలు ఎప్పుడు పోతాయో అని భయం, భయంగా బ్రతుకుతున్నారు. ఇదే రెండు లక్షల మందికి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లలో పనిచేస్తున్న వాళ్లకు చంద్రబాబునాయుడు గారు మ్యానిఫెస్టోలో ఎన్నికలకు ముందు అన్న మాట ఈ రెండు లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లలో పనిచేస్తున్న వాళ్లందరికీ కూడా ఉద్యోగాలన్నీ రెగ్యులరైజ్ చేసే విషయంగా పరిశీలిస్తామని రాశారు. ఆ రోజులలో పరిశీలన అంటే దానర్థం రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి ప్రతిచోట ఊదరగొట్టారు. ఈరోజు మాత్రం పరిశీలిస్తామన్నామే తప్ప రెగ్యులరైజ్ చేస్తామని మేము ఎప్పుడు అన్నాం అని చెప్పి ప్లేటు మారుస్తున్నారు.

అధ్యక్షా 'ఆదర్శ రైతు'ను తొలగించేశారు. 'ఆరోగ్యమిత్ర'ను తొలగించేశారు. విఆర్ఏ వాళ్లు జీతాలు పెంచండి, రెగ్యులరైజ్ చెయ్యండి అని అడుగుతుంటే వాళ్లని ఉక్కు పాదంతో అణిచే కార్యక్రమాన్ని చేస్తున్నారు. 'గోపాలమిత్ర'ను తొలగించేశారు. ఆశా వర్కర్లు గత ఎనిమిది నెలల నుంచి వాళ్లకి జీతాలు రావడం లేదు అని చెప్పి జీతాలు ఇవ్వండి అని చెప్పి వాళ్లు స్ట్రైకులు చేస్తుంటే, విజయవాడకు వచ్చి ధర్నాలు చేస్తామని అడుగుతుంటే విజయవాడలో కనీసం ధర్నా చేసే కార్యక్రమానికి కూడా వాళ్లకి అవకాశం ఇవ్వకుండా ఎక్కడపడితే అక్కడ వాళ్లను నిర్దాక్షిణ్యంగా అరెస్టులు చేస్తున్నారు.

అధ్యక్షా, అంగన్‌వాడీలకు సంబంధించి జీతాలు పెంచుతామన్నారు. ఇంతవరకూ జీతాలు పెంచలేదు. పైగా అంగన్‌వాడీలు జీతాలు పెంచండి అని చెప్పి విజయవాడకు వచ్చి ధర్నా చేస్తే వాళ్లని ఉక్కుపాదంతో అణచి వెయ్యడమే కాకుండా, విజయవాడకు వచ్చి ధర్నా చేసిన వాళ్లందరినీ వీడియోగ్రఫీ తీసి ఆ వీడియోగ్రఫీలో ఎవరైతే ఉన్నారో వాళ్లందరి ఉద్యోగాలు ఊడబీకే కార్యక్రమాలు, సర్క్యులర్ జారీ చేస్తున్నారు. (మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

MR.SPEAKER: Point of Order, yes.

శ్రీ యనమల రామకృష్ణుడుః పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అధ్యక్షా. ప్రతిపక్షనాయకులు ఒకటి క్లారిఫై చెయ్యాలి. ఆ స్పీచ్ ఇప్పుడు రాసుకున్నదా? లేకపోతే ఇంతకుముందు ఎప్పుడో రాసుకున్న స్పీచ్‌నే మళ్లీ రిపీట్ చేస్తున్నాడా?

(అధికారపక్షసభ్యులు పాతది, పాతది అని అన్నారు)

ఎందుచేతంటే అప్పటి నుంచి, ఇప్పటి నుంచి ఒకటే స్పీచ్ ఉంది. ఎన్నిసార్లు విన్నా..ఇన్ని సెషన్స్ రెండు సంవత్సరాల నుంచి వింటున్నాం. అదే స్పీచ్. మొదట్లో ఎవరైతే ఏది రాసిచ్చారో అదే సీడియో టైప్ స్పీచ్ ఉంది. రెండవది నేను మనవిచేస్తున్నా ఉద్యోగాలు ఇవ్వలేదు, ఇవ్వలేదు అని. ఉద్యోగాలు ఇస్తున్నాం. ఆరోజు మేము మ్యానిఫెస్టోలో రాసిన స్లోగన్ ఏమిటంటే 'బాబు వస్తే–జాబు వస్తుంది' అంటే పది సంవత్సరాల నుంచి ఆ గవర్నమెంటులో జాబులు లేవు ఈరోజు మారింది. మీరు చూసుకోవాలి. 'బాబు వచ్చాడు–జాబు వస్తుంది'. అది మారినటువంటి సిస్టమ్. మారినటువంటి సిస్టమ్ మీకు తెలియదు.

(ప్రతిపక్షసభ్యులు ఇంతవరకూ ఎవరికీ జాబ్స్ రాలేదు సార్ అని అన్నారు)

'బాబు వస్తే–జాబు వస్తుంది' అని ఆరోజు రాశాము. ఈరోజున 'బాబు వచ్చాడు–జాబు వస్తుంది' అది ఈరోజు ఉన్నటువంటి స్లోగన్ అది చదువుకోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః ఆరోజు ఎన్నికలప్పుడు ఏమి చెప్పారు? ఈరోజు అసెంబ్లీలో వెటకారం చేస్తూ ఏమి చెబుతున్నారనేది కూడా ప్రజలు చూస్తున్నారని మర్చిపోవద్దు. అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా ఎడాపెడా వీళ్ల ఇష్టం వచ్చినట్లు ఊడబీకుతున్నారు. అధ్యక్షా చివరకు సంఘమిత్రలకు ఇంతకుముందు గవర్నమెంటు తరపునుంచి రూ.2000 సంఘాల దగ్గర నుంచి రూ.2000 కలెక్టు చేసుకునే పరిస్థితి ఉండేది. ఈరోజు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత జాబు కథ దేవుడెరుగు. ప్రభుత్వం నుంచి ఇచ్చే రూ.2000మేము ఇవ్వము పో అని చెప్పేశారు. సంఘాల నుంచి కలెక్టు చేసుకోండి అని చెప్పారు. అంటే ఈరోజు సంఘమిత్రలకి కూడా ఇంతకుముందు సంఘాల నుంచి రూ.2000, గవర్నమెంటు రూ.2000 వచ్చే కార్యక్రమంలో గవర్నమెంటు నుంచి వచ్చేది పోయింది. ఇంక కేవలం సంఘాల నుంచి కలెక్ట్ చేసుకునే రూ.2000 కలెక్టు చేసుకుని పనులు

చెయ్యండని చెప్తున్నారు. ఒక్కసారి మనస్సాక్షిని అడగండి. మీరు ఎన్నికలప్పుడు ఏమి చెప్పారు? ఈరోజు ఏమి చేస్తున్నారు అన్న సంగతి.

అదేవిధంగా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యేనాటికి మన రాష్ట్రంలో పెన్షన్ల సంఖ్య 43,13,292. అటువంటిది Core Dash Board నుంచి తీసుకున్నటువంటి డేటా ఇది 08.03.2016న ఈ డేటా కలెక్ట్ చేశాం. మార్చి నెలకు సంబంధించి వాళ్లు ఇచ్చారు (కొన్ని పేపర్లు సభకు చూపించారు). 39,27,657. నేను అడుగుతున్నా వీళ్లు ఎప్పుడు అడిగినా కూడా వీళ్ల దగ్గర్నుంచి వచ్చేది 91.56 శాతం లేదా 92 శాతం లేదా 93 శాతం తప్పించి ఏరోజు కూడా ఈ 39,27,657 కొద్దిగా అటన్నా పోతుంది. కొద్దిగా ఇటన్నా వస్తుంది తప్ప ఈ 43,13,292 చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యేనాటికి ఈరోజు ఉన్న 39,27,657 అంటే మామూలుగా రెండేళ్లు అయిన తరువాత పెన్షన్లు ఎక్కడైనా పెరగాలి. పెరగాల్సింది పోయి నాలుగు లక్షల పెన్షన్లు తగ్గాయి అంటే ఎంత దారుణంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతున్నది అనడానికి ఇదే నిదర్శనం.

(అధికారపక్షసభ్యులచే అభ్యంతరం)

అదేవిధంగా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యేనాటికి చంద్రబాబునాయుడుగారు తన మ్యానిఫెస్టోలో పెట్టింది, మీటింగులలో చంద్రబాబునాయుడుగారు ప్రజల దగ్గరికి వెళ్లి చెప్పింది బాబు ముఖ్యమంత్రి అవుతూనే గుడిసె లేని పరిస్థితి వస్తుంది అర్హులైన ప్రతిఒక్కరికీ ఇళ్లిస్తామని చెప్పి చెప్పారు.

(యెస్ ఇస్తాం అని అధికారపక్షసభ్యులు అన్నారు)

ఇళ్లు ఇవ్వడమే కాదు మూడు సెంట్ల స్థలంతోపాటు ఇళ్లిస్తామని చెప్పి ఆరోజు చెప్పారు. మ్యానిఫెస్టోలో కూడా ఇదే చూపించారు. ఇదే చంద్రబాబునాయుడుగారిని నేను అడుగుతున్నా. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యేనాటికి రాష్ట్రంలో 7,95,763 ఇళ్లులు సాంక్షన్ అయి ఉన్నాయి. అదేరకంగా వివిధ దశలలో in progress అంటే బిబిఎల్, బిఎల్ అంటే lintel level, roof level ఇలా various stagesలో ఉన్న ఇళ్లు 5,60,466 ఇళ్లు. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత కనీసం సాంక్షన్ అయిన 7,95,763 ఇళ్లు ఒక నిమిషం మాటల కోసం అని పక్కన పెట్టినా, in progress లో ఉన్న ఇళ్లు అంటే గోడలు కట్టి స్లాబులు వెయ్యలేని పరిస్థితిలో ఉన్న వాళ్లు in progressలో ఉన్న

5,60,466 ఇళ్లకు ఏకోసానైనా కూడా ఈయనకి కనీసం అంటే ప్రతి ఇంటికి రూ.60,000 లెక్క వేసుకున్నా రూ.4వేల కోట్లు అవుతుంది. చంద్రబాబునాయుడు గారు...

(శ్రీ కె.అచ్చెన్నాయుడు తనకి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు)

అయిపోయిన తరువాత మాట్లాడండి. హౌసింగ్ అన్న టాపిక్ అయినా అయిపోనివ్వండి. మీరు అయిపోకుండా ఏమి మాట్లాడతారు? టాపిక్ అయినా వినండి.

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యేనాటికి ఈరకంగా పరిస్థితి ఉంటే..

(మైకు కట్‌చేయబడింది)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకు లేకుండా)ః ప్రతీదానికీ ఇంటరప్షన్స్. అవిశ్వాస తీర్మానం పెట్టినా న్యాయం జరగని పరిస్థితి.

మిస్టర్ స్పీకర్ః అచ్చెనాయుడు గారూ..

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

మాట్లాడుతున్నారు కదండీ క్లారిఫికేషన్‌కి..

శ్రీ కింజెరపు అచ్చెన్నాయుడు (టెక్కలి) ః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు మొదటి అసెంబ్లీలో మాట్లాడినటువంటి స్పీచ్ క్యాసెట్లు ఇస్తే మళ్లీ ఇక మాట్లాడవలసిన అవసరం లేదు. అదే మాట్లాడుతున్నారు.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

అయితే రెండు విషయాలు. ఎంత అవాస్తవాలు మాట్లాడుతున్నారంటే..

(వాస్తవాలు మాట్లాడుతున్నాం అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మధ్యలో మేము ఎందుకు interfere అవుతున్నామంటే తట్టుకోలేకపోతున్నాం. అన్నీ *** మాట్లాడుతున్నారు. ఈరోజు అసత్యాలు. ఈరోజు 43,53,000 పెన్షన్లు రాష్ట్రంలో పేదవాళ్లకి

*** expunged as ordered by the Chair.

ఇస్తుంటే దానిని అటుతిప్పి, ఇటుతిప్పి మీరు వచ్చేసరికి 43లక్షలు ఉండేవి ప్రతి నెలా కూడా 33లక్షలు, 39లక్షలు ఇస్తున్నారని చెప్పి ***ప్రతీసారి మాట్లాడుతున్నారు. మీలాగా లేనివ్యక్తులకి దాచిపెట్టే ప్రశ్న ఈ ప్రభుత్వంలో లేదు. ఈ నెల ఎవరైనా సరే ఒక లబ్ధిదారుడు పెన్షన్ తీసుకోకపోతే మైగ్రేషన్ వెళితే మళ్లీ వచ్చే నెల ఈనెల, ఆనెల పెన్షన్‌ను కలిపి ఇస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

మీకు తెలుసో, లేదో మాట్లాడుతున్నారు. తెలుసుకోమని కోరుతున్నాను. అదేవిధంగా ఈరోజు ఇళ్లు గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు. మీ తండ్రిగారు saturation అని పెట్టారు. పది సంవత్సరాలలో 45లక్షల ఇళ్లు ఈ రాష్ట్రంలో మంజూరు చేశారు. ఒకే ప్రసంగం చేసేవాడు. ఎక్కడికి వెళ్లినా సరే పూరిగుడిసె ఉండకూడదు. మీరు భూతద్దంలో వెతికినా పూరి గుడిసె కనిపించదని ప్రసంగం చేసినటువంటి రాజశేఖర్‌రెడ్డి కొడుకు ఈరోజు ఇళ్లు గురించి మాట్లాడుతున్నాడు. మేము వచ్చిన తరువాత చంద్రబాబు నాయకత్వంలో ఒక సబ్‌కమిటీ వేశారు. 43లక్షల ఇళ్లు ఎక్కడ కట్టారో, ఏ ఊళ్లో కట్టారో, ఎవరు కట్టారో మొత్తం అంతా వెరిఫై చేశాం.

**2.50pm (25)**

43లక్షల ఇళ్లలో 15లక్షల ఇళ్లు పేర్లు కూడా ఎక్కడా కనబడలేదు. 15లక్షల ఇళ్లు వైఎస్సార్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ కలిసి 15లక్షల ఇళ్లు వారియొక్క కార్యకర్తల పేర్లు పెట్టుకొని మొత్తం దోపిడీ చేశారు. 15లక్షల ఇళ్లు అంటే ఏదో పావలా అర్ధరూపాయి కాదు? 5500కోట్ల రూపాయలు పేద వాళ్ల పేరు పెట్టి దోచుకున్న నాయకులు ఈ రోజు ఇళ్ల గురించి మాట్లాడుతున్నారు. మేము Transparency గా ఇళ్లంటే పేద వాళ్లకు ఒక ఆస్థిగా ఉండాలి. పగలంతా కష్టపడి సాయంత్రానికి ఇంటికి వస్తే, పేదవాడు ఆనందంగా ఉండాలని తప్పు జరగకుండా ఉండాలని ప్రయత్నం చేస్తూ ఉంటే, దానిని గురించి కూడా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు. మీరు ఒకసారి మా rescueకు రావాలి. ఈరోజు 20 మాసాలు అయ్యింది.. రాష్ట్రంలో కష్టాలమీద ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రం విడిపోయిన తరువాత అనేక సమస్యలు ఉన్నాయి కానీ, ఒక వ్యక్తి స్వార్థం గురించి ఎవరైనా సరే, ఆంధ్రప్రదేశ్‌లో ఒక పౌరుడుగా ఉంటే, ఈ దేశంలో ఒక పౌరుడిగా ఉంటే, ఈ దేశం గురించి ఆలోచించాలి. తర్వాత రాష్ట్రం గురించి ఆలోచించాలి. తరువాత గ్రామం గురించి ఆలోచించాలి. కానీ, స్వార్థం గురించి ఆలోచించి రాష్ట్రాన్ని తగులబెడుతున్నటువంటి నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి. 20 మాసాలు అయ్యింది ఒక్కటేనా సరే, మంచి సలహా

*** expunged as ordered by the chair

రాష్ట్రానికి, రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజానీకానికి పేదరికం పోవడానికి ఒక్క సలహా అయిన ఇచ్చాడా? మీరు చూడండీ మొన్న క్యాబినేట్‌లో ఏదైతే చెప్పాడో, బడ్జెట్ స్పీచ్‌లో ఏదైతే చెప్పాడో, మొన్న గవర్నర్ స్పీచ్‌లో ఏదైతే చెప్పాడో అదే మాట్లాడుతున్నాడు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులనుంచి కొందరు సభ్యులు ఏమిటి సార్ అని అన్నారు)

ఈరోజు మీ ఎమ్మెల్యేలకు డబ్బులు ఇచ్చి మేము కొన్నామని అంటున్నారు. ఎంతదారుణం సార్ మాకు అధికారం రావడానికి మా సంఖ్య మాకు సరిపోదా? మాకు అవసరం లేదు. కానీ, నీ నీచబుద్ధికి, నీ యొక్క దుర్మార్గానికి, మొన్న గవర్నర్ దగ్గరా?

(ప్రతిపక్ష పార్టీ సభ్యులనుంచి కొందరు సభ్యులు నీచ బుద్ధి నీది అని (అచ్చెన్నాయుడి గారిని ఉద్దేశించి అన్నారు)

ఏదైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వానికి నా దగ్గర (జగన్మోహన్ రెడ్డిగారిని ఉద్దేశించి) 23మంది ఉన్నారు. నేను అనుకుంటే, 20నిమిషాల్లోనే రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొడతామని నువ్వు గవర్నర్ గారి దగ్గర చెప్పిన తరువాత, నీ అనుకున్న శాసనసభ్యులు ఇప్పటికి మాతో మాట్లాడుతున్నారు. ఇంత నీచమైన నాయకుడి దగ్గర పనిచేయడానికి కష్టంగా ఉందని మీ శాసనసభ్యులే చెబుతున్నారు. నువ్వు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైనటువంటి ఒక ప్రభుత్వాన్ని కష్టాల్లో ఉన్నటువంటి ఒక రాష్ట్రాన్ని బాగుచేస్తున్న ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తే, నిన్నూ అసహ్యించుకొని, నీ నాయకత్వంలో పనిచేయలేక మా దగ్గరకు వస్తే, దానికి విశ్వ ప్రయత్నంగా మాట్లాడుతున్నావు.  డబ్బులు ఇచ్చి కొన్నామని అంటున్నావు. ఇది మంచి పద్ధతి కాదు. నీకు ఒకవేళ, ఎప్పుడూ ఒకటి చెబుతున్నాను. రాజకీయాల్లో శాశ్వతంగా ఎవ్వరూ ఉండము. ఈరోజు మేము ఉన్నాం. రేపు ఇంకొకరు వస్తారు. తరువాత మేము వస్తాం. కానీ, రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించాలి. ప్రతీ విషయంలో చంద్రబాబునాయుడు గారు ఏదైనా ఒక కార్యక్రమం చేస్తే వెంటనే అడ్డుతగలడం, రాష్ట్రంలో ఒక అభివృద్ధి కార్యక్రమం జరిగితే, వెంటనే అడ్డుతగలడం ఇటువంటి ప్రతిపక్ష నాయకుడు ఈ రాష్ట్రానికి దొరకడం మన దౌర్భాగ్యం. (బెల్) 11చార్జ్‌షీట్లలో ఒక ముద్దాయిగా ఉన్న వ్యక్తి, ఈ రోజు మనకు నీతులు చెబుతుంటే, మనం ఆలకిస్తున్నామంటే ప్రజాస్వామ్యంలో ఎంతవరకు.. ఉందో తెలియజేయాలి. (చప్పట్లు )

(ఆ సందర్భంలో ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

(ఆ సందర్భంలో శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి మరియు, శ్రీమతి కిమిడి మృణాళిని మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

కానీ, ఈరోజు జగన్మోహన్‌రెడ్డి గురించో, వైఎస్సార్ పార్టీ గురించో నువ్వు ఎన్ని మాటలు మాట్లాడిన సరే మేము వినడం లేదు. మాకు ఒక అవకాశం. ఈరోజు అవిశ్వాస తీర్మానం పెట్టావు. ఈరోజు ధైర్యంగా నువ్వు చెప్పిన ప్రతి విషయం కూడా 20మాసాల్లో కష్టాలన్ని అధిగమించి రాష్ట్రాన్ని ఒక దేశంలో అగ్రగామిగా తయారు చేయడానికి మేము ఏవిధంగా పనిచేశామో ప్రజలందరూ మెచ్చుకుంటున్నారు. కానీ, నీ స్వార్థంతో ప్రతి నిమిషం అడ్డుతగిలి ఈ రకంగా చేయడం మంచి విధానం కాదు. ఎవరైనా తప్పులు చేస్తాం. నువ్వు తప్పులు చేశావు ఇప్పటికైనా తెలుసుకొని, మంచి ఆలోచనతో సలహాలు ఇవ్వు. తప్పు చేస్తే, తప్పుచేశామని వెలు ఎత్తి చూపించు రాష్ట్ర అభివృద్ధి గురించి సహకరించాలి తప్ప అవకాశం ఉందని చెప్పి, ప్రతి నిమిషం కూడా విమర్శించడం మంచి విధానం కాదని ప్రతిపక్ష నాయకుడికి సలహా ఇస్తున్నాను ఆచరించమని చెప్పి కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మృణాళిని గారూ.

మిస్టర్ స్పీకర్ : మీరు ఇచ్చిన పెన్షన్స్ మరియు హౌసులు గురించి concerned Minister గారు చెబుతారు.

(ఆ సందర్భంలో శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైకు లేకుండా (లేచి నిలబడి, ఎందుకు ఇస్తారు అధ్యక్షా, మైకు అని అన్నారు)

శ్రీమతి కిమిడి. మృణాళిని : అధ్యక్షా, ఈరోజు ప్రతిపక్షనేత, జగన్మోహన్‌రెడ్డి గారు.

మిస్టర్ స్పీకర్ : క్లుప్తంగా చెప్పమా.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి) : అధ్యక్షా, క్లుప్తంగానే చెబుతాను. నాలుగు అంశాల పైన వారు లెవనెత్తడం జరిగింది. క్యాపిటల్ ఇన్‌ఫ్యూజన్ కోసం చెప్పారు. డ్వాక్రా మహిళలకోసం సహాయ నిధి కోసం. ఈరోజు మేము చాలా గౌరవంగా తెలియజేస్తున్నాం. డ్వాక్రా మహిళల కోసం గౌరవనీయులు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు గారు ఏదైతే ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలియజేశారో, ఆ విధంగా ఎంతమంది అయితే డ్వాక్రా

మహిళలు ఉన్నారో అంతమందికి పది వేల రూపాయల చొప్పున వారికి ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది.

(ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి "షేమ్ షేమ్" అని అన్నారు)

అందులో ఒకొక్కరికి మొదటి విడతగా మూడువేల రూపాయలు వేయడం జరిగింది. దానికి గానూ 2437కోట్ల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలో జమచేయడమయ్యింది. అదేవిధంగా వడ్డీ రాయితీ కింద 1333కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది. ఇంకా ఏడువేల రూపాయలను కూడా రెండు విడతలుగా జమ చేయడం జరుగుతుంది. అయితే గౌరవ ప్రతిపక్ష నాయకులందరూ కూడా వారు స్లోగాన్స్ చేస్తున్నారు. అయితే ఈ సందర్భంగా వారికందరికీ ఒక్కటే తెలియజేస్తున్నాను. ఏదైతే సిఎంగారు మాట ఇచ్చారో ఆ మాటకి కట్టుబడి ఉంటారు. అయితే ఈరోజు రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. (బెల్) 16వేల కోట్ల రూపాయల లోటు బడ్జెట్ ఉన్న ఈ రాష్ట్రంలో ఏవిధంగా ఈ కార్యక్రమాలు 24,500కోట్లరూపాయలు వ్యవసాయ రుణాలు, పదివేల కోట్ల రూపాయలు డ్వాక్రా రుణాలు. ఒక్క నిమిషం సార్. రెండు పాయింట్‌లు. అదేవిధంగా మరి ఇస్తున్నటువంటివి సంగతి మీకు చెబుతున్నాను.

(ఆ సందర్భంలో శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైకు లేకుండా (లేచి నిలబడి, ఎందుకు ఇస్తారు అధ్యక్షా, మైకు అని అన్నారు)

బ్యాంకు లింకేజ్ గురించి మాట్లాడారు. మా టార్గెట్ ఈరోజు 9867కోట్లరూపాయలు అయితే ఇప్పటికే ఫిబ్రవరి నెలకు 8778కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మరి క్యాపిటల్ ఇన్‌ఫ్యూజన్ గానీ, బ్యాంకు లింకేజ్ గానీ చూసుకుంటే, ఇప్పటికి బ్యాంకు లింకేజ్‌లో ఆంధ్రరాష్ట్రం 37వశాతం ఉంది. కర్నాటక రాష్ట్రం అయితే 16శాతం, తెలంగాణా.., తమిళనాడు అయితే 14శాతం. కేరళ అయితే 5శాతం.

పెన్షన్ గురించి మాట్లాడారు. పెన్షన్ కాగ్ నివేదిక. ఇది రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వంలో ఏవిధంగా అవకతవకలు జరిగాయనేటువంటి నివేదిక. మొన్న లక్ష్మీవారం నాడు ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశాను. 375000మందికి irregular pensions ఇవ్వడం జరిగింది. ముసలి వాళ్లు కానీ వాళ్లకు, వితంతువులు కానీ వాళ్లకు, వృథులు కానీ వాళ్లకు, వీవర్స్ కానీ వాళ్లకు, టాడీ టాపర్స్ కానీ వాళ్లకు ఈవిధంగా 375వేల పెన్షన్లు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా, గత ప్రభుత్వంలో ఆ ప్రభుత్వం నెలకు 130కోట్ల రూపాయలు ఇస్తే మా ప్రభుత్వం మా గౌరవ నీయులైన చంద్రబాబు నాయుడు గారు 450కోట్ల రూపాయలు నెలకు పెన్షన్లు ఇస్తున్నారు.

సంవత్సరానికి గత ప్రభుత్వంలో 1200కోట్ల రూపాయలు అయితే మా ప్రభుత్వానికి 5640కోట్ల రూపాయలు ఇస్తున్నాం. (చప్పట్లు) ఐదు సంవత్సరాల్లో మూపై వేల కోట్లు ఇస్తాం. ఏ వృద్ధుడు, ఏ వితంతువు, ఏ వికలాంగుడు ఇబ్బంది పడకుండా ఉండటానికి టాబ్స్ వాళ్ల ఇంటికే పంపించి వాళ్ల ముద్రతో పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. ఎక్కడా పైసా కూడా చేతి మార్పిడి జరగకుండా నీజాయితీగా ప్రతి పెన్షనర్‌కు ఇవ్వడం జరుగుతుంది.

అదేవిధంగా వాళ్లు చెప్పిన గృహ నిర్మాణ పథకం. మరి ఆ మాట ఎత్తితేనే, మాకు బాధకరంగా 43లక్షల ఇళ్లు వెరిఫికేషన్ చేస్తే 14లక్షల ఇళ్లు ఎక్కడున్నాయో కన్పించలేదు. దాని విలువ 4150కోట్ల రూపాయలు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా స్టేజ్ వైజ్‌గా ఉన్నటువంటి ఇల్లు యొక్క బిల్లు పెండింగ్ గురించి అడిగితే, మరి రూ.324కోట్లు లింటల్ లెవల్, రూఫ్ లెవల్‌కి ఇవ్వడం జరిగింది. అది వెరిఫికేషన్ చేసి లబ్ధిదారులకు ఇస్తున్నాం. ఏది చేసినా మా ప్రభుత్వంలో మా ముఖ్యమంత్రి గారి యొక్క ఆధ్వర్యంలో నీతి నీజాయితీలతో జరుగుతుంది.

(ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

సగర్వంగా ఈరోజు తెలియజేస్తున్నాం. రాబోయే కాలంలో మేము ఇచ్చే ప్రతి ఇల్లు కూడా గౌరవ ప్రదంగా ప్రతి పేదవాడు నివసించే దానికి ముఖ్యమంత్రి గారు రూ.2,75,000లతో ఇస్తున్నారు. వాళ్లు ఇచ్చిన సబ్సిడీ 20వేలు అయితే ఈ రోజు మా ముఖ్యమంత్రిగారు జనరల్‌గా ఉన్న వాళ్లకు రూ.1,25,000/-, ఎస్సీ, ఎస్టీలకు అయితే రూ.1,75000/- సబ్సీడీ ఇస్తున్నారు. అంటే 6 నుంచి 8 రెట్ల సబ్సీడీని అదనంగా ఇవ్వడం జరుగుతుంది.(బెల్) ఈ విధంగా ఇంత పెద్ద ఎత్తున రాష్ట్రంలో, ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులు ఉన్నా కూడా ఒక మొండి ధైర్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది.

**మ.3.00 (26)**

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, నిజంగా మంత్రి గారు చెప్పిన తరువాత నేనడిగే దేంటంటే వీళ్ల లెక్కల ప్రకారమే అంటే హౌసింగ్ కార్పోరేషన్ వెబ్‌సైట్‌నుంచి తీసుకున్న సమా చారం ప్రకారం ఐదు లక్షల 60 వేల ఇళ్లు రకరకాల దశల్లో ఆగిపోయివున్నాయి అంటే అండర్ ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. వాటిని పూర్తి చేయాలంటే ఒక్కొక్క ఇంటికి రూ.60 వేల చొప్పున వేసుకున్నా కూడా కనీసం రూ.నాలుగువేల కోట్లు అవుతుంది. 2014-15 సంవత్సరంలో రూఫ్ కాస్టెడ్ అండ్ కంప్లీటెడ్ కింద వీళ్లు కేటాయించింది రూ.186 కోట్లు. అదే పద్దు కింద 20

2015-16కు సంబంధించి వీళ్ల కేటాయింపులు చూస్తే రూ.194 కోట్లు. అదేరకంగా అర్బన్‌లో 2014-15లో రూ.12.82 కోట్లు 2015-16లో రూ. 3.32 కోట్లు కేటాయించారు.

అధ్యక్షా, ఎక్కడ రూ.నాలుగువేల కోట్లు, ఎక్కడ ముష్టి వేసినట్లుగా రూ400 కోట్లు? ఇదే సరిపోదనుకుంటున్న పరిస్థితుల్లో ఈ మధ్య కాలంలో ఎన్టీఆర్ రూరల్ కింద రెండు లక్షల ఇళ్లు అలాట్ అవుతాయని బాగా డబ్బా కొడుతున్నారు. ఎన్టీ ఆర్ అర్బన్ కింద 1,93,147 ఇళ్లు వస్తాయి, వచ్చేస్తున్నాయి, వచ్చేశాయని కూడా డబ్బా కొడుతున్నారు.

ఇదంతా ఏపీస్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ వెబ్‌సైట్ నుంచి 6.3.2016న తీసుకున్న డాటా. ఇది చూస్తే అలాట్ అయినవి రూరల్‌లో రెండు లక్షల ఇళ్లు, అర్బన్‌లో 1,93,147 ఇళ్లుండగా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చూస్తే రూరల్‌లో 22,432 ఇళ్లుంటే అర్బన్‌లో చూస్తుంటే సున్నా. రెండు లక్షల ఇళ్లు కొత్తగా వీళ్లు ఏవైతే చెబుతున్నారో సబ్సిడీ అన్నది ఎస్సీలకు రూ. లక్షా 75 వేలు ఇతరులకు రూ. లక్షా 25 వేల చొప్పున యావరేజ్‌గా రూ లక్షన్నర ప్రకారం తీసు కుంటే రెండు లక్షల రూరల్ ఇళ్లకు మరియు 1,93,147 అర్బన్ ఇళ్లకు సబ్సిడీ యావరేజ్‌గా రూ లక్షన్నర చొప్పున మొత్తం రూ. ఆరు వేల కోట్లు కావలసివుంటుంది. ఇంతకుముందు ఐదు లక్షల 60 వేల ఇళ్లకు సంబంధించి వాటిని ఫినిష్ చేయడానికి ఉజ్జాయింపుగా రూ. నాలు గువేల కోట్లు అంటే మొత్తం కావలసింది రూ. పదివేల కోట్లు అవుతుంది. కాగా వీళ్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది కేవలం రూ.1132 కోట్లు మాత్రమే. అంటే దానిలోనే ప్లాన్ దానిలోనే నాన్ ప్లాన్. అంటే ఎవరిని మోసం చేయాలనుకుంటున్నారు అధ్యక్షా?

అదేరకంగా ఇంతకుముందు డ్వాక్రా అక్కచెల్లెమ్మల గురించి మంత్రి గారు చెప్పారు. ఇక్కడ చంద్రబాబు నాయుడు గారికి రెండు విషయాలు.... ఆయన ఎలాగూ డ్వాక్రారుణాల మాఫీ గురించి మోసం చేశారు కాబట్టి దానిని పక్కనపెడదాం. పెట్టుబడి నిధి కింద ఆయన రూ. మూడు వేలు, మూడున్నర వేలు మూడున్నర వేల చొప్పున మూడు ఇన్‌స్టాల్‌మెంట్ల కింద మొత్తం రూ.పదివేలిస్తామని చెప్పారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు గారు గవర్నర్ గారి ప్రసంగం ద్వారా 84 లక్షల మంది డ్వాక్రామహిళలున్నట్లుగా చెప్పించారు. పోయిన సంవ త్సరం రూ. మూడు వేలిచ్చారు కాబట్టి ఈ సంవత్సరం కనీసం రూ.మూడున్నర వేలిస్తే 84 లక్షల మందికి రూ.2,940 కోట్లు కేటాయించాల్సిన అవసరముంది. కాని ఈ సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులు చేసింది మాత్రం కేవలం రూ. వెయ్యి కోట్లు మాత్రమే. దీనితో 84 లక్షల మంది డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు మిగిలిన రూ.1940 కోట్లు ఎప్పుడిస్తామన్నది చెప్పడం లేదు. దానికి ఎగనామం పెడతారు. ఇదే డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు జీరో పర్సెంట్ వడ్డీకి ఎంత ఖర్చువుతుందన్నది చూస్తే ఇంతకుమునుపు నేను చెప్పినట్లు 192వ ఎస్ఎల్‌బీసీ సమావేశంలో

చెప్పినవిధంగా రూ.14,695 కోట్లు డ్వాక్రా అక్కచెల్లెమ్మలకిచ్చిన రుణాలు. అంతకుముందు ప్రభుత్వాలు వాళ్లకిచ్చిన విధంగా జీరో పర్సెంట్ రుణాలు కొనసాగించాలంటే నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్ కింద , ఓవర్‌డ్యూస్ కింద దాదాపు 25 శాతం డ్వాక్రా అక్కచెల్లెమ్మల రుణాలుంటే వాళ్లకు చంద్రబాబు నాయుడు గారు బడ్జెట్‌లో కేటాయించాల్సింది రూ. 1103 కోట్లు. కారణం రూ14,695 కోట్లలో 25 శాతం అంటే రూ.1849 కోట్లు పక్కకు తీస్తే రూ.12,846 కోట్లు. దానికి ఆరు శాతం చొప్పున రూ.770 కోట్లు అవుతుంది. రూ.18,049 కోట్లు ఏవైతే ఎన్‌పీఏస్ కింద, ఓవర్‌డ్యూస్ కింద ఉన్నాయో, చంద్రబాబు నాయుడు గారు కట్టొద్దు అంటే వాళ్లు కట్టని పాపానికి 18 శాతం వడ్డీ వేసుకుంటే రూ. 333 కోట్లు, మొత్తం కలిపితే రూ.1103 కోట్లు. ఈ రూ.1103 కోట్లు చంద్రబాబు నాయుడు గారు వడ్డీలేని రుణాల కింద కేటాయింపులు చేయాల్సివుంటే ఈ 2016-17 బడ్జెట్ లో కేటాయింపులు చేసింది కేవలం రూ.110 కోట్లు మాత్రమే. ఎక్కడ రూ.1103 కోట్లు ఎక్కడ రూ.110 కోట్లు?

అదేవిధంగా డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సంబంధించిన వడ్డీలు రూ.13,028 కోట్లు కట్టామని నిన్న గవర్నర్ గారి స్పీచ్‌లో చెప్పించారు. అది ఏ సంవత్సరానికి సంబంధించినదని నేను అడుగుతున్నాను. 2014-15 కు సంబంధించి వడ్డీలు కట్టొద్దు అని నువ్వంటే కట్టని పాపానికి వాళ్లకు పడిన వడ్డీభారం రూ.13,028 కోట్లు నువ్వు కట్టాననుకుంటే మరి 2015-16కు సంబంధించి మరో రూ.13,028 కోట్లు ఏమయ్యాయని అడుగుతున్నాను. కారణం 2015-16కు సంబంధించిన రూ.13,028 కోట్ల అవసరం ప్లస్ 2016-17కు సంబంధించి ఈ సంవత్సరంబడ్జెలో మీరు కేటాయింపులు చేయాల్సిన మరో రూ.1103 కోట్లు కలిపితే రూ.2,441 కోట్లు డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు మీరు వడ్డీలేని రుణాల కింద కేటాయింపులు చేస్తేనే డ్వాక్రా అక్కచెల్లెమ్మల జీవితాలు బాగుపడతాయి. కాని మీరు కేటాయింపులు చేసింది కేవలం రూ.110 కోట్లు మాత్రమే.

అదేరకంగా మంత్రి గారు రైతుల గురించి మాట్లాడారు. రైతులకు వడ్డీ లేని రుణం కింద 2016-17కు చేసిన కేటాయిపులు చూస్తే రూ.177 కోట్లు మాత్రమే. మంత్రి గారు నిన్న అగ్రికల్చర్ బడ్జెట్ చదువుతూ చెప్పిందేమంటే2015-16లో రైతులకు బ్యాంకుల ద్వారా రూ.45,512 కోట్లు రుణాలుగా ఇప్పించామన్నారు. ఈ రూ.45,512 కోట్ల మీద కేంద్రం ఇస్తున్న ఇంటరెస్ట్ సబ్‌వెన్షన్స్ పోను రాష్ట్రం తరఫున రైతులకు వడ్డీలేని రుణాల కింద, పావలా వడ్డీ కింద రుణాలివ్వాలంటే రాష్ట్ర ప్రభుత్వం రూ.45, 700కోట్ల క్రాప్ లోన్ మీద ఇంటరెస్ట్ సబ్‌వెన్షన్ కింద కనీసం నాలుగు శాతం కట్టాలి. అంటే రూ.45,700 కోట్ల మీద నాలుగు శాతం చొప్పున రూ.1,828 కోట్లు. అయితే ప్రభుత్వం జీరో పర్సెంట్, పావలా వడ్డీ రుణాల కింద బడ్జెట్‌లో కేటాయించింది రూ.177 కోట్లు మాత్రమే.

ఎక్కడ వడ్డీలేని రుణాలు, ఎక్కడ రైతులకు పావలా వడ్డీలని నేను అడుగుతున్నాను. ఇంతటి దారుణంగా ఉంటే ఈ మధ్య కాలంలో గ్రామాల్లో ఎవరికి పింఛన్లు ఇవ్వాలన్నా, ఎవరికి ఇళ్లు కావాలన్నా, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు లోన్లు రావాలన్నా ఎవరికేమి రావాలన్నా ఈ మధ్య కాలంలో జన్మభూమి కమిటీలంటున్నారు. అధ్యక్షా, ఈ జన్మభూమి కమిటీలు ఎవరివి? జన్మభూమి కమిటీలని చెప్పి సర్పంచ్‌లను నిర్వీర్యం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన వ్యక్తి సర్పంచ్. ఆ సర్పంచ్‌కున్న అధికారాలను నిర్వీర్యం చేస్తూ గ్రామాలలో మన పార్టీలకు చెందిన కార్యకర్తలను జన్మభూమి కమిటీల్లోకి పెడుతున్నాం. జన్మభూమి కమిటీల్లో మనం ఇటువంటి వ్యక్తులను పెట్టడం ద్వారా వాళ్లు చేస్తున్న పనులేమిటంటే మీరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులారా, అయితే మీకు పింఛన్ కట్, మీరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతులారా అయితే మీకు ఇళ్లు కట్, మీరు వైఎస్ఆర్‌సీపీకి చెందిన వాళ్లా మీకు లోన్లు రావని చెప్పి జన్మభూమి కమిటీలని పెట్టి ఆ పేదవాళ్లతో, వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. చివరకు జన్మభూమి కమిటీలని ఏ స్థాయిలోకి తీసుకు వెళ్లారంటే చివరకు గ్రామాల్లో రూ.10 లక్షలకు సంబంధించిన పనుల విషయంలో నామినేషన్ పద్ధతిలో జన్మభూమి కమిటీలకు అధికారం ఇస్తూ జీ.ఓ.నెం.34 ని విడుదల చేశారు. అంటే ఈ జీ.ఓ.తో గ్రామాల్లో పనులు చేయాలన్నా సర్పంచ్‌ల చేతిలో ఏమీ ఉండవు. రూ.10 లక్షల వరకు పనులను నామినేషన్ పద్ధతిలో జన్మభూమి కమిటీలు ఎవరికి చెబితే వాళ్లకు ఇచ్చే విధంగా మనం వ్యవస్థను తయారు చేస్తుంటే ఈ మాదిరిగా మనం జీ.ఓ.లు ఇస్తుంటే మనం డెమాక్రసీలో ఉన్నామా, లేమా అని ఒకసారి ప్రశ్నించుకోవాలి.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత గవర్నర్ గారి ప్రసంగంలో వారు గొప్పగా చెప్పుకునే కార్యక్రమం ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథకం. చంద్రబాబు నాయుడు గారు మొన్న గవర్నర్ గారి చేత చేయించిన ప్రసంగంలో చంద్రబాబు నాయుడు గారు పేజీ నెం.12 లో అన్నారు. Out of total 48,206 habitations in the State, NTR Srujala Sravanthi Programme, to address the issue of quality drinking water, 728 habitations have been covered under the policy of NTR Srujala Sravanthi Pathakam. అంటే 48,206 హ్యాబిటేషన్లుంటే 728 హ్యాబిటేషన్లు మాత్రమే కవర్ చేశామని చెప్పుకుంటున్నారంటే దానర్థం 1.5 శాతం అంటే 2 శాతం కూడా లేదు. ఇదీ ప్రోగ్రెస్. 2015–16 కు సంబంధించి మీరు ఎలాట్ చేసింది రూ.11 కోట్లు. మరలా 2015–16 రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో మీరు ఈ పథకానికి కేటాయింపులు చేసింది రూ.11 కోట్లు కూడా కాదు, రూ.65 లక్షలకు తగ్గించారు. 2016–17కు సంబంధించి ఈ పథకానికి ఎంత

ఎలాట్ చేశారని చూస్తే సున్నా మాత్రమే. అదేమాదిరిగా చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలప్పుడు ఈ మేనిఫెస్టోను చాలా గొప్పగా చూపించేవారు. వాళ్ల వెబ్‌సైటులో అంతా ఇదే కనిపించేది, ఎక్కడకు వెళ్లినా, ఎక్కడ చూసినా మేనిఫెస్టోలే పాంప్లెట్ల రూపంలో సర్క్యులేట్ చేసేవాళ్లు, చెప్పేవాళ్లు.

చంద్రబాబు నాయుడు గారి మేనిఫెస్టోలో ఎలా చంద్రబాబు నాయుడు గారు కులాలతో ఆడుకున్నారంటే గాండ్ల కులానికి బిసి.బి నుంచి ఎస్సీలుగా పరిగణించేందుకు చర్యలు తీసుకుంటాం అన్నారు. ఎక్కడా రికమెండ్ చేస్తాం, పరిశీలిస్తాం అనలేదు చేసేస్తాం అన్నారు. ఆరోజు ఎన్నికల్లో ఓట్లు అవసరం కాబట్టి గాండ్లను బిసి.బి నుంచి ఎస్సీలుగా పరిగణించుటకు చర్యలు తీసుకుంటాం అన్నారు. అరెకటిక కులాన్ని బిసి.డి. నుంచి ఎస్సీలుగా పరిగణించుటకు చర్యలు తీసుకుంటాం, కురుమ, కురుబ, కురువ వీరిని బిసిల నుంచి ఎస్సీలుగా గుర్తించుటకు చర్యలు తీసుకుంటాం, వాల్మీకి బోయ – ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల్లోని వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించుటకు అవసరమైన చర్యలను తీసుకుంటాం అన్నారు. ఎక్కడా కూడా పరిశీలిస్తామని, రికమెండ్ చేస్తామని కాదు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరోజు చేస్తామన్న మాటలు ఇవాళ పరిశీలిస్తామన్న పరిస్థితిలోకి వచ్చింది. దేశవ్యాప్తంగా.....

మిస్టర్ స్పీకర్ః చీఫ్‌విప్ గారూ....

శ్రీ కాల్వ శ్రీనివాసులు (రాయదుర్గం) ః సార్, గౌరవ ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్ రెడ్డి గారు ఈ సభలోకి రాకముందు పార్లమెంటు సభ్యుడిగా పనిచేశారు. ఎస్సీ జాబితాలో గానీ, ఎస్టీ జాబితాలో గానీ ఒక కులాన్ని చేర్చాలన్నా, తీసివేయాలన్నా పార్లమెంటుకు తప్ప ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం లేదు. చర్యలు తీసుకుంటామంటే సిఫారసు చేయడం తప్ప ఇంకొకటి కాదు. రాష్ట్ర ప్రభుత్వం తన విద్యుధర్మాన్ని నెరవేరుస్తుంది. అది నెరవేర్చే క్రమంలో చిత్తశుద్ధితో ఈ జాతులన్నింటినీ కూడా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తుంటే హర్షించాల్సింది పోయి దానిని కూడా తప్పుపడితే ఎట్లా? ఆయన పార్లమెంటు సభ్యుడిగా చేశారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుంది, పార్లమెంటు ఏమి చేస్తుంది, పార్లమెంటులో ఏ విధంగా చర్చ చేస్తారు అనేది పార్లమెంటులో ఎట్లా బిల్లులు చేస్తారనేది ఎప్పుడైనా బిల్లుల మీద మాట్లాడి ఉంటే ఆ బిల్లులు ఎట్లా పాసవుతాయనే పరిజ్ఞానం ఉంటే ఇక్కడకు వచ్చి ఇట్లా మాట్లాడరు. చట్ట సభలను గౌరవించాలి, పద్ధతులు, సాంప్రదాయాలు తెలుసుకోవాలి, రాష్ట్ర ప్రభుత్వం ధర్మం ఏమిటి, కేంద్రం ఏమి చేస్తుందనేది తెలుసుకోకుండా ఇష్టమొచ్చినట్లుగా అసత్యాలు మాట్లాడటం గవర్నర్ గారి ప్రసంగం నుంచి గత రెండేళ్లుగా చెప్పిందే చెబుతూ, చెప్పిందే చెబుతూ.... అభాండాలు,

అసత్యాలు వల్లె వేయడం తప్ప ప్రతిపక్ష నాయకుడిగా ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మకమైన సలహా ఇచ్చారా అని అడుగుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీలోని కాల్వ శ్రీనివాసులు గారికి ఇవాళ గుర్తుకు వచ్చాయి. ఎస్సీలుగా చేయాలన్నా, ఎస్టీలుగా చేయాలన్నా మన పరిధి కాదు, కేంద్రం పరిధి కాదని ఇవాళ గుర్తుకు వచ్చింది. కానీ ఆరోజు ప్రజలతో ఓట్లు వేయించుకునేటప్పుడు, ప్రజల దగ్గరకు వెళ్లినప్పుడు, మేనిఫెస్టోలో రాసినప్పుడు గుర్తుకు రాలేదా? ఆరోజు మీరేమన్నారు? గాండ్ల కులానికి బిసి.బి. నుంచి ఎస్సీలుగా పరిగణించుటకు చర్యలు తీసుకుంటాం, అరెకటిక బిసి.డి నుంచి ఎస్సీలుగా పరిగణించుటకు చర్యలు తీసుకుంటాం, కురుబ, కురుమ, కురువ వీరిని బిసి.బి. నుంచి ఎస్టీలుగా గుర్తించుటకు చర్యలు తీసుకుంటాం, అన్ని ప్రాంతాల్లోని వాల్మీకీలను ఎస్టీలుగా గుర్తించుటకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆరోజు ఎందుకన్నారు? ఓట్లు వేయించుకున్న తరువాత మీ పరిధిలో లేని అంశమని ఇవాళ మీకు గుర్తుకు వచ్చిందా? ఆరోజు వడ్డెరలను, రజకులను ఎస్సీలుగా గుర్తించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోజు గుర్తుకు రాలేదు. ఇవాళ గుర్తుకు వచ్చింది. బిసిల రిజర్వేషన్లకు సంబంధించి విద్యా, ఉద్యోగాల్లో వెనుకబడిన తరగతుల వారి రిజర్వేషన్లు 33 శాతానికి పెంచుతామంటున్నారు. ఇప్పుడు బిసిలకు ఉన్న రిజర్వేషన్లు 24 శాతం. 33 శాతానికి పెంచుతామని మేనిఫెస్టోలో రాశారు. విద్యా, ఉద్యోగాల్లో వెనుకబడిన.....(మైకు కట్ చేయబడింది.)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషం. మీరు బిసిల గురించి మాట్లాడారు కాబట్టి బిసి వెల్ఫేర్ మినిస్టర్ మాట్లాడుతున్నారు. ఒక్క నిమిషం.

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం)ః అధ్యక్షా, బడుగు, బలహీన వర్గాల వారి కోసం చిత్తశుద్ధితో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నది. ఈరోజున ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారు. మేనిఫెస్టోలో పెట్టిన ప్రతీ కార్యక్రమాన్ని అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నాం. అందులో భాగంగానే 33 శాతం రిజర్వేషన్ కోసం మొట్ట మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే 5 అంశాల్లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా వారికి గుర్తు చేస్తున్నాను. ఇదొక్కటే కాదు. ఈరోజున బిసి వర్గాల కోసం భారతదేశంలోనే మొట్ట మొదటిసారి బిసి సబ్‌ప్లానును పెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. ఈరోజున మీరు ప్రాంతాల మధ్యన, కులాల మధ్య చిచ్చుపెట్టి

రాజకీయం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. బిసి వర్గాల వద్దకు వెళ్లి మీ రిజర్వేషన్‌లో కాపులను చేర్చుకుంటే మీకు అన్యాయం జరుగుతుందని బిసిల దగ్గర మాట్లాడుతున్నారు. అలాగే కాపు సోదరుల దగ్గరకు వెళ్లి మీకు రిజర్వేషన్ అమలు కాదని వాళ్ల దగ్గరకు వెళ్లి మాట్లాడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఈ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. మొట్ట మొదటిసారిగా బిసి ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా పెద్ద యెత్తున ఖర్చు చేస్తున్నాం. ఈరకంగా మీరు సభను తప్పుదారి పట్టించాలని ప్రయత్నం చేయవద్దు. అసత్యాలను మళ్లీ మళ్లీ చెబితే అవి సత్యాలుగా మారతాయనుకుంటే అది వాస్తవం కాదు. ఈరోజున మీరు చెప్పిన ఏ విషయానికి మీరు కట్టుబడి ఉండలేదు.

**3.20 pm (28)**

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీకి చెందిన వారి మ్యానిఫెస్టో చదివి వినిపిస్తున్నాను. వాళ్లన్న మాటలు వినిపిస్తున్నాను. ఎవరు కులాలతో ఆడుకున్నది, ఎన్నికలకు ముందు ఎవరు ఏం మాటలు చెప్పారు, ఎన్నికలు అయిపోయిన తర్వాత ఎవరు ఏ యే కులాలకు ఏ విధంగా టోపీలు పెడుతున్నారని, తెలుగుదేశం పార్టీ మీ మ్యానిఫెస్టో, చంద్రబాబు నాయుడు గారు మీ మ్యానిఫెస్టోను చదువుతున్నాను. అదేరకంగా బీసీలకు రూ.10 వేల కోట్లతో సబ్‌ప్లాన్‌ను అమలు చేస్తామన్నారు. ఇదిగాక కాపులకు కూడా బీసీలకు అన్యాయం జరగకుండా రిజర్వేషన్లను కల్పిస్తామన్నారు. ఇవాళ కాపులు ధర్నాలు చేస్తున్నా స్ట్రైకులు చేస్తున్నా ఆరోజు మ్యానిఫెస్టోలో మీరేదైతే చెప్పారో దాన్ని ఇవాళ్ల తూచా తప్పకుండా వర్తింపచేయండని అడుగుతూ, నిలదీస్తూ వాళ్లు ధర్నాలు చేస్తే వాళ్లు చేసేది తప్పై పోయింది. బీసీలకు అన్యాయం జరగకుండా కాపులకు రిజర్వేషన్లను ఏలా ఇస్తారని అడిగితే, ప్రక్కన తమిళనాడులో ఉన్న మోడల్ చూపిస్తే ఆ మోడల్స్ మీకు నచ్చవు. ఆ మాదిరిగా చేయడానికి బీజేపీ ప్రభుత్వాన్ని వెళ్లి నిలదీయడానికి మీ దగ్గర ధైర్యం లేదు, నిజయితీ లేదు. కాపులకు బీసీలకు మధ్య గొడవలు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్సీలకు ఎస్సీలకు మధ్య కూడా గొడవలు పెట్టే కార్యక్రమాలను చేస్తున్నారు. అధ్యక్ష నేను అడుగుతున్నాను. ఆరోజు ఎస్సీల మధ్యలో గొడవలు పెట్టింది ఎవరు? మీరు కదా అని అడుగుతున్నాను. చివరకు కులాలతో ఆడుకోవడమన్నది ఏ స్థాయిలో చేస్తున్నారంటే, ఎస్సీగా పుట్టాలని ఎవరనుకుంటారు అని మీ నోట్లో నుంచి మాటలు వస్తున్నాయి.

(అంతరాయం)

ఇక్కడ నేను 100 సంవత్సరాల క్రిందట ఒక గొప్ప కవి రాసిన వాక్యం చదువుతున్నాను. ' ఎంచి చూడగ మనుజులందున మంచి చెడులు రెండే కులములు – మంచి అన్నది మాల అయితే మాల నేనౌతా' అన్నది ఆ రోజు గురజాడ గారు 100 సంవత్సరాల క్రితం రాశారు. ఇవాళ మన ముఖ్యమంత్రి గారు, ముఖ్యమంత్రి అయి ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఆయన అంటారు, ఎస్సీలుగా పుట్టాలని ఎవరనుకుంటారని ఈ ముఖ్యమంత్రిగారు అంటారు.

(ఈ దశలో గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు.)

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, ఎంత బాధ అనిపిస్తోందంటే వీళ్ల స్వార్థ రాజకీయాల కోసం కులాలను కూడా శాసనసభలో ప్రస్తావించి అగౌరవపరస్తున్నారంటే రాజకీయాల గురించి ఎంత నీచమైన కార్యక్రమాలకైనా దిగుతారనే దానికి ఇదొక ఉదాహరణ. ముఖ్యమంత్రి గారు అనని మాటలు ప్రతి రోజు ఈయన ప్రస్తావించి వాళ్లలో కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్నాడు. ఇదే వ్యక్తి ముగ్గురు వ్యక్తులను పెట్టుకొని ఈ రాష్ట్రం ప్రశాంతంగా ఉండడానికి వీల్లేదు, అనునిత్యం అల్లకల్లోలాలు జరగకపోతే ఈయనకు నిద్రపట్టదు. ఆయన పుట్టుకే అల్లకల్లోలంగా ఉండాలి, నిరంతరం ఈ రాష్ట్రం అల్లకల్లోలంగా ఉండాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు కాపు సోదరుల గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు ఉందా? నీకు గానీ నీ పార్టీకి గానీ నీ తండ్రి ముఖ్యమంత్రిగా చేసినప్పుడు కనీసం వారి గురించి ప్రస్తావించలేదు. ఈరోజు ముఖ్యమంత్రి గారు మ్యానిఫెస్టోలో పెట్టిన తర్వాత 18 మసాల్లోనే ఒక కమీషన్‌ని వేసి 8 మాసాల్లో నివేదికను తెప్పించుకొని న్యాయం చేస్తామని చెప్పారు. దీనితోబాటుగా కాపుల్లో ఎవరైతే పేదవాళ్లు ఉన్నారో వాళ్లకు ఇబ్బందులు కలుగకుండా కార్పొరేషన్‌ను పెట్టి వారికి ఆర్థిక సహాయం చేస్తుంటే, దానిని కూడా భరించలేని స్థితిలో ఉన్నారు. ఎవరైనా సరే, నీకు ఒకవేళ చేయాలని తపన ఉంటే సలహానివ్వాలి. ఒకే రాజకీయ పార్టీ, ఒకే వ్యక్తి ఏ రకంగా ప్రవర్తిస్తున్నాడంటే కాపుల దగ్గరకు వెళ్లి చంద్రబాబు నాయుడు మీకు చేయడు మీరు యాజిటేషన్ చేయండని వారిని రెచ్చగొడుతున్నాడు, ఎవరైతే బలహీన వర్గాల వారు ఉన్నారో వారి దగ్గరకెళ్లి ఈరోజు కాపులను బీసీల్లో చేర్చితే మీకు అన్యాయం జరిగిపోతుందని వారిని రెచ్చగొట్టి రాష్ట్రంలో అల్లకల్లోలాలను సృష్టిస్తున్నాడు. మేము మాట ఇచ్చాం. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ స్పష్టంగా మాట ఇచ్చింది. బడుగు బలహీన వర్గాలకు నష్టం లేకుండా కాపులను కూడా బీసీల్లో చేరుస్తామని చెప్పాము. ఇచ్చిన మాట ప్రకారం నిన్న బడ్జెట్లో రూ.1000 కోట్లను కేటాయించిన ఘనత నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కింది. నీ తండ్రి అయిదు సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, కాపుల్ని రాజకీయంగా మీరు వాడుకున్నారు. ఓట్ల గురించి వాడుకున్నారు.

కానీ ఈ సమస్యకు ఎక్కడైనా ఒక దగ్గర  ఫుల్‌స్టాప్ ఉండాలి, ఈ సమస్యకు ఒక పరిష్కారం ఉండాలని చిత్తశుద్ధితో పని చేస్తుంటే దానిని రాజకీయంగా వాడుకుంటున్నావు. ఈరోజు మ్యానిఫెస్టో చదువుతున్నావు. మేము రాశాం ధైర్యంగా చెబుతున్నాం, ఈ రాష్ట్రంలో ఏ వర్గాల వారు పేదరికంలో ఉన్నారో, ఏ వర్గాలు అణగారిన వారు ఉన్నారో, వాళ్లందరికీ న్యాయం చేయాలని మ్యానిఫెస్టోలో రాశాము. ప్రయత్నాలన్నీ కూడా చేస్తున్నాం. శాసనసభలో, ఎవరైతే బలహీన వర్గాలు ఉన్నారో 36 శాతం రిజర్వేషన్లు కావాలని మొట్టమొదట కేంద్ర ప్రభుత్వానికి పంపించి ప్రయత్నాలు చేస్తున్నాం. మిగిలిన కులాలకు కూడా శాసనసభలో తీర్మానం చేసి ఢిల్లీకి పంపించి ప్రయత్నాలు చేస్తుంటే, దానిని కూడా నీవు ఈ రకంగా కులాల పేరుతో చిచ్చుపెట్టి రాష్ట్రాన్ని మాత్రం ఈ రకంగా చేయొద్దని గౌరవ ప్రతిపక్ష నాయకుడ్ని కోరుతున్నాను. తప్పనిసరిగా మా పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చింది మేము నెరవేరిస్తే రేపు మళ్లీ ప్రజలు మమ్మల్ని నమ్మి ఓటు వేస్తారు. తప్పులు చేస్తే మమ్మల్ని కూడా దూరం పెడతారు  నీ తండ్రిలాగా. ఎంత , దారుణం అధ్యక్షా? ఒక రాజకీయ పార్టీ, ముఖ్యమంత్రి స్థానంలో ఉండి, మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను మా వల్ల కాదని తలదించిన వైఎస్ రాజశేఖరరెడ్డి కుమారుడు మ్యానిఫెస్టో గురించి మాట్లాడుతున్నాడు. తప్పనిసరిగా ఏదైతే మ్యానిఫెస్టోలో పొందుపరచామో వాటన్నింటినీ ప్రజల సహకారంతో తూచా తప్పకుండా అవన్నీ అమలు చేయడానికి మేము ప్రయత్నం చేస్తాం. దయచేసి కులాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రాన్ని నాశనం చేయొద్దని మరొక్కసారి తమరి ద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకుడ్ని కోరుతున్నాను. రాష్ట్రంలో ఉన్న ఏ వర్గం వారు కూడా, జగన్మోహన్‌రెడ్డి గారి ఉచ్చులో పడితే సర్వనాశనమైపోతారు.

ఒక చిన్న ఉదాహరణ చెప్పి ముగిస్తాను. కాపు సోదరులు ఎన్నో సంవత్సరాల నుంచి వాళ్ల రిజర్వేషన్ల గురించి ఎన్నో ఉద్యమాలను చేశారు, ఎన్నో ధర్నాలను చేశారు, ఎప్పుడు కూడా వివాదాలకు పోలేదు, అసాంఘిక కార్యక్రమాలను చేయలేదు. న్యాయబద్ధంగా ధర్మబద్ధంగా కాపు సోదరులు ధర్నాలను చేసుకున్నారు. ఎప్పుడైతే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైఎస్‌ఆర్ పార్టీ ఉద్యమంలో చేరిందో, ఎవరైతే సహకరించారో, రాష్ట్రం మొత్తం అంతా అల్లకల్లోలం చేశారు. తునిలో ఎంత  దారుణం అంటే కాపు సోదరుల ముసుగులో రాష్ట్రాన్ని నాశనం చేయాలని, మీ పార్టీని పంపించి, మీ వ్యక్తులను పంపించి, రైళ్లను తగులబెట్టడం, పోలీసు స్టేషన్లను తగులబెట్టడం, రాష్ట్రాన్ని ఎటువైపు తీసుకుపోవడానికి నీవు ప్రయత్నం చేస్తున్నావో ఒక్కసారి నిద్రపోయేటప్పుడు ఆలోచించు. మేము తప్పులు చేస్తే ప్రజల దగ్గరకు వెళ్లి చెప్పివాళ్ల అభిమానం పొందు  కానీ రాష్ట్రాన్ని ఈ రకంగా చేయడం మంచి విధానం కాదు. మేము తప్పనిసరిగా మ్యానిఫెస్టోలో పెట్టిన వాటిని అమలు చేస్తాం. మా మ్యానిఫెస్టోని నీవు చదవాల్సిన పని లేదు. మేమే ఆరోజున ఆలోచించాం. రాష్ట్రంలో ఇన్ని కులాలు, ఇంత పేదరికం ఉంది, వీరికి న్యాయం చేయాలి, సమ ప్రాతిపదికన సమానంగా తీసుకెళ్లాలనే  ప్రయత్నంతో పని చేస్తున్నాం.

దానికి మీరు సలహాలను ఇవ్వాలి తప్ప రాష్ట్రాన్ని ఈ రకంగా చేయడం మంచిది కాదని సలహానిస్తున్నాను.

**మ 3.30 (29)**

శ్రీ ఐతాబత్తుల ఆనందరావు (అమలాపురం): అధ్యక్షా, ఈ రోజు నిండు సభలో ఈ ప్రతిపక్ష నాయకుడు, జగన్మోహన్ రెడ్డి గారు ఎస్సీల గురించి మాట్లాడుతున్న విషయంలో "దెయ్యాలు వేదాలు వల్లిస్తే ఎలా ఉంటుందో అలా ఉంది". ఈ అసెంబ్లీ చరిత్రలో ఈ రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గారు దళితుల దేవుడై ఉండి ఏ సందర్భంలో వచ్చినా, ఎలా వచ్చినా 125వ జయంతి సందర్భంగా ఒక చర్చను ఈ సభ ముందుకు తీసుకువస్తే, ప్రభుత్వం, సభ ముందుకు తీసుకువచ్చిన చర్చలో ప్రతిపక్షం పాల్గొనకుండా, కాపులను ఈ సభలో మాట్లాడనీయకుండా, ఆయన పార్టీలో ఉన్న దళిత ఎమ్మెల్యేలను కూడా మాట్లాడనీయకుండా, ఆయన ఈ సభను బాయ్‌కాట్ చేశారు. ఇదే ఈయన దశ దిశ నిర్దేశమా?

అలాగే, ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో తెలుగు వారి గురించి, ఈ తెలుగు ప్రజల గురించి ఎప్పుడైనా కేంద్రంలో గుర్తింపు వచ్చిందంటే, అది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే అనే సంగతిని మరవకూడదు. ఆనాడు లోక్‌సభలో గౌరవ సభాపతి స్థానంలో ఒక దళితుడు ఉన్నాడు. లోక్‌సభలో స్పీకర్‌గా బాలయోగి గారు ఉన్నాడు. లోక్‌సభ స్పీకర్‌గా, ఐదవ ప్రొటోకాల్ కల్గిన వ్యక్తిగా మా దళితుడికి ఇచ్చిన ఘనత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కింది.

(ఆ సందర్భంలో అధికారపక్షం వైపు నుంచి సభలో చప్పట్లు వినిపించాయి)

ఆనాడు ఏ జెండాను అజెండాను ప్రతిపక్షపార్టీ నాయకుడు పెట్టుకున్నాడో, ఏ పార్టీకి వై.ఎస్.ఆర్. అనే పేరును పెట్టుకున్నాడో, ఆయన తండ్రి గారి హయాంలో గానీ, ఈయన గానీ, చరిత్రలో ఎప్పుడు కూడా దళితులకు చేయని విధంగా మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు దళితులకు న్యాయం చేశారు. లోక్‌సభ స్పీకర్‌గా ఆనాడు శ్రీ బాలయోగి గారిని ఆ స్థానానికి చేర్చారు. అలాంటి మమ్మల్ని ఉద్దేశించి, మా బాగోగుల గురించి ఈయన మాట్లాడటం విడ్డూరంగా ఉంది. అలాగే, ఈ శాసనసభలో ఒక దళిత మహిళకు స్పీకర్ స్థానాన్ని ఇచ్చి గౌరవించింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లోనే. దళితులకు సముచిత స్థానం ఆనాడు అన్న ఎన్టీ రామారావు గారు, ఈనాడు నారా చంద్రబాబు నాయుడు గారి సమక్షంలో దక్కుతోంది తప్ప వీరి వల్ల కాదు. ఈ రాష్ట్రంలో దళితులకు ఎక్కడైనా న్యాయం జరిగిందంటే, అది కేవలం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే అనే సంగతి గుర్తు పెట్టుకోవాలి.

శ్రీ దాడిశెట్టి రాజా (తుని): అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్...........

MR SPEAKER: Yes, what is your point of order?

శ్రీ దాడిశెట్టి రాజా (తుని): అధ్యక్షా, మొన్న ఏవైతే తునిలో అల్లర్లు జరిగాయో, ముద్రగడ పద్మనాభం గారి దీక్ష విషయంలో లేనిపోని ఆరోపణలను సభలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ పైన చేయడం జరుగుతోంది.

అధ్యక్షా, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, ఎస్సీలను, బి.సి.లను, ఎస్సీ హ్యాండీక్యాప్స్‌ను అందరి పైన అక్రమ కేసులను, ఎఫ్.ఐ.ఆర్.లను ఈ ప్రభుత్వం పెట్టింది. చాలా దారుణంగా రాజకీయ ముద్ర వేశారు. పూర్తి విచారణ జరపకుండానే, ఎంక్వైరీలో ఏమి తేలకుండానే, అదే రోజే మొత్తం నియోజకవర్గంలోని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన 180 మంది కార్యకర్తలను, నాయకులను అన్యాయంగా, అక్రమంగా కేసులు నమోదు చేసి జైళ్లో పెట్టడం జరిగింది.

MR SPEAKER: You should speak only on point of order. What is your point of order?

శ్రీ దాడిశెట్టి రాజా: అధ్యక్షా, ఆయన తుని గురించి మాట్లాడారు కాబట్టే నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడిగాను. తుని శాసనసభ్యుడిగా పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడిగాను. ఎవరికీ, ఏ సంబంధం లేని వాళ్లను, గవర్నమెంట్ వాళ్ల చేతుల్లో ఉందని వాళ్లకు నచ్చినట్టుగా అక్రమ కేసుల్లో ఇరికించడం జరిగింది. దానిమీద సమగ్ర విచారణ జరిపించమని నేను మీ ద్వారా హోం మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

MR SPEAKER: Yes, Minister for Home..............

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం): అధ్యక్షా, మొన్నీమధ్య తునిలో జరిగిన ఘటన చాలా దురదృష్టకరమైన సంఘటన. రాష్ట్రం మొత్తం అందరూ కూడా టి.వి.ల్లో, పత్రికల్లో చూశారు. 40 రైల్వే కోచ్‌లను తగులబెట్టిన చరిత్ర ఎప్పుడు కూడా లేదు. భారతదేశ చరిత్రలో గతంలో ఎప్పుడూ లేదు. రైల్వే కోచ్‌లను తగలబెట్టడం జరిగింది. అలాగే స్టేషన్లన్నీ తగలపెట్టారు. చాలా దారుణమైన సంఘటనలు జరిగాయి. అందులో వాళ్ల పార్టీ ప్రమేయం ఏమి లేదని చెబుతున్నారు. కానీ, ఆరోజున వై.ఎస్.ఆర్. పార్టీ కార్యకర్తలు కచ్చితంగా సంఘటన జరిగిన ప్రాంతంలో ఉన్నారని అందరికి కూడా తెలిసిందే. కచ్చితంగా వారందరి మీద సి.ఐ.డి. విచారణ జరిపించడం జరుగుతోంది. ఎవరు అందులో ఉన్నారనే విషయాలు తొందరలోనే బయటపడతాయి. చాలా సీరియస్‌గా దోషులపైన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కూడా

నేను చెబుతున్నాను. ఎందుకంటే మాకేమి ప్రమేయం లేదనే విధంగా వీళ్లు మాట్లాడుతున్నారు. ముందస్తు గానే ప్లాన్ ప్రకారం ముద్రగడ పద్మనాభం గారి ఇంటికెళ్లి, ముందస్తు ప్రణాళికను రచించుకుని, డబ్బు ఖర్చుచేసి తుని సంఘటనను నిర్వహించారు. కచ్చితంగా సి.ఐ.డి. విచారణలో దోషులు ఎంత మంది ఉన్నారనే విషయం, ఎవరి ప్రమేయం అందులో ఉందనే విషయాలు కూడా తేల్తాయి. తుని సంఘటన ఘోరమైన సంఘటన. విచారణ జరుగుతోంది. భారతదేశ చరిత్రలోనే ఈ సంఘటన ఒక విషాదకరమైన సంఘటనగా మిగిలిపోతుంది. ఆ సంఘటన జరిగినప్పుడు ఆనాడు కాపులు గానీ, ముఖ్యమంత్రి గారు గానీ, ప్రజలు గానీ ఓపికతో వ్యవహరించిన సంగతిని అందరు కూడా చూశారు. ఆనాడు ఆ సంఘటనను బాగా tackle చేసి గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చిన కారణంగానే పరిస్థితిని అదుపులోకి తీసుకురావడం జరిగిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, ఏమిటి సార్ ఇది.........

మిస్టర్ స్పీకర్: మీరే ఓపెన్ చేశారు ఈ టాపిక్‌ను.......... వర్మ గారు మీరు మాట్లాడండి.......

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ (పిఠాపురం): అధ్యక్షుల వారికి నమస్కారాలు. మా జిల్లాలో కాపుల విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు పిఠాపురానికి వచ్చిన సందర్భంగా జరిగిన పాదయాత్రలో కాపులకు రిజర్వేషన్ కల్పించే విషయమై అనౌన్స్ చేయడం జరిగింది. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి చెందిన భూమన కరుణాకర్ రెడ్డి గారు గానీ, అంబటి రాంబాబు గారు గానీ ముందుగా అక్కడకు వెళ్లి రెక్కి నిర్వహించారు. అలాగే ముద్రగడ పద్మనాభం గారిని కలిసి, రాత్రివేళల్లో కార్లల్లో వెళ్లి తునిలో సభ జరిగే వేదికకు రైల్వే గేట్‌కు మధ్యలో దూరం దగ్గరగా ఉందా అనే విషయంలో రెక్కి నిర్వహించారు. ఆ రెక్కి నిర్వహించడమే గాకుండా అదే రోజున అంటే సభ నిర్వహించినరోజునే ఇప్పుడు మాట్లాడినటువంటి గౌరవ ఎమ్మెల్యే గారి గెస్ట్ హౌస్‌లో వై.ఎస్.ఆర్. పార్టీకి చెందిన నాయకులందరు కూడా కూర్చొని ఆయొక్క ఇన్సిడెంట్ చేయడానికి వ్యూహం పన్నారు. కాపులకు రిజర్వేషన్ కల్పించే విషయం ఏదైతే ఉందో ఆ అంశం తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి ప్రజలకిచ్చిన మాట మేరకు హామీని నెరవేర్చడం జరిగింది. ఆ అంశాన్ని మీరెందుకు మీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టలేదని మేం అడుగుతున్నాం? అధికారంలోకి వచ్చాక తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ప్రభుత్వం కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. అదే విధంగా కాపులకు సంబంధించిన రిజర్వేషన్ కల్పన విషయంలో

మంజునాథ్ గారి కమీషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అదే విధంగా 32 వేల మంది రాష్ట్రంలోని కాపు యువకులకు లోన్స్ ఇచ్చే ఏర్పాటును ప్రభుత్వం చేసింది. వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్‌ను కాపు కార్పొరేషన్‌కు సభ సాక్షిగా బడ్జెట్‌ను కేటాయించారు. దీన్ని బట్టి కాపులకు ఏ ప్రభుత్వం చేయూతనిస్తోందో ప్రజలకు తెలుసు. ఎట్టి పరిస్థితుల్లో కూడా తుని సంఘటనలోని దోషులు తప్పించుకోలేరు. తుని సంఘటన జరగడానికి కారణం వై.ఎస్.ఆర్. పార్టీ నాయకులే. ఆ నాయకులందరూ ఈనాడు జైల్లో కూర్చునే రోజు వచ్చింది. ఆ నాయకులందరూ ముందుగానే తునికి చేరుకుని రెక్కీని నిర్వహించారు. వాళ్లు అనుకున్న ప్రకారం తునిలో ముఖ్యంగా ప్రశాంతమైన తూర్పు గోదావరి జిల్లాలో అశాంతిని సృష్టించింది వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులే. త్వరలోనే అన్ని విషయాలు బయటపడతాయని మీ ద్వారా సభకు, రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు............

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, నిజంగా ముద్రగడ పద్మనాభం గారు ఫలానా చోట ధర్నా చేస్తున్నాడు అన్న సంగతి మూడు నెలల క్రిందటే ప్రభుత్వానికి తెలుసు. ఆయన అనౌన్స్ చేసిన మూడు నెలల తరువాత ధర్నా విషయాన్ని తెలియజేశాడు. ఆయన ఫలానా చోట ధర్నా చేస్తానని చెప్పిన తరువాత మీరే ఆ స్థలానికి, ధర్నాకు పర్మీషన్ ఇచ్చారు. తుని రైల్వే ట్రాక్ ప్రక్కన ధర్నా నిర్వహిస్తున్నాడనే సంగతి మీరు పర్మీషన్ ఇచ్చిన రోజున తెలియదా? ఆయన ఆరోజున ధర్నా, నిరాహారదీక్ష చేస్తున్నప్పుడు, అక్కడ మీటింగ్ జరుగుతున్నప్పుడు బారికేడ్స్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన మీకు తట్టదా? ఆరోజున రైల్వే ట్రాక్ పాడైపోకుండా ఉండేందుకు గాను బారికేడ్స్ ఎందుకు పెట్టలేదు? ఆరోజున రైల్వే ట్రాక్ ప్రక్కనే మీటింగ్ జరుగుతుందనే సంగతి తెలుసు, ఆరోజున పోలీసులను అక్కడ ఎందుకు పెట్టలేదు? పోలీసులను అక్కడ నుంచి ఎందుకు తీసేశారు? పోలీసులు ఎందుకు కనపడకుండా పోయారు? నిజంగానే ఆరోజున లక్షల మంది ఒకచోట ఏకమై ధర్నా చేశారు. ఆరోజున నిజంగా ఏం జరిగిందనే విషయాన్ని మనమంతా టి.వి.ఛానళ్లలో చూశాం. ఆరోజున భావోద్వేగాలతో ముద్రగడ పద్మనాభం గారి ప్రసంగం జరిగింది. భావోద్వేగంతో ప్రసంగం జరిగిన తర్వాత ఆ వెంటనే ముద్రగడ పద్మనాభం గారు నాతో పాటు బస్సురోకో చేస్తారా అని అడిగారు. అవును అని ప్రజలంతా చేతులెత్తారు. ఆ విషయాన్ని ప్రజలంతా టి.వి.ల్లో అందరూ చూశాం. మనం కూడా చూశాం. ముద్రగడ పద్మనాభం గారు ఆ తరువాత రైల్ రోకో చేస్తామా అని అడిగారు. ప్రజలంతా అవును అని అన్నారు. ప్రజలంతా చేతులెత్తారు. ఆ తరువాత ఎవరు కూడా మాట్లాడలేదు. ఆయనొక్కడే పన్నెండు, పదిహేను నిమిషాల పాటు సభలో ప్రసంగించారు. ప్రసంగించిన తరువాత ఆయన పదండి అని చెప్పగా లక్షలాది మంది రైల్వే ట్రాక్ వద్దకు

చేరారు. రైల్వే ట్రాక్  వద్దకు లక్షలాది మంది పోతే, అక్కడ భావోద్వేగాలుండవా? అక్కడ మాస్ హిస్టరీ క్రియేట్ కాదా? లక్షల  మంది ప్రజలను ఎవరైనా కంట్రోల్ చేయగల్గుతారా?  లక్షల మంది ఒకసారి రైల్వే ట్రాకుల దగ్గరకు పోతే మాస్ హిస్టరీ క్రియేట్ అవుతుందనే విషయం అందరికి తెలుసు. ఆ భావోద్వేగాలతో జరిగిన ఘటనను  మీరు  రాజకీయ  లబ్ధి చేకూర్చుకునేందుకు గాను వాళ్ల పేర్లు, వీళ్ల పేర్లు ఇరికించేందు కోసం  దిక్కుమాలిన ఆలోచన చేసే స్థాయికి దిగజారి పోయారంటే, నిజంగా  ఇది  మీరు ఏ స్థాయికి దిగజారి పోయారనడానికి నిదర్శనం.  నేను అడుగుతున్నాను.  ఇదే విషయంలో నేను కేంద్ర హోం శాఖామాత్యులైన శ్రీ రాజ్‌నాథ్ సింగ్ గారిని కలిశాం.  సెంట్రల్ హోం మినిస్టర్ గారిని కలిశాం. అదే రకంగా మేం గవర్నర్ గారిని కలిశాం.  సి.బి.ఐ.తో ఎంక్వైరీ చేయించమని కోరాం. అదే చంద్రబాబు నాయుడు గారి ఆధీనంలోని సి.ఐ.డి.తో కాదు, సి.బి.ఐ.తో తుని సంఘటన విషయంలో విచారణ చేయించమని కోరాం. చంద్రబాబు నాయుడు గారికి సంబంధంలేనటువంటి కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సి.బి.ఐ. తో విచారణ చేయించమని చెప్పి మేం గవర్నర్ గారిని కలిశాం, రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హోం మంత్రి గారిని కలిశాం.  ఎందుకు చేస్తున్నామంటే, అందుకు కారణం మీరు రాజకీయ లబ్ధి కోసం  బండను ఇతరుల మీదకు ఏ స్థాయిలో వేస్తున్నారనడానికి నిదర్శనం  ఆ తుని సంఘటన.

ఓ.కె. అధ్యక్షా, నిజంగా మనం ఈ టాపిక్‌లోకి వెళ్లి మాట్లాడాలనుకుంటే  ఎన్నో విషయాలు బయటికొస్తాయి..............

శ్రీ  పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం నార్త్):  అధ్యక్షా...........

మిస్టర్ స్పీకర్:  ఒక నిమిషం జగన్మోహన్ రెడ్డి గారు..............  విష్ణుకుమార్ రాజు గారు మాట్లాడండి.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు:  అధ్యక్షా...............

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల):  అధ్యక్షా, ఏంటి సార్...........

MR SPEAKER:  You have raised a very serious topic.  దయచేసి వారిని మాట్లాడనీయండి జగన్మోహన్ రెడ్డి గారు.

విష్ణుకుమార్ రాజు  గారు మీరు మాట్లాడండి.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనేత జగన్మోహన్ రెడ్డి గారు రైల్వే ట్రాక్ మీద ఉన్న ట్రైన్‌ను తగలపెట్టడం తమ బాధ్యత అన్నట్టుగా మాట్లాడారు. రైల్వే ట్రాక్ వద్ద ఎందుకు బారికేడ్స్ ఏర్పాటు చేయలేదని వారు ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. కానీ, బారికేడింగ్ అనేది ఎక్కడైనా చరిత్రలో జరిగిందా? ఎప్పుడైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటువంటి ఘటనలు, దుర్ఘటనలు గతంలో జరిగాయా? అలా జరుగుతుందని ఎవరైనా రాష్ట్రంలో కలగంటారా? ఇంత గుండాయిజం, రౌడీయిజం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎప్పుడైనా జరిగిందా? సమైకాంధ్ర ఉద్యమంలో కూడా ఎంతో పీస్‌ఫుల్‌గా ఉద్యమం జరిగింది. ఇది అనుకోకుండా జరిగిన సంఘటన కనుక ఎవరో కావాల్సి చేసింది కాదు. జరిగిన సంఘటనను పోలీస్ యంత్రాంగం పైన, ప్రభుత్వం పైన నెపం నెట్టడమనేది, పబ్లిక్‌లో ఒక టైప్ ఆఫ్ ఇమేజ్‌ను క్రియేట్ చేయడం గురించి చేస్తున్న కుట్రగా ఉందని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: త్రిమూర్తులు గారు....

శ్రీ తోట త్రిమూర్తులు (రామచంద్రాపురం): అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరం. కావాలని చెప్పి మా సామాజిక వర్గానికి సంబంధించినటువంటి విషయాన్ని రాజకీయంగా తిప్పి, తిప్పి ఏదో ఒక రకంగా దీని ద్వారా లబ్ధి పొందాలని చూసే ఆలోచన మాత్రం దయచేసి ప్రతిపక్షనాయకుడు మానుకోవాలని మీ ద్వారా చెబుతున్నాను. ఎందుకంటే, ఈ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి పరిణామాలు చూసి, గత ముప్పై సంవత్సరాలుగా అనేక ఇబ్బందుల్లో ఉన్నటువంటి కాపు సామాజిక వర్గంలోని పేద వాళ్ల కోసం చంద్రబాబు నాయుడు గారు నిర్ణయం తీసుకుని కాపులను బి.సి.ల్లో చేర్చాలి, ఇతర బి.సి.కులాల వారికెవరికీ ఇబ్బందులు లేకుండా చేర్చాలనేటటువంటి ఒక ఆలోచన చేస్తే, కాపులను బీసీ కమీషన్ ద్వారా బి.సి.ల్లో చేరుస్తానని చెప్పి, చట్టబద్ధత కల్గిన కమీషన్ ద్వారా బి.సి.ల్లో కాపులను చేర్చాలనే నిర్ణయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా ఇన్ని రకాలుగా కార్యక్రమాలను ప్రతిపక్షం చేయడమనేది చాలా దుర్మార్గమైన విషయం. 2004వ సంవత్సరంలో జగన్మోహన్ రెడ్డి గారి తండ్రి రాజశేఖర రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి కాపులను బి.సి.ల్లో చేరుస్తామని చెప్పి, కాపుల ఓట్లతో ఆనాడు అధికారంలోకి వచ్చినటువంటి వాళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రెండు సార్లు అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒకసారి కూడా కాపుల సమస్యలను గురించి పట్టించుకోలేదు.

**3.40PM (30)**

ఇది దుర్మార్గమైన విషయం. జగన్మోహన్‌రెడ్డి గారి తండ్రి రాజశేఖరరెడ్డి గారు కాపులను బీసిల్లో చేరుస్తామంటూ 2004వ సంవత్సరపు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి కాపుల ఓట్లతో ఆనాడు అధికారంలోకి వచ్చినటువంటి ఈ కాంగ్రెస్‌పార్టీ ఒక్కసారైనా కాపుల సమస్యలను గురించి

పట్టించుకోలేదు. దాళవ సుబ్రమణ్యం అధ్యక్షతన కమిటీ వేసి అడగనటువంటి చాలా కులాలపై నిర్ణయాలు తీసుకొని కాపు సామాజిక వర్గంమైన కాపులను బీసీల్లో చేరుస్తామని కమిషన్ వేస్తే, అందులో రూ.35లక్షల రూపాయలు కమీషన్ ఖర్చులకు కావాలసివస్తుందన్న కారణంతో కమీషన్ ఇవ్వనటువంటి పరిస్థితులు ఆనాడు ఉన్నాయి. ఈరోజు చంద్రబాబు నాయుడు గారు స్పందించి కాపులను బీసీల్లో చేర్చేందుకు కమీషన్ వేసి, నిన్నటి బడ్జెట్‌లో కూడా ఆ కార్పోరేషన్‌కు రూ.1000/- కోట్లు ఇచ్చి త్వరితగతిన తొమ్మిది నెలల్లో రిపోర్టు ఇవ్వాల్సిందిగా నిర్దేశించారు. తద్వారా కాపులకు న్యాయం చేయాలని చూస్తుంటే, జగన్మోహన్‌రెడ్డి గారు రాజకీయం చేస్తున్నారు. గత ముప్పై సంవత్సరాలుగా కాపుల ఉద్యమాలు జరుగుతున్నా కాపులు ఎప్పుడూ రోడ్లపైకి రాలేదు. చంద్రబాబు నాయుడు గారి మేనిఫెస్టోలో భాగంగా కాపులను బీసీల్లో చేర్చినట్లైతే మనకు మనుగడే ఉండదనే ఉద్దేశంతోనే అది జరుగకుండా చేసి, విధ్వంసం సృష్టించే కార్యక్రమాలు చేశారు, ఈనాడు మాట్లాడే అర్హత వీరికి లేదు.

మిస్టర్ స్పీకర్ : డెప్యూటీ ముఖ్యమంత్రి గారూ..

శ్రీ ఎన్.చినరాజప్ప : అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో కాని, పశ్చిమ గోదావరి జిల్లాలో కాని ప్రజలంతా ప్రశాంతంగా జీవించే వారే. ఎప్పుడూ ఇటువంటి సంఘటనలు జరుగవు, జరుగుతాయని అనుకోలేదు. ముద్రగడ పద్మనాభం గారు నిర్వహించిన సమావేశానికి అనుమతి కూడా తీసుకోలేదు. ఆ సమావేశంలో చాలామంది పెద్దలున్నారు. చాలా దారుణమైన సంఘటన జరిగింది. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే ఆప్రాంతానికి బందోబస్త్‌కు వెళ్లే పోలీసులు లాటీలు కూడా తీసుకెళ్లకుండా వెళ్లాలి జాగ్రత్తగా సంయమనంతో డ్యూటీస్ చేయాల్సిందిగా ఎప్పటికప్పుడు సమీక్షించడం జరిగింది. ఊహించని విధంగా ఆ సంఘటన జరిగిపోయింది, ఆసంఘటనను సీరియస్‌గా తీసుకొని తప్పని సరిగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, మాటమాటకు రాజశేఖరరెడ్డి గారు 2004మేనిఫెస్టోలో పెట్టారు అంటున్నారు. 1994వ సంవత్సరం తెలుగుదేశం మేనిఫెస్టోలో లేదా అని నేను అడుగుతున్నాను. మరి ఎందుకు చేయలేదు? విజయభాస్కరరెడ్డి గారు 1994లో కమిటీ వేసిన తరువాత చంద్రబాబు నాయుడు గారు ఆ కమిటీని ఎందుకు ఒక కొలిక్కి తీసుకురాలేదు? 1994 తరువాత మీరు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పరిపాలన చేసినప్పుడు 1994లోనే విజయభాస్కరరెడ్డి గారు కమీషన్ వేశారు అని మీకు తెలియదా ?

(ఈ దశలో సభ్యులు సర్వశ్రీ తోట త్రిమూర్తులు, కె.అప్పలనాయుడు, ఐ. ఆనందరావు, బొండా ఉమామహేశ్వర రావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి తదితరులు తమ స్థానాల నుండి లేచారు.)

విజయభాస్కరరెడ్డి గారు తెచ్చిన కోర్టు జడ్జిమెంట్‌ను ఎవరండీ నీరుగార్చింది? ఈవిషయంపై నేను ఒకటే అడుగుతున్నాను, చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఉన్న సీఐడీ చేత దర్యాప్తు చేస్తే దీనికి పొలిటికల్ రంగే పడుతుంది. నేను చంద్రబాబు నాయుడు గారిని అడుగుతున్నాను, తనకు నిజాయితీ ఉంటే, సీబిఐ చేత, తనకు అధికార పరిధి లేని వారిచేత దీనిని ఎంక్వయిరీ చేయించమని నేను అడుగుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే చప్పట్లు )

మిస్టర్ స్పీకర్ : డెప్యూటీ ముఖ్యమంత్రి గారూ...

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రశ్న అడిగారు కదా చెప్పనీయండి వారిని..

శ్రీ ఎన్.చినరాజప్ప (పెద్దాపురం) : అంబటి రాంబాబు గారిని, కరుణాకర రెడ్డి గారిని ముందుగా పంపించి ప్లాన్ చేసింది ఆయనే. మళ్లీ సీబీఐ ఎంక్వయిరీ వెయ్యమని చెబుతున్నారు. ముందుగా అంబటి రాంబాబు, కరుణాకర్‌రెడ్డి గారిని పంపించారు. 30వ తేదీన వాళ్ల ఇంటిదగ్గర ఉండి అంతా ఆర్గనైజ్ చేశారన్న విషయం మాకు తెలుసు. 31వ తేదీన జరిగిన సంఘటన ఖచ్చితంగా ప్లాన్ ప్రకారమే జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, అదేమాదిరిగా ఎస్సీలపై మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు గారి ప్రేమ గురించి చెప్పారు. నిజంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలపై ఎంతప్రేమ ఉందంటే, ఎస్‌సీలకు,ఎస్సీలకు, ఎస్టీలకు సబ్‌ప్లాన్ ద్వారా ప్లాన్ బడ్జెట్ కేటాయించాలి. సబ్ ప్లాన్ ప్రకారం ప్లాన్ బడ్జెట్ ఏదైతే ఉంటుందో ఆ ప్లాన్ బడ్జెట్ వారి యొక్క జనాభా దామాషా ప్రకారం ఇంత శాతం అంటూ ఖచ్చితంగా వారికి కేటాయింపులు చేయాలి. That is called sub-plan. ఎస్సీ, ఎస్టీలకు చట్టప్రకారం విధిగా కేటాయించాలి.

(ఈ దశలో సామాజిక సంక్షేమ, సాధికారిత, గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖా మంత్రి శ్రీ రావెల కిషోర్‌బాబు తమ స్థానం నుండి లేచారు.)

అటువంటిది ది వాల్యూమ్-6 (తనచేతిలో పుస్తకం చూపిస్తూ) చంద్రబాబు నాయుడు గారు ఈ సభలో 2016-17 కు సంబంధించిన ప్లాన్ బడ్జెట్‌ను చూపించారు. 2015-16కు సంబంధించి ప్లాన్ బడ్జెట్ రూ.34,412కోట్లు అంటే ఎస్సీలకు వాళ్ల జనాభా నిష్పత్తి 17.02 శాతం ప్రకారం వాళ్లకు రూ.5,850కోట్లు వాళ్లకు ఖర్చుచేయాలి. పేజి నం. 10కు వెళితే, 2015-16కు సంబంధించి రివైజ్డ్ బడ్జెట్ 2015-16 ఇచ్చారు. అందులో ప్లాన్ రూ.38,671కోట్లుగా చూపించారు. అంటే ప్లాన్ రూ.34,412కోట్లు నుంచి ప్లాన్ సైజ్ పెరిగింది.

2015-16 రివైజ్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం రూ.38,671కోట్లు గా చూపించారు. అంటే దాని అర్థం ఎస్సీలకు మాండేటరీగా రూ.38,671కోట్ల మీద 17.02 శాతం ఖచ్చితంగా వాళ్లకు ఖర్చుచేయాలి. దానిప్రకారం 6,574కోట్ల రూపాయలు ఎస్సీలకు సబ్‌ప్లాన్‌లో ఖర్చు చేయాలి. కాని చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఖర్చు చేసింది అక్షరాలా రూ.4,045కోట్లు. అంటే ఖర్చు చెయ్యాల్సింది రూ.6,574కోట్లు, ఇది జనాభా లెక్కన మీరు చూపించిన రివైజ్‌డ్ ప్లాన్ ప్రకారం. కాని మీరు ఖర్చు చేసింది రూ.4,045కోట్లు మాత్రమే.అంటే ఇదేనా ఎస్‌సీల మీద ప్రేమ అంటున్నాను. నేను అడుగుతున్నది ఏమంటే మీమనస్సాక్షిని అడగండి మీకు ఎస్సీల మీద ప్రేమ ఉందా లేదా అని.

(ఈ దశలో కార్మిక శాఖా మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడు తమ స్థానం నుండి లేచారు. )

ఇదే విధంగా ఎస్టీలపై రివైజ్‌డ్ ప్లాన్ రూ.38,671కోట్లు చట్టప్రకారం 5.5శాతం ఎస్టీలకు కేటాయింపులు చేయాలి, ఖర్చు చేయాలి. ఆ రకంగా రూ.38,671కోట్ల రూపాయలు ఎస్టీ పాపులేషన్ ప్రకారం 5.5శాతం ప్రకారం లెక్కిస్తే దాదాపు రూ. 2000కోట్లు రూపాయలు. అయితే వీళ్లు ఖర్చుచేసింది ఫిబ్రవరి నెల చివరకు రూ.1273కోట్ల రూపాయలు మాత్రమే. 11 నెలలో మీరు రూ.1273కోట్లు ఖర్చు చేశారంటే ఇక ఒక నెలలో ఎస్టీలకు మిగిలిన రూ.700కోట్లు రూపాయలు మీరు ఖర్చు చేయగలరా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : రావెల కిషోర్‌బాబు గారూ..

శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి : (మైక్ లేకుండా) ఏంటి అధ్యక్షా ఇది, నా ప్రసంగం అయిపోయిన తరువాత ఇవ్వండి, ప్రతిదానికి నాకు మైక్ ఆపేసి వాళ్లకు ఇవ్వడం ఎంతవరకు ధర్మం? పైన ఆదేవుడు చూస్తున్నాడు.

MR.SPEAKER : The concerned Minister is there, let him clarify. Yes…..You are raising an issue for every Community, they are clarifying it.

శ్రీ రావెల కిషోర్‌బాబు ః అధ్యక్షా భారతదేశంలో ఏదైనా రాష్ట్రం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను చిత్తశుద్ధితో అమలు చేస్తుందంటే, అది కేవలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అది నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం అని నేను ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి గారి కుమారునికి చెబుతున్నాను.

(ఈ దశలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ కె. నారాయణస్వామి తమ స్థానం నుండి లేచి చేతిలోని ప్రతిని చూపారు)

**3.50pm (31)**

నూతనమైన అనేక పథకాలు తీసుకొచ్చిన ఘనత మా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారిదే. కేంద్ర మంత్రివర్యులు శ్రీ థావర్ చంద్ గెహ్లాట్ గారు భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను చిత్తశుద్ధితో అమలు చేస్తుంది. మిగతా... (మైకు నిలిపివేయబడింది.)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి, ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, నిజంగా ఆశ్చర్యమనిపిస్తోంది. వాళ్లంతట వాళ్లే బడ్జెట్‌లో మేము ఇంత ఖర్చుపెట్టామని చెప్పిన ఫిగర్లే నేను చెబుతున్నాను. బడ్జెట్‌లో మీరు ఏదైతే ఫిగర్లు ఖర్చు పెట్టాల్సిందో అదే నేను చెబుతున్నాను. మీరు ఏదైతే ఖర్చు పెట్టారో, అదే నేను చెబుతుంటే, దానికే మీరు కాంట్రాడిక్ట్ చేసుకొంటుంటే నేను ఏమి చెప్పాలి?

అదేరకంగా అధ్యక్షా, బీసీల గురించి, బిసి సబ్‌ప్లాన్ గురించి మాట్లాడారు. ఇదే సభలో బీసీల సంక్షేమానికి, బిసి సబ్‌ప్లాన్‌కు ఎంత ఖర్చు చేశారని అడిగాము. నిన్ననో, మొన్ననో మంత్రిగారు శ్రీ కొల్లు రవీంద్రగారు సమాధానమిస్తూ, ఆయన నోట్లో నుంచి, ఆయన లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో 2014-15వ సంవత్సరంలో రూ.2,242 కోట్లు అని, 2015-16వ సంవత్సరంలో రూ.2,415 కోట్లు బిసి సంక్షేమానికి ఖర్చు చేశామని తానంతట తానే చెప్పారు. నేను ఇక్కడ అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కొల్లు రవీంద్రగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

ఇదే రకంగా గత రెండు సంవత్సరాలుగా రూ.4,600 కోట్లు మీరు ఖర్చు చేస్తే, ఈ సంవత్సరం రూ.8,832 కోట్లు ఖర్చు చేయబోతున్నామని చెప్పారు. ఈ రూ.8,832 కోట్లు మీరు ఏమేరకు ఖర్చు చేయగలుగుతారో నాకైతే అర్థం కావడం లేదు గానీ, ఇక్కడ ఒక్కటి అడుగుతున్నాను. గతంలో చెప్పిన రూ.10,000X2= 20,000 కోట్లులో మీరు ఖర్చు పెట్టినది రూ.5,000 కోట్ల కన్నా తక్కువ. మరి ఇప్పుడేమో రూ .8,832 కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారు. గతంలో కూడా ఇలానే చెప్పారు, కానీ చేసింది మాత్రం ఇంతేనని అర్థం అవుతుంది. అధ్యక్షా, ఇవన్నీ కూడా మంత్రి శ్రీ కొల్లు రవీంద్రగారు ఇదే సభలో ఇచ్చారు.

(ఈ సందర్భంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

చెబుదుర్లే సార్. ఇది అయిపోయిన తర్వాత మీకే అవకాశం వస్తుంది. అందరూ చెబుదురు. ఎందుకు అంత తొందర? ప్రతి నిమిషానికీ, నిమిషానికీ అంత చెప్పవలసిన పనేముంది? నేనెంత సేపు గమ్మునగా ఉన్నాను? నామీద వాళ్లు ఎన్ని ఆరోపణలు చేశారు? ఇన్నిన్ని చేస్తున్నా, నేను ఎంత డిసిప్లిన్డ్‌గా ఉన్నాను. మీరు ఈ రకంగా చేయడం కరెక్ట్ కాదు. (మైకు నిలిపివేయబడినది.) ఏంటి అధ్యక్షా ఇది?

(ఈ సందర్భంలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

MR SPEAKER: Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, బడ్జెట్ ఫిగర్స్ అన్నీ చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు గానీ చాలా confusion లో ఉన్నారు. ఎందుచేతంటే సబ్‌ప్లాన్ అలొకేషన్స్ వేరు, డిపార్ట్‌మెంటల్ అలొకేషన్స్ వేరు. సబ్‌ప్లాన్స్ అంటే డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్‌లో ఆ సబ్‌ప్లాన్ అలొకేషన్స్ ఉంటాయి. ఇవన్నీ కలిపితే బిసి వెల్ఫేర్‌గాని, ఎస్సీ వెల్ఫేర్ గానీ, ఎస్టీ వెల్ఫేర్ గానీ అవుతుంది. డిపార్ట్‌మెంట్‌కి ఆయన చెప్పిన రూ.2,200 కోట్లు ఒక సంవత్సరం, ఇంకో సంవత్సరం అని ఆయన చెబుతున్నాడు. అది ఓన్లీ బిసి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన అలొకేషన్. 2015-16 సంవత్సరంలో మొత్తం రూ.6,640 కోట్లు various Departments లో BC Sub- plan కు పెట్టాం. అన్నీ కూడా పూలప్ చేస్తే రూ.6,640 కోట్లు ఉంది. రేపు మార్చి 31వ తేదీకి ఎంత ఖర్చయ్యేది కూడా తెలుస్తుంది.

అదేవిధంగా ఈ సంవత్సరం రూ.8,000 కోట్లు పై చిలుకు మొత్తం బిసి సబ్‌ప్లాన్‌లో పెట్టాము. అందుచేత ఈయన అప్పుడున్న ఒక బిట్ రూ.2,000 కోట్లు, ఇప్పుడున్నది రూ.8,000 కోట్లు, మధ్యలో ఇంత తేడా ఎందుకంటే బహుశా నాకు అర్థం కావడం లేదు, నేను కన్ఫ్యూజన్ అవుతున్నాను ఏమి రిప్లై చెప్పాలో. ఆయన కన్ఫ్యూజ్ అవ్వకుండా ఈరోజు వచ్చిన ఇష్యూ మీద మాట్లాడితే బాగుంటుంది. ప్రతీ డిపార్ట్‌మెంట్ గురించీ చెబుతున్నాడు. అందుకనే నేను మొదట్లో చెప్పాను. ఈయన గత సంవత్సరంలో బడ్జెట్ గురించి మాట్లాడుతున్నాడా లేక ఈ సంవత్సరం బడ్జెట్ గురించి మాట్లాడుతున్నాడా లేక No-confidence Motion గురించి మాట్లాడుతున్నాడా అని. అంచేత, మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడుగారు చెప్పినట్లుగా ఆ రికార్డు ఏదో తెచ్చేసి మాకు ఇస్తే సరిపోతుంది. ఈయన మాట్లాడవలసిన అవసరం లేదు. ఎందుచేతంటే కొత్తదనం ఏమీ లేదు. మేము ఏమి రిప్లై చెప్పాలో తెలియదు. ఇందాక ఒకసారి అంటాడు. ఎస్సీ, ఎస్టీది కూడా రాజ్యాంగం ప్రకారం పాపులేషన్ ఎంత పెరుగుతూ ఉంటే అంత అలొకేషన్ ప్రతీ ప్రభుత్వం చేయాలి. ప్రతీ ప్రభుత్వం కూడా చేస్తుంది. మొన్న మేము బడ్జెట్ చేసేటప్పుడు కూడా చాలా కేటగారికల్‌గా చూసే చేశాము. దాంట్లో సెకెండ్ థాట్ లేదు. రాజ్యాంగం ప్రకారంగా corresponding population చేయడం లేదని చెప్పడం కూడా కరెక్ట్ కాదు. ఇవన్నీ కూడా తెలుసుకోవాలి. తెలుసుకొని మాట్లాడితే మాకు కూడా ఎడ్యుకేషన్ ఉంటుంది. మీరు తెలుసుకోకుండా మాట్లాడితే మాకు కన్ఫ్యూజన్ వస్తుంది. మేం చేసింది కరెక్టా లేక మీరు చెప్పింది కరెక్టా? అందుచేత ప్రతిపక్షం వాళ్లు చెప్పే అలిగేషన్స్ అన్నీ కూడా lies అధ్యక్షా, దీంట్లో సెకెండ్ థాట్ చెప్పనవసరం లేదు.

MR SPEAKER: Any thing you want to add Ravindra garu? Please don't intervene.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఆయన లేవకముందే మీరంతట మీరే ఏమైనా చెబుతారా అని అదే పనిగా మీరు అడుగుతూ ఉంటే నిజంగా.. మీ విధానం కూడా సరిగా లేదు.

MR SPEAKER: You have taken his name. మీరు మాట్లాడేటప్పుడు ఆలోచించుకొని మాట్లాడండి జగన్మోహన్‌రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః వాస్తవమే కదా? కనిపించేదే అడుగుతున్నాం. అందరికీ కనిపించేదే చెబుతున్నాం. అధ్యక్షా, ఇంతకుముందు మంత్రిగారు అన్నారు. (ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్ బుక్‌ను చూపిస్తూ) అధ్యక్షా ఇది చంద్రబాబునాయుడిగారి బుక్కే. ఫొటో కూడా ఆయనదే ఉంది. ఈ సంవత్సరం ఇప్పుడు ఇచ్చిన బుక్కే. దీంట్లో పేజ్ నెం.26కు

వెళ్లినట్లయితే, ఎక్కువ టైం తీసుకోకుండా ఒక చిన్న ఉదాహరణ మాత్రమే చెబుతాను. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అని పేజ్ నెం.26 లో ఉంది. మీరిచ్చిన బుక్కే కాబట్టి పేజ్ నెం.26 తిప్పండి. దాంట్లో మూడవ ఐటమ్. ట్రైబల్ సబ్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ అని హెడ్డింగ్ ఉంది. దాంట్లో annual target for 2015-16 రూ.1904 కోట్లు అని చెప్పారు. అదే దాని పక్కనే, మూడు క్వార్టర్లు అంటే డిసెంబరు 30వ తేదీ నాటికి total cumulative amounts spend అని చెప్పి రూ.899 కోట్లు అని రాశారు. ఇవన్నీ నేను చెప్పినవి కావు. మీ బడ్జెట్‌లో మీరు చూపిస్తున్న డాక్యుమెంట్లు ఇవన్నీ. మీరు చూపించే డాక్యుమెంట్ల ప్రకారం సబ్‌ప్లాన్‌లో కేటాయింపులు చేసినవి హెడ్డింగ్స్‌తో సహా చూపిస్తున్నాను. హెడ్డింగ్స్‌తో సహా మా స్క్రీన్ మార్క్ చేసి చూపిస్తున్నాను. పేజ్ నెం. 26 కావాలంటే చూడండి. ఒక ఉదాహరణ మీకు కూడా అర్థమవుతుంది.

అధ్యక్షా, అదేరకంగా, వీళ్లు బీసీల గురించి, ఈయన డిపార్ట్‌మెంట్ గురించే మాట్లాడుతున్నారు. బీసీలకు సంబంధించి Backward Class Welfare Department పేజ్ నెం.27. ఇదే దాంట్లో, నిన్న మంత్రిగారు శ్రీ కొల్లు రవీంద్రగారు ఇచ్చిన సమాధానం. The amount of funds allocated, released and spent for the year 2014-15 ఒకసారి పరిశీలించినట్లయితే అధ్యక్షా, ఇంతకన్నా అన్యాయం ఉండదేమో !

మిస్టర్ స్పీకర్ః ఇంటరప్షన్స్ అన్నీ తీసేసినా ప్రతీ సబ్జెక్ట్ మీద ఎక్కువ టైం తీసుకుంటే మీకు సమయం సరిపోదు.

SRI Y.S.JAGANMOHAN REDDY: The amount of funds allocated, released and spent for the year 2014-15 and 2015-16వ సంవత్సరానికి సంబంధించి మంత్రి శ్రీ కొల్లు రవీంద్రగారు నిన్న ఇచ్చిన స్టేట్‌మెంట్. The amounts of allocated released and spent for the year 2014-15, financial year 2014-15కు total allocation Rs.2,730 crores, amount spent to Rs.2,242 Crores. 2015-16 కు total allocation Rs.3,295 crores, amount spent to Rs.2,245 Crores. క్వశ్చన్‌కు మీరిచ్చిన రిప్లై.

అదేవిధంగా ఒకసారి Backward Class Welfare Department కు సంబంధించి పేజ్ నెం.27 లో మీరిచ్చారు. Post Metric Scholarships to BC Students. అంటే బీసీ పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చే విషయంలో annual target 3,50,000 మందికి ఇవ్వాలని టార్గెట్‌గా పెట్టుకుంటే, మీరు ఇచ్చింది 35 శాతానికి మాత్రమే ఇచ్చారని మీరంతట మీరే పేజ్ నెం.27 తిరగేయండి, మీకే అర్థమౌతుంది. అధ్యక్షా, అదేమాదిరిగా దాంట్లోనే

Reimbursement of Tuition fee to BC students fresh, దాంట్లో annual target 3,50,000 మందికి అని పెట్టుకుంటే, కేవలం 32 శాతం ఇచ్చినట్టుగా మీరంతట మీరే బుక్‌లలో పబ్లిసైజ్ చేసుకొంటున్నారు.

అధ్యక్షా, అదేమాదిరిగా దాని తర్వాత Reimbursement of Tuition fee to EBC (Economically Backward Community) students కు 1,00,001 మందికి మీరు annual target కింద 2015-16వ సంవత్సరానికి పెట్టుకుంటే మీరు ఇచ్చింది కేవలం 19 శాతం. ఇవన్నీ మీ అంతట మీరు చూపిస్తున్న లెక్కలు. నేను చూపిస్తున్న లెక్కలు కావు.

అధ్యక్షా, ఇదే fees reimbursement కు సంబంధించి ఒకసారి చూడాలి. రాష్ట్రంలో ఫీజు రియింబర్స్‌మెంట్ కావాలని చెప్పి 14,98,109 మంది అప్లికేషన్స్ పెట్టుకుంటే దానిని మీరు వడపోత కార్యక్రమాలు చేశారు. వడపోత కార్యక్రమాలు చేసి ఆ నెంబరును 14,98,000 నుంచి 13,11,174 కు తగ్గించారు. అంటే 2,00,000 మందిని వడపోత కార్యక్రమంలో తీసేశారు. తీసేసిన తర్వాత వాళ్లకి ఇవ్వాల్సిన లెక్కల్లో కూడా రూ.2,539 కోట్లు తగ్గించేసి, ఇవ్వాల్సిన అమౌంట్‌లో మొదట్లోనే వడపోత కార్యక్రమం తర్వాత రూ.2,270 కోట్లకు తగ్గించేశారు. పోనీ ఈ రూ.2,270 కోట్లు అయినా మీరు ఇచ్చారా అని చూస్తే, ఇవాల సంవత్సరం అయిపోతూ ఉంది. ఇవాల 2016-17 సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెడుతూ ఉన్నాం. మార్చి నెలలో ఉన్నాం. మీరు చేసింది తేదిః06.03.2016న. తేదిః06.03.2016కి సంబంధించి మీ కోర్ డేష్ బోర్డునుంచి తీసిన డేటా. అధ్యక్షా, మార్చి 6, 2016వ సంవత్సరం, అంటే మీరు ఖర్చు చేసింది కేవలం రూ.905 కోట్లు గా మాత్రమే చూపిస్తున్నారు. అంటే మీరు రూ.2,539 కోట్లను తగ్గించి రూ.2,270 కోట్లకు కుదించారు. ఆ కుదించిందైనా మీరు ఇచ్చారా అంటే, ఆ రూ.2,270 కోట్లలో మీరు ఇచ్చింది కేవలం రూ.905 కోట్లు మాత్రమే.

**4.00pm(32)**

(ఆ సందర్భంలో ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా కోరసాగారు.)

అంటే ఒరిజనల్‌గా రూ.2539 కోట్ల నుండి మీరిచ్చిన రూ.905 కోట్లు మైనస్ చేస్తే, రూ.1634 కోట్లు మీరు ఈ సంవత్సరానికి సంబంధించిన బకాయిలు ఇవ్వాలి. మీరు ఇవాళ 2016-17 కు సంబంధించిన బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆ బడ్జెట్‌లో ఫీజు రీ యింబర్స్‌మెంట్ పథకానికి మీరు కేటాయింపులు చేసింది రూ.2800 కోట్లు.

(ఆ సందర్భంలో ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా కోరసాగారు.)

అంటే, ఈ 2016-17 సంవత్సరానికి సంబంధించిన రూ.2500 కోట్లు, గత సంవత్సరం ఉన్న బకాయిలు రూ.1634 కోట్లు, రెండూ కలిపితే రూ.4000 కోట్ల రూపాయలకు గాను కేవలం రూ.2800 కోట్లు మాత్రమే మీరు కేటాయింపులు చేసి ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్యక్రమాన్ని నీరు కారుస్తూ ఉన్న లెక్కలు, (అధికారపక్ష సభ్యులనుద్దేశిస్తూ) మీ కోర్ డాష్‌బోర్డ్ నుండి తీసిన లెక్కలు సార్ ఇవన్నీ. (మైకు కట్ చేయబడింది.)

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, one clarification from the Chair, I am not interfering with your speech. I seek one clarification from the Chair. No, we are not involving in your speech,

MR. SPEAKER: you have spoken one hour 30 minutes excluding interruptions.

SRI YANAMALA RAMAKRISHNUDU : Sir, I am talking about the time allocated to different political parties, especially two parties, మనమనుకున్న విధంగా ప్రతిపక్ష పార్టీకి రెండు గంటల సమయమొస్తుంది. Already ఆయన two hours పైనే కంప్లీట్ చేయడం జరిగింది.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం వ్యక్తం చేయబడింది.)

Hear me, hear me first. అంటే ఆయన ఒక్కరే మాట్లాడుతున్నట్లుగా కనిపిస్తోంది. ఒక్కరే మాట్లాడుతారనుకుంటా. మిగతా వాళ్ళు ఎవ్వరూ కూడా మాట్లాడడం లేదు. మాకు ఇచ్చిన టైమ్ 2 గంటల 45 నిమిషాలు.

(కొందరు ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాల కొనసాగింపు)

మావాళ్ళిద్దరూ కలిపి గంట సేపు మాట్లాడారు. ఇంకా ఒక గంట 45 నిమిషాలు మేము మాట్లాడాలి. వాళ్ళకు ఇచ్చిన టైమ్ అయిపోయింది. వేరే టైమ్ లేదు వాళ్ళకి. అంచేత తొందరగా ముగించవలసిందిగా ప్రతిపక్ష నాయకుడిని కోరుతున్నాను.

(ఆ సందర్భంలో వాస్తవాలు జీర్ణించుకోలేరు అంటూ ప్రతిపక్ష సభ్యులు అనడం వినిపించింది.)

MR. SPEAKER: Jaganmohan Reddy garu, please observe. మీకు రెండు గంటలు సమయమంటే మీరందరూ ఒప్పుకున్నారు. మీకు ఇంటరప్షన్స్ పోను...

(సార్ మేము ఒప్పుకోలేదు అంటూ కొందరు వైఎస్సార్‌సీపీ సభ్యులు గౌరవ సభాపతితో అనడం వినిపించింది)

ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా అంతేనండి, Available time is there. ఇంటరప్షన్స్ పోను, you have spoken for One hour 30 minutes. ఇంటరప్షన్స్ పోను మీరు గంట ముప్పై నిమిషాలు మాట్లాడారు. ఇంకో half an hour మాట్లాడితే మీ సమయం పూర్తవుతుంది. దయచేసి గమనించి మాట్లాడుకోండి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఇక ఆరోగ్య శ్రీ విషయానికొస్తే..... ఇన్ని కారణాల చేత ప్రభుత్వం విఫలమైంది, ప్రజలు బాధలు పడతున్నారు అని చెప్పడానికే అధ్యక్షా ఇవన్నీ. (కొన్ని ప్రతులను గౌరవ సభాపతి స్థానం మరియు ప్రతిపక్ష స్థానం వైపు చూపిస్తూ) అధ్యక్షా, ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు ఎంతెంత డబ్బులు కావాలి అని అడుగుతూ, ఫైనాన్స్ డిపార్ట్‌మెంటుకు పంపిస్తాయి. ఈ ఫైనాన్స్ డిపార్ట్‌మెంటు ఇవి చూసి, డబ్బులు కేటాయిస్తాయి.

అధ్యక్షా, ఇది ఒకసారి గమనిస్తే, 2015-16 సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ డిపార్ట్‌మెంటు రూ.500 కోట్లు మాత్రమే ఆరోగ్య శ్రీ కి కేటాయింపులు చేస్తే, ఆ రూ.500 కోట్లు ఎప్పుడో దాటిపోయింది. 30.09.2015 నాటికి రూ.156 కోట్లు excess అయిపోయిందని చెప్తూ, దీనివల్ల Networked Hospitals కు డబ్బులివ్వడానికి ఇబ్బందవుతోందని లేఖలు వ్రాశాయి. Additional funds 156.62 crores needed to be provided by the Government to clear the claims of the NWHS అని వ్రాస్తూ, అదేవిధంగా Projected budget for 2015 -16 రూ.895 కోట్లు అవుతుందని వాళ్ళు పంపారు. మీరేమో బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది రూ.500 కోట్లు.

అధ్యక్షా 2015-16 సంవత్సరానికి రూ.395 కోట్లు తక్కువ పంపారు అని వాళ్ళు అడుగుతూ ఉంటే, మీరు 2016-17కు సంబంధించి మీరు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆరోగ్యశ్రీ పథకానికి కేటాయింపులు చేసింది రూ.568 కోట్లు మాత్రమే. ఈ సంవత్సరానికి ఎంత

రిక్వైర్‌మెంట్ ఉంటుందో కోరుతూ మీకు లేఖలు వ్రాశారు. ఆ లేఖల్లో the department projected Rs.910 crores under NTR Vaidya Seva under non-plan Budget for 2016-17 as per current utilization partners అని పంపించారు. అంటే నిరుటి సంవత్సరానికి సంబంధించిన బకాయిలు రూ.395 కోట్లు ఉన్నాయని చెప్తున్నారు, ఈ సంవత్సరానికి మరో రూ.910 కోట్లు కావాలి, అని చెప్తూ ఉంటే, మీరు ఈ సంవత్సరం కేటాయింపు చేసింది రూ.568 కోట్ల రూపాయలు. అంటే, ఎంత దారుణంగా ఆరోగ్యశ్రీ అన్నది కూడా దిగజారి పోతా ఉందని చెప్పడానికి నిదర్శనం.

ఆధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు....

మిస్టర్ స్పీకర్: ఎంత టైమ్ తీసుకుంటారు జగన్మోహన్ రెడ్డి గారు?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: 20 నిమిషాలు అధ్యక్షా, maximum 20 నిమిషాలు. అంతకన్నా ఎక్కువ తీసుకోను. ఎవ్వరినీ మాట్లాడొద్దని చెప్పండి. 20 నిమిషాల్లో కంప్లీట్ చేస్తాను. అదేరకంగా ప్రక్కన తెలంగాణలో పాలమూరు నుండి రంగారెడ్డి జిల్లాకు లిఫ్ట్ పెట్టి, నీళ్లు తోడుకునే కార్యక్రమం చేస్తూ ఉంటే, చంద్రబాబునాయుడు గారు ఎందుకు అడగరు అధ్యక్షా? ప్రక్కన తెలంగాణాలో పాలమూరు నుండి రంగారెడ్డికి కాంట్రాక్టులు పిలిచి, వర్క్‌లు అలాట్ చేసే పరిస్థితిలోకి వాళ్ళు పోతూ ఉంటే, ఆ నీళ్ళు నిజంగా మనకు రాకుండా పోవా? శ్రీశైలంకు నీళ్ళు ఎలా వస్తాయి? ఆ తరువాత నాగార్జున సాగర్‌కు నీళ్ళు ఎలా వస్తాయి?

(ఆ సందర్భంలో జలవనరుల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు తమకు మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు.)

కనీసం ఆలోచన కూడా చేయనటువంటి పరిస్థితుల్లో, కనీసం అడిగే నాథుడు కూడా లేడు. అదేమాదిరిగా, చంద్రబాబునాయుడు గారు ప్రతీ రంగంలో కూడా ఈ రకంగా..., వాళ్ళు అధికారంలోకి రాకమునుపు చెప్పిన మాట ఒకటి, అధికారంలోకి వచ్చిన తరువాత చేస్తూ ఉంది ఒకటి. ఇంతటి దారుణంగా చంద్రబాబునాయుడు గారు ఫెయిల్ అయిన తరువాత, చంద్రబాబునాయుడు గారు చేసింది ఏమిటి? అని లెక్కేసుకుంటే, చంద్రబాబునాయుడు గారి పాలన..., స్కాముల చంద్రబాబు నాయుడు గారి స్కీములు అని చెప్పొచ్చు.

(ఆ సందర్భంలో జలవనరుల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ పి. నారాయణ point of order అంటూ మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు.)

వినండి. వినండి. మీకే చెప్తున్నాను. అధ్యక్షా, పోలవరం అంచనాలు పెంచేశారు. మొన్ననే పోలవరం ప్రాజెక్టులో ఎంత దారుణంగా అవకతవకలు జరిగాయని explain చేశాను. పట్టిసీమ నిధుల్లో.., అదే సంవత్సరం పని పూర్తయినా కూడా, 21.9 శాతం బోనస్ కింద ఇచ్చేసి, పట్టిసీమలో విపరీతమైన కరప్షన్ జరిగింది.

(ఆ సందర్భంలో జలవనరుల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు point of order అంటూ మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు. )

గాలేరు-నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులైతే, వాళ్ళ కంభకోణాలు రోజూ పేపర్లలో కనిపిస్తూ ఉన్నాయి. దాదాపుగా కాస్ట్ ఎస్టిమేట్‌లు విపరీతంగా పెంచుతున్నారు. విపరీతంగా పెంచిన తరువాత మీకు నచ్చిన కాంట్రాక్టర్లకు మాత్రమే, అ వర్క్‌లు తీసి, వాళ్ళు రింగ్ ఫామ్ చేసి, వాళ్ళు మాత్రం ఎక్కువ రేట్లకు పనిచేసేట్లుగా జరుగుతూ ఉన్నాయి. రూ.10 కోట్లు విలువ గల వర్క్‌లు వాళ్ళకు రూ.115 కోట్లకు వాళ్ళకు వర్క్‌లు అలాట్ అవుతున్నట్లుగా, మిగిలిపోయిన రూ.10 కోట్లు వర్క్‌లు తీసేసి..., గాలేరు-నగరిలో 29వ ప్యాకేజ్, సీ.ఎం. రమేష్... రూ.10 కోట్లు వర్క్‌లు తీసుకునిపోయి, దాన్ని రూ.115 కోట్లకు పెంచుతూ ఉన్న పరిస్థితులు.

అధ్యక్షా, అదేమాదిరిగా రాజధాని భూ సమీకరణ పేరిట అన్యాయాలు ఎలా జరుగుతూ ఉన్నాయో, నిన్న కూడా డిస్కస్ చేశాం. జీ.ఓ. నెం.22, జీ.ఓ. నెం.63 తీసుకువచ్చారు. అధ్యక్షా, ఇంతకు ముందు ఈపీసీ కాంట్రాక్టుల్లో రేట్లు పెంచుకునేందుకు అవకాశం లేదు. సౌలభ్యం లేదు. అటువంటిది, జీ.ఓ. నెం.22, జీ.ఓ. నెం.63 తీసుకు వచ్చి ఈపీసీ లో కూడా వీళ్ళు రేట్లు పెంచుకోవచ్చు అని చెప్పి, పెంచుకునేందుకు కూడా కొంతమంది selective contractors కు మాత్రమే రేట్లు పెంచుకునేందుకు జీ.ఓ. నెం.22, జీ.ఓ. నెం.63 ద్వారా చేస్తూ ఉన్నారు. అధ్యక్షా, ఇది ఎంత దారుణంగా చేస్తున్నారంటే, ఒకవైపు పెట్రోల్ రేట్లు తగ్గుతూ ఉన్నాయి. ఒకవైపు డీజిల్ రేట్లు తగ్గుతూ ఉన్నాయి. ఒకవైపున ఇసుక కూడా ఫ్రీగా ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. ఒకవైపు స్టీల్ రేట్లు తగ్గుతూ ఉన్నాయి. అల్యూమినియం రేట్లు తగ్గుతూ ఉన్నాయి. కానీ వీళ్ళు మాత్రం పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తూ, జీ.ఓ. నెం.22, జీ.ఓ. నెం.63 లను జారీ చేస్తున్నారు.

(ఆ సందర్భంలో జలవనరుల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు మరియు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ పి. నారాయణ point of order అంటూ మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు.)

MR.SPEAKER : Please be brief...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, వినకపోతే ఎలా అధ్యక్షా? పారిశ్రామికులకు ...

MR.SPEAKER : Please be brief. Please One minute.

(జలవనరుల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుకు మైకు కనెక్ట్ చేయబడింది.)

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు : అధ్యక్షా, 2004వ సంవత్సరంలో...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః (మైకు లేకుండా) అధ్యక్షా, వాళ్ళు చేసేవి అన్నీ స్కాములే కాదా, చెప్పకపోతే ఎలా?

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు : అధ్యక్షా, 2004వ సంవత్సరంలో జలయజ్ఞం, ధనయజ్ఞం పేరిట, రూ.20,982 కోట్లతో వీళ్ళ తండ్రి రాజశేఖర రెడ్డి గారు జలయజ్ఞం, ధనయజ్ఞం మొదలు పెట్టారు. 2009-10 వచ్చే సరికి, ఈ అంచనాల్ని రూ.79,663 కోట్లు, జూన్ 2014కు రూ.81,195 కోట్లు పెరిగాయి. ఒక్క రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే సుమారు రూ.63,000 కోట్లు అంచనాలు పెంచారు. ఇప్పుడు ఇలా మాట్లాడడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. అధ్యక్షా. ఇవాళ జీఓ నెం.13ను రెండు సంవత్సరాలు గాల్లో పెట్టి, total infrastructure వ్యవస్థ, కాంట్రాక్టరు వ్యవస్థని వీళ్ళ తండ్రి రాజశేఖర రెడ్డిగారు, ఆయన ఆత్మ, ఆయన కొడుకు జగన్మోహన్ రెడ్డి గారు మొబిలైజేషన్ అడ్వాన్సుల్లో *** మెక్కారు.

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయబడింది. అధికార పక్ష సభ్యులు షేమ్ అన్నారు.)

**4.10PM (33)**

*** expunged as ordered by the Chair.

బెంగళూరులో కట్టిన నీ (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) 30 ఎకరాల బంగళా కూడా ఈ mobilization advancesలో మెక్కిన డబ్బు. మట్టి పనులు చేసి డబ్బులు తినివేశారు. కాంట్రాక్ట్‌లో సివిల్ స్ట్రక్చర్స్ మొదలు పెట్టిన తరువాత దగ్గర దగ్గర ప్రతి స్ట్రక్చర్‌లో కూడా ఒక్క 29-ఎ ఏదైతే చెప్పాడో అందులో 1,71,361 cum Concret e works, earth works మొదలయ్యాయి. వీటిని చాలా స్పష్టంగా ఆన్‌లైన్ టెండర్లు పిలిస్తే, ఒక్కొక్క టెండర్‌కు నలుగురు, ఐదుగురు పోటీపడ్డారు. BVSR Company, Coramandal Company, RMN Company, SR Construction, Ramki, PLR Projects దగ్గర దగ్గరగా పదిమంది కాంట్రాక్టర్లు ఆన్‌లైన్ టెండర్లలో పాల్గొంటే ఇష్టారాజ్యంగా ఇచ్చేశారని, హద్దు అదుపు లేకుండా, సిగ్గు లేకుండా, బాధ్యత లేకుండా, బుద్ధి లేకుండా ఇష్టారాజ్యంగా చేశారని అవినీతి ఆరోపణలున్నాయి.

(ఈ దశలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు.)

ఈరోజు శాసనసభ ఉంది, ఈ చర్చ పెడతాడని చెప్పి నిన్న పోలవరంకు వెళ్లాను. పోలవరం ప్రాజెక్ట్‌లో మీడియా అంతా కూడా.. బ్రహ్మాండంగా అమెరికా నుంచి జర్మనీ నుంచి ఏదైతే diaphragm wall కు సంబంధించి.. 1941లో శ్రీరామపాద సాగర్ ప్రాజెక్ట్‌ని 75 ఏళ్ల తరువాత diaphragm wall ను మొదలు పెట్టినది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అని తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈవాళ కేంద్ర ప్రభుత్వం ఏదైతే జాతీయ ప్రాజెక్ట్‌గా ప్రకటించిన తరువాత రూ.3,660 కోట్లు State Budget ఇచ్చి ఆ నిధులు వచ్చే వరకు కూడా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా 2018కి పోలవరం ప్రాజెక్ట్ మేము పూర్తి చేయాలని ప్రయత్నిస్తుంటే వారి (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) మాజీ శాసనసభ్యుడు శ్రీ బాలరాజుని, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుల్ని డ్యాం సైట్‌కు పంపించి పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల్ని అడ్డంపడి పనులను ఆపుతున్నారు. 'జగన్మోహన్ రెడ్డి' నేను చెబుతున్నా '***'.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరాలు తెలియజేశారు)

(ఇరు పక్షాల సభ్యులు వాద, ప్రతివాదాలు చేసుకున్నారు. సభకు తీవ్ర అంతరాయం కలిగింది.)

*** expunged as ordered by the Chair.

(ఈ దశలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) మైక్ లేకుండా మాట్లాడుతూ '***, బయటికిరా చూసుకుందాం' అని పదే పదే అనసాగారు.)

MR.SPEAKER: All the un-parliamentary comments may be removed from the records. Please control yourself.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం) : అధ్యక్షా, పోలవరం ప్రాజెక్ట్ పనులు పూర్తి కావాలని ప్రతి తెలుగువాడు కోరుకుంటున్నాడు. వారు దుర్మార్గంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల్ని రెచ్చగొట్టి డ్యాం సైట్ పనులకు అడ్డం పడుతూ పోలవరం ప్రాజెక్ట్‌కు తీరని ద్రోహం చేస్తున్నారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

ఆ చర్యలను తీవ్రంగా ఖండించి 2018 సంవత్సరానికి పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తాం.

MR.SPEAKER: All the unparliamentary comments will be removed from the records. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు రికార్డులలో నుంచి తొలగించడం జరుగుతుంది. Please restrain.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు గాలేరు-నగరి గురించి చెప్పాడు. ఎంత యాదృచ్ఛికమంటే అదే వర్క్స్‌లో సీ.ఎం.రమేశ్ సబ్ కాంట్రాక్టుగా ఉన్నాడు. ఆ తరువాత ఆ వర్క్ రూ. 10 కోట్లది రూ.115 కోట్లు చేసేసరికే ఆయనే కాంట్రాక్టర్ అయిపోయి అదే ringను form చేసిన దానిలో works సంపాదించాడు. ఎంత యాదృచ్ఛికం.

(అధికారపక్షంచే అభ్యంతరాలు)

అధ్యక్షా, ఇక పారిశ్రామిక రాయితీలు. పారిశ్రామిక వేత్తలకు రాయితీలు ఇవ్వడమన్నది, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు వారికి రైట్. ఆరోజు పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు

---

*** expunged as ordered by the chair

పెట్టేదాని కోసం ఈ రాయితీలు ఇస్తామని చెప్పి వారందరినీ తీసుకొచ్చారు. ఆ పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇచ్చే కార్యక్రమంలో కూడా రూ.2,067 కోట్లు 30 శాతంపైగా లంచాలు తీసుకొని ఇచ్చారన్న ఆరోపణలు ఇవాళ వినిపిస్తున్నాయి.

(అధికారపక్షంచే అభ్యంతరాలు)

స్కాములు అంతటితో ఆగడం లేదు. కొన్ని డిస్టిలరీలకు మాత్రమే సెలక్టివ్‌గా మద్యాన్ని పెంచుకోడానికి ఉత్తర్వులు జారీచేస్తారు. వారికి నచ్చినవారికి మాత్రమే. APMDC tenders లో చంద్రబాబునాయుడు గారు రాకముందు రూ.200 ఉంటే, ఆయన వస్తూనే ఉన్న కాంట్రాక్టును తీసివేసారు. తరువాత త్రివేణి అనే ఒక సంస్థను తీసుకొచ్చారు. Short term contract క్రింద రూ.200 లది రూ.260లకు వారిచే కోట్ చేయించి వారు వర్క్స్ చేయిస్తారు. దాని తరువాత pre-requirements సెట్ చేసి బిడ్డింగ్‌లో వారికే అనుకూలంగా వచ్చేటట్లుగా చేసి, చివరకు వారే long term contractors అవుతారు రూ.300లకు. అంటే రెండేళ్లల్లో 33 శాతం పెంచి పనులు కట్టబెడుతున్నారు.

అదేరకంగా గోదావరి పుష్కరాలకు రూ.1,650 కోట్లు నామినేషన్ పద్ధతిలో పనులు ఇచ్చారు. ఆ పనులు ఎంత దయనీయంగా ఉన్నాయంటే first of all ఆ పనులు నాసిరకం పనులు దానికితోడు రూ.1,650 కోట్లకు పనులు ఇవ్వడం, ఎంత ధర్మమో ఆలోచించాలి.

బొగ్గు కుంభకోణం. ఏపీజెన్‌కో బొగ్గు తీసుకుంటుంది. కేంద్ర సంస్థలు ముందు పెట్టారు. కేంద్ర సంస్థ ఏజెన్సీలు బొగ్గు కొనుగోలు చేసి, ఏపీజెన్‌కోకు బొగ్గు ఇవ్వాలి. ఆ బొగ్గు ఇచ్చేది ఆరు నెలల కాలానికి మాత్రమే వారి కాంట్రాక్ట్. వారు కేవలం సప్లై చేయాల్సిన కాంట్రాక్ట్ కూడా 12 లక్షల టన్నులు మాత్రమే. దాని తరువాత వారికే అదే బొగ్గు అదే సంస్థకు ఇంటర్నేషనల్ బొగ్గు రేట్లు తగ్గుతున్నాయని తెలిసినా కూడా టెండర్లను పిలుచుకోకుండా వారికే అదే రేటుకే వారిచేతనే బొగ్గు సప్లై చేయించుకున్నారు. International Coal Prices 20 డాలర్లు అప్పటికి తగ్గాయి. 20 డాలర్ల మేరకు kickbacks వచ్చాయి. ముందున్నవి ప్రభుత్వరంగ సంస్థలు, వెనుక ఉండేవి అదానీ వారు, మహాలక్ష్మీ వారు. స్కాంలు ఏవిధంగా ఉన్నాయంటే మాములు లెవెల్‌లో లేవు.

అదేరకంగా పరిశ్రమల పేరిట వందల, కోట్ల రూపాయల విలువచేసే భూములను చెనక్కాయలకు, బెల్లాలకు ఇస్తున్నారు. ఇసుక మాఫియాని ఇదే సభలో, ఇదే యనమల రామకృష్ణుడు గారు ప్రెస్ కాన్ఫెరెన్స్ పెట్టి అన్నాడనుకుంటా, రూ.2,000 కోట్ల మేరకు ఇసుక

మాఫీయాలో స్కాం జరిగిందని చెప్పారు. మరి రెండేళ్లలో రూ.2,000 కోట్ల స్కాంలు జరిగాయని చెప్పి సాక్షాత్తు మంత్రి యనమల రామకృష్ణుడు గారు స్టేట్‌మెంట్ ఇస్తే, ఇవాళ అది స్కాం క్రింద కనిపించడం లేదా? రెండేళ్లు బాగా తిన్నాం. ఇక చాలులే అని, రెండేళ్లు అయిన తరువాత కడిగేసుకోవాలని, ఇకనుంచి రిపోర్టు నీటుగా ఉండాలని ఇప్పుడు ఇసుక ఫ్రీ అని చెబుతున్నారు.

సోలార్ స్కాం. సోలార్ పవర్ కోసం ఏపీజెన్‌కో టెండర్లను పిలుస్తుంది. రూ.6.32 కోట్లు పర్ మెగావాట్‌కు ఏపీజెన్‌కో టెండర్లు ఇస్తుంది. ప్రక్కనే ఎన్‌టీపీసి టెండర్లు పిలుస్తుంది. రూ. 4.9 కోట్లు పర్ మెగావాట్‌కు ఎన్‌టీపీసి ఇస్తుంది. ఈ స్కాం రూ.755 కోట్ల స్కాం అధ్యక్షా. ఇదే ఏపీజెన్‌కోది Cost per megawatt Krishnapatnam Thermal Power Project Rs.6.32 crores per megawatt VTPS (Vijayawada Thermal Power Project) Rs. 5.84 crores per megawatt. ఇదే పక్క రాష్ట్రాలు తెలంగాణలో, గుజరాత్‌లో ఇటువంటి ప్రాజెక్టులే, తెలంగాణలో super critical boilers చేస్తున్నారు. తెలంగాణ వారు Cost per MW Rs.4.4 crores per MW తెలంగాణలో, గుజరాత్‌లో వారు ఫైనలైజ్ చేస్తారు. మన దగ్గరికి వచ్చేసరికి మాత్రం VTPS Rs. 5.82, Krishnapatnam Thermal Power Project Rs. 6.32 ఫైనలైజ్ అవుతున్నాయంటే ఏ లెవెల్‌లో స్కాములు జరిగాయంటే రూ.2,600 కోట్ల స్కాం ఇది.

అవిశ్వాసం ఎందుకు పెట్టామో తెలియాలి కదా? ఇంత దారుణంగా స్కాములు జరుగుతుంటే తెలియాలి కదా?

మిస్టర్ స్పీకర్ : మీరు అడిగిన సమయం ఇచ్చాం. రెండు గంటలు అయ్యింది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : రెండు గంటలని చెప్పారు. మాకు interruptions ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : రెండు గంటలు అయ్యింది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : ఇంత దారుణమైన స్కాంలు జరుగుతుంటే ఎలా అధ్యక్షా? ఎందుకు అవిశ్వాసం పెట్టామో ప్రజలకు తెలియాలి కదా? ఏమి చేయాలి.

అలాగే ఫైబర్ అప్టిక్ కేబుల్స్ స్కాం. ఫైబర్ అప్టిక్ కేబుల్స్ పనులు ఏరకంగా జరిగాయంటే, చంద్రబాబు నాయుడు గారికి సంబంధించిన మనిషి ఈవియంలు తీసుకొని పోయి, దొంగతనం చేసిన కేసులలో ఆయన ముద్దాయి. ఆయనకు చంద్రబాబు నాయుడు

గారు ఐటీ సలహాదారుడిగా చేసుకోవడమే కాకుండా ఫైబర్ అప్టిక్ కేబుల్స్ పనులు అలాట్ చేసే బోర్డులో ఆయనను పెట్టి, చివరకు ఆయనకు సంబంధించిన కంపెనీలకే ఫైబర్ అప్టిక్ కేబుల్స్ ఎగ్జిక్యూట్ చేసే కార్యక్రమం కూడా ఇస్తారు. ఇవి నిజంగా మామూలు స్కాములు కాదు.

MR.SPEAKER: Please conclude.

**4.20PM (34)**

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః మనమంతా చంద్రబాబునాయుడుగారు అవినీతి డబ్బులు ఏ స్థాయిలో తీసుకున్నాడని చూశాం. తెలంగాణాలో ఎంఎల్ఏలను కొనుగోలు చేసేందుకు ఒక్కొక్క ఎంఎల్ఏకు రూ.20కోట్లు ఎర చూపించి ఏరకంగా చంద్రబాబునాయుడు గారు డబ్బులు ఇస్తూ వీడియో టేప్‌లు, ఆడియో టేప్‌లతో దొరికిపోయిన పరిస్థితి కూడా మనమంతా చూశాం.

(షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులు అరవసాగారు.)
(అధికారపక్షసభ్యులచే అభ్యంతరం)

ఇంత దారుణంగా అవినీతి జరుగుతోంది.

(శ్రీ కె.అచ్చెన్నాయుడు తనకి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు.)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ అచ్చెన్నాయుడు గారూ..

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిచే అభ్యంతరం.)

మీకు ఇచ్చిన 20 నిమిషాల సమయం అయిపోయింది. No you cannot go on.. Yes.

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి) ః అధ్యక్షా, ఇష్టానుసారం మాట్లాడుతున్నాడు. ఏదైనా ఒక ఛాలెంజ్ చేస్తే దానికి నిలబడే ధైర్యం కూడా లేదు. మొన్న హౌస్‌లో ఒక ఛాలెంజ్ చేశాం. నారాయణ గారు, పుల్లారావుగారి మీద భూముల మీద ఛాలెంజ్ చేస్తే ఆ విషయంలో తప్పించుకుని ఎలా పారిపోయాడో మనం చూశాం. మళ్లీ నేను జగన్మోహన్ రెడ్డిగారికి ఈ సభాముఖంగా ఒక ఛాలెంజ్ చేస్తున్నాను. ఛాలెంజ్ ఇది. దమ్ము, ధైర్యం ఉంటే నువ్వు *** అయితే...

*** expunged as ordered by the Chair.

(ఓయ్, ఓయ్ ఏం మాట్లాడుతున్నారు అని ప్రతిపక్షసభ్యులు గట్టిగా అరవసాగారు.)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్..

శ్రీ కె.అచ్చెన్నాయుడు: రాయలసీమ రక్తం నీలో ఉంటే, అధ్యక్షా, ఇది అనవలసిన మాట కాదు. ఎందుకంటే మైకు దొరికిందని చెప్పి ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తే బాధనిపిస్తుంది.

మిస్టర్ స్పీకర్: దానికి ఒక పద్ధతి ఉంది కదా?

శ్రీ కె.అచ్చెన్నాయుడు: ఊరుకోవడానికి మేము ఏమి చిన్నవాళ్లం కాదు. 20 మాసాలు అయ్యింది. ఒక్కసారి మీ ద్వారా రాష్ట్ర ప్రజలని ఒకటి అడుగుతున్నాను. గత రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిపాలన ఏరకంగా ఉండేది? 20 మాసాలలో పరిపాలన ఏరకంగా ఉంది? రాజశేఖర్‌రెడ్డి హయాంలో వ్యవస్థలన్నీ ఏరకంగా భ్రష్టు పట్టించారో ప్రజలందరూ కూడా గమనించాలి. ఈరోజు విద్యుత్తు మీద ఒక్క విషయం మాట్లాడారు. సోలార్ దాంట్లో మొత్తం రూ.7 వేల కోట్లు అవినీతి జరిగిపోయిందని మాట్లాడారు. అదేవిధంగా ఎన్‌టిపిసి విషయంలో అవినీతి జరిగిపోయిందని మాట్లాడుతున్నారు.

(ప్రతిపక్షసభ్యులు అవును అని అన్నారు)

ఇష్టానుసారంగా మాట్లాడారు. సోలార్ విషయంలో ఇంతవరకూ టెండర్లు పిలిచి ఎవరికీ అగ్రిమెంట్ చేసినటువంటి దాఖలాలు లేవు. నువ్వు ఏదైనా సరే ఈరోజు మాట్లాడావు. రికార్డులు తియ్యండి. సోలార్ విషయంలో ఏడు వేల కోట్లు అవినీతి జరిగిందని నువ్వు మాట్లాడావు...

(ప్రతిపక్షసభ్యులు అవును అని అన్నారు)

ఇంతవరకూ అగ్రిమెంటే లేదు. టెండర్లు కూడా పిలవలేదు. అటువంటి విషయాన్ని నువ్వు ఏడు వేల కోట్లు అవినీతి జరిగిందని మాట్లాడావు. నిరూపించకపోతే, మొదటే మాట్లాడాను. నీకు మొగతనం ఉంటే ..

(ఓయ్, ఒయ్ ఏం మాట్లాడుతున్నారు అని ప్రతిపక్షసభ్యులు గట్టిగా అరవసాగారు.)

ఇది అనకూడదు కానీ, అనాలి అధ్యక్షా, అనాలి ఇది. *** ఉంటే..

(ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అభ్యంతరం)

ఇది ఒక ఛాలెంజ్. నేను..

మిస్టర్ స్పీకర్: అచ్చెన్నాయుడు గారు నో ప్లీజ్..

శ్రీ కె.అచ్చెన్నాయుడు: నేను పవర్ సబ్జెక్ట్ చూస్తున్నాను కాబట్టి ఇది నా ఛాలెంజ్. సోలార్ విషయంలో ఇంతవరకూ టెండర్లు పిలవలేదు. అగ్రిమెంట్లు కూడా కాలేదు. టెండర్లు పిలవనటు వంటి, అగ్రిమెంట్లు కానటువంటి సోలార్ సిస్టమ్‌లో ఏడువేల కోట్లు అవినీతి జరిగిందని నువ్వు మాట్లాడావు. అందరి సాక్షిగా.

(ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అది నువ్వు నిరూపించకపోతే నువ్వు రాజకీయాల నుంచి తప్పుకోవాలి. ఒకవేళ సోలార్‌లో టెండర్లు పిలిచి..

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కంట్రోల్ యువర్‌సెల్ఫ్ అచ్చెన్నాయుడు గారు.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: మేము అవినీతి చేస్తే వెంటనే ఈరోజు నా సబ్జెక్ట్ కాకపోయినా రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

నువ్వు *** ఉంటే ఈ ఛాలెంజ్‌కి రమ్మని కోరుతున్నాను.

(ముఖ్యమంత్రిని రాజీనామా చెయ్యమనండి అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కంట్రోల్ యువర్‌సెల్ఫ్ అచ్చెన్నాయుడు గారు.

*** expunged as ordered by the Chair.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః మొన్న అలాగే నారాయణగారి మీద ఇష్టానుసారం మాట్లాడావు. పుల్లారావుగారిమీద మాట్లాడావు. ఛాలెంజ్ చేశాం. నారాయణ గారిమీద పుల్లారావుగారిమీద ఒక్క సెంటు భూమి ఉంటే నిరూపించమంటే కనీసం నోరు వెంట మాటరానటువంటి నువ్వు ప్రతీ రోజు ఇష్టానుసారంగా మాట్లాడి ఈరోజు మా ఆత్మాభిమానాన్ని నువ్వు దెబ్బ తీస్తున్నావు. ఇదే నేను మాట్లాడుతున్నాను. సోలార్ విషయంలో ఇప్పుడే మాట్లాడాను రికార్డులు తెప్పించమనండి. సోలార్‌లో ఏడువేల కోట్లు అవినీతి జరిగిందని ఇప్పుడే ఐదు నిమిషాల ముందు ప్రతిపక్షనాయకుడు మాట్లాడాడు. సోలార్ విషయంలో టెండర్లు పిలవలేదు. అగ్రిమెంట్ కాలేదు. ఎవరికీ దాఖలాలు చెయ్యలేదు. దీనిమీద నిలబడమని చెప్పి, ధైర్యం, దమ్ముంటే ఈ ఛాలెంజ్‌ని స్వీకరించమని చెప్పి ప్రతిపక్షనాయకుడిని కోరుతున్నాను.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్ః గౌరవసభ్యులందరికీ అప్పీల్. మాట్లాడేటప్పుడు కంట్రోల్ చేసుకుని మాట్లాడాలి.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

అందరికీ వర్తిస్తుంది అది. అచ్చెన్నాయుడు గారూ, మీరు చెప్పిన దాంట్లో వాస్తవం ఉండవచ్చు. కానీ express చేసే విధానం పద్ధతిగా ఉండాలని నా ఉద్దేశం. Yes, I agree, but there is a way to express. చెప్పే పద్ధతి అంటూ ఉంటుంది.

(సార్ సార్ అని ప్రతిపక్షసభ్యులు అరవసాగారు)

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు.)

యెస్.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఎవరు మగవాడిగా ప్రతిపక్షంలో ఉన్నా, సోనియాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు పోరాటం చేసారనేది అందరికీ తెలుసు.

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్. లీడర్ ఆఫ్ ద హౌస్.

(శ్రీ కె.అచ్చెన్నాయుడు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు.)

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, ఈరోజు నేను ఛాలెంజ్ చేశాను. ఆ ఛాలెంజ్‌కి సమాధానం చెప్పిన తరువాత మాట్లాడమని చెప్పాలి.

(వాళ్ల నాయకుడు *** రాజీనామా చేయమనండి అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

ప్రతీరోజు ఏదో ఒక కార్యక్రమం చెయ్యడం. ఏదో ఒక అవినీతి ఆరోపణ చెయ్యడం. ఇది అలవాటు అయిపోయింది.

(ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అభ్యంతరం)

దయుంచి ప్రతిపక్షనాయకుడికి సభాముఖంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ఐదు కోట్ల ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. లేనిపోని విషయాలు, అభాండాలు, ప్రభుత్వం మీద వేసి ఈ రకంగా చెయ్యడం భావ్యం కాదు. నేను అడిగినటువంటి ప్రశ్నకి ఏదైతే అవినీతి జరిగింది, సోలార్ విధానంలో ఏడువేలకోట్లు దోచుకున్నారన్నావో దానిమీద నువ్వు చెప్పిన తరువాతే మాట్లాడాలి లేకపోతే లెంపలేసుకుని రాజకీయాల నుంచి తప్పుకోవాలని కోరుతున్నాను.

(వాళ్ల నాయకుడు *** రాజీనామా చేయమనండి అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్: లీడర్ ఆఫ్ ద హౌస్.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకు లేకుండా): క్లారిఫికేషన్ ఇవ్వనివ్వండి.

*** expunged as ordered by the Chair.

MISTER SPEAKER: Please wait. Leader of the House మాట్లాడిన తరువాత మాట్లాడుదురు గానీ.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకు లేకుండా): టైమ్ చాలా తక్కువ ఉంది అధ్యక్షా.

MISTER SPEAKER: Time is limited for you also.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

MISTER SPEAKER: Please. దయచేసి వినండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ హౌస్‌లో సభా సంప్రదాయాలు లేవు. ఒక పద్ధతి లేదు. ఇష్టానుసారంగా మాట్లాడడం అలవాటు చేసుకున్నారు.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

రూల్స్ కూడా తెలియదు. వీళ్లందరూ కూడా ఫస్ట్‌టెర్మ్ ఎంఎల్‌ఏలు అయ్యి కనీసం రూల్స్ కూడా తెలియకుండా ఇష్టానుసారంగా behave చేస్తున్నారు.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

అధ్యక్షా, ఇప్పుడు ఆరోపణలు పెట్టాడు. నేను ఒకటే అడుగుతున్నా. వందలకోట్ల రూపాయలు అవినీతి జరిగిపోయిందన్నాడు. నిన్న కూడా నేను ఇదే అడిగాను. మా ఎంఎల్‌ఏలు ఇద్దరి పైన చెప్పాడు. చెబితే నేను ప్రూవ్ చెయ్యమన్నాను. Evidence ఇమ్మన్నాను. ఎవిడెన్స్ కూడా ఇవ్వకుండా పారిపోయారు.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

పారిపోయిన వీళ్లు ఇక్కడికి వచ్చి మళ్లీ మాట్లాడుతున్నారు. నేను మళ్లీ ఇప్పుడు అడుగుతున్నా. ఆరోపణలు చెయ్యడం కాదు. మీరు చేసేవన్నీ అసత్య ఆరోపణలు. పచ్చ కామెర్లు ఉన్నవాడికి అన్నీ పచ్చగా కనపడతాయి.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

12 కేసులలో దోషులు వీళ్లు. గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఈ.డి నుంచి ఆన్‌లైన్లో పెట్టారు. ఈ.డి వెబ్‌సైట్ చూస్తే మొత్తం ఆరోపణలు అన్నీ తెలుస్తాయి.ఎన్ని ఆస్తులు confiscate చేశారో మొత్తం పెట్టారు. ఇప్పుడు రెండు ఆరోపణలు చేశారు. నేను అడుగుతున్నా. జెన్‌కో, సోలార్ ఎనర్జీలో అవార్డ్ చేసింది, ఎక్కువగా చేసింది దీంట్లో అవినీతి జరిగింది, ఎన్‌టిపిసి కంటే ఎక్కువగా జరిగిందని ఆరోపణలు చేశారు. రెండు విటిపిఎస్, కృష్ణపట్నం రెండు పవర్ స్టేషన్లు వచ్చాయి. దానిపైన ఎక్కువ ఇచ్చేశారని ఆరోపణలు చేశారు. నేను అడుగుతున్నా. ఇక్కడ అవన్నీ కూడా ఉన్నాయి.

ఇంకొకపక్కన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ దొంగతనం చేశారని, దొంగతనం కాదు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ tamper అయిందని, ఆ మెషిన్ తీసుకుంటే కర్ణాటక, మహారాష్ట్ర గవర్నమెంటు ఎలక్షన్ కమీషన్ కూడా కంప్లైట్ పెట్టి అతన్ని అరెస్ట్ చేస్తే, నమ్మిన సిద్ధాంతం కోసం ఇది tamper అయిన మాట వాస్తవం అని ప్రూవ్ చేసిన ఘనత ఈ ప్రసాద్‌కి దక్కింది. అది మేము కన్విన్స్ చేసినందుకే ఈరోజు ఎలక్షన్ రిఫామ్స్ తీసుకువచ్చారు. ఆ రిఫామ్స్‌లో భాగమే పేపర్ బ్యాలెట్ కూడా పెట్టి, అది కూడా ఒక బాక్స్ పెట్టి అందులో పెట్టడానికి వచ్చారు. వీళ్లకి చరిత్ర తెలియదు. ఏదో మాట్లాడుతున్నారు. ఆ విషయం వదిలిపెట్టండి. నేను ఈ రెండు విషయాలలో సవాలు విసురుతున్నా. మీరు ఆ రెండు కానీ ప్రూవ్ చెయ్యగలిగితే ఏదైనా సరే ఎవ్వరుంటే వాళ్లని డిస్‌మిస్ చేస్తాను. అది చెయ్యలేకపోతే ఈహౌస్‌కి రానని చెప్పి నువ్వు ఒప్పుకుంటావా.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

**4.30pm (35)**

( ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం కొనసాగింపు)

మీరు ఒప్పుకుంటారా? ఇంకేమి వద్దు. వీళ్లు చేసినవన్నీ తప్పుడు ఆరోపణలని ఆ ఎమ్మెల్యేలనైనా ఎవరికైనా అర్థమవుతుంది. మీకు ధైర్యం ఉంటే ఒప్పుకోండి. మీ నాయకుడిని ఒప్పుకోమనండీ. ఈ రెండు ఆరోపణలు ఉన్నాయి. అన్నింటికి నేను సవాలు విసురుతున్నాను. ఈ రెండు నిరూపిస్తారా అని నేను అడుగుతున్నాను. సోలార్ ఎనర్జీ గానీ, విటిపిఎస్, కృష్ణపట్నం కొత్త యూనిట్‌లు ఈరెండింటి పైన ఆరోపణలు చేశారు. నేను నమ్మకంగా చెబుతున్నాను. ఇంతవరకు మేము అవార్డ్ చేయలేదు. అవార్డ్ చేయకపోయినా ఆరోపణలు చేశారు. నేను సవాలు విసురుతున్నాను. మీరు నిరూపిస్తారా ధైర్యం ఉందా? ఒకరికైనా ధైర్యం ఉంటే, ఎవరైనా ధైర్యం ఉంటే లేవండీ. ఈ సవాలును ఒప్పుకోండీ.

(ప్రతిపక్షం పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం కొనసాగింపు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మీ నాయకుడిని ఒప్పుకోమనండీ. ఒప్పుకున్న తరువాత ఫర్‌దర్‌గా ముందుకు పోదాం. ఒప్పుకోమనండీ. ఎవరు ఒప్పుకోమంటారో ఒప్పుకోమనండీ.

(ఆ సందర్భంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ః అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు చెబుతున్నది రెండు. మొదటిది సోలార్ పవర్. మీరు చేస్తున్న స్కామ్‌లు సాక్షి ప్రశ్నిస్తూ పేపర్‌లోకి రాసిన తరువాత... వినండీ.....

(అధికారపార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు.)

కోర్టుల్లో కేసులు వేయబడ్డాయి. ప్రస్తుతం కోర్టుల్లో ఉంది ఆ అంశం. కోర్టులు మిమ్మల్ని సంతకాలు పెట్టదండీ అని చెప్పి అపుతున్నాయి కాబట్టి మీరు ఆగారు. లేకపోతే ఎప్పుడో రాసి వేసేవాళ్లు. విను సార్ వినూ. (మైకు కట్ చేయబడింది.)

(ప్రతిపక్ష సభ్యుల కొంతమంది "షేం షేం " అని అన్నారు)

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ ః మీరు పద్ధతి తెలుసుకోవాలి జగన్మోహన్‌రెడ్డిగారూ. Leader of the House will get the priority. మీకు అది కూడా తెలియకపోతే ఎట్లా?

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ః (మైకు లేకుండా) అధ్యక్షా, ఆయనకు మాత్రమే మైకు ఇస్తారు. ఇంత అన్యాయం ఎక్కడైనా ఉంటుందా? మానవత్వం లేదు. మా ఎమ్మెల్యేలను కొనవచ్చు. కాని ఇంత అన్యాయం ఎక్కడా ఉండదు.

మిస్టర్ స్పీకర్ ః మీరు ఎప్పుడూ అడిగినా ఛాన్స్ ఇస్తున్నాను. Leader of the House will get the priority. అది అర్థం చేసుకోకపోతే ఎలా మీరు? ఎస్...

(ఆ సందర్భంలో లీడర్ ఆఫ్ ది హౌస్ నిలబడి ఉన్నారు.)

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇప్పుడు ఇదే హౌస్‌లో అందరు మెంబర్లు ఉన్నారు. సోలార్ ఇచ్చేశారు. విటిపిఎస్, కృష్ణపట్నం అవార్డు అయిపోయినాయి. కొన్ని వందల వేల కోట్ల రూపాయలు అని చెప్పారు. నేను చూడలేదు గానీ, 7000కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని మాట్లాడారు. ఇప్పుడు ఏమి మాట్లాడుతున్నారు? మేము పేపర్‌లో వేశాం. కోర్టుకు పోయామని, కాబట్టి సంతకాలు ఇప్పుడు పెట్టలేదని మాట్లాడుతున్నారు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు కొంతమంది "ఎస్ ఎస్" అని అన్నారు)

ఎక్కడికి పోతున్నాం? మీకు సిగ్గు లేదా? బాధ అనిపించలేదా? ప్రతి ఒక్కటి మనం అక్కడ రాజధాని కోసం రైతులు భూమి ఇస్తే, మీ మనుషులను పంపించి కోర్టుకు పంపిస్తారు. హైకోర్టుకు పంపిస్తారు. సుప్రీంకోర్టుకు పంపిస్తారు. గ్రీన్ ట్రెబ్యునల్‌కు పంపిస్తారు. ఎవరూ ఎంటర్‌టైన్ చేయకపోతే, మళ్లీ పేపర్‌లో వేసుకుంటారు. మళ్లీ ఇంకొక విషయం చేస్తారు. మళ్లీ కోర్టుకు పోతారు. అంటే, ఎక్కడికి పోతున్నారు? నేను ఇప్పుడు అడుగుతున్నాను మిమ్మల్ని. ఇచ్చారా? విటిపిఎస్ విషయంలో కోర్టుకు పోయారు. కోర్టులో ఉంటే, ఇంకా ఫైనలైజ్ చేయలేదని నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఈరోజు సోలార్ ఎనర్జీ ఇచ్చేశారని అన్నారు.

(ఆ సమయంలో వైఎస్సార్ సీపీ సభ్యులు కొంతమంది "చప్పట్లు కొట్టి దొంగల రాజ్యం" అని అన్నారు)

ఏయ్ ఏ మాట్లాడుతున్నారు. చప్పట్లు కొట్టి సిగ్గు లేకుండా మాట్లాడతారు. సిగ్గు కూడా లేదు. మీ లీడర్ ఏమి చెప్పారు. ఇచ్చారని చెప్పాడా? ఇవ్వలేదు అని వందసార్లు చెబుతున్నాను. మర్యాద నేర్చుకోండీ.

(ఆ సందర్భంలో వైఎస్సార్ పార్టీ సభ్యులు నుంచి "ఓయ్" అని చప్పట్లు చరిచారు)

ఈ హౌస్‌లో ఆరోపణలు చేయడం కాదు. ఆరోపణలను నిరూపించాలి. ఆరోపణలు నిరూపించకపోతే వీళ్లపైన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. ఇష్టానుసారంగా ఆరోపణలు చేసి పారిపోవడం కాదు. నాకు ఈ రెండు విషయాలపైన ఆరోపణలు చేసినందువలన స్పష్టంగా ఇది ఇచ్చారా? లేదా ఇచ్చి ఉంటే మీరు నిరూపించండి. నిరూపించండని సవాలు విసిరాను. లేకపోతే ఈ హౌస్‌లో ఉండటానికి మీకు అర్హత కూడా లేదు.

( వైఎస్సార్ సీపీ సభ్యులు కొంతమంది “సిబిఐ విచారణ చేయండీ ” అని అన్నారు)

చెప్పండీ ఇప్పుడు ఇచ్చారా? మీ మాట మీరు మార్చుకున్నారా? అవార్డ్ చేశారా? ఆరోపణ జరిగిందా? సమాధానం చెప్పండీ. సమాధానం చెప్పి, ఫర్దర్‌గా ముందుకు వెళ్లండీ. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. మాట్లాడితే వీళ్లు సిబిఐ అంటున్నారు. వీళ్ల పైన సిబిఐ ఎన్ని కేసులు పెట్టింది? ఆ సిబిఐ చేసిన ఆరోపణలు కరెక్టు అయితే, ముందు మీరు ఆ డబ్బులన్నీ అప్పజెప్పండీ. తరువాత సిబిఐ విషయం మాట్లాడండీ. ఈ హౌస్‌లో మొన్న ఒక విషయం పైన పారిపోయారు. ఈ రెండు విషయాలపైన మీరు ఆరోపణలు చేశారు. హౌస్ అడ్జర్న్ చేయండీ. మీ పేపీకి వెళ్లండీ. రికార్డులు పెట్టండీ. చేసిన ఆరోపణలు నిజమైతే నిరూపించండీ. డాక్యుమెంటరీ ఎవిడెంట్ చూపించమనండీ. లేకపోతే, క్షమాపణ చెప్పమనండీ. లేకపోతే మీరు చర్య తీసుకోండీ. అది అయిన తరువాతనే ముందుకు పోవాలి.

( వైఎస్సార్ సీపీ సభ్యులు కొంతమంది “సిబిఐ విచారణ చేయండీ ” అని అన్నారు.)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం) ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా క్లియర్‌గా చెప్పారు. ఇందాక జగన్మోహన్ రెడ్డిగారు చాలా ఆరోపణలు చేశారు. ఏడువేల కోట్లరూపాయలు స్కామ్ జరిగిపోయింది. I stand corrected. వారు చెబుతున్నది.

MR. SPEAKER: I request all the Members to go back their seats. ఎవరి సీట్లలోకి వాళ్లు వెళ్లతారా వెళ్లరా? జగన్మోహన్‌రెడ్డిగారు కొంచెం మీరు డిసిప్లిన్‌గా ఉండాలి. మీ వాళ్లను ఉంచాలి. ఇష్టం వచ్చినట్లుగా మీరు మాట్లాడడం కాదు.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా, ఇంత క్లియర్‌గా మీరు చెప్పిన తరువాత జగన్మోహన్‌రెడ్డిగారు అది 700కోట్లరూపాయలు అవనివ్వండీ. గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక స్కాం జరిగిందని చెబుతున్నారు. ఒక ఛాలెంజ్ కింద చెప్పారు. మొన్న కూడా అదే జరిగింది. ఏదైనా ఒకటి మనం ఆరోపణలు చేసినప్పుడు కొంత సాక్ష్యాధారాలు కింద పెట్టుకొని మనం చేయవలసిన అవసరం ఉంది. అట్లా చేయకపోతే దానిని ఏవిధంగా స్వీకరిస్తారో చెప్పవలసిన బాధ్యత ఉంది. కనీసం క్షమాపణ అయిన చెప్పాలి.

( వైఎస్సార్ సీపీ సభ్యుల నుంచి అంతరాయం )

పబ్లిక్‌ను తప్పుదోవ పట్టించే విధంగా ఇటువంటి ఆరోపణలు చేయడం అనేది కరెక్టు కాదు. పొద్దున సభలో కూడా చూశారు. బీచ్ శాండ్ మైనింగ్ మీద ఏదైతే క్వశ్చన్ వేశానో, వెంటనే

ముఖ్యమంత్రి వర్యులు స్పందించి, వెంటనే ఎంక్వైరీ ఆర్డర్ చేశారు. ఇంత నిష్పక్షపాతంగా చేస్తున్నప్పుడు, ఇటువంటి మంచి ప్రభుత్వం మీద ఆరోపణలు చేయడం అనేది శోచనీయం. జగన్మోహన్‌రెడ్డిగారిని కూడా మీద్వారా నేను కోరేది ఏమిటంటే, మాట్లాడేటప్పుడు మనం ఏదైనా ఆరోపణలు చేసినప్పుడు మాత్రం ఎంతోకొంత సాక్ష్యం లేకుండా ఆరోపణ చేయడం అనేది మంచి పద్ధతి కాదని మీద్వారా విన్నవించుకుంటున్నాను.

(మైకు లేకుండా వైఎస్సార్ సీపీ, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు "ఏమిటిది అధ్యక్షా " అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి ఉండండి. We are opening the pandora's box. What Butchaiah Chowdary garu what do you want to say?

(ఆ సందర్భంలో శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు.)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, ఈ రోజున గౌరవ ప్రతిపక్షం వారు నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టారు. అది వారి హక్కు కాబట్టి వారు పెట్టారు. మీరు డిబేట్‌కు అలౌవ్ చేశారు. డిబేట్ జరుగుతుంది. ఈ సందర్భంగా నేను కోరేది ఒక్కటే. ఇష్టానురాజ్యంగా ఆరోపణలు చేసినప్పుడు మనకు రూల్స్‌లో కూడా ఉన్నాయి. డిబేట్ చేసేటప్పుడు ఆధారాలు లేకుండా ఇష్టానురాజ్యంగా కామెంట్ చేయడానికి గానీ లేదా ఆరోపణలు చేయడానికి గానీ అవకాశం లేదు. కానీ, ఇవాళ గౌరవ ప్రతిపక్ష నాయకుడే అనేక ఆరోపణలు చేస్తున్నారు. ఎలా ఉందంటే, ఒక స్కామ్‌ల స్వామి, వేరే వాళ్ల మీద స్కాంలు ఉన్నాయని చెబుతున్నాడు. ఇవాళ ఆయన నెం. 6093. ఏం తమ్ముడూ, అంతేనా.. నేను పొరపాటు పడుతున్నానా? ఖైదీ నెం. 6093, 420కేసులో. ఇవాళ ఇన్ని కేసుల్లో ఇన్ని వేల కోట్లు ఈడీ జప్తు చేస్తు ఉంటే, మీరు అవన్నీ మరచిపోయి, ఏమి జరగనిదానిని అవాస్తవాలతో ప్రాజెక్టు ధర రూ.500, 500కోట్లు రూపాయలయితే 5వేల కోట్లు దోచివేశాడని చెబుతూ ఉంటాడు. ప్రాజెక్టు కాస్ట్‌కు మించి ఆయన చెప్పిన అంకెలన్నీ చూస్తే అసలు ప్రాజెక్టు కాస్ట్ ఎంత? దోపిడి జరిగినది ఎంత? కనీసం ఇంగిత జ్ఞానం ఉండదా? మీరు ఒక్కటే ఆలోచన చేయండి. నేను ఒక్కటే కోరుతున్నాను. ఇవాళ మీరు నో కాన్ఫిడెన్స్ పెట్టారు. ఒకసారి చరిత్రలోకి వెళ్దాం. మన చరిత్ర ఏమిటి? నాకు తెలిసి.(బెల్)

మిస్టర్ స్పీకర్ : చౌదరిగారూ, చరిత్రల్లోకి వెళ్లాలసిన అవసరం లేదు. మీరు చెప్పాల్సింది బ్రీఫ్‌గా చెప్పండి.

(ఆ సమయంలో వైఎస్సార్ సీపీ సభ్యులు కొంతమంది సార్ సార్ అని అన్నారు)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, మీరు ఇవాళ ఇక్కడ చట్ట సభలో ఎవరైనా సరే ఆరోపణలు చేసేటప్పుడు ఎవిడెన్సు లేకుండా డైరెక్టుగా ఆరోపణలు చేస్తున్నప్పుడు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ఇందాక మృణాళిని గారూ చెప్పారు. హౌసింగ్ మినిస్టర్ గారు చెప్పారు. అలాగే పెన్షన్ల మీద చెప్పారు. దానికి ఎక్కడా సమాధానాలు రావు. ఎక్కడెక్కడో కాకి లెక్కలు తీసుకువచ్చి బడ్జెట్‌లో పెట్టి, కాగ్ రిపోర్టు కూడా ఉంటే దానికి భిన్నంగా లెక్కలు చెబుతాడు. అంటే ప్రజలను గందరగోళంలో పెట్టడం కోసం రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుద్రోవ పట్టించడం కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలను ఖండించవలసిన అవసరం మా మీద ఉంది.

**సా.4.40 (36)**

అంటే ప్రజల్ని గందరగోళంలో పెట్టడం కోసం, రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుదారి పట్టించడం కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాన్ని ఖండించాల్సిన బాధ్యత మా మీదంతా ఉంది. ప్రభుత్వాన్ని ఆభాసుపాలు చేయడం కోసం ఆయన చేస్తున్న దాని గురించి ఇవ్వాళ మీకు, సభకు తెలియజేస్తున్నది ఒకటే. ఇవ్వాళ రాష్ట్రం అనేక ఇబ్బందుల్లో ఉంది. ఆ రోజున కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రాన్ని అనాలోచితంగా విభజించిన తరువాత మనం అనేకవిధాలుగా నష్టపోతున్నాం. దానిఫలితాన్ని అనుభవిస్తున్నాం. దానిని సరిచేసుకోవటానికి ఇవ్వాళ ప్రయత్నాలు జరుగుతుంటే అడుగడుగునా ప్రతిపక్షం అడ్డుకుంటున్నది. రాజధానిని అడ్డుకుంటున్నారు. పోలవరంను అడ్డుకుంటున్నారు. పట్టిసీమను అడ్డుకుంటున్నారు. ప్రతిదానికి అడ్డుకుంటున్నారు. దీని వలన రాష్ట్ర ప్రగతి మొత్తం కుంటుపడుతున్నది. ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని చెప్పటం కోసమో, పారిశ్రామికంగా అనుకూలంగా లేదని చెప్పటం కోసమో లేక ఆర్థికంగా దెబ్బతిన్నారని చెప్పటం కోసమో తప్పుడు సంకేతాలు ఇచ్చే ప్రయత్నం జరుగుతోంది. మన నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీయటం కోసం, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయటం కోసం జరుగుతున్న ప్రయత్నాలను మనం గమనంలోకి తీసుకోవలసిన అవసరముంది. ఈ ప్రభుత్వం వచ్చాక మొత్తం ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ ఇవ్వడం జరిగింది. ఆ ప్రభుత్వంలో మొత్తం ఏవైతే ఆపేశారో వాటన్నిటినీ ఈ ప్రభుత్వమొచ్చాక ఇచ్చివేసి పారిశ్రామిక ప్రగతికి నాంది పలికితే అది కూడా కరప్షన్‌అన్నారు. ఆ రోజున మీరు ఏవైతే కమిట్ అయి పూర్తి చేయకపోతే వాటన్నిటికీ ఆర్థిక ఇబ్బందులున్నా నిధులు విడుదల చేసి మాటకు కట్టుబడి ఒక్కొక్కటీ పూర్తి చేసుకుంటూ వస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్..... కన్‌క్లూడ్ ఇన్ ఫైవ్ మినిట్స్....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు కోర్టులకు వెళ్లి ఇంకా అవార్డ్ చేయలేదనంటే దానర్థం ప్రాసెస్ జరిగిందనే కదా? ఇంతకన్నా నిదర్శనం

కావాలా? అధ్యక్షా, నిజంగా ఇసుకలో స్కామ్ అస్సలు జరగలేదు. పోలవరంలో స్కామ్ అస్సలు జరగలేదు. పట్టిసీమలో స్కామ్ అస్సలు జరగలేదు. జెన్కో రూ.500 కోట్ల బొగ్గును ఆల్‌రెడీ తెప్పించుకుంది. దానిపై ఎంక్వయిరీ చేయిస్తే ఏ రేటుకు తెప్పించుకుంది, కాంట్రాక్టర్ ఎవరు అన్నవి బయటికొస్తాయి. ఆల్‌రెడీ అన్నీ జరిగిపోయాయి. దానిపై ఎంక్వయిరీకి అస్సలు ఒప్పుకోడు. ఎపిఎమ్‌డిసి త్రివేణికి 33 శాతం పెంచి ఆల్‌రెడీ వర్కులిచ్చేసింది. ఆల్‌రెడీ ఇచ్చేశారు కాబట్టి ఎంక్వయిరీ చేయిస్తే నిజం బైటికొస్తుంది.

( ఆ సందర్భంగా తమకు మాట్లాడే అవకాశమివ్వాలని సభా నాయకుడు లేచినుంచోవటంతో ప్రతిపక్షనాయకుని మైకు ఆగిపోయింది.)

మిస్టర్ స్పీకర్ః ఎస్... లీడర్ ఆఫ్ ది హౌస్... ( ఆ సందర్భంగా వైసీపీ సభ్యులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తూ తమ స్థానాల వద్ద లేచినుంచున్నారు.)

మిస్టర్ స్పీకర్ ః మీ నాయకుడు రెండున్నర గంటలు మాట్లాడారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఏమిటిది?(వైసీపీ సభ్యులనుద్దేశించి ) హౌస్ అంటే తమాషా? పద్ధతి లేకుండా బిహేవ్ చేస్తారు మీరు. మీ దివాళాకోరుతనమేంటి ఈ హౌస్‌లో? ఇది ఒక పవిత్రమైన దేవాలయం. మీరు ఏ మాటలు చెప్పారో ఆ మాటల మీద నిలబడాలి. మీరిచ్చిన మాటల మీద నిలబడకుండా ఏదో పోడియంవద్దకు పంపిస్తే అయిపోతుందనుకోకండి. నేను ఒకటే అడిగాను అధ్యక్షా, ఈ ఎమ్మెల్యేలలో ఎవరికైనా ధైర్యముంటే సోలార్ ఎనర్జీలో కాని, విటిపిఎస్, కృష్ణపట్నం ప్రాజెక్టులలో అవినీతి జరిగిందని మీరు కాని మీ నాయకుడు కాని నిరూపిస్తారా? నిరూపించలేకపోతే మీ మీద చర్య తీసుకోవలసివస్తుంది. ముందు అది తేల్చండి. (ఆ దశలో వైసీపీ సభ్యులు వెల్‌లోకి వచ్చారు.)

పోడియం దగ్గరకు రావడం కాదు. మీ దగ్గర డాకుమెంటరీ ఎవిడెన్స్ ఉంటే చూపించండి. నేను మళ్లీ సవాల్ విసురుతున్నాను. సోలార్ ఎనర్జీ, విటిపిఎస్,కృష్ణపట్నంలో అవినీతి జరిగిందని ఆరోపణలు చేశారు. అది నిరూపించిన తరువాతనే ఫర్దర్‌గాముందుకెళ్లాలి. నీపైన ఎన్ని ఆరోపణలుండాలో అన్ని ఆరోపణలున్నాయి. ఇప్పుడు నేను సవాలు విసురుతున్నాను. ఆల్ ఎమ్మెల్యేస్.... ఎవరికైనా ధైర్యముంటే సోలార్ ఎనర్జీ, కృష్ణపట్నం, విటిపిఎస్ న్యూ ప్లాంట్స్‌లో అవినీతి జరిగిందా? జరిగితే మీలో ఎవరికైనా ధైర్యముంటే దానిని నిరూపిస్తే దేనికైనా సిద్ధం. లేకపోతే ఈ హౌస్‌కే రావడానికి మీకు అర్హత లేదు. దివాళాకోరు అపోజిషన్ లీడర్‌ను పెట్టుకున్నారు మీరు. మీ పార్టీనే దివాళాకోరు పార్టీ. మళ్లీ అడుగుతున్నాను

అది తేలిన తరువాతనే ముందుకెళ్లే పరిస్థితి ఉంటుంది. అన్నీ అసత్యారోపణలు. ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు నమ్ముతారనుకుంటున్నారు. అందుకనే పదిసార్లు చెప్పిందే చెబితే అది వాస్తవమవుతుందనుకుంటున్నారు. ఇది వాస్తవం కాదు అధ్యక్షా. వీళ్లపైన అన్ని ఆరోపణలూ ప్రూవ్ అయ్యాయి. వీళ్లు కోర్టులకు వెళ్లి ఎమ్మెల్యేల మీటింగులు పెట్టుకునే పరిస్థితికొచ్చారు. జైల్లో మీటింగులు పెట్టుకునే పరిస్థితికొచ్చారు. ఆ విషయం వీళ్లు గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. సిగ్గు కూడా లేకుండా వేరేవాళ్లపై అవినీతి ఆరోపణలు చేస్తారా వీరు? ఏలాంటి ఎంక్వయిరీలు ఉండకూడదనే35 సంవత్సరాలుగా నీతినిజాయితీగా బతికాం కాబట్టే ఎవరూ మమ్మల్నేమీ చేయలేకపోయారు. ఇప్పుడు కాదు ఎప్పుడూ తప్పు చేయం. ప్రజలకు నీతినిజాయితీగల ప్రభుత్వాన్ని, సమర్ధవంతమైన పాలన గల ప్రభుత్వాన్నిస్తున్నాం. ఐదు సంవత్సరాల్లో మీరు చేసిన పనికి మీ జీవితాంతం శిక్షపడే పరిస్థితి వచ్చింది మీకు. ఆ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. నేను సవాలు విసురుతున్నాను మళ్లీ. ఏ ఎమ్మెల్యేకైనా ధైర్యముంటే ఈ రెండు విషయాల్లో అన్యాయం జరిగినట్లు నిరూపించండి. ఒకవేళ అది నిరూపించలేకపోతే తప్పుచేసిన మీ అపోజిషన్ లీడర్‌ని తీసేసి మీలో ఎవరైనా సరే అపోజిషన్ లీడర్‌గా తయారు కండి. ముందు అది తేల్చుకోండి మీరు మీ పార్టీలో అది తేల్చుకోవాలి. ( ఆ సందర్భంగా వెల్‌లో నిలుచునివున్న వైసీపీ సభ్యులు ఇదేమిరాజ్యం ఇదేమిరాజ్యం.... దోపిడిరాజ్యం దొంగల రాజ్యం.... అంటూ గట్టిగా నినాదాలు చేశారు.)

ఆంధ్ర రాష్ట్రం దోపిడి రాష్ట్రం కాదు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దోపిడీ పార్టీ... రాష్ట్రాన్ని దోపిడీ చేసిన పార్టీ.... పనికిమాలిన పార్టీ.... ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. మీ ఆటలిక సాగవు. రౌడీయిజం సాగనివ్వం. ఇక్కడ రౌడీయిజం చేస్తే కోరలు తీస్తాం తప్ప వదిలిపెట్టే సమస్యే లేదు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. (వెల్‌లోవున్న వైసీపీ సభ్యుల నినాదాలచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః విష్ణుకుమార్ రాజు గారూ....

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి(మైకు లేకుండా) ః సార్, మా నాయకుడు ఇంకా కన్‌క్లూడ్ చేయలేదు. కన్‌క్లూడ్ చేయడానికి అవకాశమివ్వండి...

మిస్టర్ స్పీకర్ః నో, యువర్ టైమ్ ఈజ్ ఓవర్.... విష్ణుకుమార్ రాజు గారూ....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, నేను మీ ద్వారా గౌరవ ప్రతిపక్షనాయకులకు విజ్ఞప్తి చేసేదేమంటే దయచేసి వాళ్ల సభ్యులను వాళ్ల వాళ్ల సీట్లకు వెళ్లి కూర్చోమని

కోరుతున్నాను. అధ్యక్షా, ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. మళ్లీ నేను కూడా వారు చెప్పిందే చెబుతున్నాను. సోలార్ ఎనర్జీ, విటిపిఎస్, కృష్ణపట్నం ఈ మూడు ప్రాజెక్టులలో ఏదైతే స్కామ్ ఉందని వాళ్లంటున్నారో వాటికి సంబంధించిన ఆధారాలను సబ్మిట్ చేయండి. దానిపై యాక్షన్ తీసుకుంటారు.

మిస్టర్ స్పీకర్ః రాజుగారూ, మీరు వాళ్లతో మాట్లాడకండి..... ప్లీజ్ అడ్రెస్ దిచేర్....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, నేను మీ ద్వారా అడుగుతున్నాను. ఈ మూడు ప్రాజెక్టులలో అవినీతి జరిగిందనుకుంటే వాటి ఆధారాలను తనకు ఇస్తే దానిపై యాక్షన్ తీసుకుంటానని సిఎమ్ గారు చెప్పారు కాబట్టి ఆ ఆధారాలను మీ ద్వారా సిఎమ్ గారికి సబ్మిట్ చేయమని నేను జగన్మోహన్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను. ఏమీ లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేయడం మంచిపని కాదు. ఒకవేళ పొరపాటున ఆరోపణలు చేస్తే ఆ పొరపాటును హుందాగా ఒప్పుకొని సభకు క్షమాపణ చెబితే సభకు చాలా బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్( శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డినుద్దేశించి )ః ప్లీజ్ దయచేసి వినండి... నేను అనేకమార్లు చెప్పాను. ఎవరు మాట్లాడినా మీ సభ్యులను పోడియం దగ్గరకు పంపిస్తారు. అది హేల్దీ ప్రాక్టీస్ కాదు. మీ పార్టీకి సంబంధించిన మొత్తం టైమ్ మీరే మాట్లాడారు. ఇంటరప్షన్స్ పోను ఇప్పటికే రెండు గంటలు దాటిపోయింది. మీరు రెండు నిమిషాల్లో కన్‌క్లూడ్ చేయటానికి మాత్రమే అవకాశం ఇస్తున్నాను. అంతలోపల కన్‌క్లూడ్ చేస్తే చేయండి. బై వాచ్ టు మినిట్స్ ఓన్లీ.... (ఆ సందర్భంగా వెల్‌లో ఉన్న వైసీపీ సభ్యులు తమ స్థానాలకు వెళ్లిపోయారు.)

( ఆ దశలో సభానాయకుడు మాట్లాడడానికి లేచినిలుచున్నారు.)

4.50 pm (37)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా మరలా నేను సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సభలో ప్రతీ ఒక్క సభ్యుడూ ఆలోచించాలి. ఆరోపణలు చేసినప్పుడు సాక్ష్యాధారాలుండాలి. లేకపోతే ఆరోపణలు చేసి మీరేమైనా చేసుకోండి అనడం కరెక్టు కాదు. నేను అందుకే మళ్లీ అడుగుతున్నాను. మొన్న ఇదే మాదిరిగా మేము రాజీపడ్డాం. ఎప్పుడైతే ఆరోపణలు చేశారో ఆరోజు సాక్ష్యాధారాలతో నిరూపించాలి లేదా యాక్షన్ తీసుకోవాలి. ఇప్పుడు మరలా ఆరోపణలు చేశారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. విష్ణుకుమార్ రాజు గారు కూడా చెప్పారు. నేను ఒక్కటే అడిగేది. సోలార్, విటిపిఎస్, కృష్ణపట్నం ప్లాంట్లలో రూ.7000 కోట్లు అవినీతి జరిగిందని

చెప్పారు. అది ప్రూవ్ కావాలి. తరువాతనే తదుపరి ఎజెండాకు వెళదాం. ప్రూవ్ కాకపోతే వాళ్లమీద యాక్షన్ తీసుకోవాలి. క్షమాపణ కాదు యాక్షన్ తీసుకోవాలి. ఇది జరగకపోతే ప్రతీరోజూ నా ఇష్ట ప్రకారం మాట్లాడతాను, 5 గంటలు మిమ్మల్ని తిడతాను, మీరేమైనా చేసుకోండి అనే పద్ధతి కరెక్టు కాదు.

ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్‌లో రూ.5000 కోట్లు కరప్షన్ అని చెప్పారు. ఇంత వరకు ఖర్చు పెట్టిందే రూ.2000 కోట్లు. వీళ్లకు గత 10 సంవత్సరాలుగా ఇన్సెంటివ్స్ ఇవ్వకపోతే అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిగా ఇన్సెంటివ్స్ అన్నీ పూర్తి చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది. గతంలో వాళ్లు చాలా చేశారు. నేను అందుకనే అడుగుతున్నాను. రూ.5000 కోట్లు అవినీతి జరిగిందని ఇష్టానుసారంగా ఏదంటే అది మాట్లాడుతున్నారు. నేను అందుకే అడుగుతున్నాను. ప్రూవ్ చేయమంటే ప్రూవ్ చేస్తాం. నేను దేనికైనా సరే సిద్ధంగా ఉన్నాను. నేను అడిగేది ఈ రెండు విషయాల్లో మాత్రమే. రూ.7000 కోట్లు అవినీతి జరిగిందన్నారు కాబట్టి అది నిరూపించిన తరువాత మాత్రమే తదుపరి ఎజెండాకు వెళ్లాలి. అది నిరూపించలేకపోతే....నేను వైఎస్ఆర్‌సీపీ సభ్యులందర్నీ అడుగుతున్నాను. మీ నాయకుడు చెప్పింది కరెక్ట్ అయితే మీరు, ఆ సాక్ష్యాధారాలు తీసుకు వచ్చి మీరన్నా ప్రొడ్యూస్ చేయండి. లేకపోతే ఎవరి దగ్గరైనా ఆధారాలుంటే ఇవ్వండి. మీరు ఏ ఆధారం చూపించినా యాక్షన్ తీసుకుంటాను. అంతేగానీ చెప్పేసి వెళ్లిపోవడానికి వీలు లేదు. అందుకే అధ్యక్షా, ఇది ప్రూవ్ కావాలి. ప్రూవ్ అయిన తరువాతనే తదుపరి ముందుకు వెళదాం.

(ఈ సందర్భంలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మరియు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడటానికి నిలుచున్నారు.)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకు లేకుండా)ః అధ్యక్షా, ఇది చాలా అన్యాయం.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ఏమీ అన్యాయం లేదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (మైకు లేకుండా)ః ఆయన (ముఖ్యమంత్రి గారినుద్దేశించి) మాట్లాడుతుంటే మీరు మైకు ఇస్తారు. మాకు మాత్రం మైకులు ఇవ్వరు.

MR.SPEAKER: Don't make such allegations. మీరు రెండున్నర గంటలు మాట్లాడిన తరువాత కూడా మీరు అట్లా మాట్లాడితే ఎలా? మీరు మాట్లాడేది చాలా అన్యాయం. దయచేసి కూర్చోండి. ప్లీజ్.....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, మళ్లీ ఏదో సెక్షన్లు పెట్టి మరలా సభ సాగకుండా ఇలాంటి కార్యక్రమాలు లేకుండా గౌరవ ముఖ్యమంత్రివర్యులు క్లియర్‌గా చెప్పారు. ప్రతిపక్షనేత జగన్మోహన్ రెడ్డి గారు ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణలు చేయడానికి ఆధారాలు లేకపోతే కనీసం క్షమాపణలైనా చెప్పాల్సిన బాధ్యత జగన్మోహన్ రెడ్డి గారి మీదుంది. లేకపోతే క్షమాపణలైనా చెప్పి సభ ముందుకు సాగేందుకు ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా,

MR.SPEAKER: Jagan Mohan Reddy Garu, before you go into the discussion on ‘No Confidence Motion, the question raised by the Leader of the House and the BJLP leader, first you have to answer that.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, నాకు ఆశ్చర్యంగా ఉంది. ఆ రెండు విషయాలు మాత్రమే ఏమి? మీ మీద 20 ఆరోపణలు..... ఆ 20 ఆరోపణల మీద మీకు దమ్ము, ధైర్యం ఉంటే సిబిఐ ఎంక్వైరీ చేయిద్దాం. రెడీనా అని అడుగుతున్నాను. మీరే ముద్దాయి అయినప్పుడు మీ చేతులతోనే ఎంక్వైరీ చేయించడం ధర్మమేనా అని అడుగుతున్నాను. (మైకు కట్ చేయబడింది.)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: నేను చెప్పింది అలాంటి ఎంక్వైరీలు ఉండకూడదనే ఈ ప్రభుత్వం చాలా......

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు.)

That is my character. మీనాన్న (ప్రతిపక్ష నాయకుడి నుద్దేశించి) బ్రతికున్నప్పుడు నామీద 26 కేసులు వేశారు. 10 సంవత్సరాలు 23 ఎంక్వైరీలు వేశారు. మీ తండ్రి ఏమీ చేయలేకపోయారు. ఫిర్యాదుదారులు 2004లో ఒక పిటీషన్ వేస్తే కోర్టు చేసిన కామెంటు ఇది. ఫిర్యాదుదారులు పదే పదే ఒకే రకమైన ఆరోపణలు చేస్తున్నారని అవే వాదనలు, అదే లాయర్లు అంటూ ఆ కేసులను తిరస్కరిస్తున్నాం, 1999 ఎన్నికల ముందు ఇవే కేసులు దాఖలు చేసి ఎన్నికల తరువాత ఉపసంహరించుకున్నారని 2000 ఎన్నికల ముందు ఇలాగే చేశారని

వ్యాఖ్యానించింది. 1999-2004 మధ్య వారు ఈ అభియోగాలపై ఏ సంస్థను అప్రోచ్ కాలేదంటూ వారు వీటిపై రెస్పాండెంట్ నోటీసు కూడా ఇవ్వలేదని ఆరోజు కోర్టులో డిస్మిస్ చేశారు.

ఇంకొక కేసులో ఆరోజు మీనాన్న సుప్రీంకోర్టుకు వరకు వెళ్లాడు. ఆరోజు కోర్టు చెప్పిన విషయం ఏమిటంటే వికెట్లు లేని పిచ్ మీద బంతివేసిన పిటీషన్‌దారుడు అంపైర్‌కు అప్పీలు చేసి మూడవ అంపైర్‌ను నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నారు. అంటే వికెట్ లేని పిచ్ మీద బంతి వేసిన పిటీషన్‌దారుడు. అంపైర్‌కు అంటే ఏసిబి జడ్జికి అప్పీల్ చేసి ఏసీబీ కోర్టు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. ఇక్కడ బ్యాట్స్‌మెన్ కూడా లేకపోవడం విశేషం. అంటే బ్యాట్స్‌మెన్ కూడా లేకుండా బంతేసి యాక్షన్ తీసుకోమన్నారని సుప్రీంకోర్టు చెప్పింది. మీరు పెట్టిన కేసులకు సుప్రీం కోర్టు ఆ విధంగా చెప్పింది. మీరు 26 కేసులు కాదు 100 కేసులు పెట్టినా మేము సిద్ధంగా ఉన్నాం. మీలాంటి దుర్మార్గులు ఉన్నారు. ఆ దుర్మార్గుల నుంచి రాష్ట్రాన్ని కాపాడటానికి నాకు ఓట్లేసి నిన్ను చిత్తు చిత్తుగా ఓడించి అక్కడ కూర్చోబెట్టారు. అధ్యక్షా, చాలా కేసులు చెప్పారు. అవన్నీ అవాస్తవాలు. రాజధానిలో అవినీతి లక్ష కోట్ల రూపాయలా? అధ్యక్షా, ఎక్కడకి పోతున్నారు? అందుకనే మీ పేపరు మీద కేసులు పెట్టాం. ఎవరైతే దానిమీద మాట్లాడుతారో వాళ్ల మీద కూడా కేసులు పెడతాం. సాక్ష్యాధారాలు చూపిస్తే యాక్షన్ తీసుకుంటాం. తప్పుడు ఆరోపణలు చేస్తే వాళ్లను కూడా కఠినంగా శిక్షిస్తాం. దాంట్లో సందేహం లేదు.

రూ.2000 కోట్లు సబ్సిడీ ఇస్తే ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్‌లో రూ.5000 కోట్లు అవినీతి అని చెబుతున్నారు. ఇసుక మేము చేస్తే రూ.2000 కోట్ల అవినీతి అంటున్నారు. ఎక్కడకు పోతున్నారు? నేను అందుకే అడుగుతున్నాను. మీరు చేసిన తప్పుడు విధానాల వల్ల ఆరోజు సాగునీటి ప్రాజెక్టులు జల యజ్ఞమని, ధన యజ్ఞం చేసి ఇష్టానుసారంగా దోచుకున్నారు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. దీనికి మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చారు. ఆ డబ్బులన్నీ మీ సొంత ఖజానాకు వచ్చాయి. అందుకే వాళ్లు పనులు చేయకపోతే నేను ఒక నిర్ణయం చేసి అన్నీ పేపర్లు రిలీజ్ చేశాం. చర్చ చేశాం. ఆ ప్రాజెక్టులు పూర్తి చేయడం కోసం ముందుకు పోయాం. మీరు అన్నీ ఆరోపణలు చేశారు. ఇప్పుడు నేను ఒకటే అడుగుతున్నాను. మళ్లీ మళ్లీ వేరే విషయాలు మాట్లాడి తప్పించుకోవడానికి ప్రయత్నం చేయవద్దు. ఏ విషయాలైతే మీరు చెప్పారో ఆ విషయాల మీద స్టాండ్ కావాలి. ఈ రెండు ఆరోపణల మీద మీరు ప్రూవ్ చేయండి. దేనికైనా సిద్ధం. ప్రూవ్ చేయలేకపోతే సభ ముందుకు పోవడానికి వీలులేదు. నేను మళ్లీ మళ్లీ చెబుతున్నాను. మీరు చెప్పినవన్నీ అసత్య ఆరోపణలే. అవినీతి మీ జీవితంలో భాగం. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి. ఈ ప్రభుత్వం నీతి, నిజాయితీగా ఉంటూ, నేను

అవినీతిపరుల పట్ల చండశాసనుడిగా ఉంటాను తప్ప వదిలిపెట్టే సమస్యే లేదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. అట్లాగని మీరు అడ్డుపడి ఈ ప్రాజెక్టులు నిలిపేయాలనుకుంటే మీ తరం కాదు. ఒకటే చెబుతున్నాను. ప్రజా సంక్షేమం కోసం, ప్రజల అభివృద్ధి కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ ముందుకు పోతాం తప్ప వెనక్కుపోయే సమస్యే లేదు. నేను మరలా డిమాండ్ చేస్తున్నాను. ఈ రెండు మీరు నిరూపించండి. మిగిలిన విషయాల్లో సాక్ష్యాధారాలు ఉంటే మీరు తీసుకు రండి. నేను యాక్షన్ తీసుకుంటాను. ఏదీ కూడా సాక్ష్యాధారం లేకుండా ఇష్టానుసారం ఆరోపణలు చేయడం మంచిది కాదు. ఇది హుందాతనం కాదు. చట్టంలో, ఈ శాసనసభలో ఇలాంటి ఆరోపణలు చేయడం శాసనసభకే కళంకం. అది మంచిది కాదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు కళ్ళు ఇలా పెద్దవిగా చేసి ఇలా ఇలా.... (చేతులు చూపిస్తూ) మాట్లాడుతూ ఎవరినైనా బెదిరించొచ్చు అనుకుంటున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. 20 ఆరోపణలకు సంబంధించి సిబిఐ చేత ఎంక్వైరీకి దమ్ము, ధైర్యం ఉందా అని నేనడుగుతున్నాను. ఆ దమ్ము, ధైర్యం చంద్రబాబు నాయుడు గారికి లేదు అన్న సంగతి బాగా తెలుసు.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు.)

నిన్న రాజధాని భూముల విషయంలో కూడా ఇదే సిబిఐ ఎంక్వైరీ అడిగాం, దానికి దమ్ము, ధైర్యం లేదు. 2006లో ఇదే శాసనసభలో మీరు ఇక్కడ ఉండి రాజశేఖర్ రెడ్డి గారి మీద అవుటర్ రింగు రోడ్డుకి సంబంధించి ఆరోపణ చేస్తే రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండి సిబిఐ చేత ఎంక్వైరీకి సరే అన్నారు. అది రాజశేఖర్ రెడ్డి గారి గొప్పతనం.

5.00 PM (38)

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ః అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ఇలా ఇలా అని కళ్లు పెద్దవిగా చేసి ఎవరినైనా బెదిరించొచ్చని అనుకుంటున్నాడు. నేను ఒక్కటే అడుగుతున్నాను. 20 ఆరోపణలు.. సీబీఐ చేత ఎంక్వైరీకి దమ్మూ ధైర్యం ఉందా అని అడుగుతున్నాను.

(అంతరాయం)

ఆ దమ్ము ధైర్యం చంద్రబాబు గారికి లేదన్న సంగతి నాకు బాగా తెలుసు. నిన్న రాజధాని భూముల విషయంలో కూడా ఇదే సీబీఐ ఎంక్వైరీని అడిగాం. ఆ దమ్ము ధైర్యం లేదు. ఇదే విషయం మళ్లీ చెప్పాం. 2006లో ఇదే శాసనసభలో మీరు అపొజిషన్ లీడర్‌గా ఉండి రాజశేఖరరెడ్డి గారి మీద అవుటర్ రింగురోడ్డు మీద ఆరోపణలు చేస్తే రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండి సీబీఐ చేత ఎంక్వైరీకి సరే అన్నాడు. అది రాజశేఖరరెడ్డి గారి గొప్పతనం. మీరిక్కడ ముఖ్యమంత్రిగా ఉండి మీ మీద ఆరోపణలు వస్తుంటే మీరే దోషిగా ఉన్నప్పుడు, మీరే Insider tradingకి పాల్పడినప్పుడు మీ మీద 20 రకాల ఆరోపణలు ఉన్నప్పుడు సీబీఐ చేత ఎంక్వైరీకి ఎందుకు మీరు వెనుకాడుతున్నారు? (మైక్ కట్ అయ్యింది.)

(ఈ దశలో అధికార పార్టీ సభ్యులు వారి స్థానాల్లో నిలబడి అభ్యంతరాలను వ్యక్తం చేయసాగారు.)

MR.SPEAKER: Now, the House stands adjourned for ten minutes.

**(The House then adjourned at 5.02 p.m. for ten minutes).**

6-10 PM (39)

## ( విరామానంతరం సభ రాత్రి గం. 6.18 ని.లకు మరల సమావేశమైనది. గౌరవ సభాపతి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

MR SPEAKER: Yes, Minister for Legislative Affairs..............

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ నో కాన్ఫిడెన్స్ మోషన్ డిబేట్‌లో ప్రతిపక్షనాయకులు ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రి గారి మీద కొన్ని అలిగేషన్స్ చేశారు. మినిస్టర్స్ మీద కూడా కొన్ని అలిగేషన్స్ చేశారు. చాలా డిపార్ట్‌మెంట్స్ పైన అదేదో లిస్ట్ కూడా ఆయన చదివారు. వాళ్ల పేపర్లల్లో కూడా వ్రాసుకున్నారు. అవే విషయాలను మళ్లీ ఇక్కడ అలిగేషన్స్ కూడా చేశారు. అయితే, prima facie కింద ఇక్కడ మనకు ఎవిడెన్స్‌కు కావలసినటువంటి ఆధారాలు సమర్పించాల్సిన అవసరం ఉంటుంది. వాళ్లు కేవలం డిమాండ్ చేస్తున్నారు. ఊరికే అలిగేషన్స్ పెడుతున్నారు. అలిగేషన్స్ పెట్టేసి వెళ్లిపోతున్నారు. గవర్నమెంట్‌ను ఏదో ఒక రకంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నాన్ని గౌరవ ప్రతిపక్షనాయకులు చేస్తున్నారు. రాష్ట్రంలో ఇక్కడేదో జరుగుతోందనేది క్రియేట్ చేయడానికి, confusion create

చేయడానికి, డెవలప్‌మెంట్‌ను ఆపడానికి, డెవలప్‌మెంట్ ఆగిపోవడానికి, అదే విధంగా ఏం జరగకుండా ఉండటానికి గాను చేసే ఉద్దేశంతో అలిగేషన్స్ పెట్టినప్పుడు, ముఖ్యమంత్రి గారు ఛాలెంజ్ చేశారు. అదే విధంగా మంత్రులు కూడా ఛాలెంజ్ వేశారు. అలా ఛాలెంజ్ చేసినప్పుడు, అలిగేషన్స్ ఎవరైతే చేశారో వాళ్లు ఈ యొక్క అలిగేషన్స్‌కు సంబంధించిన evidence prima facie కింద చెప్పవల్సినటువంటి అవసరం ఉంది. అదే విధంగా ఇక్కడ చూపించవల్సినటువంటి అవసరం కూడా ఉంది. ఆ విషయం మన కౌల్ అండ్ షక్ధర్ పుస్తకం నందు గానీ, మన రూల్స్‌లో గానీ చూసినట్లైతే, ఎవరైనా అలిగేషన్ పెట్టేటప్పుడు, ఆ అలిగేషన్‌కు సంబంధించిన బేసిక్ ఎవిడెన్స్‌తో పెట్టవల్సినటువంటి అవసరం ఉంటుంది. అటువంటిదేమి లేకుండా ఊరికె గాలిలో అలిగేషన్స్ పెట్టేసి వాళ్లే తుడుపుకుంటారనే లైన్‌లో పోతూ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని అడ్డుకోవాలనే దురుద్దేశం వాళ్లలో స్పష్టంగా కనపడుతూ ఉంది.

**6.20 PM (40)**

ముఖ్యమంత్రిగారు, మంత్రులు ఆరోపణలపై ఛాలెంజ్ చేశారు. చేసినప్పుడు ఆరోపణలు చేసినటువంటి వారు ఆరోపణలకు సంబంధించి ఎవిడెన్స్ చెప్పవలసిన అవసరం ఉంది, ఇక్కడ చూపించాల్సిన అవసరం ఉంటుంది. అది మన Kaul and Shakdher లో కాని, రూల్స్‌లో కాని చూసినప్పుడు ఎవరైనా ఆరోపణలు చేసేటప్పుడు ఆరోపణలు వాటి మూలాల (బేసిక్) తో సహా బయట పెట్టాల్సిన అవసరం ఉంటుంది. అటువంటిది ఏమీ లేకుండా ఊరకనే గాలిలో ఆరోపణలు చేసి, వాళ్లే దులుపుకుంటారనే ధోరణిలో పోతే జరుగుతున్న ఆభివృద్ధిని ఆపాలనే దురుద్దేశం ఉన్నట్లుంది. ప్రభుత్వంపై బురద చల్లాలనే ప్రయత్నం చేయడం మంచిది కాదు. మీదగ్గర నిజంగా రుజువులు ఉంటే సభలో చూపించండి చూద్దాం. చూపించిన తరువాత మీరు చేసిన ఆరోపణలకు సంబంధం ఉందా, వాటిక విలువ ఉందా అనేది గౌరవ సభ్యులందరూ చూస్తారు. అంతేకానీ ఏమీ లేకుండా ఊరికే చెప్పేస్తే కాదు. మొన్న కూడా ఇదే జరిగింది, సభ జరుగకుండా అడ్డుకోవడం ఆ తరువాత వెళ్లిపోవడం.

ఈరోజు కూడా అదే జరుగుతోంది, రేపు కూడా ఇదే జరుగుతుంది. ప్రతిపక్ష నాయకునికి ఏమీలేదు, ఆయన కేసుల్లో ఇరుకున్నారు, నేను బరద చల్లుకొని ఉన్నాను, ఎదుటి వారిపై బరద చల్లాలి అనుకుంటున్నారు. ఆయనపై ఉన్న కేసులు చాలా వరకు సీబిఐ వద్ద కానీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వద్ద కానీ ప్రూవ్ అయ్యాయి, ఛార్జ్‌షీట్లు కూడా పడ్డాయి, జైలుకు కూడా వెళ్లారు, ఇదంతా మనకు తెలిసినటువంటి పరిస్థితే. అదే పరిస్థితిలో మిగతా వాళ్లు కూడా ఉంటారని అనుకోవడం అపోహ, అది తప్పు కూడా. మీదగ్గర రుజువులు ఉంటే సభ ముందు పెట్టండి చూస్తారు. చూసిన తరువాత ఏం చేయాలనేది సభ ఆలోచిస్తుంది. అంతే

కాని ఎవిడెన్స్ పెట్టకుండా ఊరికే బురద చల్లేసి వెళ్లిపోదామంటే పార్లమెంటరీ సంప్రదాయాలకు వ్యతిరేకం.

ఏదైతే ముఖ్యమంత్రి గారు ఛాలెంజ్ చేశారో ఆ ఛాలెంజ్ చాలా ముఖ్యమైన విషయం. గతంలో కూడా ఛాలెంజ్ చేశారు అప్పుడు కూడా మీరు తప్పించుకు పోయారు. తప్పించుకు పోవడమే కాకుండా మళ్లీ పేపర్‌లో రాసుకున్నారు. మళ్లీ ఈరోజు అదే విషయంపై ఛాలెంజ్ చేశారు, ఐదు ఆరు విషయాలు చెప్పారు. అందులో రెండు విషయాలపై ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. కనీసం ఆ రెండింటికి మీరు రుజువులు చూపించండి. అవి చూపించిన తరువాత మిగతావాటిపై మాట్లాడటానికి అవకాశం ఉంటుది. అంతేకాని మీరేమి రుజువులు చూపించకుండా మేము చెప్పేది చెప్తాం, మేము బురద చల్లుతాం, ఆరోపణలు చేస్తాం, కావాలంటే బురదను కడుక్కోండి అనే రీతిలో ఈ సభ జరుగటానికి వీలు లేదు.

ప్రతిపక్ష నాయకులను రిక్వెస్ట్ చేస్తున్నాం, ముఖ్యమంత్రి గారు ఏదైతే రెండు కేసులు చెప్పారో ఆ రెండు కేసులకు సంబంధించిన సమాచారం సభముందుంచండి అప్పుడే శాసనసభ తదుపరి చర్చ జరిగితే బాగుంటుంది. అలాగే ప్రతిపక్ష నాయకుల్ని వదలిపెడితే అందరిమీద, మీమీద కూడా బురద చల్లుతున్నారు. కోర్టులమీద బురద చల్లుతారు, రాజకీయ నాయకులమీద బురద చల్లుతారు. ఆయనంటే నిండా మునిగిపోయి ఉన్నారు కాబట్టి మిగతా వాళ్లందరూ అదే పరిస్థితిలో ఉన్నారని భావించడం తప్పు, అది కరెక్ట్ కాదు. నిజంగా మీ దగ్గర రుజువుల రికార్డులుంటే సభముందు పెట్టండి పెట్టిన తరువాత మిగతా విషయాలు మాట్లాడుదాం.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. ప్రతిపక్ష నాయకుని దగ్గర ఏవైతే ఆధారాలున్నాయో ఆ ఆధారాలు ఇవ్వమని చెప్పడం జరిగింది. ప్రతి దానికి కూడా ఆధారాలు ఏవైతే వారి దగ్గర ఉన్నాయో ఆ ఆధారాలు చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు నాకు తెలియడం లేదు. వారి దగ్గర ఏవైనా ఆధారాలు ఉంటే సభ ముందు ఉంచితే సభలో కూడా వాటిపై చర్చించవచ్చు, అందులో తప్పేమీ లేదు.

ప్రతిసారీ సీబిఐ ఎంక్వయిరీ వెయ్యండి, అంటూ సభలో మాట్లాడటం చాలా దురదృష్టకరం. మనం విడిపోయిన రాష్ట్రంలో మన రాష్ట్రాభివృద్ధికి పాటుపడటానికి కావాల్సిన విధంగా మాట్లాడాలి, ఈ సభ ద్వారా ప్రతి ఒక్కరికీ మనం సందేశాన్ని పంపిస్తున్నాం.

దీనిలో భాగంగా ఏదో పెద్ద కుంభకోణాలు జరిగిపోతున్నాయి, ఈరాష్ట్రంలో అంతా అవినీతి మయం అయిపోయింది అంతా అరాచకం జరిగిపోతుంది అనే భావన సృష్టించడం మంచిపని కాదు. ప్రజల, రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడుతున్నాను. రాజకీయం వేరు, రాష్ట్రాభివృద్ధి వేరు. రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నేను మాట్లాడుతున్నాను. సీబీఐ ఎంక్వయిరీ వేయమని పదేపదే కోరడాన్ని భారతీయ జనతా పార్టీ తరఫున నేను వ్యతిరేకిస్తున్నాను. ఆధారాలుంటే బయటపెట్టమని ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు, అధికారికంగా రాష్ట్రంలో చెప్పగలిగే వారు అంతకంటే ఎవరున్నారు కేవలం గౌరవ ముఖ్యమంత్రిగారే చెప్పారు. ఆవిషయాన్ని వారు వినకుండా ఏమీ లేకుండా ఊరకే మాట్లాడం అనేది ప్రతిపక్ష నేతకు అంత హుందాతనంగా లేదు. తమద్వారా ప్రతిపక్ష నాయకులను కోరుకునేదేమంటే మీరు చేసే ఆరోపణలపై మీ వద్ధ సాక్ష్యాధారాలు ఉంటే ఇవ్వండి లేకపోతే బేషరతుగా క్షమాపణలు చెప్పి సభను కొనసాగించడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీధర్‌రెడ్డి గారూ..

శ్రీ కె. శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు రూరల్): అధ్యక్షా దాదాపు నాలుగు గంటల నుండి అసెంబ్లీలో సాగే చర్చ చూస్తుంటే నాకు ఒక అనుమానం వస్తుంది. తెలుగుదేశం పార్టీ ఇక్కడ అధికారపార్టీ. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి. కానీ అధికార తెలుగుదేశం పార్టీ మంత్రుల సభ్యుల వాదోపవాదాలు చూస్తుంటే అధికారపార్టీ సభ్యులు తాము అధికారంలో లేమని, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా లేరని, ముఖ్యమంత్రిగా రాజశేఖరరెడ్డి గారో, జగన్మోహన్‌రెడ్డి గారో ఉన్నారని భావిస్తూ మాట్లాడినట్లుంది.

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం సభ్యులు శ్రీ బొండా ఉమామహేశ్వరరావు, మున్సిపల్ శాఖా మంత్రి వర్యులు శ్రీ పి.నారాయణ, సభ్యులు శ్రీ వి. రామకృష్ణ తమ స్థానం నుండి లేచారు. )

అధ్యక్షా తమద్వారా ముఖ్యమంత్రిగారికి విన్నపం, వారు అపార అనుభవజ్ఞులు, పది సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా ఈరాష్ట్ర రాజకీయాలలో పనిచేసిన సీనియర్. నేను కొత్తగా ఎన్నిక కాబడి మొదటి సారిగా వచ్చిన శాసనసభ్యుడను. సాధారణ శాసనసభ్యునిగా నేను గౌరవ ముఖ్యమంత్రిగారిపై సవాలు విసరడమనేది గౌరవం కాదు. దానిని ఎవరూ అంగీకరించరు. అందుకే రెండు చేతులు జోడించి ముఖ్యమంత్రిగారిని సవినయంగా కోరేది ఒకటే. ముఖ్యమంత్రిగారూ, ఈ రాష్ట్ర రాజకీయాల్లో మీరెంతో సీనియర్. దేనికైనా మీరు

సై అంటారు, రాష్ట్ర రాజధాని భూ దందాపై వచ్చిన అవినీతి ఆరోపణల మీద విచారణకు సై ఎందుకు ముఖ్యమంత్రి గారూ, దీని వెనకున్న చిదంబర రహస్యమేమిటి? ఏదిమాట్లాడినా సై అనే మీరు ఈ విచారణకు నై అని ఎందుకు అంటున్నారు?

సాక్ష్యాధారాలు, సాక్ష్యాధారాలు, సాక్ష్యాధారాలు.. డాక్యుమెంటరీ ఎవిడెన్స్, అమెరికా రష్యా, చైనా, దేశాల్లో ఉండే డాక్యుమెంట్స్ కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రాజధాని భూముల దందాలో ఏదైతే రాజధాని ప్రాంతంలో భూములు సేకరించారో, సేకరించబోతున్నారో, ఆప్రాంతంలోనే కాదు ఏదైతే అగ్రికల్చరల్ జోన్ వ్యవసాయం మాత్రమే చేయాలి అని ప్రకటించబోయే ప్రాంతంలోనే కాదు ఈ రెండూ కాకుండా ఎక్కడైతే తక్షణం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవచ్చు అని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయబోయిందో ఆ జారీచేసే కొద్ది రోజుల ముందే రాజధాని ప్రాంతంలో అనేకమంది ముఖ్యమంత్రి గారి అత్యంత సన్నిహితులు, మంత్రుల కుటుంబ సభ్యులు, ఎంఎల్ఏల బిడ్డలు భూములు కొన్నారు.అలా కొన్న తరువాత భూములు కొంటే తప్పేముంది అని మీరు మాట్లాడిన తరువాత మేము చెప్పేది నిజమా ?

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం. ఈదశలో మైక్ కట్‌చేయబడింది. ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి తమ స్థానం నుండి లేచారు. అధికారపక్ష సభ్యులు శ్రీ కె.రామకృష్ణ మరియు కొంతమంది తమ స్థానాల నుండి లేచారు. అదే సమయంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ పి.అనిల్ కుమార్ మరికొందరు సభ్యులు తమ స్థానాల నుండి లేచారు. )

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది. )

శ్రీ కె. శ్రీధర్ రెడ్డి : అధ్యక్షా ముఖ్యమంత్రి గారికి రెండు చేతులు జోడించి సవినయంగా అభ్యర్థించేది ఒక్కటే ముఖ్యమంత్రి గారూ, మేము కొన్ని ఆధారాలతో కూడిన రిజి స్టర్డ్ డాక్యుమెంట్స్‌తో ఆరోపణలు చేస్తున్నాం మీరు కాదు అంటున్నారు. ఈ రాష్ట్ర ప్రజలకు ఒక స్పష్టత రావాలంటే ఈ ఆరోపణలమీద, ఈ రాష్ట్ర సీనియర్ మరియు అపార అనుభవజ్ఞులుగా ఉన్న ముఖ్యమంత్రి గారు ఒక జుడిషియల్ ఎంక్వయిరీ కాని, సీబిఐ ఎంక్వయిరీ కాని వేయడానికి మీరు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు? మీరు కడిగిన ముత్యం అయితే, మీరు నిర్దోషులు అయితే మీరు విచారణకు మీరు వెనుకడుగు వేస్తున్నారు ? దయచేసి ముఖ్యమంత్రిగారు...

మిస్టర్ స్పీకర్ : బొండా ఉమా గారూ.. ఒక్క నిమిషం..

(ఈ సందర్భంలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వాల్సిందిగా కోరుతూ ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు శ్రీ వై.రామకృష్ణుడు  తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు. )

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, This House is run by the Practice and Procedure of Parliament and Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly. Under Rule-320, సభలో ఆరోపణలు ఎవరన్నా చేయాలనుకున్నప్పుడు దాని బేసిక్ సమాచారం కూడా ఉండాలి. In Page No.962 of Kaul & Shakdher, చివరి పేరాలో "A Member has to be careful while making an allegation. He has to satisfy himself that the source is reliable and allegation is based on facts. In effect, he is required to make Prima Facie investigation into the matter before he writes to the speaker or the Minister, and more so before he speaks in the House. A notice relating to an allegation based on news paper reports  అంటే వాళ్ల పేపర్ రిపోర్టులే అధ్యక్షా, is not allowed unless the Member tabling it gives the Speaker substantial proof that the allegation has some factual basis." It is very clear అధ్యక్షా.

6.30 pm (41)

మేము అడిగేది గౌరవ సభ్యులు చెప్పొచ్చు. మేము అడిగేది ఒక్కటే ఒక్కటి అడుగుతున్నాము. ఎందుచేతంటే రూల్ 320 కింద ఆయన అలిగేషన్ చేయాలంటే ముందు నోటీసు ఇచ్చి ఉండాలి.  నోటీసుతోపాటు some facts కూడా ఇచ్చి ఉండాలి.  అదేమీ ఇవ్వలేదు, ఓకే పాస్ ఆన్ అయ్యింది.  ఇక్కడ " కౌల్ అండ్ షక్దర్" లో కూడా చాలా స్పెసిఫిక్‌గా లోక్‌సభ రూలింగ్స్ ఉన్నాయి. ఈ ప్రకారంగా చేయమంటున్నాం.  అందుకనే మీదగ్గర ఏమైనా సమాచారం ఉంటే, ఆ సమాచారం పంపించండి.  ఆ సమాచారంలో ఎంత నిజం ఉందనేది ఒకటి. రెండవదేమంటే, న్యూస్‌పేపర్‌ను బేస్ చేసుకొని అలిగేషన్ చేయవద్దని చాలా క్లియర్‌గా ఉంది.  ఆ న్యూస్ పేపర్ కూడా ఎవరిది? వారిదే ఆ న్యూస్ పేపర్. రేపు న్యూస్ పేపర్లో రాయించుకోవడం, మరుసటి రోజున అలిగేషన్ చేయడం, మళ్లీ రాయించుకోవడం, మళ్లీ అలిగేషన్ చేయడం. అందుచేత it is a baseless allegation.  (ప్రతిపక్షంచే అభ్యంతరం) ప్లీజ్, మీరు మాట్లాడుతున్నప్పుడు నేను మాట్లాడలేదు.  ఇది బేస్‌లెస్ అలిగేషన్ కాబట్టి, బేస్ చూపించమని అడుగుతున్నాం. దీంట్లో తప్పేమీ లేదు. మీరు బేస్ చూపించండి, facts, prima facie ఏవన్నా ఉందో లేదో చూపించండి.  చూపించిన తర్వాత మీరు మాట్లాడుకోవచ్చు.

రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం గురించి మేం మాట్లాడుతున్నామని గౌరవ సభ్యులు రెండవ ఇష్యూ లేవనెత్తారు. అవును, రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా దోచేసిన వారు జగన్మోహన్‌రెడ్డిగారు. అందుచేత తండ్రీ కొడుకులు ఇద్దరూ కలిపి దోచేశారు కాబట్టే ఈరోజు మేము అధికారంలోకి వచ్చిన తర్వాత చేశాము. ఆ దోపిడీ మీదే CBI enquiry జరిగింది. ఆ దోపిడీ మీదే కోర్టు జడ్జిమెంట్‌లున్నాయి. అందుచేత ఆ దోపిడీ మీదే ఈనాడు ఆయన జైలుకి వెళ్తున్నారు. అందుచేత ఆ దోపిడీ జరిగిన పీరియడ్‌లో తండ్రీ కొడుకులు ఇద్దరూ చేసిన అవకతవకల మీద మేము మాట్లాడతాం. We have got every right because we were in the Opposition. When we were opposition, we have also printed one book. ఆ బుక్‌ను బేస్ చేసుకునే CBI Enquiry వేయడం జరిగింది. CBI Enquiry లో, ED Enquiry లో ప్రూవ్ అవుతున్నాయి. అందుచేత మీ చరిత్ర అది. మేము స్వచ్ఛమైన రాజకీయాలు చేస్తున్నాము కాబట్టి స్వచ్ఛమైన పరిపాలన చేస్తున్నాము కాబట్టి, మీరు waste less allegations పెడుతున్నారు కాబట్టి, ఆ allegation కి supporting ఏమైనా ఉందా అని అడుగుతున్నాం, మీ పేపర్ కాదు మేం అడిగేది. మీ దగ్గర ఏమైనా ఉందా? మీదగ్గర ఏదైనా ఉంటే చెప్పండి, చెప్పి మీరు అలిగేషన్ పెట్టండి. దానిమీద ఏం చేయాలనేది ప్రభుత్వం ఆలోచిస్తుంది.

మిస్టర్ స్పీకర్: బొండా ఉమా మహేశ్వరరావు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మైకు లేకుండా నిజంగా ఇది కరెక్ట్ కాదు, తాను Leader of Opposition అని, అధికారపార్టీ వాళ్లకే మైకు ఇస్తున్నారని తనపై ఆరోపణలు చేయిస్తున్నారని, ఇది అన్యాయం కాదా అని అన్నారు.)

(ప్రతిపక్ష సభ్యులు తమ సీట్లలో లేచి పోడియం వద్దకు మరియు వెల్‌లోకి వచ్చి తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని, ఎన్‌టిఆర్ గారే చెప్పారు చంద్రబాబు ఎంతటి అవినీతిపరుడో అని, అధికార పక్షం షేమ్‌షేమ్ అని, మాకు మైకు ఇవ్వండి మేమూ చెబుతాం అని, ఏమి మట్లాడుతున్నారు సార్ అని, వాళ్లకు మైకు కట్ చేయరు ఎందుకు అని, అధ్యక్షా, బూతుల పంచాయతీ ఏమిటి సార్ అని, సభ్యులు శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు పోడియం వద్ద నిలబడి ప్లీజ్ సర్ మైకు ఇవ్వండని అన్నారు.)

శ్రీ బొండా ఉమా మహేశ్వరరావు: అధ్యక్షా..... జగన్మోహన్‌రెడ్డిగారూ, అందరూ కూర్చోండి.

MR SPEAKER: Please be seated..

శ్రీ బొండా ఉమా మహేశ్వరరావుః అధ్యక్షా, ఈరోజు ఈ సభ ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడు చాలా నిరాధారమైనటువంటి ఆరోపణలను ఈ ప్రభుత్వం మీద చేస్తూ, తనకున్న బురదను ప్రభుత్వానికి అంటించాలని కృషి చేస్తూ ఉన్నాడు. ఒకరకంగా కాదు, నిరంతరం తన సాక్షి పత్రిక ద్వారా, సాక్షి ఛానల్ ద్వారా నిరంతరం ఈ ప్రభుత్వం మీద బురద జల్లాలని ఎన్నో రోజులుగా ట్రై చేసున్నాడు.

(ఈ సందర్భంలో వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు "చంద్రబాబు దొంగబాబు" అని నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః (వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) దయచేసి కూర్చోండి. He will not get mike. మీరిట్లాగే ప్రవర్తిసే మీకు మైకు రాదు. దయచేసి కూర్చోండి. మీరు కొంచెం ప్రవర్తన మార్చుకోవాలి. పద్ధతి నేర్చుకోవాలి. హౌస్‌లో ఎట్లా ఉండాలో నేర్చుకోవాలి. మీ ఇష్టమొచ్చినట్లు బిహేవ్ చేస్తే కుదర్దు. ఇది మంచిది కాదు. It is not good on your part. Please go back to your seats. మీరు మీ సీట్లలో కూర్చునేంతవరకూ మీకే అవకాశమూ రాదు. మీ ప్రవర్తన సరికాదు. I request you to please go back to your seats.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అభ్యంతరం)

శ్రీ బొండా ఉమా మహేశ్వరరావుః అధ్యక్షా, ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ ఉంది. ఈ రాష్ట్ర అభివృద్ధిని, బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బకొట్టేందుకు ఒక పథకం ప్రకారం ఈ ప్రభుత్వం మీద తనకున్న బురదను ఈ ప్రభుత్వం మీద, ఈ ప్రభుత్వంలో ఉన్న మంత్రులమీద, ఎమ్మెల్యేల మీద జల్లటానికి నిరంతరం జగన్మోహన్‌రెడ్డిగారు కృషి చేస్తున్నారు.

అధ్యక్షా, ఇవాళ వాళ్లు స్కాంల మీద మాట్లాడుతున్నారు. ఇవాల స్కాం అయినా సరే సాక్షి పత్రికలో గాని, వీళ్లు మాట్లాడిన స్కాంల మీద మేము అనేకసార్లు విజ్ఞప్తి చేశాము. సాక్షాత్తూ మా గౌరవ ముఖ్యమంత్రిగారు అడిగారు. ఈ సభకు మీదగ్గర ఉన్న చిన్న ఆధారమైనా సరే ఈ ప్రభుత్వానికి గానీ, మీ ముందు గానీ, ఈ శాసనసభ ముందు పెట్టమని అనేకసార్లు కోరాము. కానీ సాక్షి పత్రికలో రూ.1,35,000 కోట్లు అవినీతి జరిగిందని ప్రచురించారు.

అంతేకాదు, గతంలో వీళ్ల విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులు గానీ, జగన్మోహన్‌రెడ్డిగారి మీద 11 కేసుల మీద విచారణ జరుగుతున్న విషయం గాని, సుప్రీంకోర్టు

వీళ్లమీద మాట్లాడిన విషయాలు గానీ మనం ఒక్కసారి ఆలోచించవలసిన అవసరముంది. గతంలో జరిగిన కుంభకోణాల మీద సుప్రీం కోర్టే ఆశ్చర్యపోయింది. సుప్రీం కోర్టు చాలా క్లారిటీతో ఒక స్పష్టమైన మాట కూడా మాట్లాడింది. మనిషిని చంపిన ***కన్నా ఆర్థిక నేరస్తుడు ఈ దేశానికి అత్యంత ప్రమాదకరం, ఒక ఆర్థిక *** ఈ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని చెప్పి సాక్షాత్తూ సుప్రీం కోర్టు ఆరోజు మాట్లాడిన మాట గుర్తు చేస్తున్నాను.

MR SPEAKER: Please conclude..

శ్రీ బొండా ఉమా మహేశ్వరరావుః అధ్యక్షా, అంతేకాదు, ప్రతిపక్ష సభ్యులు చాలా విషయాలు మాట్లాడుతున్నారు. ఇవాళ కొత్త కొత్త టెక్నిక్స్, పత్రికలను పెట్టుకుని, పారిశ్రామిక వేత్తలను బ్లాక్‌మెయిల్ చేస్తూ, పారిశ్రామిక వేత్తల మీద ఒక కథనం ఇప్పిస్తూ, వాళ్లని వెనుకకు పిలిపించుకుని, మొన్నటికి మొన్న ఒక బాక్సైట్ కాంట్రాక్టర్‌ని ఇంటికి పిలిపించుకుని జగన్మోహన్‌రెడ్డిగారు రూ.50 కోట్లు అడిగారు. అది వాస్తవమా లేదా? పెన్నా ప్రతాప్‌రెడ్డిని నువ్వు ఇంటికి పిలిపించావా లేదా అని కూడా జగన్మోహన్‌రెడ్డిగారు ఈ సభ ముందు చెప్పాలి.

MR SPEAKER: Please...

శ్రీ బొండా ఉమా మహేశ్వరరావుః ఒక్క నిమిషం అధ్యక్షా, ఇవాళ ఈ ప్రభుత్వం మీద ఏడెనిమిది అభియోగాలు చేశారు.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

శ్రీ బొండా ఉమా మహేశ్వరరావుః ఇవాళ గౌరవ ముఖ్యమంత్రిగారు స్పష్టంగా వాళ్లకొక సవాలు విసిరారు. ఇవాళ జగన్మోహన్‌రెడ్డిగారు ఈ ప్రభుత్వం మీద ఏవైతే ఆయన అలిగేషన్స్ త్రివేణీ కాంట్రాక్టు మీద గానీ, జెనోకో మీద గానీ, కృష్ణపట్నం పోర్టు మీద గానీ, ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ మీద గానీ, ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద గానీ, ఆప్టికల్ ఫైబర్ మీద గానీ, ఇవాళ ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే..

MR SPEAKER: Please conclude...

*** expunged as ordered by the Chair.

శ్రీ బొండా ఉమా మహేశ్వరరావుః చిన్న విషయం, రూ.2,000 కోట్లు గత ప్రభుత్వాల అసమర్థత కారణంగా, ఇవాళ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి, ఇండస్ట్రీస్‌ను encourage చేయాలన్న ఒక సదుద్దేశంతో గతంలో ఇవ్వాల్సిన రూ.2,000 కోట్లు ఇన్సెంటివ్స్ ఈ ప్రభుత్వం రిలీజ్ చేస్తే దానిమీద రూ.5,000 కోట్లు అవినీతి జరిగిందని మాట్లాడటం అనేది వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దిగజారుడు తనానికి ఇంతకన్నా నిదర్శనం లేదు. ఇది వాస్తవం. అంతేకాదు, గతంలో వీళ్ల అవినీతి వల్ల, అరాచకాల వల్ల, బ్లాక్‌మెయిల్ల వల్ల 1,05,000 పరిశ్రమలు ఆరోజు మూతపడ్డాయి.

MR SPEAKER: Please conclude...

శ్రీ బొండా ఉమా మహేశ్వరరావుః ఒక్క నిమిషం, కొంచెం టైం ఇవ్వండి అధ్యక్షా, వీళ్లు చాలా అలిగేషన్స్ ప్రభుత్వం మీద చేశారు. దానికిగాను కనీసం మాకు వాళ్ల గురించి మాట్లాడే పరిస్థితి కూడా ఉంది. ఇవాళ CBI Enquiry అడుగుతున్నారు. లేదంటే మరో విధమైన ఎంక్వయిరీ అడుగుతున్నారు. ఇవాళ ఏదైనా చిన్న సాక్ష్యం అనేది లేకుండా, చిన్న ఆధారమనేది లేకుండా, ఎవరైనా ఏ దర్యాప్తు అయినా ఎలాగు చేస్తారో మరి ఆయనే చెప్పాలి. గతంలో రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాళ్ల కుమారుడికి క్విడ్‌ప్రోకో ద్వారా కట్టబెట్టిన అనేక కుంభకోణాలు బయటపడి, అనేక సాక్ష్యాధారాలతో బయటపడి, 16 నెలలు చెంచల్‌గూడ జైలులో ఉన్నటువంటి ఖైదీ నెంబరు 93 గా ఉన్న ఆయనకు తెలియవా? చిన్న ఆధారం కూడా లేకుండా ఏ దర్యాప్తు సంస్థ అయినా, CBI గానీ, కోర్టు గానీ, ఏదైనా సరే దర్యాప్తు జరపదనే విషయం తెలియదా? గతంలో ఎన్నిసార్లు వెళ్లారు అధ్యక్షా వీళ్లు కోర్టులకు? ఆయన తల్లి విజయలక్ష్మిగారు హైకోర్టుకు, సుప్రీంకోర్టుకి వెళ్లారు. సుప్రీంకోర్టు ఏమంది? హైకోర్టు క్లియర్‌గా చెప్పింది. చిన్న ఆధారమైనా మీరు తీసుకురండీ, చిన్న వాస్తవమైనా తీసుకురండీ, చిన్న సాక్ష్యమైనా తీసుకురండీ, తప్పనిసరిగా ఈ కేసులను విచారిస్తామంటే, సాక్షాత్తూ, వాళ్ల నాన్నగారు రాజశేఖరరెడ్డిగారు బతికున్నప్పుడు 26 హౌస్ కమిటీలు, 4 ఎంక్వయిరీలు వేసినా వాళ్ల నాన్నగారి వల్లే ఏమీ కానటువంటి పరిస్థితిలో, ఇవాళ ఈ సభ ద్వారా లేనిపోని అనుమానాలు ప్రజలకు కలిగేటుట్టుగా..

MR SPEAKER: Please conclude...

శ్రీ బొండా ఉమా మహేశ్వరరావుః అధ్యక్షా, రెండు నిమిషాలు టైం ఇవ్వండి. డీటెయిల్డ్‌గా చెప్పాల్సిన బాధ్యత, ఈ సభ ద్వారా ప్రజలకు తెలియాల్సిన వాస్తవాలు ఉన్నాయి.

**6.40pm (42)**

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు : (కం.)

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్ద నున్న ప్రతిపక్ష సభ్యులచే సభకుతీవ్ర అంతరాయం కలుగసాగింది.)

మేము జగన్మోహన్ రెడ్డిగారిని అడుగుతున్నాం.

MR.SPEAKER : Please conclude

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు : ఇందాక కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి గారు కూడా మాట్లాడుతూ మా దగ్గర డాక్యుమెంటరీ ఎవిడెన్సులున్నాయన్నారు. వాళ్ళ దగ్గర డాక్యుమెంటరీ ఎవిడెన్సులు సాక్షి పత్రికలో వేసిన కథనం తప్పితే, ఏదీ లేదు.

(ఈ సందర్భంలో వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యుల వివిధ రకాలైన నినాదాలచే సభకు అంతరాయం కలుగసాగింది)

ఈ *** పత్రిక, ఇదే అవినీతి పత్రిక, ఈ అవినీతి పత్రికలో వేసినటువంటి కథనాలను తీసుకువచ్చి, ఈ సభనీ, ఈ సభ ద్వారా ప్రజలకు అనుమానాలు కలిగిస్తున్నటువంటి ఆరోపణలు తప్పితే, ఎక్కడైనా సరే, ఇప్పటికైనా ఛాలెంజ్ చేస్తున్నాం. మొట్టమొదటి సారి ఆయన కూడా నాతోబాటు ఈ శాసనసభకు వచ్చారు. ఒక్క సాక్ష్యం చూపించమనండి.

(ఈ సందర్భంలో వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు 'సీబీఐ విచారణ జరపాలి' అంటూ చేస్తున్న నినాదాలతో సభకు అంతరాయం కలుగసాగింది)

ఒక్క చిన్న ఆధారం.... చిన్నది..., వేల కోట్ల రూపాయల అవినీతి అని ఆయన మాట్లాడినటువంటి సందర్భంలో ఒక్క రూపాయి అవినీతికి సంబంధించినటువంటి ఆధారాన్నైనా ఆయన బయటపెట్టాల్సిన అవసరముంది.

(స్పీచ్‌లు ఇప్పిస్తున్నారు సార్, ఈ అన్యాయం ఏమిటి సార్ అంటూ వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతితో అనసాగారు)

*** expunged as ordered by the Chair.

ఇవాళ ఇది చిన్న విషయం కాదు. ఇవాళ నూతన రాష్ట్రం, జీరో నుంచి మొదలు పెట్టాం. ఇన్ని రకాలుగా నిరంతరం ముఖ్యమంత్రిగారి నుంచి... (బెల్)

MR.SPEAKER : No, please conclude

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు : తమరు గానీ, అందరూ కష్టపడుతున్నటువంటి పరిస్థితుల్లో...,

MR.SPEAKER : No, please conclude. దయచేసి (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) కూర్చోండి. Please be seated.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు : ఇవాళ ఈ రాష్ట్రంలో ఏదో జరుగుతోంది, అవినీతి జరుగుతోంది, కుంభకోణాలు జరుగుతున్నాయని తప్పుదోవ పట్టించడానికి ఈయన స్పష్టమైన ప్రణాళికతో ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద కుట్రపన్నారు.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు: దానిలో భాగంగానే ఇవాళ ఆయన మాట్లాడే ప్రతీ మాటా. ఇవాళ మేమడుగుతున్నాం. ఏ ఎంక్వైరీ అయినా వేసే ముందు, ఏ ఎంక్వైరీ అయినా మీరు అడిగే ముందు, ఆధారాలు సభకు చెప్పాలి.

MR.SPEAKER : O.K. దయచేసి కూర్చోండి.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు: కనీసం చిన్న సాక్ష్యమైనా సరే సభకు చూపించాలి.

MR.SPEAKER : O.K. Please.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు: అంతేకాదు అధ్యక్షా, ఈ ప్రభుత్వం మీద నిరాధారమైన ఆరోపణలు చేసినటువంటి ప్రతిపక్ష నాయకుడు, ఈ సభకి క్షమాపణలు చెప్పాలి.

MR.SPEAKER : O.K. Uma garu... Please conclude.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు: 5 కోట్ల మంది ప్రజలకి క్షమాపణ చెప్పి, జగన్మోహన రెడ్డి గారు ఇక్కడి నుండి వెళ్ళాలి. ఆయనకి నీతి నిజాయితీ ఉంటే, ఇవాళ ఈ సభ ద్వారా నేను

చేసిన ఆరోపణ తప్పు, నేను చేసిన దానివల్ల ఇవాళ ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టకు భంగం కలుగుతోంది. నేను తప్పు చేశానని చెప్పి, ఇవాళ ఇక్కడి నుండి ఇంటికి వెళ్ళాలి. ఈ సభ అంటే మాకు చాలా గౌరవముంది. మొట్టమొదటిసారి శాసనసభ్యులమైనా, ఈ శాసనసభలో అనేక మంది సీనియర్లు ఉన్న ఈ శాసనసభపై ప్రజలకు ఒక నమ్మకముంది. ఇవాళ న్యాయం చేయాల్సిన బాధ్యత కూడా మీమీద ఉంది. రూల్స్‌ని బట్టి ప్రవర్తించాల్సిన అవసరముంది.

MR.SPEAKER : Please stop it.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావుః నిరాధారమైన ఆరోపణలు...(మైకు కట్ చేయబడింది.)

(ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాల్లోకి వెళ్ళారు.)

(స్పీకర్ సార్, స్పీచ్‌లు ఇప్పిస్తున్నారు సార్, ఈ అన్యాయం ఏమిటి సార్ అంటూ కొందరు ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతిని అడగసాగారు)

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు, మీకు... అంటే మీరు చేసిన వైల్డ్ అలిగేషన్స్ గురించే మాట్లాడుతున్నారు. ప్లీజ్ దయచేసి కూర్చోండి. మీకు రూల్ పొజిషన్ చెప్పాం. కౌల్ అండ్ షక్దర్ చూపించి చెప్పాం. వాళ్ళు మీ మీద, మీరు వాళ్ళ మీద ఆరోపణలు చేయడానికి నాకు అభ్యంతరం లేదు. కానీ, ఒక ఆరోపణ చేయాలంటే, ఒక పద్ధతుంది. ఆ పద్ధతేంటో రూల్ చెప్పాం. కౌల్ అండ్ షగ్దర్ చెప్పాం . దాని ప్రకారం prima facie లేకుండా, (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు కొనసాగింపు) ఆరోపణలు చేసి, ఎంక్వైరీ చేయడమంటే, మీరెవరు ఒప్పుకున్నా నాకు అభ్యంతరం లేదు గానీ, this House does not permit against the rules. మీరు సీబీఐ ఎంక్వైరీ అడుగుతున్నారు. నాకు మీరు ఏమడిగినా అభ్యంతరం లేదు. గానీ, నేను ప్రతీరోజు ఒక ఎంక్వైరీ అడుగుతాను, మీరు సీబీఐ వేయండి అని అడగడం బాగా లేదు. నా బాధ ఏమంటే, మీ పార్టీల పరంగా నేను ఆలోచించట్లా. (ఆ సమయంలో ప్రతిపక్ష సభ్యులందరూ ఒక్కసారిగా 'ఆహా...' అంటూ పెద్దగా అరిచారు.) 5 కోట్ల జనం గురించి ఆలోచిస్తున్నాను. ఎవరైనా ఇక్కడికి వచ్చి పెట్టుబడులు పెడతారేమో, తద్వారా రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు, మరిన్ని ఉద్యోగాలు వస్తాయి, విదేశాల వాళ్ళు వస్తారు అని ఆలోచిస్తున్నాం, ఆరాటపడుతున్నాం. అలాంటి పరిస్థితుల్లో ఈ రకంగా ఆరోపణలు, ఎంక్వైరీలు, అనుమానాలు, అపోహలు ఈ రాష్ట్రం మీద, ఈ రాష్ట్ర అభివృద్ధి మీద ఉన్నాయంటే... వాళ్ళందరికీ కూడా అనుమానం కలిగించేటట్టుగా సభ తీరు ఉంది. అలా సభ తీరు ఉంటే, ఏదైనా నష్టం కలిగితే,

మీకు ఒక్కళ్ళకో, నాకు ఒక్కడికో జరగదు. 5 కోట్ల మందికి జరుగుతుంది. కాబట్టి, ఆరోపణలు చేయండి. నాకు అభ్యంతరం లేదు. చేసేటప్పుడు substantial evidence ఉండాలి. Substantial arguments ఉండాలి. అలాంటివేమీ లేకుండా నేను ఆరోపణలు చేస్తాను, మీరు ఎంక్వైరీ వేయండి అంటే, ఇది కరెక్టు కాదు. అందుకనే మీకురూల్ పొజిషన్ చూపించాం. Kaul and Shakdhar చూపించాం. దాని ప్రకారం వెళ్ళండి. లేకపోతే హౌస్ నడిచేటట్టుగా, No Confidence Motion మీద ఓటింగ్ జరిగేటట్టుగా మీరు పెట్టుకోండి. అలా కాకుండా ఇది కరెక్టు పద్ధతి కాదని అందరికీ నా appeal.

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా కోరసాగారు.)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః అధ్యక్షా,

MR.SPEAKER: Please come to the subject, you have taken 2 1/2 hours time.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః అధ్యక్షా, నా మీద 5 మంది చేత ఆరోపణలు చేయించారు. 5 మంది చేత ఆరోపణలు చేయించి, దానికి ఆన్సర్ చేయొద్దని చెప్తున్నారు. పోనీలే అధ్యక్షా....

MR.SPEAKER: No, no. ఈ ఆరోపణలన్నీ కూడా మీ ఆరోపణలమీద రియాక్షన్. Kindly remember that.

(INTERRUPTIONS)

Yes, please... Please be seated. దయచేసి కూర్చోండమ్మా.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఃఅధ్యక్షా, నా మీద 5 మంది ఆరోపణలు చేశారు.

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడూ, జగన్మోహన్ రెడ్డి గారూ...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః నేనొకటి అడుతున్నాను అధ్యక్షా, సీబీఐ, కోర్టులు నన్నేమైనా దోషిగా ప్రకటించాయా? మరి ఏ రకంగా వీళ్ళంతా నన్నొక దోషిగా, రూ.43,000 కోట్లు అని చెప్పి అంటున్నారని నేనడుగుతున్నాను. ఏ ఆధారాలు మీ దగ్గరున్నాయని నేనడుగుతున్నాను. Matter is sub judice. కోర్టులో పోరాటం చేస్తున్నాం. ఇంకొకటి కూడా

చెప్పాం. రూ.43,000 కోట్లు అని చెప్పి మీరు ఆరోపణ చేస్తున్నారు, అందులో పావలా భాగం ఇస్తామని చెప్పండి, ఎక్కడ కావాలంటే అక్కడ సంతకం పెడతామని చెప్పాను. ఇంకొకటి కూడా చెప్తున్నాను. కనపడినవన్నీ కూడా నావేనని అంటున్నారు. అసెంబ్లీ కూడా నాదే అని మీరు రేపొద్దున్న చెప్పబోతున్నారు అని కూడా చెప్పాను. అంటే దానర్థం, మీ దగ్గర ఏ సాక్ష్యాధారాలతో రూ.43,000 కోట్లు నేను తీసుకున్నానని ఏ సాక్ష్యాధారాలతో చెప్తున్నారు? నేనడుగుతున్నాను. Matter Courtలో ఉంటే, sub judice matter ను తీసుకువచ్చి, నా మీద బురద జల్లడం ఎంతవరకు ధర్మమని అడుగుతున్నాను.

ఇంకొకటి కూడా చెప్తున్నాను. నా మీద కేసులు ఎవరు పెట్టారు? ఎప్పుడు పెట్టారు? నేను కాంగ్రెస్ పార్టీలో..., రాజశేఖర రెడ్డి గారు బతికున్నంత వరకూ జగన్మోహన్ రెడ్డి గారు మంచోడే. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నంత సేపూ జగన్మోహన్ రెడ్డి మంచోడే. రాజశేఖర రెడ్డి గారు చనిపోయిన తరువాత, జగన్మోహన్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీని వదిలేసిన తరువాత, కాంగ్రెస్ పార్టీ, చంద్రబాబు నాయుడు గారు (తెలుగుదేశం పార్టీ) ఇద్దరూ కలిసి నా మీద కేసులు పెట్టిన సంగతి మర్చిపోతే ఎలా కుదురుతుంది? (మైకు కట్ చేయబడింది) (మైకు లేకుండా) ఏమిటి అధ్యక్షా ఇది, మైకు కట్..., ఏమిటి అధ్యక్షా ఇది.

MR.SPEAKER: No, Jagan mohan reddy garu, I advise you one thing, మీకొక సలహా.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు కొనసాగింపు)

ప్లీజ్ ఉండండి. దయచేసి నేను చెప్పేది వినండి.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు కొనసాగింపు)

ఎలిగేషన్స్, దానిమీద మీ ఆరోపణలు, ఆరోపణల మీద సాక్ష్యాధారాలు అడిగారు. నిరూపించమన్నారు. లేకపోతే అపాలజీ అన్నారు. ఇవన్నీ కూడా ఇప్పుడు ముగించుకుని, No Confidence కు వెళ్ళండి. No Confidenceను కంక్లూడ్ చేయండి.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు కొనసాగింపు)

There are allegations and counter allegations.

(మీకు న్యాయమనిపిస్తోందా చెప్పండి అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.)

వాళ్ళైనా, మీరైనా prima facie చూపించమని అడుగుతున్నారు allegations పెట్టే ముందు Before going deep into the issue, conclude the discussion on 'No Confidence Motion' and we will go to the next item in the Agenda. Please conclude Jagan Mohan Reddy Garu.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, బ్లాక్ మనీతో కరప్షన్ చేస్తూ 20 కోట్లు డబ్బు ఇస్తూ, ఆడియో, వీడియో టేపులతో దొరికి పోయిన ముఖ్యమంత్రి, ఆరోజు ఆడియో టేపుల్లో ఏమన్నారు? వీడియో టేపుల్లో ఏమన్నారు? అది బ్లాక్ మనీ కాదా? నల్ల డబ్బు కాదా? నల్ల ధనం కాదా? కరప్షన్ మనీ కాదా? ఎక్కడి నుంచి డబ్బులు వచ్చాయి? 1978లో చంద్రబాబు నాయుడు గారు రాజకీయ జీవితం మొదలు పెట్టినప్పుడు తన ఆస్తి ఎంత? రెండెకరాలు. రెండెకరాల నుంచి ఇవాళ రెండు లక్షల కోట్లు ఎక్కడి నుండి వచ్చాయి చంద్రబాబు నాయుడు గారికి? ఇవన్నీ కనిపించవా? (మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

MR. SPEAKER : Jagan Mohan Reddy garu, I told you. చర్చ పక్కదారిన పోతోంది. మీరు అర్థం చేసుకోవాలి. Yes, please stop it.

Yes, Narendra garu...

(ఆ సందర్భంలో సభ్యులు డా. ఆకుల సత్యన్నారాయణ తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా కోరసాగారు.)

Yes, Satyanarayana garu... Narendra garu please wait for a while. ఒక్క నిమిషం ఆగండి.

డా. ఆకుల సత్యన్నారాయణ (రాజమండ్రి నగరం): అధ్యక్షా, నేను ఎన్నికైన తరువాత మొట్టమొదటి సారిగా ఈ సభలో చూస్తున్నాను. ఇదేదో ఇద్దరు వ్యక్తుల మధ్య పోరాటంలా కనబడుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలా కనబడడం లేదు. ఈ నాడు మనం ఆలోచించాల్సింది... Allegations, Counter allegations..., ఇందాక రెండు నిమిషాల క్రితం క్లియర్‌గా చెప్పారు. దానికి సభ్యులెవ్వరూ They are not heeding to your advice. Kindly note it down

Speaker Sir. ఇవాళ పరిస్థితేంటంటే, ఒక వైల్డ్ ఎలిగేషన్ చేసినప్పుడు... గతంలో కాని మొన్న కూడా జరిగింది. They have not done it. Today also, if they have any substantial evidence please come forward అని మీరు కూడా చెప్తున్నారు. అలాగే, గౌరవ పాలక పక్షం నుంచి కూడా అన్నారు. counter allegations అని మీరన్నారు reactions అని పాలక సభ్యులు కూడా చెప్తూ ఉన్నారు.

6.50 PM (43)

డా. ఆకుల సత్యనారాయణ (కం.) ః ఇటువంటి పరిస్థితులలో there must be a sensible and substantial discussion. నో కాన్ఫిడెన్స్‌పై కానివ్వండి, బడ్జెట్‌పై కానివ్వండి నా ఉద్దేశం ఏమంటే ఈరోజు ఐదు కోట్ల మంది చూస్తున్నారు, ఏవిధంగా ఈ చట్టసభలు పనిచేస్తున్నాయి, ఏవిధంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్లాలి, ఎందుకంటే మన inner attempts వల్ల మరియు unscientific division వల్ల ఈ రాష్ట్రం ఏవిధంగా ఇబ్బందులు పడుతోంది, పది సంవత్సరాల కరప్ట్ ప్రభుత్వం వల్ల ఈ రాష్ట్రం ఏవిధంగా దెబ్బతినింది, వ్యవస్థలు ఏవిధంగా కూలిపోయాయి అన్నవి వాస్తవాలు.

(ఇరు పక్షాలచే సభకు అంతరాయం)

ఈవాళ వ్యవస్థలన్నీ కూడా తిరిగి సరైన మార్గంలో రావల్సిన అవసరం ఉందని అందరూ అనుకుంటున్నాం. కానీ ఏమవుతోంది the entire time is being wasted and there is no definite conclusion, ప్రజలకు ఒక మెసేజ్ ఇవ్వలేకపోతున్నామని నా ఉద్దేశం. దయచేసి సభ్యులందరు కూడా దీనిని పరిగణలోకి తీసుకుంటారని అనుకుంటున్నాను.

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ ః సత్యనారాయణ గారు మీరు ఐదు కోట్ల మంది చూస్తున్నారనుకుంటున్నారు. ఈ రాష్ట్రం, బయట రాష్ట్రాలు, బయట దేశాలలో ఇంకో ఐదు కోట్ల మంది పైగానే చూస్తుంటారు.

(అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: Yes, Minister for Legislative Affairs.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ శ్రీకాంత్ రెడ్డి మైక్ లేకుండా మాట్లాడుతూ 'వారు అడిగిన వెంటనే మైక్ ఇస్తారు, మాకు ఇవ్వరు' అని అన్నారు.)

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు ఆయన స్పీచ్ ముగించే ముందు, వారు మొదలు పెట్టే ముందు మేము చాలా స్పెసిఫిక్‌గా అడిగాం. Prima facie documents ఏమైనా ఉంటే మీరు చూపించండి అని అడిగాం.

(ప్రతిపక్షం నుంచి సభకు అంతరాయం)

నేను ఒకటే సూటిగా అడుగుతున్నాను. మీరు (ప్రతిపక్షంను ఉద్దేశించి) Prima facie case చూపించగలరా, లేదా? దానికి సమాధానం చెప్పి మిగతా స్పీచ్ మొదలు పెట్టండి.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన సీట్లో నుంచి లేచి తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని గౌరవసభాపతి గారిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి. There are two issues before you Jaganmohan Reddy garu. ఒకటి ఎలిగేషన్ చేస్తే Prima facie ని చూపించండి. లేదనుకుంటే మీరు చర్చలోకి వెళ్లండి. No Confidence పై మాట్లాడండి, కంక్లూడ్ చేయండి. Only two issues. Unnecessary గా ప్రక్కదోవ పట్టిస్తూ you are wasting your time and also everybody’s time.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : 26 ఆరోపణలపై సీబీఐ ఎంక్వయిరీ వేయమని. . .

(పాలకపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

(మైక్ కట్ చేయబడింది)

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరాలు)

MR. SPEAKER: No, such arguments are permitted. మీరు No Confidence పై మాట్లాడుతారా, కంక్లూడ్ చేస్తారా లేదా? That is left to you. Nothing is allowed. Either you conclude the discussion on ‘No Confidence Motion’, otherwise we will go ahead with the reply.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి)

Nothing is allowed beyond this point. Please conclude.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

I once again reiterate that either you conclude discussion on 'No Confidence Motion' or else we will go ahead with the reply. మీరు కంక్లూడ్ చేయండి.

(అంతరాయం కొనసాగింపు)

Vishnukumar Raju Garu, would you like to talk on 'No Confidence Motion'?

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) మరియు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పోడియం దగ్గరకు వచ్చి సీబీఐ ఎంక్వయిరీ వేయమంటున్నాం అని సభాపతి గారితో అన్నారు)

You are not allowed to talk beyond this. Please conclude. Nothing beyond this point. I do not allow.

(INTERRUPTIONS CONTINUED)

What do you want? No, baseless allegations please.

( INTERRUPTIONS FROM YSRCP )

I told two things, if you want make allegations show evidence, otherwise go to the discussion on 'No Confidence Motion'.

(INTERRUPTIONS CONTINUED)

Venkateswara Rao garu please go back to your seat. I request you to go back to your seats. You can not misuse the time of the House.

(INTERRUPTIONS CONTINUED)

సభా సమయాన్ని వృధా చేయడానికి మీకు హక్కు లేదు.

(ఈ దశలో ప్రతిపక్ష నాయకుడు మైక్ లేకుండా మాట్లాడుతూ 'క్లారిఫికేషన్ అడగరాదా అధ్యక్షా'? అని అన్నారు)

Yes, Leader of the House. దయచేసి అందరూ కూర్చోండి. మీరు క్లారిఫికేషన్లు అడగవచ్చు. క్లారిఫికేన్లు అంటే అలిగేషన్ కాదు. Unnecessary allegations చేయవద్దు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

అలిగేషన్లు చేయాలంటే ఇవ్వండి. I agree, but show evidence. సభా సమయాన్ని ఇలా దుర్వినియోగం చేయడానికి వీలులేదు. I do not allow it. Yes, Leader of the House.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు మైక్ లేకుండా మాట్లాడుతూ 'ఏరకంగా చంద్రబాబు నాయుడు గారిని  మాట్లాడమని చెబుతున్నారు అధ్యక్షా' అన్నారు)

As a Leader of the House, he is allowed to speak.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు మైక్ లేకుండా మాట్లాడుతూ 'మాట్లాడడానికి వారికి మైక్ ఇస్తూనే ఉన్నారు, ఎంతసేపు ఇచ్చారు, ఇది ఏ ఏరకంగా న్యాయం, No confidence పై పరిస్థితి ఇది, సిగ్గుతో తలవంచుకోవాలి' అని  అన్నారు)

You will get your time.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

You cannot question it, please be seated.  You have utilized your time more than what you deserve.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

మీ వాళ్లు ఎంత అడిగారో అంతకంటే ఎక్కువ సమయాన్ని తీసుకున్నారు.

(అంతరాయం కొనసాగింపు)

Please co-operate, yes, Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, mood of the House చూస్తుంటే ఈ సభలో ఉండే వారందరు కూడా ఏవైతే వాస్తవాలు ఉన్నాయో, మీరు (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) ఒక ఆరోపణ చేసినపుడు, ఆ ఆరోపణకు సంబంధించి ఆధారాలు మీరు చెప్పగలిగితే దానివల్ల

మీరు ఏ ఎంక్వయిరీ జరిపినా సబబుగా ఉంటుంది. ఇప్పుడే సభ్యులు ఆకుల సత్యనారాయణ గారు ఒక మాటన్నారు. ఏదో వ్యక్తిగత పోరాటం క్రింద తీసుకొచ్చి, అసలు ఇష్యూను డైవర్ట్ చేసి, కావాలని బురద చల్లే కార్యక్రమం చేసినపుడు we are having every right. ఎందుకంటే ఈరోజు రెండు విషయాలు మీరు చూస్తే, ఈసభలో ఉన్నవారు, రాష్ట్రంలో ఉన్నవారు ఒకసారి ఆలోచించాలి. మీరు చేసిన ఆరోపణ, ఇండస్ట్రీకి సబ్సిడీ ఇచ్చారు రూ.5,000 కోట్ల అవినీతి.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు మైక్ లేకుండా మాట్లాడుతూ 'అంతా *** చెబుతున్నారు' అని అన్నారు)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

ఇది high handedness అవుతుంది. పద్ధతి లేదు. పద్ధతి లేకుండా ఏదంటే అది మాట్లాడం మంచిదికాదు.

(అంతరాయం కొనసాగింపు)

ఆ విషయం గుర్తుకు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఇండస్ట్రియల్ సబ్సిడీలో రూ.2,000 కోట్లు అయిదు ఆరు సంవత్సరాలుగా సబ్సిడీ ఇవ్వకపోతే, ఇండస్ట్రీ సిక్ అయిపోయే పరిస్థితి వచ్చినపుడు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి కూడా ఆ రూ.2,000 కోట్లు ఇండస్ట్రీకి సబ్సిడీ ఇచ్చి అది కూడా నేరుగా వారి అకౌంట్లకు వేశాం. ఎవరైనాసరే ఒక ఇండస్ట్రియలిస్ట్ వచ్చి నేను ఈ ప్రభుత్వానికి ఒక్క రూపాయి ఎవరికి ఇచ్చానని చెప్పినా వారిని వెంటనే జైలులో పెట్టిస్తాను వదలిపెట్టే సమస్య లేదని మీకు తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు మైక్ లేకుండా మాట్లాడుతూ ' ***మాట్లాడే వారికే మైక్ ఇస్తారు. ***చెప్పే సీఎం ఈ రాష్ట్రానికి ఉండడం ఈ రాష్ట్రం చేసుకున్న దౌర్భాగ్యం' అని అన్నారు)

రెండవది గోదావరి పుష్కరాలు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. అందులో ఆకుల సత్యనారాయణ, మీరందరూ ఉన్నారు. అక్కడ ఏమి జరిగింది? ఎంత పర్‌ఫెక్ట్‌గా చేశామంటే అంత పర్‌ఫెక్ట్‌గా చేశాం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

*** expunged as ordered by the Chair.

దానిలో ఆరోపణలు పెడుతున్నారు. మూడవది జెన్‌కో. ఇంతకుమునుపు కోల్ కొన్నారు. సెప్టెంబర్ ఐదవ తేదీన టెండర్లు పిలిచారు. అంతకు మునుపు ఉండే కోల్ కాకుండా కొత్తగా టెండర్లు పిలిస్తే ఒక్కొక్కటిగా చూస్తే VTPS కు రూ.6300 వచ్చింది. RTPP రూ.6400 వచ్చింది. అప్పుడు అవసరం ఉంది. ఎందుకంటె కోల్ తక్కువగా ఒకరోజుకే ఉంది. తక్కువగా ఉన్నప్పుడు కొంత కోల్ తెచ్చుకోవాలి కనుక పాత రేట్లు VTPS కు రూ.4970, RTPP రూ.5150, రూ.6300 కు బదులు రూ.4970 కు ఇచ్చారు. రూ.6400 కు బదులు రూ.5150 కు ఇచ్చి రూ1300 దగ్గరదగ్గర సేవ్ చేశారు. మార్చి 15 వరకు మనకు అవసరం కనుక తీసుకోవడం జరిగింది. అది అయిన తరువాత, sufficient quantity ఉంది, import coal తీసుకోవడం లేదు.

ఇసుక మాఫియా. దీనివల్ల రూ.2,000 ఎవరికో ముట్టేశాయి అని మాట్లాడే పరిస్థితికి వచ్చారు. సోలార్ విషయంలో నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇందులో క్లియర్‌గా ఎన్‌టిపీసి ఇంతవరకు ఫైనలైజ్ చేయలేదు. టెండర్లు పిలిచాం. వారు పిలిచారు, ఇంకా అవార్డ్ చేయలేదు. మనం టెండర్లు పిలిచాం, ఇంకా అవార్డ్ చేయలేదు. వీటినన్నింటినీ కంపేర్ చేసే స్టేజీలో ఉంటే దీనిపై కామెంట్ చేస్తున్నారు. ఇంకో ప్రక్క VTPS, and Krishnapatnam దీనిపై చూస్తే రూ.7,000 కోట్లు అవినీతి జరిగిందనే ఆరోపణలు చేసే పరిస్థితికి వచ్చారు.

భారతదేశంలో ఎక్కడా జరగని విధంగా fiber optic connectivity, underground లో కేబుల్ వేయాలంటే రూ.500 కోట్లు అవుతుంది. డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా Government of India దీనిని consider చేస్తున్నారు. అది లేట్ అయ్యింది కనుక electrical poles లో ఒక ఫైబర్ తీసుకొని last mile కు ఇవ్వడం కోసం ముందుకు వెళుతున్నాం. ఈనెల 17వ తేదీన విశాఖపట్నంలో పెద్ద ఫంక్షన్ పెట్టాం John Chamber, Cisco President వస్తున్నారు. ఇది భారతదేశంలో ఆదర్శంగా తయారైంది. అంటే ఆ ప్రాజెక్టు చూస్తే రూ.5,000 కోట్లు underground లో అయితే మామూలుగా electric poles ను తీసుకొనిపోతే రూ.320 కోట్లకు వచ్చింది. టోటల్‌గా transparent గా టెండర్లను పిలిచిన తరవాతనే ఈ వర్క్‌ను అవార్డ్ చేశాం, తొందరలోనే పూర్తి అవుతుంది. దీనివల్ల ప్రతి టీవీకి 100 చానల్స్, ఇంటర్‌నెట్, మూడు ఫోన్లు నెలకు రూ.150 కే ఇస్తాం.

**07.00PM (44)**

ఈ రోజు భారతదేశంలో అందరూ కూడా ఆలోచించి, మంత్రి కూడా టీమ్‌ని పంపించాడు. తొందరలో దీనిని దేశమంతా dedicate చెయ్యాలి. మనల్ని సహాయం

చెయ్యమని వాళ్లు అడుగుతున్నారు. ఆ పరిస్థితిలో ఉంటే ఇందులో అవినీతి జరిగిపోయిందని దానిని ఆరోపణ చేసే పరిస్థితికి వచ్చారు. ఇంకొకటి అధ్యక్షా, వాళ్ల ప్రభుత్వం ఉన్నప్పుడు బరైటీస్. మేము ఎంక్వైరీ కూడా వేశాం. ఏమి చేశారంటే సంవత్సరం కూడా ఐదు శాతం కంటె ఎక్సెస్‌గా వాళ్లకి వెయ్యకూడదు. కాంట్రాక్టుకి ఇచ్చి ఐదు శాతం కంటె తక్కువగానే వసూలు చెయ్యాలని ఇచ్చారు. ఈరోజు మేము టెండర్లు పిలిచి గ్లోబల్ టెండర్లు పిలిచి ఈ మెటీరియల్ అంతా అమ్ముతున్నాం. దీనివల్ల ప్రస్తుతం ఏరేటు ఉంటే ఆ రేటు వస్తుంది. అదేవిధంగా acceleration కి వీళ్ల బంధువులకే ఇస్తే ఆ రోజు మొత్తం సర్వనాశనం చేస్తే అది చెయ్యకుండా పోతే ఇప్పుడు టెండర్లు పిలిచాం. టెండర్ల ప్రకారం ఈ వర్క్ entrust చేశాం. టెండర్ ప్రకారం వర్క్ entrust చేస్తే దాంట్లో అవినీతి జరిగిపోయిందని మాట్లాడుతున్నారు. ఇంకొకపక్క రాజధాని భూమి. మీరందరూ చూశారు. ఇందులో కూడా ఏమి జరగకపోయినా అవినీతి జరిగిపోయింది. Insider trading జరిగిపోయింది. రైతులకు రేటు రాకూడదు. వస్తే వీళ్లకి బాధ. వాళ్లు బాగుపడితే వీళ్లు భరించలేరు. రైతులంతా అక్కడ ఏకపక్షంగా ఆందోళన చేసే పరిస్థితికి వచ్చారు. ఇరిగేషన్ శాఖను ఏమి చేశారండి? ఆరోజున నేను చెప్పాను. ఇదే హౌస్‌లో చాలాసార్లు చర్చించాం. నేను చెప్పింది మీరు ఏపని అయినా ఇవ్వాలంటే ఒక సంవత్సరం బడ్జెట్ ఎంత ఉంటుందో ఆ బడ్జెట్లో మొత్తం ఇవ్వండి లేదు రెండు సంవత్సరాలకు కావలసిన పనుల టెండర్లు పిలవండి. అట్లాకాకుండా మొత్తం సమైఖ్యాంధ్రప్రదేశ్‌లో ఇష్టానుసారంగా టెండర్లు పిలిచి... వాళ్లు పనులు చెయ్యకుండా మట్టి పనులు చేసి వీళ్లకి మాత్రం జలయజ్ఞంలో డబ్బులు వచ్చాయి. రాష్ట్రం మాత్రం భ్రష్టు పట్టింది. 12 సంవత్సరాలైనా పూర్తిగా పనులు చెయ్యలేకపోయారు.

(షేమ్ షేమ్ అని అధికారపక్షసభ్యులు అన్నారు)

ఈరోజు నేను ఏమి చేశాను. evaluate చేశాం. Analyze చేశాం. Analyze చేసిన తరువాత ఈ ప్రభుత్వం జి.వో.నెం.22 ఇచ్చాం. జి.వో.నెం.63 ఇచ్చాం. ఈ రెండు జి.వోలు ఏవిధంగా ఉండాలో Tender schedule ఇచ్చాం. అందరికీ యూనిఫాం. ఎవ్వరికీ preference లేదు. ఎవరైనా చెయ్యకపోతే అది cancel చేశాం. కొంతమంది surrender చేస్తే వేరేవాళ్లని పిలిచాం. ఎవరన్నా చెయ్యకపోతే black listలో పెడతాం. జాగ్రత్తగా పనిచెయ్యమని హెచ్చరించాం. అందుకని ఈరోజు వీళ్లు వద్దు అనుకున్నా ప్రాజెక్టులన్నీ ఈ సంవత్సరం చాలావరకూ పూర్తి చేసి నీళ్లు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంది. తోటపల్లి నేనే ఫౌండేషన్ వేస్తే ఈరోజు మళ్లీ నేనే inauguration చేసే పరిస్థితికి వచ్చాను. అన్ని ప్రాజెక్టులు, ఆరోజు ఎన్టీరామారావుగారు ప్రారంభించిన ప్రాజెక్టులు, నేను ప్రారంభించిన ప్రాజెక్టులు ఫౌండేషన్

ప్రాజెక్టులు జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చి మీ ఇష్ట ప్రకారం చేసి అవినీతి కూపాలుగా మీరు తయారు చేశారు.

(షేమ్ షేమ్ అని అధికారపక్షసభ్యులు అన్నారు)

అవన్నీ ప్రక్షాళన చేశాం. వ్యవస్థనే ప్రక్షాళన చేశాం. నేను అడుగుతున్నా. వీళ్లు అడిగే సి.బి.ఐలు ఎట్లా ఉంటాయంటే ఈ విధంగా ఉంటాయి. ఈ హౌస్, రాష్ట్ర ప్రజానీకం ఆలోచించాలి.

వీళ్ల తల్లి చేత మొన్న ఈయనే చెప్పి ఒక కోర్టులో కేసు వేయించారు. హైకోర్టులో వేశాం. సత్యనారాయణగారూ మీరు గుర్తు పెట్టుకోవాలి. ఈయన మీద కేసు వచ్చింది. ఇప్పుడు ఎట్లా argue చేస్తున్నాడో ఇదేవిధంగా అన్నీ కేసులలో argue చెయ్యడం మొదలు పెట్టాడు. ఆయన ఉద్దేశం ఏమిటి? బురదలో కూరుకుపోయాడు. అందరికీ కూడా బురద అంటించేసెయ్యాలి. అప్పుడు ఈయన స్వచ్ఛమైన నీటికింద బయటికి వస్తాడు అని అనుకుంటున్నాడు. దానికోసం మీరు చూస్తే ఇటీవల కాలంలో ఈయన మీద కేసులు వచ్చి అరెస్టు అయ్యే సమయంలో నామీద కూడా కేసు వేశారు. హైకోర్టులో ఒక జడ్జిమెంట్ ఇచ్చారు. సుప్రీంకోర్టుకూడా చెప్పింది. అది కూడా చదివి వినిపిస్తాను. హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ చూస్తే In the instant case, the Writ Petition is the Honorary President of a Political Party, (His mother).The Respondent No. 8 is also the President of another Political Party and he is the Leader of the Opposition in Andhra Pradesh Legislative Assembly. It is not disputed before this Court , that there is a political rivalry between the two parties. It is relevant to note, that the Petitioner's husband was the Chief Minister of Andhra Pradesh for a period of Six years from a period of 2004-09 and prior to that he was the Leader of the Opposition from 1999 to 2004. Respondent No. 8 (Myself ) was the Chief Minister of this State. It is also relevant to note that the allegations set out, the Writ Petition related to alleged illegal actions and inactions of Respondent No. 8., during his term of Office as the Chief Minister of Andhra Pradesh from 1995 to 2004. The material placed before this Court by the Respondent No. 8 shows that the Petitioner's husband had filed several Writ Petitions against Respondent No. 8 during 1999 to 2004 as under:

Writ Petition No. 74226 /1999 for the issue of a Writ of Mandamus to his Excellency the Governor with same acquisition of disproportionate assets against Respondent No. 8, who was the Chief Minister of Andhra Pradesh at that point of time. The said petition was dismissed, as not maintainable and the Special Leave Petition which was registered as Civil Appeal Number 1719 of 2000 was also dismissed by the Supreme Court by the Order dated 28.10.2008.

2.With reference to 17,627 of 1999 and writ petition Sl.No. 74241 of 1999, Writ Petition No. 20,077 of 1999, W.P.No. 20,124 of 1999, W.P.No. 20,125 of 1999, W.P.No. 20,126 of 1999, W.P. No. 20127 of 1999, W.P.No. 20,128 of 1999 20,129 of 1999, were filed by the Petitioner's husband along with several Orders praying in for investigation by CBI in to the properties held by the family of the Respondent No.8 As the said petition was withdrawn and was accordingly, dismissed by the Division Bench by the Order dated, 12.12.2000. Though W.P.M.P.No. 4560, 4148 of 2001. etc., were filed and subsequently to recall the Order dt.12.12.2000 stating that they were mislead by their Counsel, as the said application was dismissed by the Division Bench. అంటే నాకు తెలియదు ఇది. ఎప్పుడైతే strictures pass అవుతాయి అనుకున్నారో మాకు తెలియకుండా మా counsel withdraw చేసుకున్నాడు. కాబట్టి ఇది చేస్తున్నాం అని చెప్పుకునే పరిస్థితికి వచ్చారు.

3.The Petitioner's husband again filed W.P. No. 19696 of 2000 alleging that the Respondent No.8 made false declaration in the prospectus of M/s. Heritage Foods Company as there were irregularities in the disposal of his assets and therefore, seeking investigation by the CBI . The said W.P. was dismissed by a Division Bench by Order dated 10.11.2000, observing that in the guise of Public interest, the jurisdiction under Article 226 of the Constitution of India cannot be invoked to Order enquiry by the CBI. అది కొట్టేశారు.

4. The Petitioner's husband filed Civil W.P. No. 127/2001 in the High Court, Delhi seeking direction to the Central Vigilance Commission, New Delhi to enquire into the assets of the family Members of Respondent No.8. The said Writ Petition was also dismissed and withdrawn for want of evidence on 20.9.2001. అంటే నీ దగ్గర evidence లేదని గట్టిగా చెబితే strictures pass చేస్తామంటే మీరు dismiss చెయ్యొద్దండీ మేమే withdraw చేసుకుంటాం అని withdraw చేసుకున్నారు.

5. Some of the Associates of the Petitioner's husband Kanna Laxminarayana and others at the behest of the Petitioner's husband filed W.P.No. 1094 of 2004 and the said W.P. was dismissed by a Division Bench of the Court by a detailed judgment dated 8.7.2004.

6. Prior to that, they filed a W.P. No.272 and 273 of 2003 in the Supreme Court of India seeking a probe by CBI into the assets of the family of the Respondent No.8 and the same was dismissed as withdrawn on 8.1.2004.

7. Writ Petition No. 13302 of 1997 which was filed making allegations against Respondent No.8 as Managing Trusty of NTR Trust was dismissed on 12.9.1998, against the said order SLP No. 631 of 1999 was filed and the same was dismissed by Order dated 22.7.1999.

**7.10pm (45)**

8. After assuming Office as Chief Minister, the Petitioner's husband during his tenure from the year 2004 to 2009 ordered several enquiries and House Committees against the Respondent No.8. However, the Respondent No.8 cannot be indicted in any of the said enquiries. ఇవన్నీ చెప్పి, Having gone through the averments and contentions as well as the relief sought in the above noticed proceedings, we are convinced that the case sought to be exposed by the Petitioner, in this writ petition was already adjudicated before different forums including this Court. Apparently, this petitioner has preferred this Writ Petition on the same set of allegations. Moreover, as rightly pointed out by the Learned Counsel for the Respondent, the above notice previous proceedings are suppressed in the W.P. in spite of the fact that the Petitioner's husband was a party to most of the said proceedings. This undoubtedly, amounts to abuse of process of the Court under the guise of Public Interest Litigation. It is also found that the allegations set out in the Writ Petition relate to the alleged illegal actions and inaction of the Respondent No. 8, during his term of office as the Chief Minister of Andhra Pradesh from 1995-2004. No justifiable reason is forthcoming, as to why the writ petition has chosen to file this writ petition by way of Public Interest Litigation, after so many years that to without exhausting the Statutory orders అని చెబుతూ, ఇవన్నీ చూసిన తరువాత హైకోర్టు చెబుతుంది. For the above reasons, stated herein before, the Writ Petition is not maintainable as a Pubic Interest Litigation. Therefore, it is liable to be dismissed. We are already expressed above, that the order dated 14.11.2011 being in violation of the fundamental principles of Natural Justice is nullity. Accordingly, the Order dated 14.11.2011 is herewith recalled and the writ petition is dismissed. Consequently, W.P.M.P. Nos. 39944 and 40862 of 2011 which was filed by the proposed interveners shall be stand dismissed అని చెబుతూ, వీళ్లు సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టుకు వెళ్లిన తరువాత same petition dismiss చేశారు. ఇది హైకోర్టు ఇచ్చారు. The Special Leave Petition is dismissed in terms of the signed Order. అది కూడా డిస్మిస్ చేశారు. ఈరోజు వీళ్ల యొక్క బిహేవియర్ చూస్తే, ఎంత దుర్మార్గంగా చేస్తున్నారంటే, రాష్ట్ర ప్రజానీకం ఆలోచించాల్సిన అవసరం ఉంది. వీళ్లు ఒక కేసులో ఇదే మాదిరిగా బ్లాక్‌మెయిలింగ్ బురద జల్లడం అనేది వీళ్లు పేపర్‌ను అడ్డం పెట్టుకొని, ఇలాంటి దౌర్జన్యాలు అడ్డుపెట్టుకొని, ఎంత బ్లాక్ మెయిల్ చేస్తున్నారనేది ఉదాహరణగా చెప్పింది. ఎనిమిది ఎంక్వైరీలు వేశారు. 10సార్లు కాదు 15సార్లు పోయారు. అవన్నీ కోట్ చేశారు. 23ఎంక్వైరీలు వేసుకున్నారు. 5సార్లు కోర్టుకు పోయారు. అక్కడ నిరూపించలేకపోయారు. వీళ్లు చేసిన పనులు. 15.01.2012 నా ఆస్తుల పైన కోర్టుకు వెళ్లారు. పోతే సుప్రీంకోర్టు ఒకటి అన్నది. ఏమనింది అంటే, అది కొట్టేస్తూ, ప్రతిష్టాత్మక ఆంధ్రప్రదేశ్ హైకోర్టుపై బురద జల్లే ప్రయత్నం చేయవద్దు. పిటీషన్ ఉపసంహరించుకుంటారా? ఉత్తర్వులు ఇవ్వమంటారా?

న్యాయ వ్యవస్థ విశ్వసనీయతను ప్రశ్నిస్తారా అని క్వశ్చన్ చేస్తే, గతిలేక ఆరోజు విత్‌డ్రా చేసుకున్నారు. (చప్పట్లు)

తేదీః 16.02.2012న వీళ్లు ఇదే మాదిరిగా వైఎస్సార్‌సీపీ వేసిన పిటీషను శ్రీమతి లక్ష్మి పార్వతి, శ్రీ విజయ్ సాయిరెడ్డి , శ్రీ ఎ.బి.కె. ప్రసాద్ హనుమంత్ పిటీషను కొట్టివేస్తే అందులో పిటీషన్‌లో రాజకీయ వైషమ్యం ఉంది. కుమారుడుపై దర్యాప్తుకు ఆదేశించినందుకు ఎదురుదాడికి పిటీషన్ దాఖలు చేసినట్లుంది. ప్రజాప్రయోజనాలు లేవు. చంద్రబాబుకు అనుకూలంగా కోర్టు ఉత్తర్వులు వచ్చాయనే కారణంగా, న్యాయమూర్తులకు పక్షపాతాన్ని ఆపాదించలేరని స్పష్టంగా చెప్పే పరిస్థితికి వచ్చింది. (చప్పట్లు) నేరం చేసినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయి. Quid pro-quo జరిగి ఉండవచ్చు. నేర స్వరూపం తీవ్రంగా ఉంది. కాబట్టి నీకు బెయిల్ పిటీషన్ ఇవ్వమని 01.06.2012లో సిబిఐ కోర్టు ప్రిన్సిపల్ జడ్జ్ పుల్లయ్య గారు జడ్జ్‌మెంట్ ఇచ్చారు. ఒక్కరే కాదు.

ఇంకొక పక్కన చూస్తే, అదే హైకోర్టు ఆర్థిక నేరాల్లో లోతైన దర్యాప్తు జరగాలి. బహుళ ఛార్జ్ షీట్‌లు తప్పు కాదు అని జస్టిస్ చంద్రకుమార్‌గారు. ఇంకొక పక్క జస్టిస్ సముద్రాల గోవిందరాజులుగారు 04.07.2012న రూ. 43వేల కోట్ల రూపాయలు మొత్తం దుర్వినియోగం అయ్యిందని ఆరోపణలు అక్రమాలున్నాయి.ఇది ప్రజాధనంతో ముడిపడి ఉంది. నిందితుడి వ్యక్తిగత స్వేచ్ఛ కంటే, సమాజ విశాల ప్రయోజనాలే ముఖ్యం. కేసులో సాక్షులను ప్రభావితం చేయడానికి ఆధారాలను తారుమారు చేయడానికి అవకాశం ఉందని సిబిఐ వాదిస్తుంది. కేసు విచారణ ముగిసే వరకు జగన్ బెయిల్ పొందలేరని చాలా స్పష్టంగా ఇచ్చారు. దీనిపైన మళ్లీ సుప్రీంకోర్టుకు పోయారు. రాజకీయ కక్ష సాధింపులకు న్యాయస్థానాలను వేదిక చేయలేం. మకిలి అంటిన చేతులతో కేసులు వేస్తారా? జగన్ కేసుని ఈ కేసుతో ముడిపెట్టడం తగదని చాలా స్పష్టంగా వార్నింగ్ ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఒక కేసులో అయితే ఇష్టానుసారంగా 30.07.2012లో సిబిఐ జెడీ శ్రీలక్ష్మి నారాయణ అనధికారికంగా మీడియాకు లీకులు ఇస్తున్నారని దాని పైన కోర్టుకు వెళ్లారు. వెళ్లితే, రెండు లక్షల రూపాయలు జరిమానా వేశారు. అది కూడా చూసి పనిష్ చేసే పరిస్థితికి వచ్చారు. ఇలాంటివి చదువుకుంటూ పోతే, జడ్జ్‌లపైన, ఇన్వెస్టిగేషన్ ఎంక్వైరీ పైన, మాట్లాడితే పొలిటికల్‌గా వాళ్ల పైన పేపర్ పెట్టుకొని రాయడం, దానిపైన కోర్టుకు వెళ్లడం, అవినీతి డబ్బు వెదజల్లడం, ఈరోజు నేను మొత్తం ఎవిడెన్సు చూపించాను. చూపించిన తరువాత మీ స్పందన ఏమిటండీ? చెప్పకుండా ఎదురుదాడి చేయడం. అంటే, రాజకీయ ముసుగులో ఇలా చేస్తున్నారు. ఈ సభలో ఉన్న వాళ్లు, ప్రజలు ఆలోచించాలి. సర్వేపల్లి ఎమ్మెల్యే పక్కన, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కంబైన్డ్ స్టేట్‌లో తొమ్మిది సంవత్సరాలు నేను సిఎంగా ఉన్నాను. పది సంవత్సరాలు అపొజిషన్ లీడర్‌గా ఉన్నాను. ఈరోజు

ప్రజలు నా పైన నమ్మకం పెట్టుకొని, కష్టాలు ఉన్నప్పుడు ఈయన అయితేనే, ఈ రాష్ట్రం బాగుపడుతుంది. రాజధాని లేదు. పరిశ్రమలు లేవు. ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ లేవు. విభజన జరిగే నాటికి మన ఆదాయం 46శాతం. జనాభా 88శాతం. తెలంగాణా ఆదాయం 54శాతం జనాభా 42శాతం. ఆ సమయంలో ఓట్లు వేసి, గెలిపించారు. నామీద గురుతర బాధ్యత ఉంది. ఒక హిస్టారికల్ బాధ్యత నాపై ఉంది. నేను అనునిత్యం కష్టపడుతూ ఇక్కడ హౌస్‌లో చూశారు. మొన్న బడ్జెట్ పెడితే, నేను మళ్లీ లండన్‌కు వెళ్లాను. అక్కడ మన ప్రధాన మంత్రి, యూకే ప్రధాన మంత్రి ఒక ఎంఓయూ చేసుకొని స్మార్ట్ సిటిల కింద మేము అమరావతి కింద సపోర్టు చేస్తామని అంటే, వాళ్లతో చర్చించి ఎవరైతే ఆలీవ్ లూర్టన్ అనే మంత్రి ఉన్నాడు. ఆయన దగ్గరకు వెళ్లి ఒక మిటీంగ్ పెట్టి లండన్‌లో ఉన్న కంపెనీలు కూడా మన రాజధానిలో ఇన్వాల్వ్ కండీ. మాకు సహాయం చేయండీ. అవసరమైతే, యూకే గవర్నమెంట్ మీరు కూడా రండీ. మీరు కూడా వచ్చి, ఇక్కడ అభివృద్ధిలో భాగస్వాములు కండీ.  మీ కంపెనీలు తీసుకురమ్మని అన్నాను. చాలా దేశాలను కోరాం. మన రాజధాని ఫౌండేషన్ వేసినప్పుడు, చాలా మంది వచ్చారు. జపాన్ మంత్రి వచ్చాడు, సింగపూర్ మంత్రి వచ్చారు. ప్రధానమంత్రి లండన్‌కు పోయినప్పుడు ఒక ఎంఓయూ చేశారు.

**రా.7.20 (46)**

చైనా నుండి కొంతమంది వస్తున్నారు.  దీనిని బట్టి ఏం  తెలుస్తుంది అధ్యక్షా?  మన దగ్గర డబ్బులు లేకపోయినా ఒక ఆలోచనతో మనం ముందుకుపోయాం.  ఇదే హౌస్‌లో అందరూ ఉన్నారు. రాష్ట్ర ప్రజానీకం  ఆలోచించాలి. ఆరోజు ఏం జరిగింది అధ్యక్షా? రాష్ట్ర విభజన జరిగినప్పుడు  ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న ప్రతిఒక్కరూ  రియాక్ట్ అయ్యారు.  వంద సంవత్సరాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి రెండు శాతం ఓట్లు వచ్చాయి. ఎందుకు అధ్యక్షా? అన్యాయం జరిగిందన్న కోపంతో ప్రజలు  కసిగా ఓట్లేసి  ఓడించారు.  ఓడించిన తరువాత ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నా మీద పెట్టారు.  పెట్టిన తరువాత మనకు రాజధాని లేకపోతే రాజధాని నిర్మాణం కోసం ల్యాండ్ అక్విజిషన్ చేయాలంటే ఎకరా కోటి రూపాయలనుకుంటే రూ.34 వేల కోట్లు కావాలి. అన్ని కోట్లు మన దగ్గర ఎక్కడున్నాయి అధ్యక్షా? లేనప్పుడు ఒక పిలుపు ఇచ్చాను.  పిలుపు ఇచ్చినప్పుడు స్వచ్ఛందంగా రైతులు ముందుకొచ్చి ఇది జరిగితే  మా ఆస్తుల విలువ పెరుగుతుంది. ఇక్కడ రాజధాని రావాలి అని వాళ్లందరూ ముందుకొచ్చారు. మీరందరూ పోయారు. మీరే కాదు దేశంలో  ఇంకా చాలామంది పోయారు. కాంగ్రెస్  పార్టీ కూడా రెచ్చగొట్టింది. ల్యాండ్ అక్విజిషన్ బిల్లు ఏదైతే ఉందో దానిని  ఏ మాత్రం పాస్ చేయనీయకుండా  అడ్డుపడ్డారు.  ల్యాండ్ అక్విజిషనే అసాధ్యమనుకున్నప్పుడు రైతులు స్వచ్ఛందంగా  ముందుకొచ్చి లాండ్ పూలింగ్‌కు సహకరించారు. ఆ విశ్వసనీయతను, నమ్మకాన్ని కాపాడుకునే బాధ్యత నామీద ఉంది అధ్యక్షా. అవేదనతో  చెబుతున్నాను, బాధతో చెబుతున్నాను.  నా దగ్గర డబ్బులు లేని పరిస్థితుల్లో  టెండర్లు పిలవాలంటే  మాస్టర్‌ప్లాన్

డిటెయిల్స్‌కు ఆరు నెలలో లేక సంవత్సరమో పడుతుంది కాబట్టి సింగపూర్ వెళ్లి సింగపూర్ ప్రభుత్వాన్ని కోరితే నెల లోపల కేబినెట్‌కు తీసుకుపోయి టెండర్‌ను పిలవాలంటే కష్టమంటే మేం ఫ్రీగా చేస్తామని మాస్టర్ ప్లాన్ డిటెయిల్స్ ఆరు నెలల్లో పూర్తి చేశారు. ఈ రోజు మీరందరూ ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ముందు రాజధాని ఎవరూ ఊహించలేదు. ఈ రోజు రాజధాని వచ్చింది. (వైసీపీ సభ్యులచే అంతరాయం) నేను ఈ హౌస్‌లో ఉన్న ప్రతిఒకరినీ, రాష్ట్ర ప్రజానీకానికీ విజ్ఞప్తి చేస్తున్నదేమంటే ఈ రోజు వీళ్లు బురదలో పూర్తిగా కూరుకుపోయి ఆ బురద నాకు అంటించాలనుకుంటున్నారు. ఇప్పటికే 26 సార్లు కోర్టుకెళ్లారు. ఎంక్వయిరీలు వేయించారు. ఇప్పుడు కూడా నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. నేను అందుకనే మిమ్మల్ని అడుగుతున్నాను. ఏవైతే ఆరోపణలు చేశారో వాటిని నిరూపించాలి. ఆధారాలు చూపించాలి. ఆధారాలు చూపించకుండా ఇష్టప్రకారంగా మాట్లాడడానికి వీలు లేదు. మీరందరూ ఒకటి గుర్తుపెట్టుకోవాలి. ఇతనికి కాని రాజకీయ పార్టీ లేకపోయివుంటే, ఒక ఎమ్మెల్యేగా గెలవకపోయివుంటే ఈడీ కేసులో కాని సీబీఐ కేసులో కాని ఏవిధంగా ట్రీట్ చేసేవాళ్లమండీ? ఆయనకు మనం ఆన్సర్ చేసే పరిస్థితి వచ్చిందంటే ప్రజాస్వామ్యంలో ఉండే బ్యూటీ అది. ప్రజాస్వామ్యంలో నేను సమాధానం చెబుతున్నానంటే, తిరిగి అతనితో నేను ఆరోపణలు చేయించుకుంటున్నానంటే ఎంత బాధ కలుగుతుందో ప్రతిఒక్కరూ ఆలోచించాల్సిన అవసరముంది. దీనిలో ఆధారాలే లేవు. ఆధారాలుంటే చెప్పండి యాక్షన్ తీసుకుంటానన్నాను. ఈయన కోపమంతా ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి కాకూడదు. ప్రజలు ఇబ్బందుల్లో ఉండాలి. ఈయన రాజకీయంగా లబ్ధిపొందాలి. ఇలాంటి దుర్మార్గమైన ఆలోచన మంచిది కాదు. నేను ఆయనను ఒకటే కోరుతున్నాను. ఆధారాలుంటే చూపమనండి. లేకపోతే బేషరతుగా క్షమాపణ చెప్పమనండి. అది కూడా చెప్పకపోతే మనం ఆయనపైన చర్య తీసుకోవలసిన అవసరముంది. నిరాధారమైన ఆరోపణలు చేసి, బురద చల్లి తప్పించుకోవడానికి వీలు లేదు అధ్యక్షా. అదేనేను మిమ్మల్ని కోరుతున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. మీరు మాకు రక్షణ ఇవ్వాలి. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలి. నిరాధారమైన ఆరోపణలు ఎవరు చేసినా వాళ్లను శిక్షించే బాధ్యత మనం తీసుకున్నప్పుడే ఆరోపణలు చేసినప్పుడు జాగ్రత్తగా చేస్తారు. చెప్పాలంటే చాలా విషయాలున్నాయి. నేను వాటివైపుకు పోవడం లేదు. నా ఆవేదన ఏమంటే ఈ రోజు ఎందుకని నో కాన్ఫిడెన్స్ పెట్టారు? ఐయామ్ ఆస్కింగ్. రాష్ట్రాన్ని మేం బాగుచేస్తున్నామనా? సమస్యల్ని పరిష్కారం చేస్తున్నామనా? ఎప్పుడు పరిష్కారం కాని సమస్యల్ని పరిష్కరించి ప్రజల్లో ఒక నమ్మకం కలిగించామనా? దేనికోసం పెట్టారని అడుగుతున్నాను. ఈ రోజు అసెంబ్లీ నడుస్తోంది. బడ్జెట్ ఉంది. ఇంకా 20 రోజులుంది. చర్చలు చేయండి. మీకు నో కాన్ఫిడెన్స్ ఎట్లా పెట్టాలో తెలియదు. దాంట్లో సంతకం పెట్టాలని కూడా తెలియదు. సంతకం కూడా పెట్టకుండా మళ్లీ ఇక్కడకొచ్చి దబాయిస్తున్నారు. గతంలో నేను కూడా పెట్టాను. ఎవరైతే అందులో భాగస్వాములు

కావాలనుకొని లీవ్ మూవ్ చేస్తారో వాళ్లు సంతకం పెడితే వాళ్లే నో కాన్ఫిడెన్స్ మూవ్ చేసే అవకాశమొస్తుంది. అది కూడా తెలియకుండా నో కాన్ఫిడెన్స్ మూవ్ చేసి ఎదురుదాడి చేయడమనేది మంచి పద్ధతి కాదు. ఈ సభకు కొన్ని సంప్రదాయాలున్నాయి. చట్టముంది. చట్టప్రకారం పనిచేస్తుంది తప్ప రౌడీయిజంతోనే, బెదిరిస్తేనో, బ్లాక్ మెయిల్ చేస్తేనో ఈ సభ పనిచేయదు. ఆ విషయం గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. అందుకనే నేను మళ్లీ మిమ్మల్ని కోరుతున్నాను. ఏవైతే ఆరోపణలు చేశారో వాటికి ఆధారాలు చూపించండి. కనీసం ప్రైమాఫేసీ చూపించండి. తరువాత మాట్లాడే హక్కు మీకుంటుంది. మీరు చూపించకపోతే మాట్లాడే హక్కు మీకు లేదు. క్షమాపణ అయినా చెప్పాలి. లేకపోతే యాక్షన్ అయినా తీసుకోవలసిన అవసరముంది. అందుకు పూర్తిగా సహకరించమని మరోసారి కోరుకుంటూ రాష్ట్ర ప్రయోజనాల కోసం మీరు కూడా ఏచర్య తీసుకోవాలో ఆ చర్య తీసుకొని రాబోయే రోజుల్లో మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం ముందుకు పోవాలి కాబట్టి అందుకు ముందుకు రావాలని మరోసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఎందుకు అవకాశం వాళ్లకిస్తున్నారని మీరడిగితే మీరు చేసే ఆరోపణలకు సమాధానమివ్వడానికని ఇప్పుడు మీకు అర్థమై ఉంటుంది.మీరు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పుకున్నారాయన. ఆరోపణలు చేయడంలో తప్పు లేదు. ప్రైమాఫేసీ లేకుండా ఆరోపణలు చేస్తే జరిగే నష్టం గురించి చెప్పాను. అయినా ఇంకా మీరు మాట్లాడతానంటే మాట్లాడండి. అయితే నో కాన్ఫిడెన్స్ మోషన్ఇష్యూ మీద కన్‌క్లూడ్ చేస్తే మంచిదని నా సలహా.

శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు క్లారిఫికేషన్స్ పేరుతో సుదీర్ఘంగా అరగంటసేపు మాట్లాడారు. అది కూడా కోర్టులోని జడ్జిమెంట్లు చదివాడు. ఆ జడ్జిమెంట్లు చదివి మీకు వినిపించాడు. ఆ ప్రతి జడ్జిమెంట్లో కనిపించింది ఏమిటంటే అధ్యక్షా, ఎంక్వయిరీకి పోవల్సిన పనిలేదు అని టెక్నికల్ గ్రౌండ్స్ క్రింద ఎంక్వయిరీ జరగకుండా జడ్జిమెంట్లు తెప్పించుకొని, కేసుల నుంచి విచారణ జరగకుండా, ఆరోపణల మీద విచారణ జరగకుండా, సేఫ్గా... సేఫ్టీనెట్‌ను తనకున్న పలుకుబడితో చేయించోగలిగాడు అధ్యక్షా.

అధ్యక్షా, నేనడిగేది ఒకటే. ఈ సభలో జరుగుతున్న తీరును చూస్తుంటే ఈ సభలో ఆరోపణలు చేయకూడదు, ఈ సభలో సీబీఐ ఎంక్వయిరీలు అడగకూడదు అనిఏకంగా డిక్టబులే పాస్ చేసే రీతిలో చంద్రబాబు నాయుడు గారు, తెలుగుదేశం పార్టీ వాళ్లు చేసే వైఖరిని చూస్తుంటే... నిజంగా వాళ్ల ఒత్తిడి చూస్తుంటే.... (మైకు ఆగిపోయింది.)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారూ, ప్లీజ్ దయచేసి వినండి... ఉండండి... మీరు డోన్ట్ హైజాక్ ది హౌస్. నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చినప్పుడు ఈవిధంగా చేయవచ్చు. వద్దనటం లేదు. తప్పులేదు. ప్రైమాఫేసీ ఉంటే బాగుంటుందని చెబుతున్నాను. ఆరోపణలు చేసేటప్పుడు ప్రోస్ అండ్ కాన్స్ ఆలోచించాలని చెబుతున్నాను. (వైసీపీ సభ్యుల నుంచి అభ్యంతరాలు) ప్లీజ్ బీ సీటెడ్..... దయచేసి కూర్చోండి.... కాని యాజ్ ఎ లీడర్ ఆఫ్ అపోజిషన్ ఒక్క విషయాన్ని గమనించాలి... నో కాన్ఫిన్స్ మోషన్ ఇచ్చినప్పుడు, మీరు మాట్లాడాలనుకున్నప్పుడు దానిపై మీరు సైన్ చేయాలి. ప్రధాన భాగస్వామిగా మీరు మాట్లాడొచ్చు. కాని ఒక ఇన్సిడెంటల్ ఫైండింగ్ ఏమిటంటే సిగ్నెటరీ కాకుండా సిగ్నెటరీస్‌ను ఎవరినీ మాట్లాడనీయకుండా మొత్తం మీరు మాట్లాడారు. ఐ ఓన్లీ సే. రెండున్నర గంటలు మాట్లాడారు. కన్‌క్లూడ్ చేసి ఇష్యూలోకి పొమ్మని చెబుతున్నాను. (వైసీపీ సభ్యుల నుంచి అభ్యంతరాలు) సిగ్నెటరీస్‌ను ఎవ్వర్నీ మీరు మాట్లాడనీయలేదు. మీరొక్కరే మాట్లాడుతున్నారు. వాళ్లు(అధికారపక్షం) ఒప్పుకున్నా కూడా సిగ్నెటరీస్‌ను ఎవ్వర్నీ మాట్లాడనీయలేదు మీరు. మీరొక్కరే మాట్లాడుతున్నారు. దీనిపై మీరు సైన్ చేసి ఉండాల్సింది. అబ్జెక్షన్ ఏముంది? ఎవరు కాదన్నారు మిమ్మల్ని? అందుకే యు గో ఫార్ నో కాన్ఫిడెన్స్ మోషన్ డిస్కషన్ అండ్ కన్‌క్లూడ్ ఇట్. సోదట్ ఉయ్ ప్రొసీడ్ ఫర్దర్...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, నో కాన్ఫిడెన్స్ మోషన్ ఎందుకు పెడుతున్నామన్నది కూడా ప్రజలకు తెలియాలి కదా? ప్రజలకు సంబంధించిన అన్ని కార్యక్రమాల్లో ఫెయిల్ అయ్యాడు. మ్యానిఫెస్టోలో చెప్పిన.....

మిస్టర్ స్పీకర్: టు అవర్స్ పైన మాట్లాడారు . రఫ్లీ టు అండాఫ్ అవర్స్ మాట్లాడారు. సుమారు టు అండాఫ్ అవర్స్ మాట్లాడారు మీరు.( ఆ దశలో సభానాయకుడు మాట్లాడడానికి లేచి నుంచున్నారు .) ఎస్... లీడర్ ఆఫ్ ది హౌస్......

సా.7.30 (47)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను ఈ సభ ద్వారా అన్ని విషయాలు వివరించాను. ఎందుకు ఆరోపణలు లేకుండా ఇవన్నీ అడుగుతున్నారని అడిగాను. ఇప్పటికైనా సరే ప్రతిపక్షసభ్యులందరికీ కూడా ఈ రాష్ట్ర ప్రయోజనాలు చాలా ముఖ్యం. మీ ద్వారా ప్రతిపక్ష నాయకులను అడుగుతున్నాను. మీరు కొన్ని ఆరోపణలు చేశారు. మీ ఆరోపణలకు ఆధారాలు చూపించమని నేను కోరాను. ఆధారాలు లేకపోతే మీ దగ్గర లేవని చెప్పండి, మేం ఏమీ

చేయలేమని చెప్పండి. అది కాకుండా ఏమీ ఆధారాలు లేకపోయినా మీరు సిబిఐ ఎంక్వైరీ వేయమంటూ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది మంచి పద్ధతి కాదు. వారికి మీ ద్వారా మరొకసారి మనవి చేస్తున్నాను. ఆధారాలు ఉంటే చూపించండి, లేకపోతే ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడే అవకాశం లేదు. అధ్యక్షా, మీరు కూడా ఇప్పటికే ఒక మాట చెప్పారు. చరిత్రలో ఎపుడూ జరగలేదు. నోటీసులో సంతకం పెట్టకపోయినా మీరు ప్రతిపక్ష నాయకుడికి రెండున్నర గంటల సమయం ఇచ్చారు. వారి పార్టీకి చెందిన మిగతావారికి ఎవరికీ మాట్లాడడానికి అనుమతించలేదు. వారు దబాయింపు చేస్తూ ఎక్కడికి వెళుతున్నారు? ఇది చట్ట సభ. ఈ చట్ట సభలో హుందాతనాన్ని కూడా కాపాడకపోతే బయటకు ఏమి సందేశం వెళుతుంది? వారు రౌడీయిజం, దౌర్జన్యం  చేస్తుంటే వారికెందుకు మైక్ ఇస్తారు? What is the signal that you are giving? వారికి అర్హత లేకపోయినా మీరు నిర్ణయం తీసుకున్నారు కాబట్టి మేం ఏమీ అనలేదు. వాస్తవంగా ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడే అవకాశం లేదు. వారి పార్టీలోని ఉపనాయకులతో సహా అందరూ ఆలోచించాలి. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన వారి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఏమి మాట్లాడారంటే, మా నాయకుడు మాట్లాడతారని చెప్పారు. ఇది న్యాయమా? వారి పార్టీకి చెందిన ఒకే వ్యక్తి మాట్లాడతారా? మా పార్టీకి చెందినవారు పది నుంచి ఇరవై మంది మాట్లాడారు.  ఒకే వ్యక్తి మాట్లాడడానికి మీరు మూడు గంటలపాటు సమయం ఇస్తే బయటకు ఎటువంటి సందేశం వెళుతుంది? ఒక వ్యక్తి ఇష్టానుసారంగా దౌర్జన్యం చేస్తుంటే మీరు మైక్ ఇస్తారు. అలా చేయడంవలన అందరూ దౌర్జన్యం చేయాలా ఈ సభలో? ఈ రోజు ఆయన చేసిన ఆరోపణలు నిరూపించాలి. అందుకు సాక్ష్యాధారాలు ఉంటే చూపించమనండి. ప్రైమాఫేసీ  ఆధారం ఉంటే చూపించమనండి, అపుడు ఏ ఎంక్వైరీకైనా నేను సిద్ధం. సిబిఐ ఎంక్వైరీ పేరుతో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం మాత్రం మంచిది కాదు. నేను మరొకసారి దండం పెట్టి మనవిచేస్తున్నాను. ఇది మంచి పద్ధతి కాదు.  (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) మీరు కూడా మనుషులే. మీకు కూడా మనస్సాక్షి ఉంటుంది. ఈ రాష్ట్ర ప్రయోజనాలకోసం ఆలోచిస్తున్నారా, లేదా అని మీరు మీ మనస్సాక్షిని అడగండి. మీ నాయకుడు చేసే విధానం కరెక్ట్ కాదు.  మీ మనస్సాక్షి చెబితే మీరు మీ నాయకుడిని సమర్థించండి, నేను బాధపడను. కానీ వాస్తవాలు ప్రజలకు, సభకు చెప్పాల్సిన బాధ్యత నాకు ఉంది. మీరు చేసే ఆరోపణలకు సమాధానాలు వివరంగా చెప్పాను. కానీ ఏమాత్రం వాటిలో ఆధారాలు లేవని చెప్పాను. కొన్ని టెండర్లు వచ్చాయని చెప్పారు. అన్నీ కూడా నేను పూర్తిగా వివరంగా చెప్పాను. ఇప్పటికైనా సరే ఆధారాలు ఉంటే చెప్పండి, లేదంటే సారీ చెప్పండి. అది చెప్పిన తరవాతే సభాపతిగా మీరు ముందుకు వెళ్లండి. మీరు కూడా మా హక్కుల్ని కాపాడాలి. మీరు ఏదో ఒక విధంగా ఈ అవిశ్వాస తీర్మానాన్ని ముగించాలనే ఉద్దేశంతో ఓటింగ్‌కు వెళ్లాలని ఆలోచిస్తున్నారు. అది సరైనది కాదు. మేం చాలా స్పష్టంగా ఉన్నాం. మీరు సభా సంప్రదాయాలు కాపాడండి, సభ హుందాతనాన్ని కాపాడండి. ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే వారిని కూడా శిక్షించే విధంగా పారదర్శకంగా

ఈ సభలో నడవాలి తప్ప ప్రతిపక్ష నాయకులు ఎవరి మీద అంటే వారి ఆరోపణలు చేస్తూ వెళతామని చెప్పడం మంచిది కాదు. ఆ విషయాలు మీరు కూడా ఆలోచించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (మైక్ లేకుండా)ః అధ్యక్షా, మీరు మైక్ ఇస్తారా లేదా చెప్పండి. 18 మంది శాసనసభ్యులు లేచి నిలబడితేనే మోషన్ అప్రూవ్ అయింది. పార్టీ అధ్యక్షులే నో కాన్ఫిడెన్స్ ఇవ్వాలని లేదు. ఆ మోషన్ మీద ఎవరు మాట్లాడతారని కాదు. ఎవరు మాట్లాడాలా అని పార్టీ నిర్ణయం తీసుకుంటుంది.

(అంతరాయం)

ఇది ఏమిటి అధ్యక్షా? ఇక్కడ జరుగుతున్నది అన్యాయని 5కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు. ఇక్కడ జరుగుతున్నది అన్యాయమని చూసినవారందరికీ తెలుస్తున్నది. ఇక్కడ పూర్తిగా చంద్రబాబు నాయుడు గారి పరిస్థితి ఎలా ఉందంటే వారి మీద ఆరోపణలు చేయకూడదట, సిబిఐ ఎంక్వైరీ అడగకూడదట. ఇంకేమీ అడగకూడదట. ఇదే సభలో 2006లో రాజశేఖరరెడ్డిగారిమీద మీరు ఎందుకు సిబిఐ ఎంక్వైరీ అడిగారు? అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖరరెడ్డిగారు ఔటర్ రింగ్ రోడ్డు మీద మీరు సిబిఐ ఎంక్వైరీ అడిగితే ఒప్పుకోలేదా అని అడుగుతున్నాను. అప్పుడు రాజశేఖరరెడ్డిగారి మీద ఏమి ఆధారాలున్నాయని ఆరోపణలు చేశారు? మీరు అడిగినవిధంగా 2006లోనే రాజశేఖరరెడ్డిగారు సిబిఐ ఎంక్వైరీ వేసిన తరవాత అదే సిబిఐ ఆయనకు క్లీన్ చిట్ ఇవ్వలేదా అని అడుగుతున్నాను.

(అధికారపక్ష సభ్యులనుంచి అంతరాయం)

తెలియకపోతే తెలుసుకోండి. ఊరికే ఎందుకు మాట్లాడాతారు? ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమంత్రిమీద, ప్రజాసమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైతే, అవినీతి ఆరోపణలమీద ఒకటి, రెండు కాదు, మేం 20 ఆరోపణలు చూపిస్తే వాటిపై సిబిఐ ఎంక్వైరీ వేయమని అడిగితే...... (మైక్ కట్ చేయబడింది).

MR.SPEAKER: Jaganmohan Reddy garu again you are coming to square one, నేను చాలా స్పష్టంగా చెప్పాను. మీరు ఇప్పటికి రెండున్నర గంటలపైగా సమయం తీసుకున్నారు. మీ ఆరోపణలకు వారు సమాధానం చెప్పారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అవిశ్వాసం పెట్టినపుడు ఆరోపణలు చేయకూడదా? సిబిఐ ఎంక్వైరీ అడగకూడదా?

మిస్టర్ స్పీకర్ః మీరు రెండున్నర గంటలకు పైగా మాట్లాడారు. మీరు తప్ప మీ సభ్యులెవరూ మాట్లాడలేదు. మీరే మాట్లాడారు. What more...........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః నేను ఇక్కడ మాట్లాడుతుంటే వారందరూ అడ్డుతగులుతున్నారు. ఎంత మంది మాట్లాడుతున్నారో చూడండి.

మిస్టర్ స్పీకర్ః శాసనసభా వ్యవహారాల మంత్రిగారు.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారు మొత్తం తెగించి ఉన్నారు. అన్నీ అవాస్తవాలు మాట్లాడుతూ ఆరోపణలు చేస్తున్నారు. ఒక వ్యవస్థమీద కాదు అన్ని వ్యవస్థల మీద ఆరోపణలు చేస్తున్నారు. ఎందుచేతనంటే ఆయనకు ఇదొక అలవాటైంది. ఇంతకు ముందు వారు బయట కూడా మాట్లాడారు. ఆయన ఇందాక మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడుగారు జడ్జిమెంట్ల గురించి చెబుతుంటే ఆయన ఒక కామెంట్ చేశారు. ఇన్‌ఫ్లుయెన్స్ చేసి జడ్జిమెంట్ తెచ్చుకున్నారని అన్నారు. చివరకు ఆయన జడ్జిల మీద ఆరోపణలు చేసే పరిస్థితికి వచ్చారు. It is not a good on his part. సభలో ఉన్నవారి మీద కాకుండా చివరకు అధికారుల మీద, జడ్జిల మీద కూడా ఆరోపణలు చేస్తారు. బహుశా ఈయన దయవలన ఐఎఎస్ అధికారులు కొందరు జైలుకు వెళ్లే పరిస్థితి కూడా కలిగింది. ఈయన మీద చాలా స్పష్టంగా సిబిఐ ఆరోపించడంతో ఆయన భరించలేకపోతున్నారు. జడ్జిమెంట్ల గురించి ముఖ్యమంత్రిగారు చెబితే జడ్జిలను మీరు మేనేజ్ చేసి జడ్జిమెంట్లు తెచ్చుకున్నారని అంటున్నారు. ఇంకొకరి గురించి చెబితే వారిని మేనేజ్ చేసుకున్నారంటున్నారు. ముఖ్యమంత్రిగారు రెండు విషయాలలో జడ్జిమెంట్లు చదివి వినిపించి మీరు చేసినవి తప్పుడు ఆరోపణలని చెప్పారు. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా వారు, వారి తరవాత వారి సతీమణి విజయలక్ష్మిగారు గానీ కోర్టులలో చంద్రబాబునాయుడుగారిమీద కేసులు వేసి తరవాత విత్‌డ్రా చేసుకున్నారని అంటే జడ్జిలను మేనేజ్ చేసుకున్నారని చెబుతున్నారు. జడ్జిల మీద కూడా ఆరోపణలు పెట్టినపుడు ఈయనను ఏవిధంగా పరీక్ష చేయాలో ఎవరికీ అర్థం కావడంలేదు. ప్రతి శుక్రవారం కోర్టు బోనులో నిలబడతారు. జడ్జిల ఎదురుగా ప్రతివారం బోనులో నిలబడి వారి మీదే ఆరోపణలు చేస్తున్నారు. ఇదేమి సంప్రదాయం, సంస్కృతి? అటువంటి ప్రతిపక్ష నాయకుడు ప్రపంచంలో ఎక్కడైనా ఉన్నాడా లేదా అని అనుమానం వస్తుంది. ప్రాథమిక సాక్ష్యాధారాలున్నట్లు చూపించండి. మీరు చూపించలేకపోతే మీరు

వాలంటరీగా క్షమాపణలు చెప్పాల్సిన అవసరముంది. ఈ రెండింటిలో ఏదో ఒకటి జరగాల్సిన అవసరముంది. అదే విధంగా జడ్జిల మీద ఆరోపణలు చేశారు కాబట్టి వారికి కూడా క్షమాపణలు చెప్పండి లేదా ఆ మాటలను ఉపసంహరించుకోండి. It is a very serious allegation. న్యాయవ్యవస్థ, లెజిస్లేచర్ రెండూ వేరు వేరు వ్యవస్థలు. ఎవరి మీద అంటే వారి మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైనది కాదు కాబట్టి ఆ మాటలను ఉపసంహరించుకోండి. జడ్జిలకు, ఈ సభకు క్షమాపణలు చెప్పండి. లేదా మీరు ఆరోపించినందుకు సాక్ష్యం చూపించండి. ఈ రెండూ జరగాల్సిన అవరముంది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, వ్యవస్థను మేనేజ్ చేసుకుంటున్నారని నేను అన్న మాటను కన్వీనియంట్‌గా జడ్జిల మీదకు తీసుకెళుతున్నారు. మీరు ఎంత వక్రీకరణలు చేసినా కూడా రికార్డులు చూసుకోండి. వ్యవస్థను మేనేజ్ చేసుకున్నారని అన్నానా, జడ్జిలను మేనేజ్ చేసుకున్నానని అన్నానా అన్నది రికార్డు చూసుకోండి. అయినా ఒక విషయం చెబుతున్నాను. అధికారపక్ష సభ్యులు........... (మైక్ కట్ చేయబడింది).

**7.40 pm (48)**

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఒక్క నిమిషం. అధ్యక్షా, మీరు కాంటెక్స్ట్ తీయండి. ఆ కాంటెక్స్ట్‌లో ముఖ్యమంత్రి గారు జడ్జిమెంట్లు చదివారు. ఈ విధంగా జడ్జిమెంట్లు వచ్చాయి, ఆ జడ్జిమెంటులో క్లియర్‌గా ఇచ్చారు అని చెబుతున్నారు. ఆయన జడ్జిమెంట్లు చదువుతున్న సమయంలో, వాటి గురించి వివరిస్తున్న సమయంలో.... జ్యుడీషియరీ అనేది ఒక వ్యవస్థ. న్యాయ వ్యవస్థ గురించి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలోని జడ్జిమెంట్లను చదువుతుంటే ప్రతిపక్ష నాయకుడు తరువాత మాట్లాడుతూ కామెంట్ చేసింది చూస్తే ఆ కాంటెక్స్ట్‌లో ఇది మొదటి సారి కాదు, వాళ్ల పేపరు జడ్జిలమీద కామెంట్ చేసింది. పెద్ద పెద్ద ఆర్టికల్స్ రాశారు. అదే విధంగా ఆయన కూడా బయట అనేక సందర్భాల్లో కామెంట్ చేశారు. ఇప్పుడు ఇక్కడ సభలో కూడా మాట్లాడటం జరిగింది, కాబట్టి దీనిమీద ఆయన మీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. మనమంటే భరాయించగలం గానీ వాళ్లకు ఇక్కడ చెప్పుకునే అవకాశం లేదు. జడ్జిలమీద ఈయన ఎలిగేషన్ పెడితే, మీరు మేనేజ్ చేసుకుని తెచ్చుకున్నారని ఆ కాంటెక్స్ట్‌లో మాట్లాడితే వాళ్లకు ఇక్కడ చెప్పుకునే అవకాశం లేదు కాబట్టి, he has to be punished on behalf of the Judges.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజుః అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు, గౌరవ ప్రతిపక్ష నేత, వ్యవస్థను మేనేజ్ చేసుకుని తెచ్చుకోవడమంటే ముఖ్యమంత్రి గారు టైపిస్టును మేనేజ్ చేసుకుని తెచ్చుకున్నట్లా? అసలు ఆయన భావం ఏమిటి? ఆయన జడ్జిల మీద చేసిన కామెంట్, ఇది చాలా దురదృష్టకరం. ఆయన తప్పనిసరిగా వెంటనే విత్‌డ్రా చేసుకోకపోతే ఆయన

హుందాతనానికే కాకుండా శాసనసభ గౌరవం కూడా పాడయ్యే అవకాశం ఉంది. జడ్జీల మీద కామెంట్ చేసే ధైర్యం చూస్తే అసలు విచక్షణ కోల్పోయి చేస్తున్నారేమోనని నా అనుమానం. తప్పనిసరిగా ఆయన విత్‌డ్రా చేసుకోకపోతే అది చాలా దౌర్భాగ్యం. అది కాకుండా మరో విషయం చెప్పవలసిన అవసరముంది. ఎంతసేపూ సిబిఐ....సిబిఐ అని పాడిందే పాట కింద పాడి గౌరవ ముఖ్యమంత్రివర్యులని అరగంట సేపు దాని మీద వివరణ ఇచ్చుకునే దౌర్భాగ్య స్థితి మనకు పట్టిందంటే ప్రజానీకం మొత్తం చూస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి మన ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రే కాకుండా మొత్తం దేశంలోనే ప్రముఖమైన లీడర్లలో ఆయనొకరు. అటువంటి వ్యక్తిని నిలుచోబెట్టి ఇన్ని కేసుల గురించి చెప్పించడమనేది నిజంగా చాలా బాధాకరమైన విషయం. ఇది నేను పొలిటికల్ యాంగిల్‌లో గానీ లేకపోతే విమర్శలు చేసేందుకు గానీ చెప్పడం లేదు. తప్పనిసరిగా ఇవన్నీ విచక్షణా జ్ఞానం లేని కామెంట్స్‌గా పరిగణించి సిబిఐ ఇస్యూ అనేది పక్కనబెట్టి సభను ఏ విధంగా సాగించాలో తమరు ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఎందుచేతనంటే జడ్జీల మీద కూడా ఓపెన్ సభలో కామెంట్స్ చేస్తే విచక్షణ అనేది ఏమైపోతుందో నాకు అర్థం కావడం లేదు. ఇది దురదృష్టకరమైన దినం. తప్పనిసరిగా జగన్మోహన్ రెడ్డి గారిని మీద్వారా నేను కోరేది ఏమిటంటే వెంటనే క్షమాపణలు చెప్పకపోతే తీవ్రమైన ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంది. మీద్వారా జగన్మోహన్ రెడ్డి గారిని కోరుతున్నాను. తప్పనిసరిగా ఆయన క్షమాపణ చెప్పాల్సిన అవసరముంది.

శ్రీ కాల్వ శ్రీనివాసులు (రాయదుర్గం) : సార్, ఇది అత్యంత తీవ్రమైన ఆరోపణ. మొదట ఆయన జడ్జీల మీద ఆరోపణ చేస్తే కాదు, మొత్తం వ్యవస్థలనే మేనేజ్ చేశారనే వ్యాఖ్య ఏదైతే గౌరవ ప్రతిపక్ష నాయకులు చేశారో అది తీవ్రమైన ఆరోపణ. దయచేసి నాలుగు వ్యవస్థల్లో అత్యంత గౌరవప్రదమైన వ్యవస్థ న్యాయ వ్యవస్థ. చట్ట సభలో న్యాయ వ్యవస్థను కించపరచే విధంగా అత్యంత ముఖ్యమైన ప్రతిపక్ష నాయకుడు చేసిన ఈ వ్యాఖ్యలు చాలా తీవ్రమైనవి. దారుణమైనవి. ఒక వ్యవస్థను కించపరచే విధంగా ఆయన చేసిన వ్యాఖ్యలను ఈ సభ మొత్తం ఖండిస్తున్నది. దయచేసి ఆయన బేషరతుగా క్షమాపణ చెప్పి నేను తప్పు చేశాను, న్యాయ వ్యవస్థల మీద నాకు నమ్మకముంది, నేను తప్పు చేశాను, బేషరతుగా క్షమాపణ చెబుతున్నాని చెప్పకపోతే చట్ట సభల మీద ప్రజలకు విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది కాబట్టి దయచేసి తక్షణం దీనిని తీవ్రమైన చర్యగా పరిగణించి సభాపతిగా మీరు రూలింగ్ ఇవ్వకపోతే చట్ట సభలో మనమీద ప్రజలకు, న్యాయ వ్యవస్థకు చాలా దారుణమైన అభిప్రాయం కలిగే ప్రమాదం ఉంది. దీని నుంచి సభ్యులను, చట్ట సభలను రక్షించాల్సిన బాధ్యత కూడా తమరి మీద ఉందని మేము విజ్ఞప్తి చేస్తున్నాం.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా,

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈరోజు సభా నాయకుడిగా, ఒక ముఖ్యమంత్రిగా......

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకు లేకుండా): అధ్యక్షా, నో కాన్ఫిడెన్స్ మోషన్ నేను పెట్టానో వాళ్లు (అధికారపక్షం) పెట్టారో అర్థం కావడం లేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, సభలో సభా నాయకుడిగా, ముఖ్యమంత్రిగా నాకు ఒక బాధ్యత ఉంది. ఈ సభలో ఇండిపెండెంట్‌గా పనిచేసే న్యాయ వ్యవస్థకు సంబంధించి వివిధ సమయాల్లో చెప్పిన 8 జడ్జిమెంట్లు అలాగే వివిధ కామెంట్లను, డిఫరెంట్ కోర్టులు చెప్పిన విషయాన్ని నేను కోట్ చేశాను. సుప్రీం కోర్టులో అనేక మంది జడ్జిలు ఇచ్చిన జడ్జిమెంటు, హైకోర్టులో చాలా మంది జడ్జిలు ఇచ్చిన జడ్జిమెంటు, ఢిల్లీ హైకోర్టులో అక్కడిచ్చిన జడ్జిమెంట్లు నామీద వేసినప్పుడే కాకుండా వీళ్లపైన కేసులు వేసినప్పుడు చెప్పిన కామెంట్లన్నీ చదివి వినిపించాను. వాళ్లపైన ఆరోపణలు చేయడమే కాకుండా తిరిగి ఎస్ నేను చేశాను, న్యాయ వ్యవస్థపైనే చేశాను అని గట్టిగా మాట్లాడుతున్నారంటే ఎంత బాధాకరం. ఈ సభ ఎక్కడకు పోతున్నది, మనుషులు ఎక్కడకు పోతున్నారు? అంటే మీకు ఏ వ్యవస్థపైనైనా నమ్మకం లేదు. ఏ వ్యవస్థనైనా సరే మీ ఇష్ట ప్రకారం మీరు డ్యామేజీ చేయడానికి సిద్ధపడుతున్నారు. బయట ఏమి ఫీలింగ్ కనబడుతోంది? ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో పొలిటికల్‌గా మనం ఎన్ని మాట్లాడుకున్నా, న్యాయ వ్యవస్థను గౌరవించవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరి మీదుంది. కామన్ మేన్ మొదలుకుని అందరిలోనూ ఆ బాధ్యత ఉండాలి. ఆ బాధ్యత లేకుండా అవును నేను అన్నాను, జడ్జీల మీద కాదు, వ్యవస్థపైన నేను అన్నాను అంటే న్యాయ వ్యవస్థపైనే మీరంటారా? న్యాయ వ్యవస్థలో జడ్జీలు పనిచేస్తున్నారు. న్యాయ వ్యవస్థలో ఇండిపెండెంట్‌గా జడ్జీలు పనిచేస్తున్నప్పుడు న్యాయ వ్యవస్థకూడా మీరు చెప్పినట్లుగా జరగలేదనే కోపంతోనో లేకపోతే మరేమిటో ఆయన ఉద్దేశం నాకర్థం కాలేదు గానీ వాళ్లపైన కూడా ఆరోపణలు చేసే పరిస్థితికి వస్తే ఇంక ఏ వ్యవస్థ మనుగడ సాగిస్తుంది? ఏ విధంగా సమాధానం చెబుతాం. ఇది ఈ అసెంబ్లీకే తీవ్రమైన మచ్చ. ఒక ప్రతిపక్ష నాయకుడు ఇంత పెద్ద తీవ్రమైన ఆరోపణ చేయడమనేది నా 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదు. మొట్ట మొదటిసారిగా చూస్తున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. వెంటనే దీనిపైన చర్చ కూడా జరగడం మంచిది కాదు. ఆయన క్షమాపణ చెప్పాలి, లేదా మీరైనా యాక్షన్ తీసుకోవాలి, సభ యాక్షన్ తీసుకోవాలి. ఆయన చేసిన పనికి ఈ అసెంబ్లీకి మచ్చ రావడానికి వీలు లేదు. ఇది అసెంబ్లీకే మచ్చ. చాలా బాధాకరమైన సంఘటన. ఒక నిందితుడు కూడా కోర్టుల గురించి, జడ్జీల గురించి, వ్యవస్థను గురించి మాట్లాడుతుంటే చాలా బాధేస్తున్నది. స్పీకర్ అంటే లెక్కలేదు. వ్యవస్థ అన్నా, ప్రజాస్వామ్యం అన్నా నమ్మకం లేదు.

ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అంటే నమ్మకం లేదు. ఈ.డి. అన్నా, సిబిఐ అన్నా లెక్కలేని పరిస్థితి వస్తే వాళ్లను కూడా తిట్టే పరిస్థితి వస్తే ఎక్కడకు పోతున్నామో ఆలోచించాల్సిన అవసరముంది. నేను 5 కోట్ల మంది ప్రజల తరపున కోరుతున్నాను. వెంటనే క్షమాపణ చెప్పండి. మరలా వాదనలు వద్దు. బేషరతుగా క్షమాపణ చెప్పండి. లేకపోతే మనమందరం కలిసి వారిపైన యాక్షన్ తీసుకోవలసిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్: ఒక విషయం. సభలో సభ్యుల మనోభావాలు చూసిన తరువాత, విన్న తరువాత ఒక విజ్ఞప్తి చేయాలనుకుంటున్నాను. రాజ్యాంగానికి మూల స్తంభాలైనటు వంటి జుడీషియరీ, లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్‌లలో దేనికి ఉండే పవిత్రత దానికి ఉంది. దేనికుండే పరిధులు దానికున్నాయి. దేనికుండే బాధ్యతలు దానికున్నాయి. ఒకళ్లను ఒకళ్లు గౌరవించుకుంటూ వస్తున్న నేపథ్యంలో తెలిసి అన్నారో, తెలియక అన్నారో అది మీరు చెప్పాలి (శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నుద్దేశించి). మీరు చేసిన వ్యాఖ్య వలన సభ మనోభావాలు దెబ్బతిని జుడీషియరీ వ్యవస్థ బాధ్యతలను ప్రశ్నించినట్లయింది. అందుకనే నేను సలహా ఇస్తున్నాను. జగన్మోహన్ రెడ్డి గారూ, మీరు తెలిసి చేశారో, తెలియక చేశారో మీరు చెప్పాలి.

(శ్రీ కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిచే అంతరాయం)

వారు అనలేదని మీరు చెబితే ఎట్లాగ? I leave it to you. మీరు విచారం వ్యక్తం చేస్తారా, చేయరా అది మీకు వదిలి పెడుతున్నాను. కానీ బాధ్యత గల సభ్యులున్న సభలో ఇలాంటి వ్యాఖ్యలు చాలా దురదృష్టకరం. We regret for this.

**7.50 pm (49)**

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఇన్‌ఫ్యాక్ట్, నేను మాట్లాడింది, మీరు కాస్త రికార్డుల్లోకి వెళ్లి చూడండి. వ్యవస్థ అనలేదు వ్యవస్థలు అన్నాను. కావాలంటే రికార్డుల్లోకి వెళ్లి చూసుకోండి. నేను ఏమన్నాను అన్న దాని పైన ఛాలెంజ్ చేస్తున్నాను. వ్యవస్థలు అన్నా..

(ట్రెజరీ బెంచ్‌ల నుండి అంతరాయం)

చూసుకోండయ్యా.. రికార్డ్స్ చూసుకోండి. ఒక మాట చెబుతున్నా.. నేను గనుక వ్యవస్థలు అంటే చంద్రబాబు నాయుడు గారు రాజీనామా చేస్తాడా? వ్యవస్థ అంటే నేను రాజీనామా చేస్తా.. సిద్ధమేనా? వ్యవస్థలు అంటే ఆయన రాజీనామా చేస్తాడా? రికార్డ్స్ చూద్దాం. వ్యవస్థలు అని గనుక నేను అని ఉంటే చంద్రబాబు నాయుడు గారు రాజీనామా చేస్తాడేమో చెప్పమని

చెప్పండి. రెడీనా.. ఛాలెంజ్.. ఇప్పటికిప్పుడు రెడీనా.. ఫస్ట్ ఒప్పుకోండి తర్వాత రికార్డులను చూద్దాం.

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్‌రెడ్డి గారూ.. ప్లీజ్.. మీరే ఒప్పుకున్నారు వ్యవస్థలని.

(అంతరాయం)

ప్లీజ్..... ఒక్క నిమిషం. మీరు వ్యవస్థలు అన్నారు. వ్యవస్థల్లో ఒకటి జుడీషియరీ, రెండోది లెజిస్లేచర్ మూడోది ఎగ్జిక్యూటివ్. ఒక వ్యవస్థ అన్నారో వ్యవస్థలన్నారో మీరది ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి తప్ప దయచేసి బుకాయించడానికి ట్రై చేయెయ్యొందండీ ప్లీజ్.. దీనిని ఇంకా స్ప్రెడ్ చేసుకొని విస్తృతంగా మనం దీనిని తీసుకుపోవద్దండి.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా complaint చేసేటప్పుడు సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ దగ్గర నుంచి న్యాయస్థానాల దాకా complaints జరుగుతాయి. వ్యవస్థలు అన్న దానికి అర్థం గొప్పగా మీ మాదిరిగా మేనేజ్ చేసే వారికి బాగా అర్థమవుతుంది. ఇక్కడ నేను ఒక్కటి అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడు గారి మీద ఎంత చెప్పినా గానీ.. (మైక్ కట్ అయ్యింది.)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. దయచేసి కూర్చోండి.

(ఈ దశలో గౌరవ ఆర్థిక శాఖామంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గౌరవ సభాపతి గారిని అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా ఒక ***ఆడి ఇంకా నాలుగు ***ప్రయత్నం చేస్తున్నారు. ఎందుచేతంటే వ్యవస్థలు అన్న దానికి మీరు ఎక్స్‌ప్లెయిన్ చేశారు. మీరు కావాలంటే రికార్డులను చూడొచ్చు. ఈయన (శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి) మాట్లాడింది, మేనేజ్ చేసుకొని జడ్జిమెంటు తెచ్చుకున్నాడు అని అన్నారు. ఇంతకంటే ఏం ఎవిడెన్స్ కావాలి? మేనేజ్ చేసుకొని జడ్జిమెంటు తెచ్చుకున్నారు అంటే జడ్జీలను ఎంత వల్గర్‌గా ఎలిగేషన్ పెట్టారంటే అంత ఎలిగేషన్ పెట్టిన తర్వాత, సహజంగా ఎవరైనా ఒకరు నోరు

*** expunged as ordered by the Chair.

జారినాగానీ లేకపోతే అటువంటి ఎలిగేషన్ పెట్టినా గానీ, జనరల్‌గా బయటకొచ్చిన తర్వాత విత్‌డ్రా చేసుకోవడం గానీ క్షమాపణ చెప్పడం గానీ ఉంటుంది. ఈయన ఎంత మొండిగా మాట్లాడుతున్నాడంటే రాజ్యాంగం ప్రకారం వ్యవస్థలు అంటే మూడు వ్యవస్థలే ఉంటాయి. ఈయన రాజ్యాంగం ప్రకారం ఓత్ తీసుకొని రాజ్యాంగ వ్యవస్థల్ని కించపరిచే విధంగా మాట్లాడినప్పుడు According to me he does not deserve to be in this House, ఎందుచేతంటే రాజ్యాంగం ప్రకారం ఆయన ఓత్ తీసుకున్నారు. రాజ్యాంగం ప్రకారం సృష్టించబడిన ఈ మూడు వ్యవస్థలు అసెంబ్లి, జుడీషియరీ, ఎగ్జిక్యూటివ్. సరే ఈ మూడు వ్యవస్థలను ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. జుడీషియరీకి ఒక స్పెషల్ ప్రివిలేజ్ ఉంది. ఆ జుడీషియరీని కూడా స్పష్టంగా ' మేనేజ్ చేసుకొని జడ్జిమెంటును తెచ్చుకున్నాడు ' గౌరవం కూడా లేదు. మేనేజ్ చేసి జడ్జిమెంటు తెచ్చుకున్నాడు అనే పదం ఇక్కడ రికార్డ్ అయ్యింది. ఆ విధంగా మాట్లాడి, వ్యవస్థ అని ముందు అంటాడు. వ్యవస్థలు అని తర్వాత అంటాడు, అందుచేత ఈయన నాలుకకు ఒక లిమిట్ లేదు. ఆయన అనుకున్నదే జరగాలనే ఉద్దేశం ఉన్న వాళ్లు, వ్యవస్థల్ని కించపరిచాడు, ఆయన తీసుకున్న ఓత్‌ని కించపరిచాడు, రాజ్యాంగాన్ని కించపరిచాడు, రాజ్యాంగ వ్యవస్థలను కించపరిచాడు కాబట్టి He does not deserve to be in this House.

డా. ఆకుల సత్యనారాయణ : అధ్యక్షా తమరి ద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకుడి గారికి నా విజ్ఞప్తి ఏమంటే, ఆ మాట అన్నది వాస్తవం " మేనేజ్ చేసి జడ్జిమెంట్లు తెచ్చుకున్నారు " అన్న మాట వాస్తవం. దయచేసి ఈ సభలో హుందాతనం తీసుకురావడానికో లేకపోతే ఆర్డర్‌ను తీసుకోవడానికో సారీ చెబితే తప్పేమి లేదు. It could be a slip of tongue. కాబట్టి దయచేసి గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు ఇప్పటికైనా రియలైజ్ అయి, పశ్చాత్తాపానికి మించిన పరిష్కారం వేరే ఏమి ఉండదు. ఆ సెంటెన్స్‌ని మొదట విని నా చెయ్యిని కూడా వెంటనే లేపాను. I thought you would see me, అప్పుడు మీరు చూడలేదు, ఆ సెంటెన్స్‌ని నేను క్లియర్‌గా విన్నాను. అప్పుడే చెప్పాను. మన సభ్యులకు కూడా చెప్పాను. దయచేసి దీనిని ఇంకా ప్రొలాంగ్ చేయకుండా జగన్మోహన్‌రెడ్డిగారు un-conditional apology tender చేసి ఈ సభా మర్యాదను పెంచుతారని ఆశిస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ గౌతు శ్యాంసుందర్ శివాజి (పలాస) : అధ్యక్షా ఇందాక గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నట్లు జడ్జీల విషయం మీద ప్రస్తావన తెచ్చి ఇప్పటికే మనం ఒక మచ్చ పడ్డాం. దీని మీద ఇంకా చర్చ అన్నది మీరే కంక్లూజన్‌కి వచ్చారు. కొనసాగించడం మంచిది కాదు. ఇంకా వాళ్లు

జడ్జీల గురించి ఏమంటారో మనం ఊహించలేము. కాబట్టి దానికి ఇక్కడ ఫుల్‌స్టాప్ పెట్టి జడ్జ్‌మెంటను మీరు ఇవ్వాలి సార్. అందుకని ఇంకా దీనిని పొడిగించడం మంచిది కాదు. ఇది నా తాలుకు వ్యక్తిగతమైన ఉద్దేశం. అది అందరి ఉద్దేశం కూడా, సిఎం గారు ఆల్‌రెడి చెప్పారు, అందుకని ఇక మీరు చర్యలు తీసుకోవడమే తరువాయి సార్.

శ్రీ యనమల రామకృష్ణుడు : రాజ్యాంగ వ్యవస్థల్ని కించపరచిన ప్రతిపక్ష నాయకుడు, ఏదైతే ఓత్ తీసుకున్నారో ఆ ఓత్‌కు వ్యతిరేకంగా కామెంట్ చేసిన ప్రతిపక్ష నాయకుడు, రాజ్యాంగాన్నే అవమానపరచిన ప్రతిపక్ష నాయకుడు, ఇటువంటి నాయకుడు అసలు ఈ సభలో ఉండటానికే అర్హత లేనప్పుడు ఆయనకు మాట్లాడటానికి మీరు అనుమతించడానికి వీల్లేదు. అందుచేత ఆయన ఉండటానికే అర్హత లేదు. ముందు క్షమాపణ చెప్పమనండి. సత్యన్నారాయణ గారు చెప్పినా మరొకరు చెప్పినా కూడా, ఆయన టంగ్ స్లిప్ కాదు, ఆయన నైజమే అది. వ్యవస్థల్ని కించపరచడం, కావాలనే ఆయన ఈ యొక్క జడ్జ్‌మెంట్స్ గురించి జడ్జీల గురించి కామెంట్ చేయడం జరిగింది. అందుచేత కావాలని కామెంట్ చేసిన వ్యక్తిని ఈ సభ క్షమించకూడదు. అందుచేత ఆయన మాట్లాడాలనుకుంటే ముందు ఆయన చేసిన వ్యాఖ్యల మీద ఆయన సమాధానం చెప్పాలి.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా నాకిక్కడ నిజంగా ఒక పాయింట్ అర్థం కావడం లేదు.

(అంతరాయం)

చెబుతా వినండి. జడ్జ్‌మెంట్ల మీద అయినా సభలో మాట్లాడే హక్కు పూర్తిగా సభ్యులకు ఉంటుందనేది మొదట మీకు తెలిసి ఉండాలి. పార్లమెంటులో గానీ అసెంబ్లీలో గానీ we deserve the rights జడ్జ్‌మెంట్ల మీద కూడా మాట్లాడే హక్కు ఉంటుందన్న సంగతిని మీరు మార్చిపోకూడదు. కావాలంటే ఎంక్వైరీ చేసుకోండి. రూల్స్ చూసుకోండి. దీని గురించి అంత ఎక్కువగా ఆలోచన చేయాల్సిన పని లేదు. అంత ఎక్కువగా అదేదో తప్పు చేసినట్లుగా, అదేదో తప్పు జరిగిపోయినట్లుగా ఎవ్వరూ అనుకోవాల్సిన పని లేదు. (మైక్ కట్ అయ్యింది)

**రాత్రి 8.00 (50)**

మిస్టర్ స్పీకర్: You did enough Jagan Mohan Reddy garu. చాలా ఎక్కువ చేశారు. అచ్చెన్నాయుడు గారు, మాట్లాడండి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, ఇటువంటి వ్యక్తిని ఎప్పుడు చూడలేదు. కొంత మంది సభ్యులు ఏదో టంగ్ స్లిప్ అయి గాభరా మీద మాట్లాడారని చెప్పి చాలా మంది సభ్యులు మాట్లాడుతున్నారు. గాభరా ఏమి లేదు సార్. *** ఆ రకంగా మాట్లాడారు.

(ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి సభలో చప్పట్లు వినిపించాయి)

(ఆ సందర్భంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ ఆర్.శివప్రసాదరెడ్డి, కె.శ్రీనివాసులు, కోడాలి వెంకటేశ్వరరావు (కొడాలి నాని), జ్యోతుల నెహ్రూ, ఎ.సురేష్, ఆళ్ల రామకృష్ణారెడ్డి, శ్రీమతి ఉప్పులేటి కల్పన, శ్రీమతి వి.కళావతి, శ్రీమతి గిడ్డి ఈశ్వరి, శ్రీమతి వి.రాజేశ్వరి, శ్రీమతి గౌరు చరితా రెడ్డి తదితరులు పోడియం వద్ద నిల్చొని "అచ్చెన్నాయడుని డిస్మిస్ చేయాలి, బర్తరఫ్ చేయాలి" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

MR SPEAKER: No........ Please sit down. It is not correct. అచ్చెన్నాయుడు గారు దయచేసి మీరు కూర్చోండి చెబుతాను. Please, దయచేసి కూర్చోండి.

Please go back to your seats. దయచేసి మీరు వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి. Atchannaidu garu, please sit down. Please withdraw your word.

(అచ్చెన్నాయుడు క్షమాపణ చెప్పాలి అంటూ నినాదాల కొనసాగింపు)

Atchannaidu garu, please withdraw your word.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, నేనైతే *** కాదు. వినండి. నేను అన్న వర్డ్ అన్‌పార్లమెంటరీ అయి, సభ్యుడు గారు బాధపడితే, నేను ఆమాటను వెనక్కు తీసుకుంటాను. దాంట్లో తప్పేమి లేదు. నేను ప్రిస్టేజికి పోను.

MR. SPEAKER: It is unparliamentary.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

*** expunged as ordered by the Chair.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: నేను అన్న వర్డ్ వల్ల సభ్యుడు బాధపడితే, నేను ఆ మాటను వెనక్కు తీసుకుంటున్నాను. అందులో నేను ప్రిస్టేజ్‌కు పోవడం లేదు.

మిస్టర్ స్పీకర్: బాధపడటం కాదు. It is unparliamentary.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

Please go back to your seats. He expressed sorry. ఎక్స్‌ప్రెస్ చేశాడు. Please, go back to your seats.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: కానీ, ఇష్యూను మాత్రం ఇంకా చర్చించకుండా ఎవరైతే ఈ న్యాయ వ్యవస్థను కించపరిచారో వారి మీద యాక్షన్ తీసుకోమని చెప్పి కోరుతున్నాను.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

MR SPEAKER: O.K. Please, it is unparliamentary........ దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

మంత్రి గారు మాట్లాడింది అన్‌పార్లమెంటరీ. He has withdrawn. He expressed his regrets. Please go back to your seats.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

Please go back. It is removed from the records. Please go back.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

మంత్రి గారు విచారం వ్యక్తం చేశారు. దాని మీద చర్చ ఎందుకు? దయచేసి కూర్చోండి. విచారం వ్యక్తం చేసిన తరువాత డిస్కషన్ చేయడం ఏమిటి? దయచేసి వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

ప్లీజ్, కూర్చోండి. విచారం వ్యక్తం చేశాక, మీరు మళ్లీ డిస్కషన్ చేయాలనడం ఏమిటి? దయచేసి కూర్చోండి. Please, go back to your seats. He expressed his regrets.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

అచ్చెన్నాయుడు గారు మాట్లాడింది కరెక్టు కాదు. మాట్లాడింది అన్ పార్లమెంటరీ. మినిస్టర్ గారు విచారం వ్యక్తం చేసిన తరువాత మనం డిస్కషన్ ఎట్లా చేస్తాం చెప్పండి. Please go back to your seats. దయచేసి కూర్చోండి.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

మీకు ఏం కావాలి చెప్పండి. What do you want? మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోని మాట్లాడండి. మీకు ఏం కావాలి చెప్పండి?

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

(ఆ సందర్భంలో ప్రతిపక్ష సభ్యుడు శ్రీ నారాయణ స్వామి మంత్రి అచ్చెన్నాయుడు గారిని సభ నుండి సస్పెండ్ చేయాలి అని పోడియం వద్ద నుంచి అన్నారు)

Please don't make any mistake. దయచేసి కూర్చోండి. You cannot dictate the Chair. Please, go back to your seats.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

మీరు కూర్చుంటారా, లేదా? దయచేసి కూర్చోండి.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

మంత్రి గారు సారీ అని చెప్పినాక ఎవరైనా ఒప్పుకోవాల్సిందే. దయచేసి మీరు వెళ్లి కూర్చోండి. మంత్రి గారు సారీ చెప్పారు కదా! దయచేసి కూర్చోండి.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

నరేంద్ర గారు.......... ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారు.........

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు): స్పీకర్ సార్, గౌరవనీయులు, మంత్రివర్యులు అచ్చెన్నాయుడు గారు ఒక పదం వాడితే వాళ్లందరు కూడా చాలా బాధపడి ఇక్కడకు వచ్చారు. అచ్చెన్నాయుడు గారు, వారేదైతే ఒక పదాన్ని వాడారో, దాన్ని విత్‌డ్రా

చేసుకున్నారు. సభ్యులు బాధపడితే నేను విత్‌డ్రా చేసుకుంటానని చెప్పాడు. అదే పరిస్థితి ప్రతిపక్షనాయకుడికి ఎందుకులేదు అని చెప్పి మేం అడుగుతున్నాం.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

వ్యవస్థను కించపర్చే విధంగా, న్యాయ వ్యవస్థ యొక్క గౌరవానికి భంగం కల్గే విధంగా, సభ ప్రతిష్టకు భంగం కల్గే విధంగా ప్రతిపక్షనాయకుడు మాట్లాడి పైగా పదేపదే సభలో ఉన్న మంత్రివర్యులు, సభాపతిగా మీరు, సభా నాయకుడు విజ్ఞప్తి చేసినా, మీరు ఏవైతే ఆ యొక్క పదాలు వాడటమనేది మంచిది కాదు, దయచేసి విచారాన్ని వ్యక్తం చేయండని చెప్పి పదే, పదే మాట్లాడితే ఈ సభలో జడ్జిమెంట్‌ల గురించి మాట్లాడటమనేది, మాట్లాడవచ్చని చెప్పి మాట్లాడిన వాళ్ల ప్రతిపక్షనాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు ఇవాళ ఏదైతే మా మంత్రివర్యులు శ్రీ అచ్చెన్నాయుడు గారు వాడిన పదాన్ని విత్‌డ్రా చేసుకుని విచారాన్ని వ్యక్తం చేశారో, ఈ సభ గౌరవాన్ని కాపాడే విధంగా, వ్యవస్థల పట్ల ప్రజల యొక్క నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రతిపక్షనాయకుడు బేషరతుగా సభకు క్షమాపణ చెప్పి తను వాడిన పదాలను విత్‌డ్రా చేసుకోవాలని చెప్పి నేను ప్రతిపక్షనాయకుడిని కోరుతున్నాను.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

MR SPEAKER: Minister for Legislative Affairs..........

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు, మంత్రి గారు మాట్లాడిన దాన్ని ఆయనే విత్‌డ్రా చేసుకున్నాడు. కావున మీరు కూడా రికార్డుల నుంచి తొలగించారు. మీరు కూడా చాలా స్పెసిఫిక్‌గా చెప్పారు. It is 'unparliamentary word' అని మీరు చెప్పారు. అందుచేత రికార్డుల నుంచి తొలగించామని కూడా మీరు చెప్పారు. కాబట్టి సభ్యుడు కూడా ఆయన వాడిన పదాన్ని విత్‌డ్రా చేసుకున్నప్పుడు further గా గొడవ చేయవల్సినటువంటి అవసరం లేదు. ప్రతిపక్షనాయకుడు మాట్లాడిన మాటలపైన మేం అడుగుతుంటే, అందుకు ఆయన నోరు విప్పడం లేదు. నోరు విప్పితే వారు ఏదో ఒకటి చెబుతున్నారు. అందుచేత ఇప్పుడు వాళ్లు చేసే గొడవకు అర్థం లేదు.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

Already that word was withdrawn from the records. మీరు కూడా అన్‌పార్లమెంటరీ వర్డ్‌ను విత్‌డ్రా చేశారు. రికార్డుల్లోనుంచి తొలగించారు. అందుచేత గౌరవ సభ్యులందరికి కూడా నేను మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి వాళ్ల సీట్లల్లోకి వెళ్లి కూర్చోవాలి.

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

(సభకు అంతరాయం, నినాదాలు కొనసాగింపు)

**The House is adjourned for 10 minutes.**

**(Then the House adjourned at 8.08 p.m.)**

**8.40 PM (51)**

**(స్వల్ప విరామానంతరం సభ తిరిగి గం.8.45నిమి.లకు సమావేశమైనది, గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

(ప్రతిపక్ష సభ్యులు తమతమ స్థానాల నుంచి లేచి అచ్చెన్నాయుడును సస్పెండ్ చేయాలి, అచ్చెన్నాయడుపై చర్య తీసుకోవాలి అధ్యక్షా అంటూ పోడియం ముందుకు చేరుకున్నారు. )

("అచ్చెన్నాయుడును బర్తరఫ్ చెయాలి" అంటూ పోడియం ముందు నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్.

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, వీళ్లకు ఇంకా జ్ఞానోదయం కలుగలేదు. జుడిషియరీ మీద కామెంట్ చేసినప్పుడు క్షమాపణలు చెప్పాలి. చెప్పడం తప్పనిసరి. కాని చెప్పలేదు. క్షమాపణలు చెప్పకుండా వెల్‌లోకి వచ్చి శాసనసభను కూడా అపహాస్యం చేయడం మంచిది కాదు. వారి ప్రవర్తన అలానే ఉంటే వాళ్లను ఆ దేవుడు కూడా కాపాడలేడు.

( "అచ్చెన్నాయుడును బర్తరఫ్ చెయ్యాలి" అంటూ ప్రతిపక్షసభ్యులచే పోడియం ముందు నినాదాలు కొనసాగింపు )

మిస్టర్ స్పీకర్ ః బుచ్చయ్య చౌదరి గారూ..

శ్రీ బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్) : ఒక్క నిమిషం వినండి... స్లోగన్స్ తరువాత ఇవ్వచ్చు ఒక్క నిమిషం వినండి, ఒకసారి రాజ్యాంగాన్ని గౌరవ సభ్యులు చదువుకుంటే చాలా మంచిది. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్ రెడ్డి గారూ.. రాజ్యాంగంలో చట్టసభల గురించి, ఎగ్జిక్యూటివ్, జుడిషియరీ గురించి స్పష్టంగా చెప్పబడింది ఎవరి హక్కులు ఏమిటో, ఏ విషయంలో ఏవిధంగా ఉండాలో పూర్తిగా చెప్పబడింది. పార్లమెంట్‌లోనూ, చట్టసభల్లోనూ ఏవిధంగా ఉండాలన్నది స్పష్టంగా చెప్పబడింది. జగన్మోహన్‌రెడ్డి గారు ఇంతకు మునుపు ఒక విషయం మాట్లాడారు. ఆ విషయం నేనే చదివి వినిపిస్తాను, ఎంక్వయిరీ జరుగకుండా జడ్జిమెంట్స్ తెప్పించుకొని కేసుల నుండి ఆరోపణలపై విచారణలు జరుగకుండా సేఫ్టీగా తనకున్న పలుకుబడితో చేయించుకోగలిగారు అధ్యక్షా అన్నారు.

అంటే అర్థం ఏమిటి అధ్యక్షా? జడ్జిమెంట్స్ పలుకుబడితో ఇస్తారా అని నేను అడుగుతున్నాను. ఆరోపణలు చేస్తే బేస్‌లెస్ అనిచెప్పి చంద్రబాబు నాయుడుగారిపై ఉన్న కేసులను ఆరోజు కొట్టేశాయి. ఈరోజు ఆయన విచారణ జరుగకుండా వదిలేశారని చెబుతున్నారు. జడ్జెస్‌ను మేనేజ్ చేశారనే ఆలోచనలతో చెబుతున్నారు అది తప్పు. ఆయన ఆ పదాలను వెనక్కు తీసుకోవాల్సిన అవసరం, అపాలజి చెప్పాల్సిన అవసరం ఉంది. తరువాత మళ్లీ మాట్లాడుతూ మీకు తెలియదేమో పార్లమెంట్‌లో, అసెంబ్లీలో చర్చించవచ్చు అంటున్నారు. కౌల్ అండ్ షక్దర్ బుక్‌లో జడ్జ్‌లకు సబంధించి చర్చించ కూడదని స్పష్టంగా ఉంది. చట్ట పరిధిలో విచారణలో ఉన్న విషయాన్ని కూడా చర్చించకూడదని కూడా ఉంది. అన్‌లెస్ అదర్‌వైజ్ ప్రాథమిక నిర్ధారణ జరిగిన విషయాల్లో తప్పితే.. ఈరోజు జగన్మోహన్‌రెడ్డి గారికి తెలుసో తెలియకనో కనీస రాజ్యాంగ పరిజ్ఞానం లేనందునే ఈ అపార్థాలు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా వారు ఆ పదాలను వెనక్కు తీసుకొని, అపాలజి చెప్పి సభను కొనసాగించాలని కోరుకుంటున్నాను. ఇప్పటికే సమయం తొమ్మిది గంటలు కావస్తుంది, ఉదయం నుండి ఒకేవ్యక్తి పలు ఆరోపణలు కొనసాగిస్తున్నారు. ఆయన చేసే ఆరోపణలు, ప్రత్యారోపణలు వల్ల సమయంవృధా అవుతుంది. ఆరోపణలపై రుజువులతో విచారణకు ముందుకురారు.

అధ్యక్షా మనకున్న రూల్ 320 ప్రకారం తమ అనుమతి లేనిదే ఆరోపణలు చేయడానికి వీలు లేదు. స్పష్టమైన రాతపూర్వక ఆధారాలు లేకుండా, మంత్రులపై కాని, ప్రభుత్వంపై కాని ఆరోపణలు చేయడానికి వీలు లేదు. కాని జగన్మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగారిపై నేరుగా ఆరోపణలు చేస్తున్నారు. అందుకు తమ అనుమతి తీసుకున్నారా? అందుకు రూల్ 320ప్రకారం చర్యలు తీసుకునే అధికారం తమకు ఉంది కాబట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

( "అచ్చెన్నాయుడును బర్తరఫ్ చెయాలి " "అచ్చెన్నాయుడును బర్తరఫ్ చెయాలి " అంటూ పోడియం ముందు ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. దయచేసి కూర్చోండి.. బి. జయనాగేశ్వరరెడ్డి గారూ..

**8.50 pm (52)**

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు మంత్రి అచ్చెన్నాయుడిని బర్తరఫ్ చేయాలని, సస్పెండ్ చేయాలని, డిస్మిస్ చేయాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: జయనాగేశ్వర రెడ్డి. (పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) దయచేసి కూర్చోండి.

శ్రీ బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు) : అధ్యక్షా, ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నతమైన చట్టసభ అయిన శాసనసభలో జరుగుతున్న దృశ్యం అధ్యక్షా ఇది. దాదాపుగా పెద్దలందరూ మాట్లాడారు. ఒకపక్క చూస్తే, Executive, Judiciary, అదేవిధంగా Fourth Estate. ఈ అన్ని వ్యవస్థలను కూడా భ్రష్టు పట్టించే విధంగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు ఈరోజు శాసనసభలో ప్రవర్తిస్తున్న తీరు చూస్తే, చాలా బాధాకరంగా ఉంది. ఒకపక్క చూస్తే వారి తండ్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు Executive వ్యవస్థని భ్రష్టు పట్టించారు. వీరు చూస్తే వారి అవినీతి డబ్బుతో అవినీతి మానస పుత్రిక అనేటువంటి సాక్షి పత్రికను, సాక్షి టీవీని పెట్టి, ఒక పక్క మీడియాను కూడా భ్రష్టు పట్టించారు. ఇంకోపక్క ఈరోజు మీరు చూస్తే స్వయంగా ప్రజలచేత విశ్వాసం పోగొట్టుకున్న వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, అదేరకంగా వారి సొంత ఎమ్మెల్యేలు కూడా ఈరోజు విశ్వాసం లేకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి బయటకొచ్చిన తరుణంలో ఒక అచంచలమైన విశ్వాసంతో ఈరోజు తెలుగుదేశం పార్టీని ఈ 5 కోట్ల రాష్ట్ర ప్రజలు అధికారంలోకి తేవడం జరిగింది. ఈ రకంగా విశ్వాసం కోల్పోయిన వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు గానీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కానీ అవిశ్వాస తీర్మానం పెడితే, ఎట్లాగుంటుందో ఈరోజు సభ సాక్షిగా 5కోట్లమంది రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారి మీద గానీ, తెలుగుదేశం పార్టీ మీద గానీ, ప్రతిపక్షం వారు దొర్లిన బురదలో, వారికి అంటినటువంటి మకిలిని మాకు అంటించాలని చేస్తున్న ప్రయత్నం ఈరోజు మీరు చూశారు.

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు మంత్రి అచ్చెన్నాయుడిని బర్తరఫ్ చేయాలని, సస్పెండ్ చేయాలని, డిస్మిస్ చేయాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్‌ః ప్లీజ్, దయచేసి కూర్చోండి.

శ్రీ బి.జయనాగేశ్వర రెడ్డిః ఈరోజు మీరు చూశారు. కనీసం న్యాయ వ్యవస్థ మీద కూడా గౌరవం లేకుండా, వారు ఒక నిందితుడై ఉండి కూడా ఈరోజు న్యాయ వ్యవస్థ మీద, జడ్జిలను అవమానపరిచే విధంగా వారు చేసిన వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకోవడానికి కూడా ఇష్టపడని జగన్మోహన్‌రెడ్డిగారి మనస్తతత్వం ఏంటో ఈరోజు బయటపడుతున్నది. మరో పక్క చూస్తే, ఒక్క మాట అన్నందుకే మంత్రిగారు వెంటనే un-parliamentary అనగానే రాజ్యాంగం మీద గౌరవం ఉన్న నాయకులుగా ఈరోజు మంత్రిగా వారు withdraw చేసుకున్న తర్వాత, ఇంతమంది శాసనసభ్యులు ఎందుకు గందరగోళం చేస్తున్నారో అర్థంగానటువంటి సమయం. ఒకపక్క అత్యంత ముఖ్యమైనటువంటి రాష్ట్ర సమస్యలు మాట్లాడే సమయంలో ఇట్లా సమయాన్ని వృధా చేసి భ్రష్టు పట్టిస్తున్నారు. అహానికి పోకుండా బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను.

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు మంత్రి అచ్చెన్నాయుడిని బర్తరఫ్ చేయాలని, సస్పెండ్ చేయాలని, డిస్మిస్ చేయాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్‌ః ప్లీజ్, రామానాయుడుగారూ మాట్లాడండి.

డా.నిమ్మల రామానాయుడుః అధ్యక్షా, ఈరోజు ఈ ప్రపంచంలోనే అతి ప్రజాస్వామ్య దేశం భారతదేశం అన్న విషయం మనందరికీ తెలుసు. ఇటువంటి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి డా.బి.ఆర్.అంబేడ్కర్ దశదిశ నిర్దేశం చేస్తూ, ఒక రాజ్యాంగాన్ని మనకు అందించిన విషయం మనందరకూ తెలుసు. అటువంటి డా.బి.ఆర్.అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగంలో చాలా క్లియర్‌గా నాలుగు వ్యవస్థలను ఆయన రూపొందించిన విషయం ఈరోజు మనం స్పష్టంగా గుర్తు పెట్టుకోవాలి. ఆ రకమైన వ్యవస్థల్లో గనుక మనం చూసినట్లయితే మరి ప్రధానంగా ఏదైతే శాసన నిర్మాణ వ్యవస్థ గానీ, రెండవది న్యాయ వ్యవస్థ గానీ, మూడవది కార్యనిర్వహణ వ్యవస్థ గానీ, మూడు వ్యవస్థలకు తోడుగా, ఫోర్త్ ఎస్టేట్‌గా ఇవాళ మీడియాను తీసుకున్న విషయాన్ని ఇవాళ మనందరం స్పష్టంగా గుర్తుపెట్టుకోవాలి. మరి ఈరోజు

జగన్మోహన్‌రెడ్డిగారు ఏదైతే ఈ రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి నాలుగు వ్యవస్థల్ని కూడా దుర్వినియోగం చేస్తున్నటువంటి పరిస్థితిని ఇవాళ మనం గుర్తు పెట్టుకోవాలి.

ఇందులో ప్రధానంగా చూసినట్లయితే ఏదైతే కార్యనిర్వాహక శాఖ ఉందో, ఆల్‌రెడీ ఆ శాఖను ఈ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి భ్రష్టు పట్టించారు. ఎందుకంటే ఈరోజు ఏదైతే IAS Officers గానీ, ఉన్నత ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో, వాళ్లందర్నీ కూడా జైలుకు పంపించి, ఈ కార్యనిర్వాహక శాఖని భ్రష్టు పట్టించారు. శ్రీమతి వై. శ్రీలక్ష్మి గారు గాని, శ్రీ బి.పి.ఆచార్య గారు గాని, శ్రీ రాజగోపాల్‌గారు గాని, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు గాని, తదితర అధికారులందర్నీ కూడా జైలుకు పంపించిన ఘనత ఈ జగన్మోహన్‌రెడ్డిగారిది.

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు మంత్రి అచ్చెన్నాయుడిని బర్తరఫ్ చేయాలని, సస్పెండ్ చేయాలని, డిస్మిస్ చేయాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః మీరు కూర్చోండి. Please be seated..

డా.నిమ్మల రామానాయుడుః మొన్ననే ఒక కోర్టుకు వాయిదా వచ్చిన అధికారి రత్నప్రభగారు, ఆ కోర్టు హాలులో జగన్మోహన్‌రెడ్డిగారు ఎదురుపడితే ఆ జగన్మోహన్‌రెడ్డిగారిని, రత్నప్రభగారు అడిగారు. What is this Jagan? మీరు చేసిన పాపాలకు మేము బలి కావాలా? What is this అని ప్రశ్నిస్తే, ఏడవలేక నవ్వుతూ వెళ్లిపోయారు ఈ జగన్మోహన్‌రెడ్డి. ఆ రకంగా మొత్తం కార్యనిర్వాహక వ్యవస్థని నాశనం చేశారు జగన్మోహన్‌రెడ్డి.

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు మంత్రి అచ్చెన్నాయుడిని బర్తరఫ్ చేయాలని, సస్పెండ్ చేయాలని, డిస్మిస్ చేయాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

డా.నిమ్మల రామానాయుడుః అంతేకాదు, శాసన నిర్మాణ వ్యవస్థను కూడా ఒకసారి గమనించినట్లయితే ఈరోజు శాసనసభ అంటే, విలువైనది, విలువైన సమయం, ఖర్చుతో కూడిన శాసనసభను, సమయాన్ని కూడా మనం వృధా చేస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎందుకంటే మరి ఈరోజు తను చేసిన వ్యాఖ్యలు ఏవైతే ఉన్నాయో, వాటిని

ఉపసంహరించుకోకుండా, అత్యున్నతమైన న్యాయ వ్యవస్థ మీద కూడా ఆయన చేసిన వ్యాఖ్యలు చాలా అన్యాయకరమైనవిగా ఉన్నాయన్న విషయం మనందరికీ తెలుస్తుంది. ఎందుకంటే ఇవాళ పవిత్రమైన శాఖ ఏదైనా ఉందా అంటే అది న్యాయశాఖే. ఆ శాఖ మీద కూడా ఈరోజు ఆరోపణలు చేయడం చాలా చాలా అన్యాయం.

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు మంత్రి అచ్చెన్నాయుడిని బర్తరఫ్ చేయాలని, సస్పెండ్ చేయాలని, డిస్మిస్ చేయాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్.. దయచేసి కూర్చోండి.

డా.నిమ్మల రామానాయుడు (పాలకొల్లు) : అదేవిధంగా మనం ఫోర్త్ ఎస్టేట్ అని చెబుతున్న మీడియా ఏదైతే ఉందో ఆ మీడియాను కూడా ఈరోజు ఆయన సొంతంగా ఉపయోగించుకుంటూ ఈరోజు తన సాక్షి పత్రికను సొంతంగా పెట్టుకుని, ఈరోజు మీడియాని కూడా దుర్వినియోగం చేస్తూ, తనకి ఇష్టం లేని వ్యక్తులను బెదిరిస్తూ, ఈరోజు ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియాను కూడా దుర్వినియోగం చేస్తున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి. ఈరకంగా రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి శాసన నిర్మాణ వ్యవస్థను భ్రష్టు పట్టించారు. న్యాయ వ్యవస్థ మీద కించపరిచే వ్యాఖ్యలు చేస్తూ ఉన్నారు. కార్యనిర్వాహక శాఖను జైలుపాలు చేశారు.

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు మంత్రి అచ్చెన్నాయుడిని బర్తరఫ్ చేయాలని, సస్పెండ్ చేయాలని, డిస్మిస్ చేయాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్.. దయచేసి కూర్చోండి.

డా.నిమ్మల రామానాయుడు: ఫోర్త్ ఎస్టేట్‌ను తన సొంత ఎస్టేట్‌గా వాడుకొని వ్యవస్థను నాశనం చేసిన జగన్మోహన్‌రెడ్డి బేషరతుగా న్యాయ వ్యవస్థమీద చేసిన కామెంట్స్‌కు వెనువెంటనే క్షమాపణలు చెప్పాలని చెప్పి ఈ సభాపూర్వకంగా కోరుతున్నాను.

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు మంత్రి అచ్చెన్నాయుడిని బర్తరఫ్ చేయాలని, సస్పెండ్ చేయాలని, డిస్మిస్ చేయాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్.. దయచేసి కూర్చోండి. అనితగారు.

శ్రీమతి వి. అనిత (పాయకరావుపేట) ః అధ్యక్షా, ఈ సందర్భంలో ఒక ప్రముఖ వ్యక్తి " లెనిన్" గారు చెప్పిన మాటలు చెబుతాను. "ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో, తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు". ఈ మాటలు ప్రముఖ వ్యక్తి చెప్పారు. అవి ఈరోజు ఈ సభ సాక్షిగా నిరూపితమవుతున్నందుకు నిజంగా చాల బాధ అనిపిస్తుంది. ఇవాళ అవిశ్వాస తీర్మానం అని చెప్పి ఈరోజు సభలోకి వచ్చిన తర్వాత అవిశ్వాసం ఎందుకు పెట్టామో కూడా చెప్పలేని పరిస్థితి ఈరోజు ప్రతిపక్ష నాయకుడికి ఉందంటే, ప్రజలు దీనిని ఏవిధంగాతీసుకోవాలో కూడా అర్థం కావడం లేదు. ఈరోజు ప్రభుత్వ వైఫల్యం అన్నారు. ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారిని నేను ఒకటే సూటిగా అడుగుతున్నాను. నువ్వు వైఫల్యం చెందావు. మీరు కొడుకుగా వైఫల్యం చెందారు. ఎందుకంటే మీ తల్లిగారే ఈరోజు ఎందుకు కన్నానా అన్న పరిస్థితిలో ఈరోజు ఏడుస్తున్నారు. ఒక విద్యార్థిగా వైఫల్యం చెందారు. ఎందుకని అంటే ఒకానొక టైంలో ప్రశ్నాపత్రాలు దొంగిలించిన ఘనత మీది. ఒక వ్యాపార వేత్తగా మీరు ఫెయిల్యూర్ అయ్యారు. ప్రతీ ఫెయిల్యూర్ మీ దగ్గర పెట్టుకుని ఈరోజు జైలులో కూర్చున్న ఘనత మీది. ఎన్నో కోట్లు కుంభకోణాలు చేశారు. ఒక రాజకీయ నాయకుడి వారసుడిగా ఫెయిల్యూర్ అయ్యారు. ప్రతీ విషయంలోనూ ఫెయిల్యూర్స్ అన్నీ మీరు చూపించుకుంటూ, ఒక ప్రతిపక్ష నాయకుడిగా ఇప్పటికీ ఆయన ఫెయిల్యూర్ అవుతూనే ఉన్నారు. అతని ఫెయిల్యూర్స్ అన్నింటినీ కలిపి సభలో ఉన్న సభ్యులందరికీ కూడా ఆపాదించి, వాళ్లందరూ కూడా ఫెయిల్యూర్ అయ్యేటట్టుగా చేస్తున్న ప్రతిపక్ష నాయకుడికి ఇప్పటికైనా బుద్ధి రావాలి. మనం అనుసరిస్తున్న భారత రాజ్యాంగానికి కూడా ఇవాళ 125 సంవత్సరాల రాజ్యాంగ దినోత్సవం కింద సెలిబ్రేషన్స్ చేసుకున్నాం. అలాంటి రాజ్యాంగాన్ని కూడా ఈరోజు నిలువరించి, అలాంటి రాజ్యాంగాన్ని ఈరోజు కించపరిచే విధంగా, 4 వ్యవస్థల్ని కూడా కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. మీకు అర్థం అవ్వాలి అధ్యక్షా, ఇందాక న్యాయ వ్యవస్థ అని నేను అనలేదు, వ్యవస్థలు అన్నానని అన్నారు. ఏ రాయి అయితే ఏంటి బుర్ర బద్దలుగొట్టుకోడానికి. అలాంటి వ్యవస్థలన్నింటిమీద కూడా ఈరోజు ఈయన ఆరోపణలు చేస్తూ మాట్లాడుతున్నారు. ఈరోజు నాకు అర్థంగానిదేంటంటే, ప్రభుత్వం మీద పెట్టారా, లేక చంద్రబాబునాయుడిగారి మీద పెట్టారా, వ్యవస్థల మీద పెట్టారా ఈ అవిశ్వాసం తీర్మానం? ఇందాక మీరు అతని ప్రసంగం వింటుంటే ఒక విషయం అర్థమౌతుంది. అవిశ్వాస తీర్మానం నా సభ్యుల్ని కాపాడుకోడానికి పెట్టాను అని ఒకానొక టైంలో అన్నారు. ఒకానొక టైంలో నేను అవిశ్వాస తీర్మానం ప్రభుత్వం తాలూకు ఫెయిల్యూర్స్‌ని ఎత్తి చూపించడానికి నేను చెప్పాను అని ఒకానొక సమయంలో అన్నారు. ఇప్పుడేమో అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. ఎస్, మేము న్యాయంగానే,

నిజాయితీగా ఉన్నాం. మీలాగ ఆర్థిక తీవ్రవాదులం మాత్రం కాదు మేము. దయచేసి అది అర్థం చేసుకోవాలి. ఎందుకంటే ప్రతీ దొంగోడుకి దొంగ తాలూకు లూప్‌హోల్స్ అన్నీ తెలుస్తాయి. మొన్న, నిన్న ఎప్పుడు కూడా ఈ వర్డ్ వినలేదు. Insider trading అన్న పదం ఉపయోగించారు ఆయన.

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు మంత్రి అచ్చెన్నాయుడిని బర్తరఫ్ చేయాలని, సస్పెండ్ చేయాలని, డిస్మిస్ చేయాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్.. దయచేసి కూర్చోండి.

శ్రీమతి వి. అనిత: నాకైతే అది అర్థం కాని విషయం. ఈ Insider trading అన్న పదాన్ని కూడా వెతికి పట్టుకుంటున్నారంటే, అతను ఎంత ఆర్థిక తీవ్రవాదో మీకు అర్థమౌతుంది. ఈరోజు 16 నుంచి 17 కేసుల్లో ముద్దాయి. 16 నెలలు జీవితం ఇంచుమించుగా చెంచల్‌గూడ జైలులో, చర్లపల్లి జైలులో గడిపిన ఈ ముద్దాయి ఈరోజు న్యాయ వ్యవస్థ గురించి మాట్లాడుతూ ఉంటే కళ్లు మూసుకున్న న్యాయ దేవత కూడా ఈరోజు సిగ్గు పడుతుంది. ఇటువంటి ప్రతిపక్ష నాయకుడిని ఈరోజు మనం ఎందుకు ఎన్నుకున్నామా అని ప్రజలు కూడా బాధపడే పరిస్థితి వచ్చింది.

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు మంత్రి అచ్చెన్నాయుడిని బర్తరఫ్ చేయాలని, సస్పెండ్ చేయాలని, డిస్మిస్ చేయాలని, we want justice అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్.. దయచేసి కూర్చోండి.

శ్రీమతి వి. అనిత: అధ్యక్షా, నేను చెప్పబోయేది ఒక్కటే. మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడుగారు ఏదైతే మాట్లాడారో దానిని వెనక్కి తీసుకున్న క్రమంలో కూడా ఈరోజు ఈ సభ్యులకి మినిమమ్ నాలెడ్జ్ ఉంది. వాళ్లందరూ కూడా మంచి నాలెడ్జ్ పర్సన్స్. కానీ వాళ్ల ప్రతిపక్ష నాయకుడు నడిపిస్తున్న తీరు వ్యతిరేకంగా ఉంది. దయచేసి ప్రతిపక్ష నాయకుడు రైట్ వే లో నడిపిస్తే గనుక ఈ సభను ఇంకా సజావుగా సాగించుకోవచ్చు. మీరు అవినీతి ఆరోపణలు ఏవైతే చేస్తున్నారో, ఆ అవినీతి ఆరోపణల మీద మాకు స్పష్టమైన ఆధారాలు కావాలి.

**9.00pm (53)**

(అప్పటికే వెల్ మరియు పోడియంలను చుట్టుముట్టిన ప్రతిపక్ష సభ్యుల వివిధ రకములైన నినాదాలచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

ఆధారాలు ఇవ్వని పక్షంలో మీరు దానికి క్షమాపణ చెప్పండి. అచ్చెన్నాయుడు గారు మాట్లాడిన మాటకు మేము బేషరతుగా క్షమాపణ చెప్పాం. న్యాయ వ్యవస్థ మీద ఈయన ఈరోజు మాట్లాడారు. రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడారు. న్యాయ వ్యవస్థకు విరుద్ధంగా మాట్లాడారు కాబట్టి, ఈయనకు తగిన శిక్ష విధించాల్సిందిగా స్పీకర్ గారిని సభాముఖంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః వీరాంజనేయులు గారు

(ఆ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు వెల్ మరియు పోడియం నుండి వారి, వారి సీట్లకు వెళ్ళారు)

శ్రీ జి. వీరాంజనేయులు ః అధ్యక్షా, ఈనాడు ప్రతిపక్ష నాయకుడు గారు న్యాయ వ్యవస్థను కించపరిచే విధంగా మాట్లాడడం చాలా బాధాకరం. దీనికి బేషరతుగా సభకు క్షమాపణలు చెప్పి, మాటలను కూడా విత్‌డ్రా చేసుకోవలసిన అవసరముంది. అలాగే, ఈ సభలో 20 ఆరోపణలు చేశారు. కానీ, ఒక్క దానికి కూడా ప్రాథమిక సమాచారం, నిండు సభలో, ఇక్కడ సభ్యులు అడిగినా గానీ ప్రవేశపెట్టడం చేతగానటువంటి అసమర్థ ప్రతిపక్ష నాయకుణ్ణి ఈ రోజు చూస్తున్నాం. (బెల్)

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు వ్యక్తం చేయబడ్డాయి)

సభ అంటే గౌరవం లేదు. సభకు ఉన్నటువంటి పవిత్రతని, గౌరవాన్నీ చెడగొట్టేటువంటి హక్కు ఈ ప్రతిపక్ష నాయకుడికి ఎవరిచ్చారు అని అడుగుతున్నాను. ఎందుకంటే అవాస్తవాలని ఈరోజు సభలో, ఆధారాలు లేనటువంటి ఆరోపణలు చేయడం, అసత్య ఆరోపణలు చేయడం సభలో కరెక్టు కాదు. ఇది చాలా బాధాకరం. సభని అగౌరవ పరిచిన విధంగా భావించాల్సిన పరిస్థితి అధ్యక్షా. అలాగే ఈరోజు సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడు, ప్రతిపక్ష నాయకుడు అని మీకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : OK, Please.

శ్రీ జి. వీరాంజనేయులు (ఉంగుటూరు) : అదేవిధంగా ఈరోజు 20 ఆరోపణలు చేసి ఒక్కటి కూడా ప్రాథమిక సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టనటువంటి వాళ్ళకి సీబీఐ విచారణ కోరేటువంటి హక్కు ఎక్కడుందని నేను అడుగుతున్నాను. అదేవిధంగా 12 కేసుల్లో A1 ముద్దాయిగా ఉండి, ఈరోజు 43 వేల కోట్ల రూపాయలు క్విడ్ ప్రో కో విధానంలో అవినీతికి పాల్పడ్డట్లు సుప్రీమ్ కోర్టు చెప్పడం జరిగింది. ఆర్థిక ఉగ్రవాదం, ఆర్థిక నేరం చాలా ప్రమాదకరమని సుప్రీమ్ కోర్టు చెప్పడం జరిగింది. ఇది హత్యానేరం కంటే చాలా ప్రమాదకరమైనదని చెప్పడం జరిగింది. అంటే, తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి గారు చేసిన దోపిడీ వలన ఈరోజు రాష్ట్రం చాలా నష్టపోయింది. అభివృద్ధిలో రాష్ట్రం ఈరోజు 20 సంవత్సరాలు వెనకబడిపోయింది. అలాగే ఎస్సీ, ఎస్టీలు, బీసీల యొక్క అభివృద్ధి దోచుకున్నాడు. లక్షల కోట్లు దోచుకోవడం కాదు. దానితోపాటు పేదల యొక్క అభివృద్ధి, సంక్షేమాన్ని జగన్మోహన్ రెడ్డి దోచుకోవడం చాలా బాధాకరం. అలాగే జలయజ్ఞం పేరుతో, అవినీతితో లక్షల కోట్లు దోచుకోవడం వలన ఈరోజు 10 సంవత్సరాలు ప్రాజెక్టులు వెలకబడిపోయాయి. ఈ రాష్ట్రం ఎప్పుడో సస్యశ్యామలం అయిపోయేది. లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి కోట్ల మంది రైతులు ఈరోజు ఆర్థిక ప్రగతిలో ముందుండేవాళ్ళు. ఈరోజు రైతన్నల యొక్క ఆర్థిక ప్రగతి దోచుకోవడానికి కారణం ఎవరు? జగన్మోహన్ రెడ్డి దోపిడీ కాదా అని అడుగుతున్నాను. అలాగే 12 కేసుల్లో A1 ముద్దాయిగా ఉన్నటువంటి (బెల్) జగన్మోహన్ రెడ్డికి సీబీఐ విచారణ అడిగేటువంటి నైతిక హక్కు లేదు. 20 ఆరోపణల్లో ఒక్కటి కూడా సాక్ష్యాధారాన్ని సభ ముందు ప్రవేశ పెట్టనటువంటి మీకు, ఈరోజు సీబీఐ ఎంక్వైరీ కోరేటువంటి హక్కు లేదని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి. ప్లీజ్.

శ్రీ జి. వీరాంజనేయులు : అడుగడుగునా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. కనీసం రైతు రుణమాఫీ ప్రభుత్వం ప్రకటిస్తే, కనీసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి వాళ్ళ కార్యకర్తలతో ఉత్తరాలు రాసి, ఇక్కడ రుణమాఫీ అవసరం లేదని లెటర్లు పంపించింది ఎవరు? మీరు(ప్రతిపక్షం) కాదా? 55 లక్షల కుటుంబాలకి రైతు రుణమాఫీ అందించేటువంటి కార్యక్రమానికి కూడా అడ్డుపడేటువంటి దుర్మార్గపు ఆలోచన చేయడం ఎంత బాధాకరం అని అడుగుతున్నాను. అలాగే, రాష్ట్ర ప్రజలు కోరుకునేటువంటి రాజధాని అభివృద్ధికి అడ్డుకుంటున్నారు. ఈ విధంగా రాష్ట్రంలో ఏ అభివృద్ధి జరుగుతున్నా, ఓర్చుకోలేనటువంటి పరిస్థితి ఉంటే చాలా దురదృష్టకరం. ఆయన పడుకునేటప్పుడు ఒకటే ఆలోచిస్తున్నాడు.

చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి పదవికి ఎప్పుడు రాజీనామా చేస్తాడు. ఎప్పుడు ఆ సీట్లో కూర్చుందామని, ఈరోజు ముఖ్యమంత్రి సీటు గురించి ఆలోచిస్తున్నాడు తప్ప, ఈ రాష్ట్ర ప్రజల గురించి ఎప్పుడైనా, ఒక్క క్షణమైనా ఆలోచించారా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఓ.కే. ప్లీజ్.

శ్రీ జి. వీరాంజనేయులు : అలాగే, ఈరోజు వేల కోట్ల దోపిడీ గురించి ఆలోచించిన దానిలో, వెయ్యిలో ఒక్క శాతం ఎప్పుడైనా రాష్ట్ర ప్రజల గురించి ఈ జగన్మోహన్ రెడ్డి, ఈ ప్రతిపక్ష నాయకుడు ఆలోచించారా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఓ.కే. ప్లీజ్. ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ జి. వీరాంజనేయులు : ఆవిధంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అడుగడుగునా అడ్డుకుంటున్నటువంటి ఇలాంటి ప్రతిపక్ష నాయకుడు, న్యాయం అంటే ఏమిటో తెలియనటువంటి, న్యాయం పాటించనటువంటి ఒక ప్రతిపక్ష నాయకుడు ఈ సభలో ఉండడం దురదృష్టకరం. సభ అంటే గౌరవం లేదు. ధర్మం అంటే ఆచరించడు. సత్యం అంటే మాట్లాడడు. అలాంటి ప్రతిపక్ష నాయకుడు ఈ సభలో ఉండడం చాలా దురదృష్టం.

మిస్టర్ స్పీకర్ : ఓ.కే. ప్లీజ్..

శ్రీ జి. వీరాంజనేయులు : కాబట్టి, ఆయన మాట్లాడిన దానిని విత్‌డ్రా చేసుకొని బేషరతుగా ఈ సభకి క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఇప్పటి దాకా మీరు ఎందుకు ఇక్కడ ఆందోళన చేసినట్లు? ఇప్పుడెందుకు కూర్చున్నట్లు? ఎందుకు ఆందోళన చేశారు చెప్పండి.

(వారి వారి స్థానాల్లో లేచి నిలబడిన ప్రతిపక్ష సభ్యులచే స్వల్ప అంతరాయం.)

ప్లీజ్. కూర్చోండి.

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వర రావు (కొడాలి నాని) (గుడివాడ) : (మైకు లేకుండా) అచ్చెన్నాయుడు గారిని సస్పెండ్ చేయాలని.

మిస్టర్ స్పీకర్ ః ఓ.కే. వెంకటేశ్వర రావు గారూ, భాస్కర రెడ్డి గారూ కూర్చోండి. ఒక సభ్యుడు మాట తూలిన మాట వాస్తవం. వెంటనే విత్‌డ్రా చేసుకుని, మేము చేసింది కరెక్టు కాదని express చేసిన తరువాత, అది మీరు చేయలేక పోయారు. వారు విత్‌డ్రా చేసుకుని, regret చెప్పిన తరువాత ఆందోళన చేయాల్సిన అవసరముందా? మీకు. అంటే మీ ఉద్దేశం హౌస్‌కు తెలియాలి. ఏ పని చేసినా ఒక అర్థముండాలి.

(ఆ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తమకు మాట్లాడే అవకాశమివ్వాల్సిందిగా కోరసాగారు)

Yes, Jaganmohan Reddy garu.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః అధ్యక్షా, వక్రీకరణలు తీవ్ర స్థాయిలో చేస్తూ ఉన్నా,

(అ సందర్భంలో శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు తమకు మాట్లాడే అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

టాపిక్ ముందుకు పోవాలి.

MR. SPEAKER : Yes, Minister for Legislative Affairs.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః (మైకు లేకుండా) మళ్ళీ మైకు కట్. ఏమిటి అధ్యక్షా ఇది?

శ్రీ యనమల రామకృష్ణుడు ః టాపిక్ ముందుకు పోవడం కాదు అధ్యక్షా, ఇక్కడ కావలసింది ఫస్ట్ క్షమాపణ చెప్పాలి. జడ్జెస్ మీద ఏదైతే కామెంట్స్ చేశారో, దానికి క్షమాపణ చెప్పి తరువాత ముందుకు వెళ్ళొచ్చు. ఇంకొక ఇష్యూ ఉంది. దాటేద్దామనే పరిస్థితి ఇక్కడ కుదరదు. Very serious allegations made against the Judges. జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడింది ఒకసారి చదివితే...... 'అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు క్లారిఫికేషన్స్ పేరుతో సుదీర్ఘంగా అరగంట సేపు మాట్లాడారు. అది కూడా కోర్టులోని జడ్జ్‌మెంట్‌లు చదివారు. ఆ జడ్జ్‌మెంట్‌లు చదివి మీకు వినిపించారు. ఆ జడ్జ్‌మెంట్స్‌లో కనిపించింది ఏమిటంటే అధ్యక్షా, ఎంక్వైరీకి పోవలసిన పనిలేదు అని టెక్నికల్ గ్రౌండ్స్ క్రింద ఎంక్వైరీ జరగకుండా జడ్జ్‌మెంటులు తెప్పించుకుని కేసులనుంచి విచారణ జరగకుండా, ఆరోపణల మీద విచారణ జరగకుండా స్టేగా తనకున్న పలుకుబడితో చేయించుకోగలిగాడు అధ్యక్షా.'

ఇంతకంటే సీరియస్ అలిగేషన్ ఏముంటుంది? Very serious allegation. ఒక జడ్జ్‌మీద కాదు అధ్యక్షా. మొత్తం న్యాయ వ్యవస్థ అంతటి మీదా కామెంట్ చేశారు. జడ్జ్‌మెంట్ తెచ్చుకున్నారు అంటే అర్థమేమిటి అధ్యక్షా?ఫ దానికి ముందు క్షమాపణ చెప్పాలి. Kaul and Shakdher లో చాలా క్లియర్‌గా ఉంది . Constitution Article 120(20) లో చాలా క్లియర్‌గా ఉంది...

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: MR.SPEAKER : Please wait.

శ్రీ యనమల రామకృష్ణుడు : ...జడ్జెస్ గురించి, జడ్జెస్ కాండక్ట్ గురించి ఇక్కడ మాట్లాడకూడదని. ఆయన జడ్జెస్ కాండక్ట్‌నే క్వశ్చన్ చేసే విధంగా ఈ యొక్క కామెంట్ చేశారు. ఫస్ట్ ఆయన అపాలజీ చెప్పాలి. మాకు అపాలజీ కాదు, జడ్జెస్‌కు కూడా అపాలజీ చెప్పాలి. లేకపోతే ఆయన ఈ హౌస్‌లో ఉండడానికే వీలు లేదు.

MR. SPEAKER : Now, the question is, ముందు గౌరవ సభ్యులు ప్రతిపక్ష నాయకుడు గారు మాట్లాడారు. ఆ మాటల్లోని ఒక అన్‌పార్లమెంటరీ, లేకపోతే ఒక వ్యవస్థ మీద చేసినటువంటి ఆరోపణల గురించి ట్రెజరీ బెంచెస్ ఎత్తారు. అదేవిధంగా మినిస్టర్ గారు మాట్లాడుతూ ఒక పొరపాటు మాట దొర్లింది. వాళ్ళు మిమ్మల్ని అపాలజీ అడుగుతున్నారు. మీరు వారిని అపాలజీ అడిగారు. నేను కూడా చెప్పాను. వెంటనే విత్‌డ్రా చేసుకొని, విచారం వ్యక్తం చేశారు. ఇంతవరకు మీరు దానిపైన మీ యొక్క అభిప్రాయం, మీరు మాట్లాడినటువంటి సో కాల్డ్ అన్‌పార్లమెంటరీ లేకపోతే వ్యవస్థ మీద చేసినటువంటి విమర్శ, దానికి మీరు regret చెప్తారా? లేదా చెప్పరా? అది చెప్పేసి మీరు చర్చలోకి పోండి. Please, the opportunity is given to you.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, సంతోషం అధ్యక్షా, కనీసం మంత్రిగారు, ఏం మాట్లాడానూ అనేది verbatim లో చదివి వినిపించారు. నిజంగా, ఆయన చదివిన verbatim లో ఎక్కడా తప్పు కనిపించలా. ఆయన ఇంతకు ముందు చదివి వినిపించింది... సంతోషం అధ్యక్షా, ప్రజలు మొత్తం విన్నారు. ఆయన చదివి వినిపించిన verbatim ని.

**9.10 PM (54)**

"ఎంక్వయిరీకి పోవాల్సిన పనిలేదు అని technical grounds మీద ఎంక్వయిరీ జరగకుండా జడ్జిమెంట్లు తెప్పించుకొని, కేసుల నుంచి విచారణ జరగకుండా ఆరోపణలపైన విచారణ జరగకుండా స్టేనెట్‌ను తనకున్న పలుకుబడితో చేయించుకోగలిగారు అధ్యక్షా". నిజంగా చాలా సంతోషం అధ్యక్షా మంత్రిగారు చదివి వినిపించారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి)

ఇందులో ఎక్కడా కూడా తప్పు కనిపించలేదు. చాలా సంతోషం. అధ్యక్షా, ఇదే సభలో '*** ' అన్న మాటను విన్నాం. ఇదే సభలో '*** ' అన్న మాటను విన్నాం, ఇదే సభలో '*** ' అన్న మాటను విన్నాం. నిజంగా ఇంత దారుణంగా మాట్లాడుతున్నా కూడా ఓపికగా వింటూపోతూ ఉన్నాం.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

అధ్యక్షా, Judicial Procedure మీదం నిజంగా అందరికంటే ఎక్కువ గౌరవం ఉన్న వ్యక్తి ఎవరైనా ఉన్నాడంటే అది నేనే.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

అవును, ప్రతివారం పోతున్నాను. మీరు (పాలకపక్షంను ఉద్దేశించి) ఇంతకుముందు అన్నారు, మీరందరు వెటకారం చేస్తూ అన్నారు. మీరు అధికార దుర్వినియోగంతో, మీకున్న పలుకుబడితో మీరూ కాంగ్రెస్ పార్టీ ఇద్దరూ కలిసి, కాంగ్రెస్ పార్టీ నుంచి నేను బయటికి వచ్చిన తరువాత నామీద కేసులు పెడితే, నేను కేసులను ఎదుర్కొంటూ ఉన్నాను.

(అంతరాయం కొనసాగింపు)

ఆ కేసులకు సంబంధించి శుక్రవారం, శుక్రవారం నేను కోర్టుకు వెళుతాను. ఎందుకు, మీరు చేసిన, మీకున్న రాజకీయ పలుకుబడితో, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కు అయ్యి, ఇద్దరు కలిసి నాపై కేసులు వేసినా, నాకు జుడీషియరీపై నమ్మకం ఉంది కాబట్టే వారం వారం పోతున్నాను. అధ్యక్షా ఇక టాపిక్ ముందుకు కదిలిస్తూ. . .

(అధికారపక్ష సభ్యులచే 'చెప్పాలి, చెప్పాలి, అపాలజి చెప్పాలి' నినాదాలు)

---

*** expunged as ordered by the Chair.

ఇక చంద్రబాబు నాయుడు గారి టాపిక్ ముందుకు కదిలిస్తూ.. .

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER : One minute please, Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు చాలా ప్రౌడ్‌గా చెబుతున్నాడు. నేను (ప్రతిపక్ష నాయకుడు) వారం వారం కోర్టుకు వెళ్లి బోనులో నిలబడతా, కోర్టుకు ఎందుకు వెళతారు? సాధారణంగా కోర్టుకు ఎవరూ వెళ్లరు. తప్పుచేస్తే కోర్టుకు వెళతారు. క్రైం చేస్తే కోర్టుకు వెళతారు. అవినీతి చేస్తే కోర్టుకు వెళతారు. ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్లి ఈయన బోనులో నిలబడతారు. ఎవరికోసం నిలబడతారు కోర్టుపై ఉన్న గౌరవం కాదు, తినేసిన డబ్బుకు సమాధానం చెప్పలేక కోర్టుకు వెళతారు. ఈయనపై ఎన్ని కేసులు ఉన్నాయి, హవాలా కేసులు, మనీ లాండరింగ్ కేసులు, ఐపీసీలో ఎన్ని సెక్షన్లు ఉంటే అన్ని సెక్షన్లు ఈయనపై ఉన్నాయి. దాదాపు 11 చార్జిషీట్లు ఉన్నాయి. ప్రజల గురించి వెళ్లలేదు, ఈయన ఇడుపులపాయలో బంకర్స్‌లో దాచిన డబ్బు గురించి కేసులు పెడితే దాని గురించి వెళ్లాడు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ఆ విషయం అందరూ తరువాత మాట్లాడతారు. దీనిలో ఆయన తప్పించుకోడానికి చూస్తున్నాడు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు సభలో మాట్లాడిన ప్రసంగాన్ని శ్రీ యనమల రామకృష్ణుడు చదవసాగారు)

ఏముంది అధ్యక్షా? ఇందులో జడ్జిమెంట్లు తెప్పించుకొని, జడ్జిమెంట్లు తెప్పించుకోడం ఏమిటి అధ్యక్షా? జడ్జిమెంట్లు తెప్పించుకోవడం ఉంటుందా? జడ్జిమెంట్లు ఇస్తే చదువుకుంటాం. 'జడ్జిమెంట్లు తెప్పించుకోవడం' ఒక మాట. రెండవ మాట తనకున్న పలుకుబడితో అంటే ముఖ్యమంత్రి గారు పలుకుబడితో జడ్జిమెంట్లు తెప్పించుకున్నారనే పదం వీటిలో ఉంటే దీనిలో ఏమీ లేదు, అంతా బాగుందని, బాగా మాట్లాడానని, జడ్జీలపై అలిగేషన్ పెట్టి దీనిని వెటకారంగా జడ్జీలను ఫర్‌దర్‌గా అవమానపరిచేవిధంగా, ఇంతకు ముందు అవమాన పరిచింది గాకుండా ఇంకా అవమానపరిచేవిధంగా, నేను తప్పుగా మాట్లాడలేదు, అంతా బాగుందని అంటే,

జడ్జిమెంట్లు తన పలుకుబడిమీద తెప్పించుకొని చేయగలిగాడు అధ్యక్షా అంటే దీనిలో ఉన్నదానికి ఏమైనా అర్థం ఉందా?

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

సభలో క్షమాపణ చెబితే ఆయనకు గౌరవం ఉంటుంది. జడ్జీలకు కూడా క్షమాపణ చెప్పడానికి ఆయనకు ఇష్టం లేదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

రోజూ బోనులోకి వెళతాడు. బోనులోకి వెళతాడన్నది అందరికీ తెలిసిన హిస్టరీయే. ఆయన జైలులో ఎన్ని నెలలు ఉన్నాడో అందరికీ తెలిసిన హిస్టరీయే. ప్రజల సేవ గురించి అక్కడ ఉండలేదు. ప్రజల సొమ్ము దోచేశారు కనుక జైలులో ఉన్నారు. జైలులో ఉంటే అక్కడ ఏదో మేనేజ్ చేసుకొని బాగానే కాలక్షేపం చేసేవాడు అధ్యక్షా.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

నేను దాని గురించి మాట్లాడడం లేదు. మీరు జడ్జీల గురించి కామెంట్స్ చేసిన తరువాత it is your bonding duty to apologize on the floor of the House. అది చేయమంటే 'నేను ఇచ్చిన స్టేట్‌మెంట్ కరెక్ట్' అంటే మరొకసారి కోర్టులను, జడ్జీలను అవమానపరిచినట్లు.

(అంతరాయం కొనసాగింపు)

ఇప్పటికైనా ఏమీ ఇబ్బంది లేదు. గౌరవ ప్రతిపక్ష నాయకుడు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారూ, మీరు అపాలజీ చెబితే బాగుంటుంది. Then we can go to the next point sir.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇడుపులపాయంట... దానిలో బంకర్లు ఉన్నాయంట...... బంకర్లలో డబ్బులున్నాయంట....... దొరికాయంట...

(అధికారపక్ష సభ్యులు తమ తమ సీట్లలో నుంచి లేచి నిలబడి 'అపాలజీ చెప్పాలి', 'అపాలజీ చెప్పాలి' అని నినాదాలు చేయసాగారు)

నోటికి ఏది వస్తే అది మాట్లాడుతారు. ఏమి ఆధారాలు ఉన్నాయి? ఇష్టమొచ్చిన ఆరోపణలు చేస్తున్నారు. పోనిలే అధ్యక్షా, ఇక ముందుకు పోదాం.

(అధికారపక్ష సభ్యులు 'క్షమాపణ చెప్పాలి', 'క్షమాపణ చెప్పాలి' అని నినాదాలు చేయసాగారు)

నిజంగా ఇంతకన్నా అన్యాయం ఎక్కడా ఉండదు. ముందుకు పోదాం.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

చంద్రబాబు నాయుడు గారి non-performance ఎన్నికలప్పుడు ఏమైతే హామీలు ఇచ్చారో ఆ హామీలు నెరవేర్చని non-performance, చంద్రబాబు నాయుడు గారి కరప్షన్.

(అంతరాయం కొనసాగింపు)

ఈ రెండింటిని కూడా ప్రశ్నిస్తున్నామని ప్రతిపక్షమే లేకుండా చేయాలని, చంద్రబాబు నాయుడు గారు అవినీతి డబ్బుతో విచ్చలవిడిగా మా ఎమ్మెల్యేలను ప్రలోభపెడుతూ ప్రతిపక్షమే లేకుండా చేయాలని, ఎనిమిది మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేశాడు. అధ్యక్షా, ఇక్కడ నేను ఒక్కటి చెప్పాలి. ప్రతిపక్షం. . .

(ఈ సందర్భంగా ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

(మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మైక్ లేకుండా మాట్లాడుతూ 'అధ్యక్షా మైక్ ఇవ్వండి, ఏమి అధ్యక్షా ఇది'? అని అన్నారు)

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, మనకుండేవి నాలుగు వ్యవస్థలు.

(ఈ దశలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ నాయకుడు మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని ని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

రాజ్యాంగపరంగా, గౌరవంగా మనకు నాలుగు వ్యవస్థలున్నాయి. మూడు వ్యవస్థలు, నాలుగవది జర్నలిజం ఉంది. ఒక వ్యవస్థ గౌరవం మరొక వ్యవస్థ కాపాడవలసిన మౌలికమైన బాధ్యత అందరిదీ. ఈనాడు ఈ సభలో జుడీషియరీకి అవమానం జరుగుతూ ఉంటే ఆయన (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) క్షమాపణ చెప్పకుండా మాట్లాడడం అనేది సరైన విధానం కాదు. మన House express చేస్తుంది, ఎందుచేతనంటే ఆయన చెప్పిన అభిప్రాయం కరెక్ట్ కాదని, కోర్టులన్నింటినీ అవమాన పరిచేవిధంగా మాట్లాడినపుడు మన సభ గౌరవం ఏమంటే వారియొక్క గౌరవాన్ని కాపాడడం మన సభ గౌరవం. వారి గౌరవాన్ని కాపాడలేకుండా మన సభను నడుపుకోవడం కరెక్ట్ కాదు. అందుచేత జగన్మోహన్ రెడ్డి గారు ముందుగా క్షమాపణ చెప్పాలి. తరువాత మిగతా బిజినెస్ చేసుకోవాలి తప్ప, ఆయన ఊరికే చెప్పుకుంటూ పోవడమన్నది సరైన విధానం కాదు. ఆయన మాట్లాడిన దానికి, తప్పుగా మాట్లాడిన దానికి, ఒక మెంబర్ మాట్లాడారు వెంటనే క్షమాపణ చెప్పాడు. నాకున్న 34 సంవత్సరాల రాజకీయ చరిత్రలో అంతకుముందు కూడా ఎంత పెద్దవారైనప్పటికి కూడా నాలుక జారితే, ఆనాడు పుచ్చలపల్లి సుందరయ్య వంటి  పెద్దపెద్ద వారు ఎక్కడైనా tongue slip అయితే వెంటనే క్షమాపణ చెబితే సభ నడిచేది. ఇయనకు (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) ఎవరూ ఆదర్శం కాదు. బహుశా ఆయనకు ఆయనే ఆదర్శమనుకుంటాను. ఆయన తప్పకుండా క్షమాపణ చెప్పాలి. క్షమాపణ చెప్పిన తరువాతనే సభ జరగాలనేది ప్రభుత్వం, రూలింగ్ పార్టీ అభిప్రాయం.

(అధికారపక్ష సభ్యులు తమ తమ సీట్లలో నుంచి లేచి నిలబడి 'క్షమాపణ చెప్పాలి', ''క్షమాపణ చెప్పాలి' అని నినాదాలు చేయసాగారు)

(ఈ దశలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి మైక్ లేకుండా లేకుండా మాట్లాడుతూ 'సభను ఆర్డర్‌లో పెట్టండి అధ్యక్షా' అని అన్నారు)

MR.SPEAKER : Jaganmohan Reddy garu, before you proceed….

(INTERRUPTIONS FROM RULING PARTY AND OPPOSITION PARTY)

Please listen to me. రెండు విషయాలు ఉన్నాయి. దయచేసి కూర్చోండి. మొదటిది ఆధారాలు చూపలేని ఆరోపణలు చేశారని, రెండవది న్యాయ వ్యవస్థపై ఆరోపణలు చేశారని ఉన్నాయి. వీటిపై సభకు మీరు చేసింది un-parliamentary and derogatory comments. దీనిపై మీరు regrets చెప్పాలని అధికారపక్షం బీజేపీ మెజారిటీ సభ్యులు కోరుతున్నారు. దానిపై

మీరు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది కదా. దానిపై సమాధానం చెప్పి ముందుకు వెళ్ళండి మీరు.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు ఇంతకుముందు పూర్తిగా verbatim లో చదివి వినిపించారు. దానిని రిపీట్ చేస్తూ రెండవసారి నేను కూడా చదివి వినిపించాను. దీనిలో ఎక్కడా తప్పు లేదు. నిజంగా జుడీషియల్ వ్యవస్థపై అందరికన్నా ఎక్కువగా గౌరవం ఉండేది నాకే అని మళ్లీ రుద్దిచెప్పాను.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి)

అయినా మాటిమాటికీ తప్పు జరిగినట్లుగా నన్ను వక్రీకరించే కార్యక్రమం చేస్తూ, ఇదిగో... ఇదిగో... ఇదిగో... అని వేలెత్తి చూపించే ఈ కార్యక్రమం ఏదైతే చేస్తున్నారో నిజంగా ఇంతకన్నా అన్యాయం ఏదీ ఉండదు. ఇంతకన్నా సిగ్గుమాలిన పని ఏదీ ఉండదు.

**రాత్రి 9.30 (55)**

అధ్యక్షా, ఆధారాలు అని మాట్లాడుతున్నారు. సాక్షాత్తు ఆడియో, వీడియో టేపులతో సహా చంద్రబాబు నాయుడు గారు దొరికితే, ఆధారాలు కావా? అవి కనబడవు.

(ఆ సందర్భంలో కొందరు అధికారపక్ష సభ్యులచే అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

MR. SPEAKER: Now, Motion of No confidence against the Council of Ministers given by Sri. Jyothula Nehru and other Members is before the House …

Now, the question is:

“No Confidence Motion in the Council of Ministers”

(pause)

The Motion was negatived and the No Confidence Motion was lost.

Now, we will go for Discussion on the General Budget.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యులు వారి వారి సీట్ల వద్ద నిలబడి ఉన్నారు)

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి : (మైకు లేకుండా) అధ్యక్షా, మేము డివిజన్‌కు పట్టుబడుతున్నాం.

మిస్టర్ స్పీకర్ : మీకు (జగన్మోహన్‌రెడ్డి గారిని ఉద్దేశించి) అవకాశం ఇస్తే, డివిజన్ తప్ప అన్నీ మాట్లాడుతున్నారు. కాబట్టి you have lost the opportunity. The discussion of budget is started. రాజేంద్రనాథ్ రెడ్డి గారూ. Please come and discuss. Please initiate the discussion on the subject.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి : (మైకు లేకుండా) అధ్యక్షా, మేము డివిజన్‌కు పట్టుబడుతున్నాం. నో కాన్ఫిడెన్ మోషన్‌లో డివిజన్ పెట్టడం అనేది మా రైట్. ఎట్టి పరిస్థితిలో ఇది మా రైట్. డివిజన్ పెట్టడం అనేది మా రైట్. ఇది దారుణం సార్.. దీనిని ఎట్టి పరిస్థితిలోనూ మేము ఒప్పుకోం. డివిజన్ కన్నా ఒప్పుకోకపోతే మీ నిరంకుశ వైఖరికి నిరసనగా we will stage a walk out.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, వాయిస్ ఓటు అయిన వెంటనే, ఏ మెంబరైనప్పటికీ కూడా డివిజన్ దగ్గరకు వెళ్లకూడదు.

(ఆ సందర్భంలో వారి వారి స్థానాల్లో నిలబడిన కొంత మంది వైఎస్సార్ సీపీ సభ్యులు "ఏమిటి సార్ " అని అన్నారు)

మీరు వాయిస్ ఓట్ అయిన తరువాత, గ్యాప్ ఉన్న తరువాత నెక్స్ట్ మెంబర్‌ని బడ్జెట్ ఓపెన్ చేయమంటే, రెడ్డి వచ్చి మళ్లీ మొదలెట్టు అన్నట్లు మొదలు పెడుతున్నారు. ఈ హౌస్‌లో ఇవి జరగవు. మీరు ముందు procedure తెలుసుకోవాలి. ఎంచేతంటే, వాయిస్ ఓటు అవగానే వెంటనే అడగాలి. అది అడగకుండా మీరు ఏదో మాట్లాడటానికి ప్రయత్నించారు. ఈలోపు సభ్యులు అడిగితే, సభ్యులు కూడా మాట్లాడటానికి ప్రయత్నం చేస్తున్నారు. It can't be reopened. Anyway it is left to the Speaker.

MR.SPEAKER : Now, the subject is closed. We have gone to the next item of the Agenda. Rajendranath Reddy garu, please speak. Initiate the discussion on the subject please.

(ఆసందర్భంలో వైఎస్సార్ సీపీ నాయకుడు గౌరవ సభాపతితో మాట్లాడుతూ (మైకు లేకుండా) మీరు కనుక డివిజన్‌కి ఒప్పుకోకపోతే we will stage a walk out అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ : మీకు (జగన్మోహన్‌రెడ్డి గారిని ఉద్దేశించి) చాలా అవకాశాలు ఇచ్చాను. మీరు మాట్లాడండి అని చెబితే, మీరు సబ్జెక్టు వదిలి పెట్టి మాట్లాడుతున్నారు. Minister for Legislative Affairs. Please.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, బడ్జెట్ మీద ఇనిషియేట్ చేసేది వాళ్లే, If they are reluctant to initiate the discussion on budget, give opportunity to other Members to initiate, because we have to count the days.

శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి : (మైకు లేకుండా) డివిజన్ మీద పట్టుబడుతూ ఉన్నాం. డివిజన్‌కు అనుమతించకపోతే...

MR. SPEAKER: Division.. The subject is closed. The Motion is lost with a voice vote. Rajendranath Reddy garu. మీరు ఇనీషియేట్ చేయండీ, otherwise opportunity goes to others. Please.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి : (మైకు లేకుండా) అధ్యక్షా, ఎలా క్లోజ్ చేస్తారు అధ్యక్షా... ఈ నిరంకుశ వైఖరికి నిరసనగా డివిజన్ మీద ఛాలెంజ్ కూడా చేస్తాం.

MR.SPEAKER: Procedures of Assembly కూడా ఫాలో కావాలి. మీరు ఎజెండా ప్రకారం పోవాలి. కానీ, you can't dictate the Agenda. ఎన్ని సార్లు చెప్పాను. ఎన్ని సార్లు రిక్వెస్ట్ చేశాను.

శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి : (మైకు లేకుండా) అధ్యక్షా, మాకున్న కొద్దిమంది శాసనసభ్యులతో ఏ రకంగా అవిశ్వాస తీర్మానం జరుగుతుంది? ఎనిమిది మందిని డిస్‌క్వాలిఫై చేయవలసిన అవసరముంది. మీకు ఉన్న అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, మాకు మైకు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారు. ఇంతకన్నా అన్యాయం ఏదీ ఉండదు. We will stage a walk out.

MR.SPEAKER: There is no question of misusing. Do not misuse your opportunity.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ నుంచి కొందరు సభ్యులు " సిగ్గు ఉండాలి మా ఎమ్మెల్యేలను కొనడానికి " అని అన్నారు)

MR.SPEAKER: Rajendranath Reddy garu please initiate, otherwise the opportunity goes to others.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యులు వెల్ మరియు పోడియం వద్దకు వచ్చి శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (కొడాలి నాని) స్పీకర్ గారితో మాట్లాడుతూ “ ఓటింగ్ పెట్టండి సార్, ఓటింగ్‌ను నిర్వహించండి ” అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ః బడ్జెట్ మీద మాట్లాడమని బతిమలాడి చెబుతున్నాను. మాట్లాడమని చెబితే తీసుకోకపోతే.. The agenda item is closed. There is no question of re-opening it.

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (కొడాలి నాని) స్పీకర్ గారితో మాట్లాడుతూ “ ఓటింగ్ లేకుండా ఎలా క్లోజ్ చేస్తారు సార్”? “హౌస్‌కు అవమానం సార్, వాయిస్ ఓటు పెట్టండి’’ అని నినాదాలు చేయసాగారు.)

(ఆ సందర్భంలో శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు తమకు మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

శ్రీ యనమల రామకృష్ణుడు ః స్పీకర్ సార్. ప్రతి సందర్భంలోనూ వీళ్లు వెల్‌లోకి రావడం స్టాల్ చేయడం.. ఈ కల్చర్ మంచిది కాదు. మా మెంబర్‌కి సమయం ఇవ్వండి. మా మెంబర్ ఇనిషియేట్ చేస్తారు, then, we can post it to tomorrow sir.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు “ఓటింగ్‌కు భయపడుతున్న ప్రభుత్వం”, ఓటింగ్ పెట్టాలంటే మీ పార్టీకి, మీకూ అవమానం సార్’’ అని అన్నారు)

MR. SPEAKER: Rajendranath Reddy garu are you not going to utilize your opportunity?.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు “ఓటింగ్ అంటే భయమెందుకు”, “ఓటింగ్‌కు భయపడుతున్న ప్రభుత్వం –డౌన్ డౌన్”, " మెజారిటీపై పారిపోయిన ప్రభుత్వం', 'పారిపోయిన సీఎం', 'ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు' అంటూ గౌరవ సభాపతితో అనసాగారు)

మిస్టర్ స్పీకర్ ః రవి కుమార్ గారూ.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస) ః అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి 2014లో వచ్చిన తరువాత, ఈ రాష్ట్రం విడిపోయి కొత్తగా ఏర్పడిన సందర్భంలో మధ్యంతర బడ్జెట్‌ను ఆనాడు ప్రవేశపెట్టి, ఈ రోజు ఈ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి కోసం ఈ

రాష్ట్రంలో ఉన్నటువంటి పేద, బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం, ఈ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడం కోసం లక్ష్యాన్ని నిర్దేశించుకొని, మనకున్న వనరులను వినియోగించుకొని మరీ, ఈ రోజు ఒక అద్భుతమైనటువంటి బడ్జెట్‌ని ఈ రాష్ట్ర ప్రజానీకం కోసం, సంక్షేమం కోసం మూడో బడ్జెట్ అందించాం.

MR.SPEAKER: The house stands adjourned tomorrow to meet at 9.00 AM.

**(The House then adjourned at 9.38 p.m., to meet again at 9.00 AM, on Tuesday the 15th of March, 2016)**

* * *